# రామాయణము
# రహస్యాల రసమయము





రచయిత, సేకరణ: సన్నిధి జనార్ధన స్వామి

ధర్మ ప్రచారకులు, జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు



## శ్రీరాముల ప్రార్ధన

ఉ॥ శ్రీ రఘురామ చారుతుల. శీదళదామ సమక్షమాది, శృం
గార గుణాభి రామత్రిజ. గన్నుతశౌర్య రమాలలామ. దు
ర్వారక బంధ రాక్షస విరామ జగజ్జన కల్మషార్ణ, వో
త్తారక నామ నీ చరిత. మంకిత మిచ్చితి ప్రేమ బ్రోవగన్

గీ॥ రామ చంద్రుడు కరుణతో. రమ్యమైన
రాగరసమైన రాముల. రామ కథను
కరుణ నా చేత వ్రాయించె. ఖ్యాతి పరుడు
నన్ను తరియింప కాకున్న. నాకు వశమె

గీ॥ దివ్య రామాయణంబును. దిద్ది తీర్చ
అరయ వాల్మీకి భాస్కరు. లాంటి వారు
వ్రాయ గల్గిన గ్రంథ రా. జమ్ము కృపతొ
దాని వ్రాయించె కరుణ నన్ ధన్యుజేయ



## సరస్వతీ ప్రార్థన

ఉ॥ శారదవల్లకీ స్వరవి

శారద నారద మాతృమూర్తి! శ్రీ

భారతి నీ కృపారసము

పర్వట చేశి కలంబు పూనియున్

కోరుచు నుంటినమ్మకవి

కోకిల వ్రాశిన దాని వ్రాసితిన్

భారమునీదె తల్లియిక

పాలనచేయవె పద్మలోచనీ

# నిరంతరం సాహితీ అధ్యయనం
## క్రొత్త పరిశోధనలు

ప్రతులు - **1000**

వెల - రూ. **150/-**

ప్రతులు లభించు స్థలము - సన్నిధి జనార్దన స్వామి
ఇ.నెం. B766, ఎన్.జి.వోస్. కాలనీ,
వనస్థలిపురం, హైదరాబాద్ - **500 070.**
ఫోన్ - **9949996942**

శ్రీసాయి గణేష్ బుక్ హౌస్
గణేష్ టెంపుల్ దగ్గర, వనస్థలిపురం,
హైదరాబాద్ - **500 070.**
ఫోన్ - **9963656732**

ముద్రణ - పూర్ణ గ్రాఫిక్స్
చైతన్యపురి, హైదరాబాద్.

ముఖచిత్రం, డి.టి.పి. - షబ్బీర్ అహ్మద్,
అడ్మినిస్ట్రేషన్ ఇన్‌ఛార్జి
చెరుకూరి గ్రూప్

## ముందుగా నా మాటలు

రామాయణం రామతత్వము, శ్రీరామచరితం, అడుగడుగునా మన జీవితాలతో అనుబంధం పెనవేసుకొని విడదీయరాని ఆత్మీయతానురాగాలను అలముకొన్న ఆ రామచరిత్ర ఎంత పవిత్రమైనదో, ఎంత రమణీయమైనదో, ఎంత కమనీయమైనదో, ఎన్ని యుగాలైనా ఎన్ని తరాలైనా వాడని వీడని చరిత్ర రామాయణము ఎట్లనగా

బుల్లిబాబుకు జోల పాట పాడాలంటే "రామాలాలీ దశరథ రామలాలీ, అంటూ అమ్మలూ, అమ్మమ్మలూ జోలపాట పాడాల్సిందే, పెండ్లిండ్లలో పేరంటాలలో సీతారాముల కల్యాణం చూతము రారండీ అంటూ పాడాల్సిందే. పండితులు కవులు వ్రాత మొదలు పెట్టుట కంటే ముందుగా "శ్రీరామ శ్రీరామ శ్రీరామ" అని గాని, "శ్రీరాములు నీ పాదమే గతి" అని కాని, "శ్రీరామచంద్ర పరబ్రహ్మణేన్నమః" అని గాని, "శ్రీరామచంద్ర శ్శరణం మమ" అని గాని వ్రాయాల్సిందే. వ్యాపారులు ఖాతా పుస్తకాలు తెరిచిన వెంటనే "శ్రీరామ రక్ష సర్వ జగద్రక్ష" అని వ్రాయనిదే లెక్కలు మొదలు పెట్టరు, ఒక గజదొంగను రామాయణకర్తగా మార్చినదీ రామానామం. కవులకు రామాయణం వ్రాయనిదే తృప్తి కల్గుట లేదు. ఏమి యీ రామాయణం గొప్పతనం. యేమి యీ రామాయణంలో రహస్యం. ఒక గ్రామంలో ఒక పౌరాణికుడు 40 రోజులు రామాయణాన్ని వినిపించినాడట. ఆ రామాయణం వినుటకు చుట్టుముట్టు గ్రామాల ప్రజలు బండ్లు కట్టుకొని వచ్చి వినేవారట! సందర్భం వచ్చింది కనుక తెల్పుచున్నాను. మా తండ్రి గారు శ్రీ క్రిష్ణమాచార్యులు కర్లకుంట గ్రామంలో మూడు నెలలు రామాయణం పురాణ పఠనం చేసినాడట. అప్పుడు కూడా చుట్టు గ్రామాల ప్రజలంతా యెద్దుల బండ్లు కట్టుకొని వచ్చి వినేవారట. ఆ మూడు నెలలలో పుట్టిన పిల్లల కందరికి సీతారామిరెడ్డి అని ఒకరికి, రాముడు అని ఒకరికి, శ్రీ రాముడని ఒకరికి, లక్ష్మన్న అని, ఒకరికి జానకమ్మ అని ఒకరికి, సీతమ్మ అని ఒకరికి, శ్రీరామయ్య అని ఒకరికి పేర్లు పెట్టుకున్నారు.

అప్పుడు నేను జన్మించలేదు. తర్వాత వారితో నేను కలిసి మాట్లాడేటప్పుడు మీ తండ్రి రామాయణం చెబుతూ ఉన్నప్పుడు జన్మించినాను అందుకే నాకు యీ పేరు పెట్టినారట అని వారు చెప్పగా నేను విన్నాను. అదే స్ఫూర్తితో నేనో ఏమో పూర్వం మా గ్రామంలో మా తండ్రి రామాయణం పూర్తి చేయగా మా గ్రామంలో ఆ కాలంలోననే ఉపాధ్యాయ వృత్తిలో హెడ్మాష్టరుగా ఉండిన తిరుపళ్ళి దాసు అను నొక పండితుడు భారతం పదునెనిమిది పర్వాలు పురాణం చెప్పి పూర్తి చేసినాడట. వారిలో ఒకరు రామాయణం ఒకరు భారతం పూర్తి చేసినారు కాని భాగవతాన్ని వదలి పెట్టినారు. వారు ఆ భాగవతాన్ని నా కొరకే వదిలి పెట్టినారో యేమో

మ॥ ఒనరన్ నన్నయ తిక్కనాది కవులీ యుర్విన్ పురాణావళుల్
తెనుగున్ జేయుచు మత్పురాకృత శుభాధిక్యంబు తానెట్టిదో
తెనుగున్ జేయరు మున్ను భాగవతమున్ దీనిం దెనింగించి, నా
జననంబున్ సఫలంబు చేశెద పునర్జన్మంబు లేకుండగన్

అని పోతనామాత్యుడు అన్నట్లు మా గ్రామంలో పెద్దలు భాగవతాన్ని వదలి ఆ రెండు గ్రంథాలు పురాణ కాలక్షేపం చేయడం తర్వాత మాతరంలో నేను భాగవతాన్ని మూడు నెలలు పురాణ శ్రవణం చేయడం జరిగింది. చేసిన తర్వాత పుర ప్రజలు ఏమి స్వామిగారూ రాత్రి నిద్దుర రావడం లేదు రాత్రి **10-11** వరకు కథాశ్రవణం చేసి అలవాటు పడినాము మరలా ఏదైనా చెప్పమని కోరడం వారందరి కోర్కె ప్రకారంగా "గీతా మకరందం" పూర్తి చేయడం, తర్వాత రామాయణం ప్రారంభం చేయడం యీ విధంగా భాగవతం, గీతా మకరందం, రామాయణం మూడు మహా గ్రంథాలు పురాణ పఠనం చేయడం **1983**వ సంవత్సరంలో ఒక సంవతర్సరం పురాణ పఠనం చేయడం జరిగింది. యీ సందర్భంలో కూడా చుట్టు ఉండే గ్రామాల ప్రజలు బండ్లు కట్టుకొని వచ్చి పురాణ శ్రవణం చేసేవారు అది నా భాగ్యం! ఎక్కడో నిలిపిన విషయం ఇప్పుడు

ప్రారంభించుకుందాము. ఆ పౌరాణికుని శ్రోతలందరూ వారి వారి సంశయాలు నివృత్తి చేసుకుంటుంటే ఒక శ్రోత వెళ్ళి స్వామీ రామాయణం 40 రోజులు బాగా చెప్పినారు కాని ఇదంతా మేము ఎవ్వరికీ చెప్పలేము యీ సారాన్నంతా కొద్ది మాటలలో పూర్తి చేయండి స్వామీ అని అడుగ మంచిది నాయనా అలానే చెబుతానంటూ రామయణాన్నంతా మూడు మాటలలో చెప్పినాడట. అవేమనగా "కట్టె, కొట్టె, తెచ్చె" అని రామాయణాన్నంతా 6 అక్షరాలలో ఇమిడ్చినాడు. ఆ పండితుడు అనగా కట్టె సముద్రంపై సేతువు కట్టె, కొట్టె రావణున్ని సంహరించినాడు, తెచ్చె సీతను తెచ్చె, ఇదే రామాయణ సారాంశ మన్నాడట.

ఇంటిలో ఎవరైనా కష్ట పడుతుండిన బాధ పడుతుండిన బాబూ బాధ పడవద్దు శ్రీరామునంతటి వాడే ఎన్ని కష్టాలు పడలేదు మనమెంత ధైర్యంగా ఉండు ఏమీ కాదు లెమ్మని చెబుతుంటారు. స్త్రీల విషయాలలో కూడా లేని అపనిందలకు ఎవరైనా గురై బాధపడుతుంటే అమ్మాయీ నీవేమీ బాధపడకు సీతాదేవి వంటి మహా పతివ్రతకే యీ అపనిందలు తప్పలేదు మనమెంత ఓర్చుకో తల్లీ నీకు మంచి జరుగుతుందని ఓదార్చుతుంటారు. యిన్ని విధాలుగా రామాయణం మన జీవితాలలో విడదీయరాని బంధమైనది. అదే రామాయణానికి మనకూ ఉండే అవినాభావ సంబంధం. యీ సంబంధం సూర్య చంద్రులున్నంత వరకూ ఉంటుంది. అదే రామాయణంలో రహస్యం.

## కబీరు దాసు చరిత్ర

కబీరుదాసు మంచి భక్తుడు. ఆ కాలంలో రామానందులవారు గొప్ప తత్త్వవేత్త, జ్ఞాని. వారి అనుగ్రహం పొందాలని వారితో గురూపదేశం పొందాలని కోరుకుంటూ ఉండేవాడు కబీరు. కానీ రామానందుల శిష్యులు యీ కబీరుని సమీపానికి రానిచ్చేవారు కాదు వారు. ఎందుకనగా ఇతడు మహమ్మదీయుడు. నియమ నిష్ఠలు లేని వాడు. ఆహార నియమం లేనివాడని. కాని కబీరు కేమో ఎలాగైనా ఆ రామానందుల చరణ కమలాలు స్పృశించాలని వారిచే మంత్రోపదేశం పొందాలని కోర్కెతో ఉండేవాడు. ఆ రామానందుల వారు ప్రతిరోజూ ఉదయమే

తెల్లవారు ఝామున నదికి వెళ్ళి స్నానం చేసి వచ్చేవాడు. ఆ సంగతి తెలిసి తెల్లవారు ఝాముననే వెళ్ళి రామానందులు వచ్చే మార్గంలో మెట్లపై పండుకొని యుంటాడు కబీరు. రామానందులవారు ప్రతిరోజూ వచ్చినట్లే మెట్లపై వస్తూ కబీరుపై పాదం పెట్టుతాడు. అలా కాలు పెట్టగానే అయ్యోరామ రామా ఎవరినో తొక్కినట్టైతినే అంటాడు రామానందుడు. కానీ కబీరు స్వామీ నా జన్మ ధన్యమైనది గురువుగారి పాద స్పర్శ, పాద ధూళి సోకింది. రామతారక మంత్రోపదేశం అయినది అంటాడు. వారు మంత్రోపదేశం చేయలేదు ఏమీలేదు అయ్యో రామరామ, అన్నాడు. అంతే కబీరేమో గురుదేవుల పాదధూళి సోకింది, వారి నోటినుండి "రామ రామ" అంటూ తారక మంత్రం ఉపదేశం జరిగింది నా జన్మ ధన్యమైనది అంటూ ఆ రామ మంత్రాన్ని జపిస్తూ తాను ధన్యుడగుటయే గాక గోపన్నను రామదాసుగా తయారు చేసి దేశానికి ఇచ్చిన ఘనత ఆ కబీరుదే.

ఆ విధంగా కబీరు తాను తరించుటే గాక ఎందరినో తరింప చేశాడా కబీరు. ఆ విధంగా రామనామం ప్రతి ఇంటినీ ప్రతి కుటుంబాన్ని తరింప చేయుచున్నదీ రామనామం. కబీరంటాడు అష్టాక్షరీ మంత్రం జపం చేయుట కంటే, పంచాక్షరీ మంత్రం జపం చేయట కంటే సులభమైన ఒకటిన్నర అక్షరం జపం చేయండి మీ జన్మ ధన్యమౌతుందంటాడు కబీరు. అది "రాం" 'రా ఒక అక్షరం, సున్న అర్ధ అక్షరం' రాం అంటే చాలు మీరు తరించుతారంటాడు కబీరు. శ్రీసీతారాముల పటం లేని ఇల్లెక్కడైనా ఉంటుందా? నేను ఏ మీటింగులో ప్రసంగించినా పద్యాలతోనే ప్రసంగించడం మా ప్రసంగాలు విన్న శ్రీ తారామనోహర్ గారు ఏమయ్యా పద్యాలు బాగా వ్రాస్తున్నావే ఒక శతకం వ్రాయరాదా అనడం, వారి కోరిక ప్రకారంగా "మరువబోకు మీవు మంచిమాట" అను రెండు వందల పద్యాల శతకం వ్రాయడం దానిని చెరుకూరి సంస్థల అధినేత శ్రీ రామారావు గారు ముద్రణ బాధ్యత వహించడం ఆ గ్రంథానికి విశ్వ సాహితీ సంస్థ వారు ఉత్తమ గ్రంథంగా ప్రకటించడం, త్యాగరాయ జ్ఞాన సభలో

గొప్ప సభ యేర్పాటు చేసి అందులో మాజీ ప్రధాని సోదరుడు శ్రీ పి.వి. మనోహర్ రావు గారితో సన్మానింప చేసి రూ. **2500**లు పారితోషికంగా ఇవ్వడం జరిగింది. తర్వాత "మహనీయల మహితోక్తుల మణిహారం" అను గ్రంథం వ్రాయడం, దానిని చూసి శ్రీ చెరుకూరి రామారావు గారు చాలా సంతోషించి ఈ గ్రంథం నాకు చాలా నచ్చింది నేనే ముద్రణ చేస్తాననడం ఆ గ్రంథం చాలా అందంగా తయారు కావడం ఆ గ్రంథాన్ని శతావధానులు శ్రీ గండ్లూరి దత్తాత్రేయ శర్మ, శ్రీ వైద్యం వెంకటేశ్వరా చార్యులు మొదలగు వారి సమక్షంలో గ్రంధావిష్కరణ శుభ సందర్భంలో, శ్రీ చెరుకూరి రామారావు గారు మాకు సువర్ణ కంకణం తొడిగి సన్మానం చేయడం జరిగింది. "ఆ మహనీయుల మహితోక్తుల మణిహారం" అను గ్రంథాలను శ్రీ కందిమళ్ళ లక్ష్మీనారాయణ గారు **50** గ్రంథాలను ఇంకా కొందరు మిత్రులు ఒక్కొక్కరు పది, ఇరవై గ్రంథాలు కొని తీసుకు వెళ్ళి వారి మిత్రులు, షష్ఠి పూర్తికి, వారి పుట్టిన రోజున శుభాకాంక్షలుగా ఇవ్వటం జరిగింది. తర్వాత మీ హస్తాలయందుండు "రామాయణము – రహస్యాల రసమయము" అను యీ గ్రంథాన్ని సహృదయులు శ్రీ శఠగోపాలాచార్యులు బాల్యం నుండి ఎంతో శ్రద్ధాభక్తులతో విద్యాభివృద్ధి చేసుకోవడంలో ఎన్నో శ్రమలకోర్చి మారుమూల గ్రామం నుండి మహా నగరానికి వచ్చి యీ మహానగరంలోననే చదువుకొని ఆ చదువుకునే రోజులలోననే ఉత్తమ విద్యార్థిగా పెద్దలచే ప్రశంసలు పొందుటే గాక హైదరాబాదు నందే ఇంజనీరింగ్ కాలేజీలోననే ఉద్యోగస్థుడు కావడము వారికి తోడుగా వారి మేనత్త కూతురు రంగనాయకమ్మను వివాహం చేసుకోవడం ఆమె గవర్నమెంటు టీచరుగా ఆమె తోడ్పాటుతో ధన సంపాదన చేస్తూ మంచి కార్యక్రమాలకు దాన ధర్మాలకు సద్వినియెగమయిన పనులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉండే యీ శఠగోపాలాచార్యులు మాకు దగ్గర బంధువు. ఇతడు బాల్యం నుండియూ మాకు బాగా తెలుసు. వారు దంపతులు ఇర్వురు మా యింటికి రావడము వారికి నేను వ్రాసిన గ్రంథాల గురించి వాటిని ముద్రణ చేయించిన శ్రీ రామారావును గురించి నేను చెప్పడము వారు దంపతులు చాలా

సంతోషించి ఇలాంటి అవకాశం మాకు కల్పించండని వారే అడుగడము ఆ మాటకు నేనును చాలా సంతోషించి "రామాయణము - రహస్యాలు రసమయము" అనే గ్రంథం ముద్రణకు సిద్ధంగా ఉన్నది చేయించమని నేను చెప్పడము వారు సరేనని వారి అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. అడిగితే పెట్టేది అన్నము, అడుగకనే పెట్టేది అమృతమంటారు పెద్దలు. యీ రామాయణాన్ని శఠగోపాలాచార్యుల అత్తమామల సంస్మరణార్థంగా చేయిస్తున్నాడు. ఇంతకు పూర్వం వీరి తల్లితండ్రుల స్మృత్యర్థంగా తిరుపతి దేవస్థానంలో అన్నదాన పథకానికి లక్షరూపాయలు విరాళమిచ్చిన ధన్యజీవులు వీరు. యీ గ్రంథ ముద్రణ చేసిన వారికి వారి కుటుంబానికి ఆ శ్రీరామచంద్రుడు ఆయురారోగ్య ఐశ్వర్యంబులు ప్రసాదించాలని రామచంద్రుని మనసారా ప్రార్థిస్తున్నాను. తర్వాత ఇందులో విశేషాలన్నీ అనేక రామాయణాల నుండి సేకరించడమైనది నా కల్పితాలేమీ కావని సవినయంగా మనవి చేయుచున్నాను. ఇందులో ఏమైనా పొరపాట్లు ఉండిన నావిగా మన్నించండి. మంచిగా తెలియని కొత్త విషయాలేమైనా మీకు తెలిసినా ఆ మంచి విషయాలు మీకు నచ్చినవి యేమైనా ఉండినా అవి పెద్దలవిగా స్వీకరింతురని, అందరినీ ప్రార్థిస్తున్నాను. యీ రామాయణ రహస్యాలు తెల్పే భాగ్యం వ్రాసే భాగ్యం ప్రసాదించడం ఆ రామచంద్రుని అనుగ్రహ భాగ్యమే గాని వేరు కాదని నమ్ముచున్నాను.

ఇట్లు

రచయిత

**సన్నిధి జనార్ధన స్వామి**

వనస్థలిపురం

## విషయ సూచిక


| విషయం | పేజి |
|---|---|
| రామాయణం శ్రేష్టత్వం | 1 |
| ఎకశ్లోకీ రామాయణాలు | 2 |
| పవిత్ర రామాయణాల పేర్లు | 6 |
| సృష్ట్యారంభము | 9 |
| మాంధాత జననము | 10 |
| అనరణ్యుని చరిత్ర | 11 |
| హరిశ్చంద్రుని చరిత్ర | 12 |
| సగర చక్రవర్తి చరిత్ర | 13 |
| భగీరథుడు అకాశ గంగను తెచ్చుట | 14 |
| రఘుమహారాజు చరిత్ర | 15 |
| రఘుమహారాజు దాన విశేషం | 16 |
| రామాయణమంతా మూడుతోనే ముగుస్తుంది<br>బాలకాండ | 20 |
| అయోధ్య కాండ | 20 |
| అరణ్యకాండ | 21 |
| సుందర కాండ | 22 |
| యుద్ధ కాండ | 23 |
| రామాయణం పూర్వ వృత్తాంతం | 25 |
| రామాయణాన్ని మూడులోకాల వారు పంచుకొనుట | 27 |
| వాల్మీకి చరిత్ర | 29 |
| తులసీ దాసు చరిత్ర | 30 |

| విషయం | పేజి |
|---|---|
| అరుంధతి వశిష్టుల చరిత్ర | 33 |
| కౌసల్యా దశరథుల పూర్వ జన్మ వృత్తాంతం | 34 |
| కౌసల్యా దశరథుల కల్యాణం | 35 |
| జటాయువు దశరథుల మైత్రి | 40 |
| దశరథునకు దశకంఠునకు పోలికలు | 41 |
| లంకా నగరం | 44 |
| రావణుని దండ యాత్రలు | 44 |
| రావణుడు ఓడిన ఘట్టాలు | 45 |
| కార్తవీర్యార్జునుని చరిత్ర | 46 |
| రామాదుల జననము | 49 |
| విశ్వామిత్ర మహర్షి చరిత్ర | 50 |
| రాక్షస వధకు ముఖ్య ఘట్టం | 54 |
| 14కు రామాయణంలో ప్రత్యేకత ఉన్నది | 54 |
| తాటకి వృత్తాంతం వధ | 59 |
| అహల్యా దేవి వృత్తాంతం | 61 |
| సీతారాముల వివాహము | 63 |
| పరశురాముని చరిత్ర | 64 |
| శివధనుస్సు చరిత్ర | 66 |
| విష్ణు ధనుస్సు గూర్చి విశేషాలు | 66 |
| సీతాదేవి వంశము | 67 |
| అయోధ్యా కాండ | 68 |
| శ్రీరామ పట్టాభిషేకమును భంగం చేయుటకు దేవతల ప్రయత్నం | 70 |
| కైక పూర్వ చరిత్ర | 71 |

| విషయం | పేజి |
| --- | --- |
| దశరథుడు | 74 |
| కైక దశరథుని వరాలు కోరుట | 76 |
| సీతా లక్ష్మణులతో కూడి శ్రీరాముడు అరణ్యాలకు వెళ్ళుట | 77 |
| గుహుని పూర్వ జన్మ వృత్తాంతం | 78 |
| శ్రీరాముడు భరద్వాజాశ్రమం చేరుట | 83 |
| చిత్రకూట పర్వత ప్రాంతంలో నివాసము | 84 |
| అత్రిమహర్షి ఆశ్రమం చేరుట | 85 |
| అరణ్య కాండ ప్రారంభం | 93 |
| కాకాసురుని శిక్షించుట | 93 |
| అనసూయా దేవి చరిత్ర | 95 |
| విరాధ వధ | 98 |
| సుతీక్ష్ణ మహాముని చరిత్ర | 99 |
| జంబు కుమారుని సంహారము | 101 |
| శ్రీరాముని శూర్పణఖ ప్రేమించడమెందుకు | 103 |
| లక్ష్మణునకు పరీక్ష సీతాపహరణం | 106 |
| వేదవతి వృత్తాంతం | 109 |
| భక్త శబరి చరిత్ర | 111 |
| పార్వతి శ్రీరాముని పరీక్షించుట | 114 |
| కిష్కింధా కాండ ప్రారంభము | 115 |
| ఆంజనేయుని చరిత్ర | 116 |
| ఆంజనేయుడు ఎవరి పుత్రుడు | 117 |
| వాలి సుగ్రీవుల చరిత్ర | 120 |
| అంజనా దేవి చరిత్ర ఇంకో విధంగా | 122 |

| విషయం | పేజి |
|---|---|
| శ్రీరామ సుగ్రీవుల మైత్రి | 126 |
| వాలి శ్రీరామునితో సంభాషించుట | 128 |
| వాలి మరణం సుగ్రీవ రాజ్య పట్టాభిషేకము | 131 |
| సీతాన్వేషణము | 132 |
| సుందర కాండ | 133 |
| ఆంజనేయుడు సముద్ర లంఘనం | 135 |
| ఆంజనేయుని సురస అడ్డగించుట | 136 |
| ఆంజనేయుడు లంకా నగర ప్రవేశం | 137 |
| లంకలో ఆంజనేయుడు సీతాదేవిని దర్శించుట | 138 |
| రామ ముద్రిక సీతాదేవికి సమర్పించుట | 142 |
| అక్షయ కుమారుడు యుద్ధంలో మరణించుట | 144 |
| ఇంద్రజిత్తుతో ఆంజనేయుడు యుద్ధం చేయుట | 145 |
| యుద్ధ కాండ | 149 |
| వానరసేనతో శ్రీరాముడు సముద్రం ఒడ్డు చేరుట | 150 |
| లంకలో రావణ సభ | 150 |
| సముద్రపై సేతువు కట్టుట | 154 |
| శ్రీరాముడు శివప్రతిష్టా కార్యక్రమం చేయుట | 156 |
| శుక సారణులు వానర రూపములో రామదండులో సంచరించుట | 161 |
| యుద్ధారంభము | 168 |
| రామలక్ష్మణులు నాగపాశ బద్ధులగుట | 169 |
| రావణుడు యుద్ధానికి బయలుదేరుట | 171 |
| కుంభ కర్ణుడు యుద్ధానికి వచ్చుట | 172 |
| లక్ష్మణుడు ఇంద్రజిత్తుని సంహరించుట | 180 |

| విషయం | పేజి |
|---|---|
| సులోచనా దేవి సహగమనము | 182 |
| సులోచనా దేవి భర్త దేహంతో సహగమనం చేయుట | 183 |
| మండోదరి ఇంద్రజిత్తు సులోచట మరణము గూర్చి దుఖించుట | 184 |
| రామరావణ యుద్ధము<br>సీతాదేవి అగ్ని ప్రవేశము | 193 |
| శ్రీరాముడు అయోధ్యానగరం చేరుట | 199 |
| యధారాజా తథా ప్రజా | 203 |
| శ్రీమద్రారాయణంలో అంతరార్ధము | 204 |



## కొలిశెట్టి లక్ష్మయ్య దంపతులు

### కొలిశెట్టి లక్ష్మయ్య గారి తల్లితండ్రుల గూర్చి

గీ॥ ఘనుడు వేంకట నరసయ్య. గారు భువిని
సాధ్వికమలమ్మతో కూడి. సరసులైన
మంచిపుత్రులగాంచియు. మహినియందు
ధన్యులైనారు దంపతుల్. ధరణి యందు

తే.గీ॥ కలదు కొలిశెట్టి లక్ష్మయ్య. ఖ్యాతిపరుడు
రామచరితంబు గ్రంథంబు. రమ్యముగను
సంత సంబున ముద్రించె. సాత్వికుండు
వారి దాతృత్వమెన్నంగ. వశమెనాకు

ఆ క్రిష్ణమాచార్యులు గుంటెమ్మ గారెంత ధన్యులో ఎంత పుణ్యాత్ములో ఎంత గొప్ప భక్తులో గాని వారి సంతానము ముగ్గురు. రంగయ్య గారు గొప్ప దాత మంచి ఆయుర్వేద వైద్యుడు, గొప్ప భూస్వామి. వీరు ఇహలోక సంపదను పరలోక సంపదను దండిగా సమకూర్చుకున్నారు రెండవ ఆయన తిమ్మనా చార్యులు వీరును ఆయుర్వేద వైద్యుడు మంచి భూస్వామి వేదాంత పరంగా పీఠాధిపతి గురువు వీరును మంచి జ్ఞాని తర్వాత మూడవ ఆయన రంగా చార్యులు ఆయుర్వేద వైద్యులు భూ స్వామి వేదాంత పరంగా దత్తపీఠాధిపతి. గురువు వీరుముగ్గురును ప్రాపంచిక ఐశ్వర్యములతో పాటు పార మార్థిక జ్ఞాన సంపదనూ పొందిన ధన్యజీవులు వారు. వీరు ముగ్గురున్నూ పిత్రార్జితమే మీలేకపోయినా స్వయం శక్తితో లౌకక ధనము సమృద్ధిగా సంపాదించుటే గాక పారమార్థిక సంపదను జ్ఞాన సంపదనూ సమృద్ధిగా సంపాదించుకున్న పుణ్య పురుషులు ధన్య జీవులు వారు ముగ్గురున్నూ ఇటువంటి పుత్రులగన్న ఆ తల్లితండ్రుల కడుపు ఎంత పవిత్రమో వారు ఎంత ధన్య జీవులు కాకుండినా వారి కడుపున పీఠాధి పతులు భక్తాగ్రగణ్యులు జన్మించాలంటే సామాన్య విషయమేనా యీ ముగ్గురు పుత్రులు కూడా వారు తరించుతూ ఎందరినో తరింపచేయాలనే సద్గుణవంతులు వారు భూమిలో పూజింపబడుటే గాక తల్లితండ్రులకు పేరుప్రతిష్టలు పెంచిన యీ ముగ్గురు ఎంతో ధన్యులు వీరు ముగ్గురూ అన్ని రంగాలలో అజేయులుగా కీర్తింపబడిన వీరు ముగ్గురూ ఇప్పుడు కీర్తి శేషులైనారు. యీ ముగ్గురి కుటుంబాలు కూడా అన్ని రకాల ఐశ్వర్యాలతో పాటు ఆధ్యాత్మిక మార్గంలోనూ ప్రయాణిసన్తా సుఖసంతోషాలతో తులతూగుతున్నారు ఇలాగే వారి కుటుంబాలన్నీ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో విరాజిల్లాలని శ్రీరాముని మనసారా ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

**సన్నిధి జనార్ధన స్వామి**

జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు, వనస్థలిపురం

శ్రీరస్తు    శ్రీరంగ నాథప్రసన్నః    శుభమస్తు



శ్రీయుతులు డాక్టరు రంగయ్యగారు వారి ధర్మ పత్ని రామలక్ష్మమ్మ గారి జ్ఞాపకార్థంగా యీ రామాయణము గ్రంథాన్ని ముద్రణ చేయిస్తున్న వారి పుత్రిక రంగనాయకమ్మ అల్లుడు శఠగోపాలా చార్యులు ఎంతో ధన్యులు ఉ త్తములు.

## శ్రీ రంగాచార్యుల గూర్చి ప్రశంసా పద్యరత్నాలు

గీ।। శ్రీలు చెలువొంద కర్నూలు. సీమలోన - భక్తి మార్గాన తరియించు. భవ్యులైన
కృష్ణమాచార్యగుంటెమ్మ. కూర్మితోడ - మంచి దంపతులుండిరి మాన్యులనగ
గీ।। వారి పుత్రుడు రంగయ్య. వాసికెక్కె - వ్రతములందున పూజల. వసుధయందు
అన్నదానము నందున. అభ్యుదతుడు - వారి భార్యయు రామలక్ష్మమ్మ గారు
గీ।। కష్టసుఖముల తోడుగా. కలసివారు - పుత్రపుత్రికా పౌత్రులన్. పుడమిగాంచి
కొదువలేనట్టి సంపదల్. కూర్చుకొనియు - భక్తి సంపదకూర్చిన. భాగవతులు
గీ।। వారి పుత్రిక యల్లుడు. వసుధ యందు వారి మార్గాన నడవంగ. వలయుననుచు
మంచి గ్రంథము రామాయ. ణంబు నిపుడు వారి స్మృతిచిహ్నముగదీని. వాంఛతోడ
గీ।। ముద్రణనుచేయ ముదముతో. ముందుకొచ్చి రంగనాయకమ్మను చెల్లి. రమ్యముగను
ఘనుడు శఠగోపాలాచార్య. ఖ్యాతిపరుడు వీరుదంపతుల్ ధన్యులు. వినుత గుణులు

ఆ క్రిష్ణమాచార్యులు గుంటెమ్మ గారెంత ధన్యులో ఎంత పుణ్యాత్ములో ఎంత గొప్ప భక్తులో గాని వారి సంతానము ముప్వురు. రంగయ్య గారు గొప్ప దాత మంచి ఆయుర్వేద వైద్యుడు, గొప్ప భూస్వామి. వీరు ఇహలోక సంపదను పరలోక సంపదను దండిగా సమకూర్చుకున్నారు రెండవ ఆయన తిమ్మనా చార్యులు వీరును ఆయుర్వేద వైద్యుడు మంచి భూస్వామి వేదాంత పరంగా పీఠాధిపతి గురువు వీరును మంచి జ్ఞాని తర్వాత మూడవ ఆయన రంగా చార్యులు ఆయుర్వేద వైద్యులు భూ స్వామి వేదాంత పరంగా దత్తపీఠాధిపతి. గురువు వీరుముప్వురును ప్రాపంచిక ఐశ్వర్యములతో పాటు పార మార్థిక జ్ఞాన సంపదనూ పొందిన ధన్యజీవులు వారు. వీరు ముప్వురున్నూ పిత్రార్జితమే మీలేకపోయినా స్వయం శక్తితో లౌకక ధనము సమృద్ధిగా సంపాదించుటే గాక పారమార్థిక సంపదను జ్ఞాన సంపదనూ సమృద్ధిగా సంపాదించుకున్న పుణ్య పురుషులు ధన్య జీవులు వారు ముప్వురున్నూ ఇటువంటి పుత్రులగన్న ఆ తల్లితండ్రుల కడుపు ఎంత పవిత్రమో వారు ఎంత ధన్య జీవులు కాకుండినా వారి కడుపున పీఠాధి పతులు భక్తాగ్రగణ్యులు జన్మించాలంటే సామాన్య విషయమేనా యీ ముప్వురు పుత్రులు కూడా వారు తరించుతూ ఎందరినో తపింపచేయాలనే సద్గుణవంతులు వారు భూమిలో పూజింపబడుటే గాక తల్లితండ్రులకు పేరుప్రతిష్టలు పెంచిన యీ ముప్వురు ఎంతో ధన్యులు వీరు ముప్వురూ అన్ని రంగాలలో అజేయులుగా కీర్తింపబడిన వీరు ముప్వురూ ఇప్పుడు కీర్తి శేషులైనారు. యీ ముప్వురి కుటుంబాలు కూడా అన్ని రకాల ఐశ్వర్యాలతో పాటు ఆధ్యాత్మిక మార్గంలోనూ ప్రయాణిస్తూ సుఖసంతోషాలతో తులతూగుతున్నారు ఇలాగే వారి కుటుంబాలన్నీ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో విరాజిల్లాలని శ్రీరాముని మనసారా ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

**సన్నిధి జనార్ధన స్వామి**

జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు, వనస్థలిపురం

## యీ రామాయణం రహస్యాల రసమయమే

ఇందులో రామాయణమంతా మూడుతోనే ముగుస్తుంది. అందులో ఈ విధంగా రామాయణమంతా మూడుతోనే ముడిపడి ఉండడం ఆశ్చర్యమేసింది. తర్వాత రామాయణానికి మూడు జన్మలు రామాయణ రచయితకు మూడు జన్మలు రామాయణాల పేరు 72 పేర్లు చూసి చాలా ఆశ్చర్య పోయినాను. ఇన్ని రామాయణాలు ఉన్నాయని కూడా తెలియదు. శ్రీరాముని వంశం సృష్టి ఆరంభం నుండి ఉన్నట్లు తెల్పడమే గాక, శ్రీరాముని తర్వాత కూడా వారి వంశక్రమం చక్కగా తెలియజేశారు. అందులో రఘు మహారాజు భగీరథుడు దిలీపుడు అంబరీషుడు విశ్వామిత్రుడు లాంటి మహానుభావుల చరిత్రలెన్నో తెలుసుకో గలిగినాను.

యీ రామాయణాన్ని మూడు లోకాల వారూ పంచుకోవడము వారందరూ రామాయణాన్ని పఠించి ధన్యులైనారు. అదీ రామాయణం గొప్పతనం. కౌసల్యా దశరథుల కల్యాణము వారి పూర్వ జన్మ వృత్తాంతము చాలా బాగున్నది దశరథునకు, దశకంఠునకు పోలికలు చక్కగా వివరించారు. విశ్వామిత్రుని చరిత్ర, ఒక మహారాజు ఒక ఋషీశ్వరుడు కావడము ఆయన పట్టుదలతో ఎన్నో తెలియని విశేషాలు తెలుసుకోగలిగినాను.

తర్వాత కైక పూర్వ చరిత్ర కైక ఎందుకు ఆ వరాలు కోరినది అలా కోరుటలో పరమార్థం బాగా తెలియ చేయడమైనది. కైక తల్లిని గురించి ఆమె పట్టుదల గురించి తెలియచేయుటమే గాక తల్లిబుద్ధులు, పిల్లలకు వచ్చే అవకాశాలు గలవంటూ ఉదహరించారు. గుహుని పూర్వ జన్మ వృత్తాంతం నేనెక్కడా వినలేదు. ఆ పూర్వ జన్మ సంస్కారమే ఈ గుహుడు శ్రీరామ భక్తాగ్రగణ్యు డగుటకు ముఖ్య కారణము. తర్వాత చిలుకకు లక్ష్మణునకూ సంభాషణ అందులో లక్ష్మణుని గొప్పతనము చాలా ఆశ్చర్య పరచడమే గాక చిలకకు, రామచిలుక అనే పేరు ఎందుకు వచ్చినదో తెలియజేశారు స్వామిగారు.

శబరి రామ భక్తురాలు భక్త్యావేశంలో పండ్లు మంచివి ఇవ్వాలనే కోరికతో

కొరికి చూచి తీయని పండ్లను ఇచ్చినదనే తెలుసుగాని ఆమె పూర్వ చరిత్ర ఆమె గురువుగారి చరిత్ర ఆమె జన్మ ధన్య జన్మ అని తెలుసుకోవడమైనది. ఆంజనేయుని జన్మ వృత్తాంతము ఆంజనేయుని తల్లి అంజనా దేవి పూర్వ జన్మ వృత్తాంతము ఎంతో ఆశ్చర్యకరంగా తోచినది వాలి సుగ్రీవుల జన్మ రహస్యాలు వారి పరాక్రమాలు వాలి చేతిలో రావణుడు చిత్తుగా ఓడిపోవడము బాగా రసపట్టుగా ఉన్నది. మహా పరాక్రమవంతుడైన రావణుడు ఓడిన ఘట్టాలు అద్భుతంగా ఉన్నవి తర్వాత వాలిని శ్రీరామ చంద్రుడు ఒకే బాణంతో కూల్చడం వాలి నేల కొరిగిన తర్వాత శ్రీరామునితో సంభాషించుట వాలి ప్రశ్నలకు శ్రీరాముని సమాధానాలు సంతృప్తికరంగా నున్నవి. ఆంజనేయుడు లంకలో ప్రవేశించడం సీతను దర్శించి అశోక వనాన్ని కూల్చి వారితో కలహం కల్పించుకొని అనేకానేక వీరుల హతమార్చి రావణుని దర్శించి రావణునకు నీతి బోధించుట లంకా దహనం చేసి తన పరాక్రమాన్ని ప్రదర్శించడం అది ఆంజనేయునకే తగునని పించినది. శ్రీరాముడు వానరసేనతో సముద్రము పై సేతును కట్టడము ఆ సందర్భంలో ఆ శ్రీరామచంద్రుడు శివ ప్రతిష్టా కార్యక్రమం చేయడం ఆ కార్యక్రమానికి సప్తర్షుల ఆహ్వానించగా వారు మాకు వైష్ణవ ఆగమం తెలుసు గాని శైవాగమం మాకు తెలియదనడము అప్పుడు శివ భక్తాగ్రగణ్యుడైన రావణునే ఆహ్వానించడం రావణుడు రావడము అక్కడ రావణునకు శ్రీరామునకు జరిగిన సంభాషణ ఎంతో ఆలోచింప చేసినది. రామరావణ యుద్ధానికి ముందు రాయబారానికి అంగదున్ని పంపడము అంగదుడు రావణ సభలో మాటలాడటము సమయోచితంగా కన్నులకు కట్టినట్లుగా చూపెట్టారు రచయిత.

తర్వాత రామరావణ యుద్ధంలో రావణుని శక్తివంతమైన బాణానికి లక్ష్మణుడు మూర్ఛిల్లడమూ అప్పుడు ఆంజనేయుడు హిమాలయాలకు వెళ్ళి సంజీవనీ పర్వతాన్ని తీసుకు వస్తుండగా భరతుడు ఇతడెవరో రాక్షసునిలా ఉన్నాడు ఏదో అపహరించుకు పోవుచున్నాడని భరతుడు ఆంజనేయునిపై బాణ ప్రయోగం చేయడము ఆంజనేయుడు పర్వతంతో సహా నేలకూలడం అప్పుడు ఆంజనేయునికి భరతునకు జరిగిన సంభాషణ చాలా హృద్యంగా ఉన్నది. తర్వాత

లక్ష్మణుని భార్య ఊర్మిళకు ఆంజనేయునకు జరిగిన సంభాషణ బాగా ఆలోచింప చేసినది. ఊర్మిళా దేవి గారి ధైర్యము నమ్మకము స్త్రీ జాతికే వన్నె తెచ్చేవి గానున్నవి. తర్వాత ఆ రామరావణ సంగ్రామంలో లక్ష్మణుడు ఇంద్రజిత్తుని సంహరించడం ఆ మృతదేహం చూసి రావణుడు మండోదరి విశేషంగా దుఖించుతుండగా ఇంద్రజిత్తు భార్య సులోచన వచ్చి మామగారూ మీ కుమారుని శిరను తెప్పించండి అనగా శతృవులు ఎలా ఇస్తారమ్మా అనగా నా భర్త శిరసు ఇవ్వమంటే ఇవ్వనవే కఠినాత్ముడు కాడే ఆ శ్రీరామ చంద్రుడు నేనే వెళ్ళి నా భర్త సిరసు తెచ్చుకుంటానని వెళితే శ్రీరాముడు ఇంద్రజిత్తు శిరసు తెప్పించి ఇచ్చి ఎందుకు అమ్మా యీ శిరసు అనగా స్వామీ నేను పతివ్రతను నా భర్త దేహంతో సహగమనం చేయాలి అనగా అలా మీరు పతివ్రతనంటున్నారు మీ భర్తతో మాటలాడుము మాటలాడే శక్తి ఆ తలకు ఇస్తున్నాననగా సులోచనా దేవి ఏమండీ నన్ను వదలి వెళ్ళినారు అని సులోచన దుఖించగా దేవీ ఆ శ్రీరామచంద్రుడు ఎవరనుకుంటున్నావు ఆయన శ్రీ మహావిష్ణువు అవతార పురుషుడు అని తెల్ప సులోచనా దేవి ఏమిటండీ యీ విషయాలన్నీ ఎప్పుడూ చెప్పలేదే ఇపుడు చెబుతున్నారెందుకండీ అనగా దేవీ అప్పుడు నేను దేహ భావనతో ఉంటిని తెలుసుకోలేక పోయాను ఇప్పుడు ఆత్మ భావనలో నున్నాను గనుక తెలుసుకో గలిగాను అంటాడు అలా తలతో మాట్లాడండి శ్రీరాముడు తన దైవత్వాన్ని తెలియజేశాడు.

రావణుడు అంతపురంలోని రహస్య మందిరం సీతారాముల విగ్రహాల పెట్టుకొని పూజించడము యీ దృశ్యాన్ని మండోదరి దర్శించడం అప్పుడు మండోదరికి రావణునికి జరిగిన సంభాషణ అందరికీ ఆదర్శవంతంగా ఉన్నది శ్రీరాముడు రావణ సంహారం చేసిన తర్వాత రామచంద్రునకు జరిగిన సంభాషణలు అవి ఎంతో అమూల్యమైనవి తర్వాత శ్రీరామచంద్రుడు పుష్పక విమానంలో అయోధ్యా నగరానికి రావడం శ్రీరామ పట్టాభిషేకం బ్రహ్మాండంగా జరిగినది ఆ మహాసభలో లక్ష్మణుడు నవ్వడము, ఆ లక్ష్మణుని నవ్వు చీసి శ్రీరాములు ఏడాదిపాటు లంకలోనున్న మా వదినెను ప్రక్కలో కూర్చుండ పెట్టుకున్నాడని నన్ను చూచే నవ్వి నాడని శ్రీరాములు లంకలో అన్ని రోజులుండి సింహాసనముపై

ఎంత ధైర్యంగా కూర్చున్నది మా వదినె అని నన్ను చూసే నవ్వినాదని సీత యీ కోతి శ్రీరాముని చెంతలేకుంటే ఏమి అని నన్ను చూసే నవ్వినాదని ఆంజనేయుడు అన్నను చంపించి రాజ్యం పొందినాదని నన్ను చూసే నవ్వినాదని విభీషణుడు తండ్రిని చంపించినవాని దగ్గర సేవకుడిగా ఉండిన నీదీ ఒక పౌరుషమేనా అని నన్ను చూసే నవ్వినాదని అంగదుడు యిదే విధంగా జాంబవంతుడు, అష్టదిక్పాలకులు కైక భరతుడు మొదలగు వారందరూ నిశ్శబ్దంగా తలలు వంచుకున్నారట అప్పుడు శ్రీరామ చంద్రుడు లక్ష్మణా ఏమి నీ నవ్వుకు కారణం నన్ను చూసేనా నీవు నవ్వడమనగా అందరూ వారివారి మనోభావాలు చెప్పడం సభలో నవ్వరాదనే నీతి చక్కగా తెల్పినారు రచయిత. తర్వాత రామరాజ్యంలో పారేడే పిల్లలు, పాలు త్రాగే పిల్లలు లేరెందుకని మంత్రి నడుగడము ఆ మంత్ర చెప్పిన సమాధానం ఎంతో సత్యమైనది నిత్యమైనదని అందరూ తెలుసుకోదగిన విషయము తర్వాత రామాయణమంతా అంతరార్థంలో తెలిపి ఆత్మావలోకనం చేసుకొమ్మన్నట్లున్నది. ఇటువంటి పవిత్ర రామాయణాన్ని ముద్రించే భాగ్యం కలిగించిన ఆ శ్రీరామచంద్రునకు హృదయపూర్వక నమస్సులు సమర్పిస్తూ యీ గ్రంథ రచయిత కృషిని అభినందిస్తూ వారి కలమునుండి యిలాంటి మంచి గ్రంథాలు ఇంకా ఎన్నో వెలువడాలని దేవుని ప్రార్థిస్తూ

ఇట్లు

**కొలిశెట్టి లక్ష్మయ్య,** M.A., LL.B.

రిటైర్డు తాశీల్దారు,

శ్రీ పద్మావతీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్,

వనస్థలిపురం.

ఫోన్ : **9848055573**

## నాకు అర్థమైన రామాయణం

శ్రీరామ చంద్రుని దివ్య, భవ్య, పుణ్య చరిత్రయే శ్రీ రామాయణము. ఆసేతు హిమాచలము వరకు పరివ్యాప్తమైన, భారతీయ జన జీవన దర్పణమే శ్రీ రామాయణము. పండితుడి నుండి పసుల కాపరి నరనరాల్లో ప్రవహించే రుధిరంలో, అంతర్లీనమై, మానవ మేధస్సును, అయస్కాంతము వలే ఆకర్షించి, మనిషిని మనీషిగా తీర్చిదిద్దిన మర్యాద పురుషోత్తముని కమనీయ కథ.

ఆదికవి వాల్మీకి కోకిల కవితాశాఖపై, సుస్వరముతో ఆలాపించిన మృదు మధుర కావ్యమే శ్రీరామాయణము. (24 వేల శ్లోకాలతో) వేల సంవత్సరాల క్రితం ఆయన ఘంటము నుండి రూపుదిద్దుకున్న, కవితా కుసుమం ఇపుడే వికసించి పరిమళాలను వెదజల్లే మల్లెల్లాంటి నిత్య నూతన కమనీయ, అజరామర ఆది కావ్యము, తరతరాలుగా తరగని మన భారతీయ సంస్కృతి సంప్రదాయాల, సనాతన ధర్మాల వారసత్వ సంపదగా, శ్రీరామాయణాన్ని నేను భావిస్తాను.

శ్రీరామాయణ కావ్యానికి కథా నాయకుడు శ్రీ రాముని సద్గుణ కళ్యాణ గుణాలను పరిశీలిస్తే చాలు, రామాయణ కథా సారాంశం అర్థమవుతుంది. 14 వేల శ్లోక సముద్రాన్ని "(కడలిని) కడవ"లో నింపిన ఆ మహానుభావునికి కోటి శతకోటి దండాలు.

మర్యాద పురుషోత్తముడు, మాతా పితృ భక్తుడు, ఏక పత్నీ వ్రతుడు, పర స్త్రీలను కన్నెత్తైన చూడని ఏక పత్నీవ్రతుడు, విద్యా వినయ సంపన్నుడు. శమ దమాది సద్గుణాన్వితుడు, సాధువు సత్య పరాక్రముడు, భ్రాతృవత్సలుడు, పరమ శత్రువైనను శరణు కోరితే, అభయ మిచ్చిన ఆదర్శ వీరుడు, కృతజ్ఞుడు, సాధుజన కల్ప వృక్ష భూతుడు, దీన జన బాంధవుడు, తాను దాతయే గాని గ్రహీతకాడు, అధర్మ భయభీతుడు, ఆదర్శ మితృడు, ప్రభువు, ధర్మము రాశీ భూతమైన "రామో విగ్రహవాన్ ధర్మః అనే సార్థ నామ ధేయుడు శ్రీరామ చంద్రుడు. పాఠకులారా! ఇంతకన్న మనిషికి కావలసిందేమి?

ఇంతటి మహకావ్య జగత్తు నుండి ఆధునిక లౌకిక జగత్తును పరిశీలిస్తే రాముడు లాంటి సర్వ సద్గుణ సంపన్నుడు ఒక్కడు, ఒకే ఒక్కడు మచ్చుకైనా

కనిపిస్తాడా?

మనకు ఋషుల/మునుల సర్వసంగ పరిత్యాగుల నుండి, నేటి కవి, పండితులు, రచయితలు, ఉపన్యాసకులు, పీఠాధిపతులు, మతాచార్యులు, ఇదే రామ కథను గద్య-పద్య-నాటక రూపక, నృత్య, చలన చిత్రాది వివిధ సాహిత్య ప్రక్రియలలో సమాజానికి అందిస్తున్నారు. మన దేశమే కాదు, ఇండోనేసియా, జావా, సుమాత్రా, కాంబోడియా లాంటి దేశాల్లో రామాయణ కథను తమదైన శైలిలో ప్రదర్శిస్తున్నారు ప్రపంచ భాషల్లో అనువదిస్తున్నారు.

ఐనా రామాయణ దివ్యగాథ నిత్య నూతనంగా ఆ బాల గోపాలాన్ని అలరిస్తూనే వుంది. రామాయణ కథకు, "పునరావృత్తి దోషం" లేదు. అదే క్రమంలో మిత్రులు, కవి, జ్యోతిష్య వాస్తు శాస్త్రజ్ఞుడు, నాకు ఎంతో ఇష్టమైన మిత్రుడు శ్రీమాన్ సన్నిధి జనార్ధన స్వామి గారు ఎంతో శ్రమ కోర్చి, "రామ కథను" నూతన రూపంతో మనకందించినందుకు, నేను ఎంతగానో ఆనందిస్తున్నాను, మీరు చదవండి రామచంద్రుని ఒకే ఒక్క గుణాన్నైన ఆచరించండి. ఈ పుస్తక శీర్షిక చూస్తే చాలు, పుస్తకమే మీచే చదివిస్తుంది. గతంలో వీరు వ్రాసిన రెండు పుస్తకాలు 'మరువబోకు మీవు మంచిమాట', 'మహనీయుల మహితోక్తుల మణిహారం' (శ్లోక సంకలనం) "చెరుకూరి గ్రూప్" ప్రచురించింది. ప్రస్తుత రచన సమాజానికి నూతన సందేశమిచ్చే ఈ పుస్తకం జనాదరణ పొందాలని ఆకాంక్షిస్తున్నాను.

సన్నిధి వారికి ఆ శ్రీరామ చంద్రుడు ఆయురారోగ్య వరాలు ఇవ్వాలని, ప్రార్థిస్తున్నాను. మిత్రులు సత్వగుణ సంపన్నుడు శ్రీ కొలిశెట్టి లక్ష్మయ్య గారు ఈ పుస్తకాన్ని ప్రచురించే ప్రక్రియకు పూనుకున్నందుకు వారిని మనసారా శ్లాఘిస్తున్నాను.

॥శుభం భూయాత్॥

ఇట్లు సదా మీ

చెరుకూరి రామారావు

# రామాయణంశ్రేష్టత్వం

శ్లో॥ నాస్తిగఙ్గాసమంతీర్ధం - నాస్తిమాత్రోసమోగురుః
నాస్తి విష్ణుసమోదేవ - నాస్తిరామాయణాత్పరం

తా॥ గంగతో సమానమైన తీర్థంలేదు తల్లితో సమానమైన
గరువులేదు. విష్ణువుతో సమానమైన దేవుడులేదు
రామాయణాన్ని మించిన గ్రంథంలేదు

శ్లో॥ నాస్తివేదసమంశాస్త్రం - నాస్తిశాన్తిసమంసుఖం
నాస్తిశాన్తి పరంజ్యోతి - ర్నాస్తిరామాయణాత్పరం

తా॥ వేదంతో సమానమైన శాస్త్రంలేదు, శాంతితో సమానమైన
సుఖంలేదు శాంతికి మించిన జ్యోతి (ప్రకాశం) లేదు రామాయణాన్ని
మించిన కావ్యంలేదు

శ్లో॥ నాస్తి క్షమా సమంసారం - నాస్తికీర్తి సమంధనం
నాస్తిజ్ఞాన సమోలాభో - నాస్తి రామాయణాత్పరం

తా॥ ఓర్పుతో సమానమైన గొప్ప వస్తువులేదు కీర్తితో సమానమైన ధనములేదు
జ్ఞానముతో సమానమైన లాభం లేదు రామాయణాన్నిమించిన వస్తువులేదు

శ్లో॥ రామాయణపరోనిత్యం. గంగాస్నాన పరాయణః
ధర్మ మార్గ ప్రవక్తారో । ముక్తా ఏవం నశంశయః

తా॥ రామాయణమును నిత్యం పఠించువాడును, గంగాస్నానం చేయు వాడును
ధర్మమార్గం బోధించువాడును ముక్తుడనుటలో ఎలాంటి సందియములేదు

శ్లో॥ రామాయణ మాదికావ్యం - సర్వవేదార్థసమ్మతం
సర్వపాప హరం పుణ్యం - సర్వదుఃఖనిబర్హణం
సమస్తపుణ్యఫలదం - సర్వయజ్ఞ ఫలప్రదం

తా॥ రామాయణము ఆదికావ్యము సర్వ వేదార్ధ సమ్మతము
పుణ్యప్రదమయినది దుఃఖముల నన్నిటిని పారద్రోలునది
పుణ్యములనన్నిటిని ప్రసాదించునది సమస్త యజ్ఞముల యొక్క ఫలమును
ఒసంగునది రామాయణము

## ఏకశ్లోకీ రామాయణాలు

శ్లో॥ ఆదౌరామజనిః కుమార గమనం, యజ్ఞః ప్రతిపాలనం
శాపాదుద్దరణం, ధనుర్విదళనం. సీతాంగనోద్వాహనం
లంకా యాత్దహనంసముద్ర తరణం సౌ మిత్రిసమ్మోహనం
రాక్ష స్సంహరణం స్వరాజ్యగమనం ఏతద్దిరామాయణం
శ్లో॥ జన్మాదౌ క్రతురక్షణంముని పతేస్థాణో ధనుర్భంజనం
వైదేహీ గ్రహణం పితుశ్చవచనా ద్ఘోరాటవీ గాహనం
కోదండగ్రహణంఖరాదిమధనంమాయామృగచ్ఛేదనం
బద్దాబ్ది క్రమణం దశా స్యనిధనం ఏతద్ధిరామాయణం
శ్లో॥ ఆదౌరామతపోవనాదిగమనం హత్వామృగంకాంచనం
హైదేహీగ్రహణం జటాయు మరణం సుగ్రీవ సంభాషణం
వాలే ర్నిగ్రహణం సముద్ర తరణం లంకాపురీ దాహనం
పశ్చాద్రావణకుంభకర్ణవధనం ఏతద్ది రామాయణం
శ్లో॥ ఆదౌదశరథరాజగర్భ జననం, బాల్యోచితః క్రీడనం
మౌంజీబంధనవేద శాస్త్రపఠనం, గాధేయ శుశ్రూషణం
దివ్యాస్త్ర గ్రహణం సుబాహుమరణం, ముని యాగసంరక్షణం
అహల్యా శాప విమోచనం, క్రతువరే మిధిల ప్రభోదర్శనం
శంభోకార్ముక భంజనం జనకజః కల్యాణ మాహోత్సవం

మార్గే భార్గవరాము గర్వహరణం,

కైకేయీకృత దండకాదివిహరణం, హత్వామృగం కాంచనం,

వైదేహీ హరణం

జటాయు మరణం. సుగ్రీవ సంభాషణం, వాలీ ని గ్రహణం

సముద్రతరణం, లంకాపురీ దాహనం, పశ్చాద్రావణ

కుంభకర్ణవధనంయేత ద్ధిరామాయణం

శ్లో॥ పూర్వం రామతపోవనాదిగమనం, హత్వామృగం కాంచనం

వైదెహీ గ్రహణం జటాయు మరణం, సుగ్రీవసంభాషణం

వాలేర్ని గ్రహణంసముద్రతరణం లంకాపురీదాహనం

పశ్చా ద్రావణకుంభకర్ణవధనం చైతద్దిరామాయణం

రామరావణ యుద్దంలో చమత్కార వర్ణన :-

శ్లో॥ రామే బాహుబలం వివృణ్వతిరణే

వామోబ్రవీద్దక్షిణం

పుణ్యేకర్మణి బోజనేచపురతః

యుద్దేషుకింలజ్జసే

నోప్యన్యంపునరబ్రవీన్నహిన్నహి

ప్రష్టుం జగస్వామినం

ఛిందేరావణశీర్ష పంక్తిమఖిలాన్

ఏకైకమే వాధవా

తా॥రామరావణయుద్ధం జరుగుతున్న సమయంలో శ్రీరాముని ఎడమచేయి కుడి చేతితో అంటుంది పుణ్యకార్యాలకు దాన ధర్మాలకు భోజనాలకు పూజలకు అన్నింటా ముందుంటావు యుద్ధమంటే భయపడినావేమొ వెనుకకుపోయినా వనగా అప్పుడు కుడిచేయిచెబుతుంది అలా కాదు శ్రీరామచంద్రునితో అతి ముఖ్యమైన విషయం మాటలాడుటకై వచ్చినాను అనగా ఏమి మాటలాడుతా

వనగా. రావణునికి పదితలలు కలవు అందులో ఒక్కొక్క తలపడకొట్టాలనా లేకపది తలలనూ ఒకేతూరి పడకొట్టాలనా అని అడుగుటకు శ్రీరామ చంద్రుని చెవిదగ్గెరకు వెళ్ళినానని సమాధానం చెప్పినదట కుడిచేయి

క॥ హరి సుతుపరిచరుగాకొని
హనిసుతుదును మాడిపనిచె. హరిపుర మునకున్
హరిసుతునకు హరిమధ్యను
హరి రాజ్యపదంబు నిచ్చె. హరి విక్రముడై

తా॥ యీపద్యంలో విశేషమైన అర్థమున్నది హరిసుతుపరిచరుగా కొని హరిసుతు డనగా కేసరిపుత్రుడైన ఆంజనేయునిపరిచరునిగా చేసుకొని, హరిసుతుడు దేవేంద్రుని పుత్రుడైన వాలిని సంహరించి. హరిపురమునకు ఇంద్రపురానికి స్వర్గానికి పంపినాడట హరిసుతునకు ఇంద్ర పుత్రుడైన సుగ్రీవునకు తన భార్యను కిష్కింధా రాజ్యమును అప్పజెప్పెను హరి విక్రముదు సింహప రాక్రముడైన శ్రీరామచంద్రుడు (ఇదిభాగవతం) (హరి అనుపదానికి నానా అర్థాలు)

కం॥ అంచిత చతుర్థ జాతుడు
పంచమమార్గముననేగి ప్రథమ తనూజన్
గాంచియునచటతృతీయం
బుంచి ద్వితీయంబుదాటె. నతి సులభముగన్

తా॥ కొని యాడతగిన వాయుపుతృడు ఆకాశమార్గముననేగి భూపుత్రికయైన సీతాదేవిని గాంచిలంకా నగరంలో అగ్నిని పెట్టిలంకా దహనంచేశి సముద్రమును సులభంగాదాటెను ఇది అర్థం కాని చతుర్థ జాతుడు పంచమమార్గం ప్రథమ పుత్రిక అని తృతీయం లంకలోపెట్టి ద్వితీయం దాటెననిఅర్థం యీ అయిదు ఏవి అనగా పంచ భూతాలు 1. పృథివి 2. ఆప్పు సముద్రం । 3. తేజం అగ్ని

4. వాయువు 5. ఆకాశం.

సీతారాములు ఏకాంతంగా సంభాషించుకొనుట:-

శా॥ సీతా చిత్రము భూమి దున్నినవెసన్
స్త్రీపుట్టుటల్ వింటివే
వింతేమయ్యది పాయసంబుగుడువన్
వింతైన వర్ణాలతో
సంతుత్ జంటలరీతిగా కనెడుసం
స్కారంబు మీర్వింటిరే
సీతారాముల ఇట్టి భాషణలు
నాచిద్భాసనల్ పెంచుతన్

శ్లో॥ భక్త్యాభాగవతం బ్రూయాత్ - భక్త్యాయుక్త్యాచ భారతం
భక్త్యాశక్త్యాచయుక్త్యా చ। బ్రూయాద్రామాయణం నరః

తా॥ భాగవతం పఠించిన భక్తికల్గుతుంది భారతంపఠించిన భక్తియుక్తి కలుగుతుంది రామాయణం పఠించిన భక్తి ముక్తి శక్తి కలుగుతుంది రామాయణ గొప్పదనం అంతగొప్పది.

కం॥ యరలవమదనస యనుచున్
బరువడినీయక్షరములు. భయనయతతులన్
నిరతముగవ్రాయనేర్చిన
వరకరుణావాని వ్రాలు. వట్రువలమరున్

తా॥ య. యతిరూపంబున
ర. రాములు
ల. లవణసముద్రము

వ. వారధికట్టి

మ. మర్కటములచే

ద. దశ కంఠుని

న. నాతికొరకు

స. సంహరించెను

యీపైఏడు అక్షరాలలోననేరామాయణం ఇమి
డించినాడా మహానుభావుడు.

## పవిత్రరామాయణాల పేర్లు

1. ప్రాచేత రామాయణం
2. వశిష్ట రామాయణం
3. ఆధ్యాత్మరామాయణం
4. హనుమద్రామాయణం
5. అగశ్త్యరామాయణం
6. సార్ధరామాయణం
7. భరద్వాజరామాయణం
8. దేహరామాయణం
9. వృత్త రామాయణం
10. బ్రహ్మరామాయణం
11. శివరామాయణం
12. రామాయణ విశేషాలు (సురవరం ప్రతాపరెడ్డి)
13. గోవిందరామాయణం
14. భరతరామాయణం

15. శరభంగరామాయణం

16. క్రౌంచరామాయణం

17. జైమినీరామాయణం

18. ఆత్మధర్మరామాయణం

19. రామోదయం

20. శ్వేతకేతురామాయణం

21. జటాయురామాయణం.

22. నిర్వచన  భారతగర్భరామాయణం

23. సూర్యరామాయణం

24. పులశ్చ్యరామాయణం

25. అచ్చతెలుగురామాయణం

26. దేవీరామాయణం

27. గుహ్యకరామాయణం

28. దొడ్డరామాయణం

29. మంగళరామాయణం

30. విశ్వామిత్రరామాయణం

31. సుగ్రీవరామాయణం

32. విభీషణరామాయణం

33. ఆనందరామాయణం

34. విచిత్రరామాయణం

35. మైరావణచరిత్ర

36. భాస్కరరామాయణం

37. దండకరామాయణం

38. దాశరథీవిలాసము

39. నిర్వచనరామాయణం
40. శ్రీరామకథామృతము
41. రామాయణ చరితమానసామృతం
42. లంకావిజయము
43. రామాయణ రత్నాకరము
44. మొల్లరామాయణము
45. గోపీనాథరామాయణం
46. రంగనాథరామాయణం
47. ఆంధ్రవాల్మీకి రామాయణములు చాలా కలవు
48. రామాయణకల్పవృక్షము
49. కట్టావరదరాజరామాయణము
50. శ్రీకృష్ణరామాయణం (శ్రీపాదక్రిష్టమూర్తిగారిది)
51. ధర్మసారరామాయణం
52. మానికొండరామాయణం
53. రామాభ్యుదయం
54. గోవిందరామాయణం (గోవిందాచార్యులు వారిది)
55. సుభద్రారామాయణం
56. సరస్వతీరామాయణం (చేబ్రోలుసరస్వతిగారిది)
57. యోగానందరామాయణం
58. ఆంజనేయరామాయణం (సీతారామాంజనేయులుగారిది)
59. రామాయణపరమార్థం
60. రామాయణ సుధాలహరి
61. జన ప్రియరామాయణం (పుటపర్తినారాయణాచార్యులు గారిది)
62. తులసీరామాయణం

**63.** (తుల సీరామాయణంపేరుతో తెలుగులో **10** మంది వ్రాశారు

**64.** శ్రీమద్రామాయణం శ్రీమద్వాల్మీకిరామాయణం

**65.** శ్రీమద్వాల్మీకి రామాయణం (చందూరివెంకటసుబ్రహ్మణ్యం గారిది)

**66.** వాల్మీకిరామాయణం మందరం

(వావిలి కొలనుసుబ్బారావు వ్రాసినది) వాల్మీకిరామాయణంలో **24000**వేల శ్లోకాలు ఉంటే తెలుగులో ఒక శ్లోకానికి ఒక పద్యంవలె **24000**వేల పద్యాలతో వ్రాసిన మహానుభావుడువారికి ఆంధ్రవాల్మీకి యనిపేరు

**67.** (సుందర చైతన్యులవారిది)చైతన్య రామాయణం

**68.** (వెంకయసూరిగారిది) సూరిరామాయణం

**69.** అనందరామాయణం।

**70.** రామాయణంలో పురుషార్థాలు

**71.** ఆనందరామాయణం

**72.** దండకరా మాయణము

రామాయణతత్వము శ్రీరామాయణములు ఇంకా ఎన్నోగలవు వేరే భాషలలో రామాయణాల్ని లెక్కపెట్టడం చాలా కష్టం ఎవరువ్రాసినా అన్నీ సత్యమేనని మనం నమ్మడం మన ధర్మం సంశయాత్మావినశ్యతి సంశయం సర్వవిధాలాదోషం ప్రస్తుతం వ్రాసే॥ రామాయణంలోరహస్యాలకు ॥ పైరామాయణాలలో నాకు సహకరించినవి చాలాగలవు నేనింకాకొన్ని రామాయణాలపేర్లు

రచయితలపేర్లు విస్తరణభీతిచే వ్రాయలేదని గమనింప ప్రార్థన పైన నేను తెల్పిన రామాయణాలు కొన్ని మాత్రమేగలవు రామాయణాలు ఇంకా కొన్నివేలు గలవు ప్రపంచంలో అన్ని భాషలలోనూ రామాయణాలు కలవు.

## సృష్టారంభము

శ్రీమహా విష్ణువు నాభినుండి బ్రహ్మజన్మించెను.

బ్రహ్మసంకల్పమాత్రంతో మరీచిమహర్షిని సృష్టించెను మరీచికి కశ్యపుడు కశ్యపునకు సూర్యుడు సూర్యునకు శ్రద్ధదేవుడు శ్రద్ధదేవునకు మనువుజన్మించాడు. మనువుకు ఇక్ష్వాకుడు ఆసూర్యవంశంలో ఇక్ష్వాకుడు చెప్పుకోదగ్గగొప్ప వ్యక్తి అయినందువల్లనే సూర్యవంశమని ఇక్ష్వాకువంశమని ప్రసిద్ధమైనది వశిష్టుడు మనువునుండి ఆరాజవంశానికి రాజపురోహితునిగా ప్రసిద్ధిగా కొనసాగుతున్నాడు.యీ ఇక్ష్వాకునికి నూరుమంది కుమారులు వారిలో వికుక్షికి, పురంజయుడు యీపురంజయుడు దేవదానవుల యుద్ధాలలో దేవతలకు తోడ్పడి రాక్షస సంహారంచేశి దేవతల గెలిపించిన ధీరుడు వీరిపుతృడు అనేనసుడు ఇతని పుతృడు పృథువు వీరిపుత్రృడు విశ్వగంధుడు విశ్వగందుని పుత్రుడు చంద్రుడు అతని కుమారుడు యవనాశ్వుడు వీరిపుత్రుడు శవస్తుడు వీరిపుత్రృడు బృహ దశ్వుడు వీరిపుతృడు కువల యాశ్వుడు వీరికి యవనాశ్వుడు సంతానాభిలాషియై యాగంచేయగా రుత్విక్కులు రాజుగార్కి సంతానంనిమిత్తమై దివ్యమంత్ర జలంతయారుచేశి ఆజలాన్ని రాజు భార్యలకిచ్చునట్లు ప్రయత్నం చేశి యాగశాలలో భద్రపరచియుంచగా ఆరాత్రి మహారాజుకు మెలకువవచ్చి దాహమేయగా అటూఇటుచూశి ఆమంత్రజలాన్ని మహారాజుత్రాగెను.

## మాంధాత జననం

ఉదయం రుషీశ్వరులు వెళ్ళిచూడగా మంత్రజలంలేదు యీమంత్రజల యేమైనదని ప్రశ్నించగా మహారాజు రాత్రిదాహమేయగా నే నేత్రాగితినని తెల్పెను రుషీశ్వరులు ఆశ్చర్యపడి దైవనిర్ణయమెట్లున్నదో అన్నింటికీ దేవుడేదిక్కని అంతాదైవాన్ని స్మరించుకున్నారు ఇట్లందరు ఆలోచిస్తుండగానే యవనాశ్వ మహారాజుకడుపు ప్రక్కలు చేసుకొని మగశిశువు జన్మించాడు అట్లుకడుపుచీల్చు కొని శిశువు జన్మించినామహారాజు మరణించలేదు దైవానుగ్రహం రుషుల అనుగ్రహం ఉన్నవారికి కొదవేముంటుంది. ఆశిశువుకు మాంధాతయని రుషీశ్వరులు నామకరణము చేశారు యీమాంధాత గొప్ప పరాక్రమవంతుడు

త్యాగశీలి సచ్ఛీల వంతుడై "రావణాసురుడు లాంటి దుష్టుల దండించి" రాజ్యపరిపాలనచేశాడు బిందు మతియను రాచకన్యను వివాహమాడి అనేక యజ్ఞయాగాదులు చేస్తూదేవతల సంతృప్తిపరుస్తూదానధర్మాలతో ప్రజలసంతృప్తి పరుస్తూ కృతాయుగాలంకారుడై చిరకీర్తి ప్రతిష్టలు సంపాదించిన రాజేంద్రుడు మాంధాత "మాంధాతశ్చమహీపతేకృత యుగాలం కారభూతో గతం॥ అవి చరిత్రలో ప్రఖ్యాతివొందిన భూపాలుడా మాంధాత మాంధాతకుబిందుమతి యందు పురుకుత్సుడు అంబరీషుడు ముచికుందుడనే పుత్రులు వీరుచక్రవర్తులు జగత్ప్రసిద్ధులు వీరుగాక యాబైమంది పుత్రికలు మంచిరూప విద్యాపారంగతులు జన్మిస్తారు వీరిని మహాతపోనిష్టా గరిష్టుడు సౌబరి అను మహర్షి వీరందరినీ వివాహమాడి. వారికి భూలోకంలో ఇంద్రవైభవాలు భోగ భాగ్యాలు అను గ్రహించిన తపోధనుడా మహర్షి అప్పుడు మాంధాత పుత్రుడైన అంబరీషున్ని మహారాజుగా పట్టముగట్టెను యీ అంబరీషుడు జగత్ప్రసిద్ధుడు గొప్ప విష్ణు భక్తుడు వీరిభక్తికి సంతోషించి శ్రీమహా విష్ణువు అంబరీషునికి రక్షణగా తన సుదర్శన చక్రమునే ఇచ్చెను ఆచక్రము చరిత్రదుర్వాసుని చరిత్ర భాగవతంలో వివరంగా దర్శించవచ్చు యీ అంబరీషునకు యవనాశ్వుండు వీరికి హారితుండు మాంధాత రెండవపుత్రుడు పురుకుత్సుడు పురుకుత్సునకు త్రసదశ్యుండు వీరికి అనరణ్యుండు జనియించిది.

## అనరణ్యుని చరిత్ర

యీ అనరణ్యుండు మహా పరాక్రమవంతుడు గొప్పదాతగా రాజ్యమేలు చుండెను యీ అనరణ్యమహారాజుకురావణాసురునకు ఘోరయుద్ధం జరుగుతుంది ఆయుద్ధంలో వరబలగర్వితు డగుటచేతను రావణుడు ఎవరికీ సంహరింప సాధ్యం కానికారణంగా యీ అనరణ్యుడు రావణుని చేతిలో ఓడి సంహరింపబడుతాడు అట్లు సంహరింప బడుతూ క్రూరుడవైన ఓరావణాభవిష్యత్తులో నావంశంలో పుట్టిన వాని చేతనే నీవు నీవంశం పూర్తిగా

నాశన మౌతుందని శపిస్తాడు ఆయన అంత సత్యసంధుడు జగత్ప్రసిద్ధుడు యీ అనరణ్యునకు హర్యశ్వుడు వీరికి అరుణుడు అరుణినికి త్రిబంధనుడు త్రిబంధనునకు సత్యవ్రతుడు యీసత్యవ్రతుడే త్రిశంకుడను పేరుతో చిరకీర్తి ప్రతిష్టలు పొంది ఇప్పటకీజీవించి యున్నాడు యీత్రిశంక మహారాజు తనపురోహితుడైన వశిష్టునితో యీశరీరంతోనే స్వర్గానికి పోవాలనేకోరికయున్నది ఆనాకోరిక తీర్చమనికోరగా ఆదిసాధ్యంకాదంటాడు వశిష్టుడు యీవిషయమై విశ్వామిత్రుని కోరగా పట్టుదలతో ఒక మహాయజ్ఞం చేయతల పెట్టి రుషీశ్వరుల నాహ్వానించ చండాలుడు యజ్ఞంచేయడం క్షత్రియుడు యజ్ఞం చేయించు టయాయని ఎవ్వరూరారు త్రిశంకునకు చండాలుగా శపించబడి నాడు అప్పుడు మహాపట్టుదల కలవిశ్వామిత్రుడు అందరు రుత్విక్కులుగా తానే తయారయి యజ్ఞంచేశిత్రిశంకుడిని స్వరానికి పంపగా అక్కడ స్వర్గద్వారంలో ద్వార పాలకులు వెనక్కుత్రోయగా త్రిశంకుడు మహర్షీ అంటూ ఆర్తనాదంచేయగా విశ్వామిత్రుడు ఆగు అని అక్కడే నిలిపి యీత్రిశంకుని కొరకై క్రొత్త స్వర్గాన్నే సృష్టిస్తాడు విశ్వామిత్రుడు ఆ క్రొత్త స్వర్గంలో త్రిశంకుడు ఇప్పటికీ ఉన్నాడని శాస్త్రాలు తెలుపుతున్నాయి.

## హరిశ్చంద్రుని చరిత్ర

యీత్రిశంకుని పుత్రుడు హరిశ్చంద్రుడు సూర్యవంశంలో అత్యంత గొప్పకీర్తి వంతుడు సత్యసంధునిగా జగత్తులో కీర్తి ప్రతిష్టలు ఆచంద్రార్కంగా నిలిపిన మహానుభావుడు హరిశ్చంద్రుడు యీ మహారాజుతో అబద్ధ మాడించుటకై విశ్వామిత్రుడు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తాడు అందులో భాగంగా ఆవిశ్వామిత్రునకు తోడుగా కాలకౌశికునిగా యీశ్వరుడు కలహకంఠిగా పార్వతి వీరబాహుడుగా యమధర్మరాజు వీరలసాహాయ్యాలతో ఎన్నివిధాలుగానో కష్టపరంపరలకు గురిచేసినా అబద్ధ మాడనిధీరో దాత్తుడు హరిశ్చంద్రచక్రవర్తి

యీ హరిశ్చంద్రునకు  రోహితుడు రోహితునకు హరితుండు హరితునకు చంపూనామధేయుడు చంపువునకు సుదేవుడు సుదేవునకు విజయుండు విజయునకు రురుకుండు రురుకునకునృకుండు నృకునకు బాహుకుండు జన్మించిరి

## సగదచక్రవర్తి చరిత్ర

బాహుకునకు సగరుడు యీసగరుడు గొప్పకీర్తివంతుడై చక్రవర్తి అయ్యాడు అలా చక్రవర్తి అయి రాజ్యవిస్తరణచేసి భూమండలాన్నంతా ఏకచ్ఛత్రాధిపత్యంగా రాజ్యమేలుతూశతాశ్వమేధం చేయాలని నిశ్చయించి ఆశతాశ్వమేధం పూర్తి చేయు సందర్భంగా శతాశ్వమేధం పూర్తి చేస్తే నాఇంద్రపదవికైవసం చేసుకుంటాడు నాపదవినికోల్పోవలసి వస్తుందనే భయంతో ఇంద్రుడు అశ్వాన్ని అపహరించి పాతాళలోకంలో దాచాడు దేవేంద్రుడు ఆ అశ్వాన్ని వెదుకుటకు సగరుని పుత్రులంతా వెళ్ళిభూలోకంలో  ఎక్కడాయజ్ఞాశ్వంకనుపించనందువల్ల  భూమినిత్రవ్వుతూపాతాళానికి వెళ్ళగా అక్కడ కపిలమహర్షి ఆశ్రమంలో గుర్రాన్ని దర్శించి ఆకపిలుడే దొంగయని ఆసగరపుత్రులు **60**వేల మంది ఆయుధాలతో కపిలునిపై దండయాత్రకు వెళ్ళగా ఆకపిలుడు వీరినితీ క్షణంగా దర్శించగానే **60**వేల మంది కాలిబూడిదయైనారు సాధువులను రుషులను బాధించువారు ఎట్లు బాగుపడగలరు యీ సగరునకు సమంజసుడు అసమంజసునికి పుత్రుడు అంశుమంతుడు యీ అంశుమంతున్ని పిలిచి మీ తండ్రులు యజ్ఞాశ్వాన్ని వెతుకుటకు వెళ్ళి వాళ్ళురాలేదు నీవు వెళ్ళి అశ్వాన్ని తెచ్చినా అశ్వమేధ యాగంపూర్తి చేయించేది నీబాధ్యతే, అని తెల్పగా ఆబాధ్యత తీసుకొని యాగాశ్వం కొరకై వెళ్ళి తండ్రులుత్రవ్విన భూద్వారం ద్వారా వెళ్ళి కపిలమహర్షిని దర్శించి అక్కడ ఉన్నగుర్రాన్ని చూసి కపిల మహర్షికి నమస్కరించగా ఆయన కరుణించి గుర్రాన్నికొనిపొమ్ము మీతాతగారి యాగం పూర్తిచేయుము మీ తండ్రులు అహంకారంతో నాపైకి వచ్చి నాకోపాగ్నికి భస్మమైనారని తెల్పగా వారి బూడిదరాశుల దర్శించివారికి పుణ్యగతులు కలిగే

మార్గం తెలుపమని కోరగా ఆకాశగంగను రప్పించి వీరిబూడిదరాసులపై ఆ పావన గంగానదిని ప్రవహింపచేస్తే వారికి ఉత్తమగతులు కలుగునని తెలుసుకొని అశ్వాన్నితెచ్చి అశ్వమేధ యాగం పూర్తిచేసి సగరుండు అంశుమంతునికి రాజ్యపట్టంబుగట్టి సగరుండు ముక్తుడైన తర్వాత అంశుమంతుడు తండ్రులకు ఉత్తమగతులు కల్పించుటకై ఆకాశగంగకై తపస్సు చేసి సఫలీకృతుడుకాలేక అంశుమంతుడు పరమపదించెను

## భగీరథుడు ఆకాశగంగను తెచ్చుట

యీ అంశుమంతుని పుత్రుడు దిలీపుడు తండ్రిచేయబూనిన పనితాను చేయుదలంచి యీతడును తపస్సు చేసూ్తా సఫలీకృతుడు కాలేక వీరునుపరమపదించిరి వీరిపుత్రుడు భగీరథుడు వారి తండ్రులు ఆకాశగంగను తేచ్చే ప్రయత్నంతో సఫలీకృతులు కాలేక పోయినారని ఆపని ఎంతకష్టమైనా దానిని సాధించాలని దృఢ నిశ్చయుడై తపస్సుకు అరణ్యానికి వెళ్ళి ఘోరతపస్సు చేయగా గంగాదేవి ప్రత్యక్షమై వత్సా ఏమినీ కోరిక అనగా అమ్మాదయామయీ భూలోకంలో మాతాతల భస్మరాసులపై ప్రవహించి వారికి ఉత్తమ గతులు ప్రసాదించవలెనని కోరగా బాబూనేను ఆకాశంనుండి భూమికి దిగిన నాధాటికి ఏవీ భరించలేవు నాధాటకి యీశ్వరుడే భరించగలడు వారిని యేర్పాటుచే సుకొమ్మనగా మరలా యీశ్వరుని కొరకై తపస్సుచేసి ఇలా ఎన్నెన్నో ఆటంకాలను అధిగమించి గంగను వారితండ్రుల పై ప్రవహింపచేసి సఫలీకృతుడైనాడు భగీరథుడు ఆసూర్యవంశంలో చాలా ముఖ్యుడీ భగీరథుడు అప్పటి నుండి గట్టి ప్రయత్నం చేయువారిని భగీరథ ప్రయత్నం అని అంటారు.

ఆభగీరథునకు శ్రుతుండును శ్రుతునకు నాభావరుండును నాభావరునకు సింధు ద్వీపుందును సింధుద్వీపునకు నయుతాయువును నయుతాయువునకు రుతుపర్ణుండును జన్మించిరి యీ రుతుపర్ణుడు ప్రసిద్ధుడు వీరు నలచక్రవర్తి

అరణ్యావాసం చేయునపుడు బాహుకుడను పేరుతో యీ రుతుపర్ణుని దగ్గెర వంటల వాడుగా ఉండి దమయంతీ ద్వితీయ స్వయంవరం రేపే జరుగుచున్నదే ఆయోధ్యనుండి విదర్భకు వెళ్ళలేమే అని ఆలోచిస్తూవుంటే బాహుకునిపేరుతో నున్ననలుడు నేనుమిమ్ముల రేపటికి విదర్భకు చేరుస్తాననగా సరేనని ఆరథంపై వెళ్ళుతూ రుతుపర్ణుడు తనకు తెలిసిన యక్షహృ దయం అనే విద్యగూర్చి తెల్పి ఆవిద్య బాహుకునకు తెల్పిబాహుకుని నుండి అశ్వహృదయం తెలుసుకున్నవాడు యీరుతుపర్ణుడు.

ఆ రుతుపర్ణునకు సర్వకాముండును సర్వకామునకు సుదాముండును సుదామునకు మిత్ర సహుండును మిత్రసఖునకు కల్మాషపాదుండును కల్మాషపాదునకు నశ్మకుండును అతనికి మూలకుండును పుట్టె యీమూలకునకు నారీకవచుండను పేరునుకలదు యీమూలకునకు విశ్వవహుండుపుట్టె విశ్వవహునకు ఖట్వాంగుడు జన్మించె యీఖట్వాంగుడు. తన ఆయుఃప్రమాణం $2^1/_2$ ఘడియలని తెలిసి రెండున్నర ఘడియలలో సర్వసంగ పరిత్యాగంచేశిమోక్షం పొందిన మహోఘనుడు ఖట్వాంగుడు ఆ ఖట్వాంగునకు దీర్ఘబాహుండును దీర్ఘ భాహునకు రఘువు జన్మించాడు.

## రఘు మహారాజుచరిత్ర

ఈ రఘు మహారాజు సూర్యవంశంలో అత్యంత ప్రముఖుడు.దిలీపుడు హరిశ్చంద్రుడు భగీరథుడు అంబరీషులకు తీసిపోని మహాశ్రేష్టుడు రఘు మహారాజు ఈ రఘుమహారాజు ఒకరోజు సూర్యోదయంలో సూర్యునకు అర్ఘ్యం వదలుతుండగా వీరికి ఎడమ ప్రక్కన సుదూరంలో పులి అవును సంహరించే ప్రయత్నంచేస్తూ ఉండడం ఆయన హృదయంలో మెదిలింది వెంటనే రఘు మహారాజుతనచేతిలోని నీళ్ళను ఎడమప్రక్కకు చల్లగా ఆనీళ్ళు 'ఆయుధాల వలె వెళ్ళిపులిని సంహరించి గోవునుకాపాడినవట ఈ దృశ్యాన్ని దర్శించిన మంత్రులు

సామంతులు ఈ దృశ్యాన్ని దర్శించి ఆశ్చర్యపడి మహారాజా ఆ నీళ్ళను దక్షిణ దిశకుకూడ కొద్దిగ చల్లండి మహారాజా అని అడుగ దక్షిణ దిక్కుకు ఎందుకు చల్లవలెనని అడుగ మహారాజా దక్షిణ దిక్కునరావణుడనే దుర్మార్గుడు ప్రజలను చాలా బాధించుతూ అందరినీ సంహరిస్తున్నాడు అతడు చాలా ప్రజాకంటకుడు గనుక ఆమంత్ర జలం ఇక్కడా చల్లితే అతని సంహారంతో దేశం సుభిక్షంగా ఉంటుంది అని కోరగా చిన్నగా చిరునవ్వునవ్వి అవసరంలేదులే మావంశం లోననే శ్రీరాముడు జన్మిస్తాడు అతడు బాణాలతో సంహరిస్తాడు అతనిచే సంహరింప బడుతాడని భవిష్యత్తు తెల్పిన జ్ఞాని రఘు మహారాజు అతడు గొప్ప శక్తిమంతుడేగాక ధాత సత్యవ్రతుడు అనుటకు మరియొక్క ఉదాహరణ.

## రఘు మహారాజు దాన విశేషం

ఆకాలంలో వరతంతు అను ఒక మహా ముని ఆశ్రమ వాసంగడుపుతూ శిష్యులకు విద్యాబోధనలు చేస్తూ తపస్సు చేసుకుంటూ ప్రశాంతజీవితం గడుపుతూ ఉంటాడు వీరి దగ్గెర "కౌత్సుకుడు" అనుశిష్యుడు భక్తి శ్రద్దలతో గురువును సేవిస్తూ చక్కగావిద్యాభ్యాసం చేస్తూ అనతికాలంలో గురువు అనుగ్రహంవల్లను శిష్యుని శ్రద్ధ వల్లను సంపూర్ణ విద్యావంతుడౌతాడు అప్పుడు గురువు శిష్యుని పిలిచి బాబూ కౌత్సుకా నీకు విద్యాబ్యాసం పూర్తి అయినది నీవు ఇంటకి వెళ్ళి తల్లితండ్రులను సేవిస్తూ వివాహం చేసుకొని గృహస్థ జీవితం గడువుతూ విద్యార్థులకు విద్యాదానంచేస్తూ సుఖంగా జీవించమని గురువుసెల వివ్వగా ఈ శిష్యుడు కౌత్సికుడు గురువుకు సవినయంగా నమస్కరిస్తూ స్వామీ నన్నింత విద్యావంతునిగా తీర్చిదిద్దిన మిమ్ములనెంతని ప్రశంసింపగలను అనేకానేకవిద్యలలో నన్ను కృతార్ధుని చేశిన మీకేదేని గురుదక్షిణ ఇవ్వాలని నామనస్సు ఉవ్విళ్ళూరుచున్నది కనుక ఏదేని గురుదక్షిణ ఇవ్వనిదే నాకు తృప్తి ఉండదని మరీ కోరగా బాబూ నాకేమి గురుదక్షిణ అవసరంలేదు అటువంటి ప్రతిఫలాలు కోరి

నేను నీకు విద్యనేర్పించలేదు అంటాడు వరతంతుమహాముని లేదు స్వామీ మీరేమైనా కోరాలి అదినేనివ్వాలి అని మళ్ళీ శిష్యుడు కోరగా గురువుకోపిస్తూ సరే నానుండి 18 విద్యలు నేర్చావు 18 లక్షలు బంగారునాణెములను తెచ్చి ఇవ్వమంటాడు గురువుగారు అలాగేస్వామీ అంటూ పాదనమస్కారం చేసి బయల్దేరుతాడు ఆకౌత్సుకుడు అతి బీదవాడు మాగురువును అంత బలాత్కరించి గరుదక్షిణ కోరమని వారు కోరిన తర్వాత గురు దక్షిణ ఇవ్వకపోతే ఎలా అంటూ ఆలోచిస్తూ అప్పటి రాజులలో గొప్పదాత రఘుమహా రాజని విన్నాడుగనుక ఈకార్యార్థమై అయోధ్యానగరానికి వెళ్ళి రఘుమహారాజును దర్శిస్తాడు కౌత్సికుడు ఆరఘు మహారాజు ఈ రుషికుమారునికి అర్ఘ్య పాద్యాదులనిచ్చుటకు మట్టి పాత్రలతో నీళ్ళు తీసుకొని వస్తాడు. ఆమహారాజు ఐశ్వర్యమంతా ఆమట్టిపాత్రలను చూడగానే అర్థమైంది రుషికుమారునకు ఆవిధంగా అర్ఘ్యపాద్యాదులిచ్చి రుషికుమారా మీ గురువుగారు వారి ఆశ్రమం ఆశ్రమంలో విద్యార్థులు అందరూక్షేమమేనా మీకు విద్యాభివృద్ధి మంచిగా సాగుచున్నదా మీరు మా అయోధ్యకు రావడం వల్ల మేము మాపట్టణం ధన్యమైనది రుషి కుమారా మీరు ఏమి కార్యార్థంగా వచ్చినారో తెలియజేయండి మీ కోర్కెను తీర్చే అవకాశాన్ని నాకు ప్రసాదించండి అంటూ వినయంగా కోరుతాడు రఘు మహారాజు కౌత్సుకుని గూర్చి ఇంకొక కథ కూడాకలదు వరతంతు మహాముని శిష్యుడైన కౌత్సికుడు గురుదక్షిణ ఇచ్చుటకై రఘు మహారాజును అర్థించగా ఆరఘు మహారాజుకౌత్సుకుని తన దగ్గెర ఉంచుకొని దేవేంద్రుని దగ్గెరకు దూతను పంపగా ఇంద్రుడు తన దగ్గెర అంతధనం లేదని చెప్పెను అప్పుడు కుబేరునిదగ్గెరకు దూతను పంపగా కుబేరుడు ఆదూతతో శమీవృక్షాన్ని ఇచ్చి పంపుతాడు ఆశమీ వృక్షం అయోధ్యలో బంగారునాణెముల వర్షం కురిపిస్తుంది. ఆధనాన్నంతాకౌత్సుకునకు అందజేస్తే ఆకౌత్సుకుడు ఆధనాన్ని భీదలకు చాలా ధనాన్ని పంచి గురువు కోరిన ధనాన్ని గురువకు సమర్పించి గురుదక్షిణ సమర్పించి

గురువు అను గ్రహపాత్రుడౌతాడు  అందుచేతనే నేటికీ విజయదశిమిరోజు శమీపత్తెరను అందరు బంగారని అందురు ఈయన పేరుతోనే శ్రీరామునికి రఘురాముడని పేరు.

అప్పుడు కౌత్సుకుడు ఈ మహారాజు మాటలకు సంతసిస్తూ ఆయన ఆర్థిక పరిస్థితుల గూర్చిచింతిస్తూ అడుగుటకు సంశయిస్తాడు మునికుమారుడు ఆరఘు మహారాజు ఎందుకు నిర్ధనుడైనాడనగా ఆరఘు మహారాజు ఇంతకు ముందే సర్వజిద్యాగం అనే ఒకమహాయాగంచేసి తన చెంత ఏమీ మిగుల్చుకోకుండ సర్వస్వం దానం చేసి నిర్ధనుడైనాడు ఆరఘు మహారాజు నిర్ధనుడైనా సముద్రమంత గంభీరంగాయున్నాడు ఆమహాధాత ఆకౌత్సుకుని అభిప్రాయం గ్రహించిన మహారాజు రుషికుమారా నీవేమీ సంశయింపక అడుగుము తప్పకనీ కోర్కెనెరవేర్చుడం నాధర్మం అని వత్తిడి చేయగా తనకూ తనగురువుకూ జరిగిన సంభాషణ అంతయు తెల్పి మహారాజామీరేమీ బాధపడకండి నేనింకెక్కడికైనా వెళ్ళి ఎవరినైనా అర్థించి గురుదేవులు సెలవిచ్చిన ధన మిచ్చినేను కృతార్థుడనౌతానని బయల్దేరబోగా ఆగు రుషికుమారా అర్థిజనులను ఒట్టిచేతులతో పంపే అసమర్థులు కారీసూర్యవంశ ప్రభువులు రుషికుమారా నీవుమావిడిదిలో హాయిగా విశ్రాంతి తీసుకోండి మీగురువులు కోరినంత ధనమిచ్చి మిమ్ములను మీగురువులను సంతృప్తి చేయనిమా జన్మవ్యర్థమంటూ వారిని విడిదికిపంపితాను ఏకాంత మందిరంలో మహా మంత్రులతో అత్యవసర సమావేశం చేసి రేపు ఉదయమే కుబేరునిపై దండయాత్రకుయేర్పాటు చేయండి కుబేరుని జయించి ఆధనం తెచ్చినగాని అతిథిని సంతృప్తిపరచలేమని సమాలోచనలు చేసి ఆపూట సభ ముగిస్తాడు.

ఈ రఘు మహారాజు యుద్ధ ప్రయత్నం కుబేరునికి ఎలా తెలిసిందోగాని కుబేరునికి తెలిసింది ఆ కుబేరుడు కూడా అత్యవసర సమావేశం చేసి

పరహితరతిమతి యుతుడగు రఘుమహారాజుతో యుద్ధం చేసి వారి చేతిలో ఓడి సర్వం సహా ఐశ్వర్యమంతా కోల్పోయేదాని కంటే వారుమనపై దండయాత్ర చేయకముందే వారికి తగినంత ధనమిచ్చి వారిని సంతృప్తి పరచి మన మాన ప్రాణాలుకాపాడుకోవడం మంచిదని నిర్ణయంచి రఘు మహారాజుగారి ధనాగారం ముందు అదేరాత్రే బంగారు నాణెముల వర్షంకురిపిస్తాడు కుబేరుడు ఉదయంలేచి చూచేసరికి బంగారునాణెములు గొప్పదిన్నెగా దర్శనమిచ్చాయి ఈ విషయాన్ని మంత్రులు వెళ్ళి రఘు మహారాజుకు తెల్పగా మహారాజు చాలా సంతోషించి కుబేరుడు మనకు చాలాపని తగ్గించినాడు అని సంతోషిస్తూ రుషి కుమారుడైన కౌత్సకుని రప్పించి మునికుమారా ఇదిగో మీ నిమిత్తమై ప్రయత్నం చేయగా కుబేరుడు పంపిన ఈ ధనమంతయు ఏనుగులపైనా గుఱ్రాలపైనా బండ్లపైనా ఎత్తించి పంపుతాను. సంతోషంగా స్వీకరించండి అని కోరగా రుషి కుమారుడు అదేమిటి మహారాజా మాగురువుగారు కోరిన తగినంత ధనం మాత్రమేకాని ఇంత ఎక్కువ ధనం నాకెందుకు అంటాడు రుషిపుత్రుడు లేదు రుషికుమారా నీ కొరకై ప్రయత్నంచేయగా వచ్చినదంతా నీకేనంటాడు రఘు మహారాజు ఇంతధనం నాకెందుకని ముని పుత్రుడు వీరి వాదం వీరినిర్మల గుణాలను నిస్వార్థ గుణానికి మంత్రులు ప్రజలు ఆనందపరవశులైనారు మాగురువు కోరినంత కంటే ఎక్కువ నాకు వలదని కౌత్సకుడు కోరగా ఆయన కోరినంత ధనం ఆయనకిచ్చి మిగిలిన ధనంబునంతయు ధనాగారంలో జమచేస్తారు మంత్రులు రఘుమహారాజు శౌర్యంలోనూ పరాక్రమంలోనూ నియమ నిష్టాగరిష్టలలోనూ దాన ధర్మాలలోనూ సాటిలేనట్టి సచ్ఛీలుడు రఘు మహారాజు అందువలనే ఆవంశమునకు రఘువంశమని పేరువచ్చినది అత్యంతప్రసిద్ధులలో వీరును ముఖ్యులు వారిలో హరిశ్చంద్రుడు భగీరథుడు దిలీపుడు మొదలగు వారుండినా అందరిలో శ్రీరాముడు అందరినీమించిన కీర్తి ప్రతిష్టలు పొందిన వాడాయెను ఆ రఘు మహారాజుకు బృధశ్రవుండును బృధశ్రవునకు నజుండును నజునకు దశరథుండును దశరథునకు

రామాయణ కర్తనారాయణాంశ సంభూతుడు శ్రీరామచంద్రుడు జన్మించెను.

ఆ మహానుభావుని చరిత్రలే ఈ రామాయణాలు.

## రామాయణమంతా మూడుతోనే ముగుస్తుంది

## : బాలకాండ :

దశరథుని పట్టణం పేరు అయోధ్య మూడు అక్షరాలు దశరథుని పట్ట పురాణులు 3రు వారిపేర్లు మూడు అక్షరాలే కౌసల్య సుమిత్రకైకేయి శ్రీరామనామం మూడక్షరాలే శ్రీరాముని సోదరులు ముప్వురే వారి పేర్లలో అక్షరాలు మూడే లక్ష్మణ భరత శతృఘ్న సీతమ్మకు మూడుపేర్లు జానకిమైధిలి వైదేహి ఈ పేర్లూ మూడక్షరాలే సీత జన్మించిన పట్టణం పేరు మిధిల మూడక్షరాలే సీతాదేవికి చెల్లెంద్రు ముప్వురే వారు ఊర్మిళ మాండవి శృతకీర్తి శ్రీరామునకు గురువులు ముప్వురేవారు వశిష్టుడు విశ్వామిత్రుడు అగశ్ట్యుడు విశ్వామిత్రుని యాగసంరక్షణకు వెళ్ళినవారు ముప్వురే శ్రీరాముడు లక్ష్మణుడు విశ్వామిత్రుడు సీతాదేవిని వివాహ మాడుటకు ముందు చేసినఘన కార్యములు మాడు 1. తాటక సంహారం 2. అహల్యాశాపవిమోచనం 3.శివధనుర్భంగము సీతారాముల కల్యాణానికి పురోహితులు ముప్వురువారు వశిష్టుడు విశ్వామితృడు శతానందుడు రామాయణమున రాజులు ముప్వురు దశరథుడు జనకుడు కుశధ్వజుడు వివాహ నిర్వాహకులు ముప్వురు దశరథుడు జనకుడు కుశధ్వజుడు.

## అయోధ్యాకాండ

శ్రీరాముని వనవాస కారకులు ముప్వురు దేవతలు 1. మందర 2 కైక 3 శ్రీరామవనవాసమునకు విముఖులు ముప్వురు 1 దశరథుడు 2 కౌసల్య 3 లక్ష్మణుడు అరణ్యావాసం వెళ్ళినవారు 3 సీత రాముడు లక్ష్మణుడు గంగానదిని దాటించిన నావికుడు గుహుదు మూడక్షరాలే శృంగబేరిపురమున శ్రీరామునకు

కాపలాగానున్నవారు ముగ్గురు 1 గుహుడు 2 సుమంత్రుడు 3 లక్ష్మణుడు అరణ్యవాసంలో శ్రీరాముడు దర్శించిన నదులు మూడు తమ సానది, గంగానది యమునానది దశరథుని యొక్క శబ్ధవేది బాణం వలన ప్రాణం వదలిన వారుముగ్గురు శ్రవణ కుమారుడు ఆయన తల్లి ఆయన తండ్రి దండుతో శ్రీరామునిచెంతకు బయలుదేరిన భరతుని శంకించిన వారు ముగ్గురు 1 గుహుడు 2 లక్ష్మణుడు 3 భరద్వాజుడు భరద్వాజా శ్రమమున భరతునకు అతిధ్యం ఒనరించినపుడు గానంచేసిన వారు ముగ్గురు 1 నారదుడు 2 తుంబురుడు 3 గోపుడు చిత్రకూటమున భరతుని అనున యిస్తూ శ్రీరాముడు చెప్పిన మాటలు మూడు 1 నీకు అయోధ్యపాలనము 1 నాకు మునిపుంగవుల వన్య ప్రాణుల రక్షించుట 2 నీకు రాజచ్ఛత్రము నీడనిచ్చును నాకువృక్షరాజములు నీడనిచ్చును 3నీకు శతృఘ్నుడుతోడు నీడగాఉంటాడు నాకు లక్ష్మణుడు తోడునీడగాఉంటాడు. శ్రీరామచంద్రునకు పట్టాభిషేకమునకు ముందురోజు దశరథ మహారాజు తెల్పిన హిత వచనాలు మూడు 1 అనర్ధాలకు కారణాలు కోరికలు 2 వినయము పవిత్రత కలిగి యుండవలెను 3 జితేంద్రియునకు సాధించరానివేవీలేవు.

## అరణ్యకాండ

సీతారామలక్ష్మణులు నివసించిన ప్రదేశాలు మూడు 1 చిత్రకూటము 2 పంచవటి 3 ప్రశ్రవణ పర్వత ప్రాంతాలు; సీతాపహరణమును గూర్చి తెలిపిన వారు ముగ్గురు 1 జటాయువు 2 సుగ్రీవుడు 3 సంపాతి. రాముని దర్శించి మోక్షము పొందినవారు ముగ్గురు 1 శరభంగ మహాముని 2 సుతీక్ష్ణ మహాముని 3 భక్త. శబరి శబరిపేరులోనూ 3 అక్షరాలే ఈమె ఎంగిలిపండ్లతో రామునకు ఆహారం పెట్టిన ఉత్తమ భక్తురాలు శ్రీరామునితో దహన సంస్కారములు పొందిముక్తి బొందిన వారు ముగ్గురు వారు 1 జటాయువు 2 విరాధుడు 3 కబంధుడు తండ్రికి దహన సంస్కారాలు చేయలేక పోయాడుకాని ఆభాగ్యం

ఈముప్వురకు అబ్బింది. సీతాదేవి వలన రామకథను విన్నవారు ముప్వురు 1 అనసూయ 2 సన్యాషవేషధారి రావణుడు 3 లంకానగరంలో హనుమంతుడు జనస్థానంలో శ్రీరామునితో యుద్ధంచేసినవారు 1 ఖరుడు 2 దూషణుడు 3 విశారుడు వానర సైన్యంలో పరాక్రమవంతులు ముఖ్యులు ముప్వురు 1 సుగ్రీవుడు 2 అంజనేయుడు 3 అంగదుడు రామసుగ్రీవుల మైత్రీబంధము ఏర్పరచు కొనినప్పుడు కలిగినశకునములు 3 కిష్కింధలో వాలి ఎడమకన్ను అదిరినది 1 లంకలో రావణుని ఎడమకన్ను అదిరినది 2 అశోకవనములో సీతాదేవి ఎడమకన్ను అదిరినది 3 వాలిచేసంహరించబడిన మహావీరులు ముప్వురు 1 దుందుభిరాక్షసుడు 2మాయావి రాక్షసుడు 3 గోలభుడు గంధర్వుడు సీతను వెదుకుటకు దక్షిణ దిశకు వెళ్లిన వారిలో ప్రముఖులు 1 అంగదుడు 2 ఆంజనేయుడు 3 జాంబవంతుడు సీతను వెదకుటకు వెళ్ళి చెప్పిన గడువులోపల వచ్చి చేరిన వారుముప్వురు 1 తూర్పున ఐనతుడు పడమర 2సుషేణుడు ఉత్తరమున 3 శతావలి.

## సుందరకాండ

ఆంజనేయుడు సముద్రం దాటునప్పుడు అడ్డగించిన వారు ముప్వురు 1మైనాకుడు 2 సురస 3 సింహిక సీతకు హనుమంతుడు చెప్పిన విషయాలు మూడు 1 కాకాసురుని శ్రీరాముడు శిక్షించుట 2 మణిశిలతో తిలకందిద్దుట 3 చూడామణిని ఇచ్చి దాని విషయమును తెల్పుట హనుమంతుడు లంకలో అశోకవనంలో ఉన్న సీతాదేవిని చూసితాను రామదూతనని తెల్పుటకు చేసిన ప్రయత్నములు మూడు 1 రామకథాగానం 2 నిజరూపమును చూపుట 3 అంగులీయకమును ఇచ్చుట హనుమంతుడు లంకలో చేసిన ఘనకార్యములు మూడు 1 అశోకవనంలో సీతను దర్శించుట 2 లంకలో రాక్షసులను జంపివారి బలంబుల నెరుంగుట 3 లంకానగరాన్ని దహనంచేయుట

# యుద్ధకాండ

లంకానగరంలో ప్రకృతి సిద్ధములైన దుర్గములు 3

1 జలదుర్గము 2 గిరిదుర్గము 3 వనదుర్గము (అనగాజలము) లంకలో నిర్మాణము చేసిన దుర్గములు మూడు 1 అగడ్త 2 కోటగోడ 3సైన్య సమూహము లంకానగరంలో ముఖ్యమైన వీరులు ముప్పురు 1 రావణుడు 2 కుంభకర్ణుడు. మేఘనాధుడు (ఇందజిత్తు) బ్రహ్మను గూర్చి తపస్సు చేసి వరాలు పొందినవారు ముప్పురు 1 రావణుడు 2 కుంభకర్ణుడు 3 విభీషణుడు రామదండులోని బలములు3. 1 వానరసేన 2 భల్లూకసేన 3 గోళాంగులు శ్రీరామునకుయుద్ధంలో సహాయపడిన వీరులు ముప్పురు 1 సుగ్రీవుడు 2 అంగదుడు 3 హనుమంతుడు లంకానగరంలో సీతకు సాయపడిన వారు ముప్పురు 1 ఇంద్రుడు 2 సరమ 3 త్రిజట సీతను రామున కిచ్చిశరణు వేడమని సలహా ఇచ్చిన వారుముప్పురు 1 విభీషణుడు 2 మండోదరి 3 మాల్యవంతుడురావణుని తల్లి తండ్రి యుద్ధ సమయంలో రావణుని మోసకృత్యములు 3. 1 సీతకు మాయారాముల శిరసుచూపి రాముడు మరణించెనని చెప్పుట 2 నాగ పాశ బద్ధులై భూమిపై పడియున్నరామ లక్ష్మణులను సీతకు చూపి మరణించినారని తెల్పుట ఆంజనేయుని ఎదుట మాయాసీతను మేఘనాధునితో సంహరింప చేయుట 1 వానరసేనల రహస్యమును తెలుసుకొనుటకు చారులను మూడు మారులు పంపుట 1 శకునిద్వారా సుగ్రీవునకు రాయబారంపంపుట 2 శుకచారణులను మంత్రుల పంపుట 3 శార్దూలాదిచారులను పంపుట ఇంద్రజిత్తు యుద్ధానికి వచ్చినది మూడుతూర్లు 1రామలక్ష్మణులను నాగపాశబద్ధులను చేయుట 2 బ్రహ్మాస్త్రంచే లక్ష్మణుని మూర్ఛిల్లచేయుట 3వ తూరిలక్ష్మణుని చేతిలోమరణించుట రావణుడు శ్రీరామునితో యుద్ధం చేయుట 3 తూర్లు 1 రావణుడు రధకవచధనువులను కోల్పోవుట 2 రామబాణంతో మూర్ఛిల్లుట 3 రణభూమిలోమరణించుట

శ్రీరాముడు కుంభకర్ణుని మూడు బాణాలలో సంహరించుట 1 ఒక బాణంతో బాహుఖండన 2వ బాణంతో పాదఖండనం 3 మూడవ బాణంలో శిరః ఖండన యుద్ధం ముగిసిన తర్వాత పుష్పకవిమానంతో అయోధ్యకువెళ్తూ మార్గమధ్యంలో ఆగినప్రదేశములు మూడు 1కిష్కింధ 2భర ద్వాజాశ్రమం 3నందిగ్రామం రామాయణంలో ముఖ్యమైన స్త్రీపాత్రలు మూడు 1 కైక 2 సీత 3 తార తమోగుణ ప్రధానమైన స్త్రీపాత్రలు మూడు 1 తాటక 2 శూర్పణఖ 3 దధిముఖ రామాయణంలో జరిగిన పట్టాభిషేకములు మూడు 1 సుగ్రీవ పట్టాభిషేకము 2 విభీషణపట్టాభిషేకము 3 శ్రీరామపట్టాభిషేకము రామాయణంలో రామభక్తులుముప్వురు 1 ఆంజనేయుడు 2. సుగ్రీవుడు 3 విభీషణుడు 1 కామంతో మరణించినవారు ముప్వురు దశరుథుడు వాలి రావణుడు. శ్రీరామునిగొప్ప గుణాలు మూడు 1 ఒకే మాట 2 ఒకే బాణం 3 ఒకేపత్ని 1 రావణుని దుర్గుణాలు మూడు 1 పరధనాప హరణము 2 పరదారా భిలాషణము, 3మిత్రుల సలహాలను వినకపోపుట మండోదరికి గలగర్వకారణములు మూడు 1 దానవభర్త మయాసురపుత్రిక ననియు 2 రాక్షశ్వేరునకు భార్యననియు 2 ఇంద్రవిజేత ఇంద్రజిత్తు తల్లిననియు 1 రామాయణంలో వర్ణింపదగిన పట్టణాలు మూడు 1 అయోధ్య 2కిష్కింద 3లంక రామాయణంలో త్రిగుణాలకు ప్రతీకలు ముప్వురు 1 సత్వగుణ ప్రధానుడు విభీషణడు 2రజో గుణప్రధానుడు రావణుడు 3 తమోగుణప్రధానుడు కుంభకర్ణుడు.

తేగీ రామచరితంబు మూడుతో. రమ్యముగను।
చిన్నరామాయణంబును. చిత్రముగను.
వ్రాసియున్నట్టి ధన్యుందు. వసుధ ఎవరొ
అంజలిడు చుంటి వారికి నార్తితోడ)

ఎంతో పరిశోధన చేసి రామాయణాన్ని ముద్దుముద్దుగా ముచ్చటగా మూడుతో ముగించిన ఘనుడెవరో తెలియదు వారికి వారిప్రతిభకు నమస్సుమాంజలు

సమర్పిస్తున్నాను.

## రామాయణం పూర్వవృత్తాంతం

శ్లో చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరం
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతకనాశనం

ప్రియభగవధ్భక్తులకు భాగవతులకు నమస్కరించి శ్రీమద్రామాయణ పూర్వవృత్తాంతంను గూర్చి తెలిసినంతవరకు తెలుసుకుందాము శ్రీమద్రామా యణము శతకోటి శ్లోకాలతో విస్తారమైన బృహద్గ్రంథము అందులో ఒక అక్షరం చాలు నీవుతరించుటకు అని పైశ్లోకంభావము వాల్మీకిరామాయణమే ఆదికావ్యము అది **24000**వేలు గొప్పది అని తెలుసు కాని వీరేమిటి **50** వేలుకాదు లక్షకాదు కోటికాదు నూరుకోట్ల శ్లోకాలు అంటున్నారే అది ఎక్కడుంది అని ఆశ్చర్యపోతున్నారా? అని నేనడంలేదు పైశ్లోకం ఆమాటే చెబుతుంది ఆరామాయణం గూర్చి తెలుసుకుందాము

ఒక రోజు సత్యలోకంలో గొప్ప సభ జరుగుతున్నది ఆసభలో చతుర్ముఖుడు దేవతలను గూర్చి మీలో ఎవరైనా రామాయణం వ్రాయగలరా అలావ్రాశిన ఆ రామాయణాన్ని పఠించాలని నాకు చాలాకోరికగా ఉన్నదని తన సంకల్పం తెల్పగా అందుకు ఎవరూ ప్రత్యుత్తరం ఇవ్వలేదు. ఆమహా కార్యము మాలో ఎవరితోనూ కాదని ఋషీశ్వరులు గంధర్వులు దేవతలు కిన్నరులూ కింపురుషులు అందరూ మాతోకాదంటారు అప్పుడు బ్రహ్మమానసపుతృడు ప్రచేతసుడు ప్రాచేతసుని పుత్రుడు ప్రచేతసుడు ఆ ప్రచేతసునితో ఎమయ్యా ప్రాచేతసా ఆరామాయణాన్ని నీవు వ్రాయరాదా అంటాడు అందుకు ప్రాచేతసుడు చేతులుజోడించి దేవాదిదేవా రామతత్వం తెలుసు కొని రామాయణం వ్రాసే సమర్థత నాకులేదనినేనంతటి బృహత్కార్యం చేసే శక్తి నాకు లేదని వినయంగా తెల్పగా అందుకు బ్రహ్మ ఏంఫరవాలేదు ఆశక్తిని నీకు నేను వరంగా ఇస్తున్నాను నీవు వ్రాయగలవు వ్రాయ

వలసిందేనంటాడు మీ దయ ఉంటే ప్రయత్నంచేస్తానని ఒప్పుకుంటాడు రామాయణం వ్రాయుటకు సంసిద్ధిత వ్యక్త పరుస్తాడు ప్రాచేతసుడు కొంతకాలాని కాప్రాచేతసుడు రామాయణం పూర్తిచేసుకొని వాహనాలతో రామాయణాన్ని తీసుకొని సత్యలోకానికి వస్తాడు ప్రాచేతసుడు వచ్చు సరికి బ్రహ్మదేవుడు వేరే వారితో సంభాషిస్తూ ప్రాచేతసుని గమనించలేదు ఆహ్వానించలేదు అందుకు ప్రాచేతసుడు కోపించి బ్రహ్మను శపిస్తాడు ఇంతఘన కార్యం ఎవరు చేయనికార్యం నేను చేస్తే నన్నుగౌరవించలేదని కృద్ధుడౌతాడు, ఈ విద్యాహంకారం బ్రహ్మను శపించడానికి కూడా వెనుకాడలేదు అందుకే విద్యాహంకారం ధనాహంకారం రూపాహంకారం బలాహంకారం యవ్వనాహంకారం ఎవ్వరినైనా పతనం చేయుననే దానికి నిదర్శనంగా బుద్ధిమంతుడైన ప్రాచేతసునిసైతం పతనావస్థకు తెచ్చింది అందుకు బహ్మ నీవిద్యాహంకారానికి నీమూర్ఖత్వానికి ఫలితంగా నీవుమూర్ఖుడవై విద్యా విహీనుడవై భూలోకమున జన్మింతువుగాకయని ప్రాచేతసుని బ్రహ్మశపిస్తాడు అప్పడు ప్రాచేతసుడు చింతాక్రాంతుడైదుఃఖిస్తూ మహానుభావాపరమేష్టీ క్షమించండి, క్షమించి ఈశాప నివారణసెలవిచ్చినన్ను చరి తార్థుని చేయమని ప్రార్థించగా అపుడు బ్రహ్మశాంతించి నాశాపం అనివార్యం కనుక నీవు ఆశాపం అను భవించక తప్పదు కాని ఆజన్మలో,రామ మంత్రోపదేశంతో నీలో, నిగూడంగాఉన్న విద్యవిజ్ఞానాలు వెలుగులోనికివచ్చి నీ జీవితంచరి తార్థంకాగలదని ఎందరికో నీ జన్మ ఆదర్శం కాగలదనితెల్పెను.

వీరిపరిస్థితి ఇట్లుండ ప్రాచేతసుడు వ్రాసిన ఆ బృహద్గ్రంథమైన రామాయణం బ్రహ్మలోకంలోననేనిల్చి పోయింది. ఆరామాయణం ఎక్కడ పెట్టాలి ఆరామాయణానికి రక్షణ ఎవరు అని దేవతలంతా అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తారు అట్లు చేసి ఈరామాయణాన్ని ఎక్కడ భద్రపరచాలి ఎవరు భద్రంగా కాపాడగలరు అని అంతా ఆలోచన చేసి రామభక్రాగ్రేసరుడు సర్వసమర్థుడు పరమ శివుడే ఇందుకు సమర్థుడు అని అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయగా

ఈశ్వరుడు కూడా అందకు సమ్మతించగా ఈశ్వరుని ఆధీనంలో భద్రపరచడం జరిగింది ఆరామాయణం తయారవుతున్నప్పటి నుండి రామాయణం వినాలి రామాయణం చదువాలీ అని కోరుకుంటున్నవారందరికీ నిరాశే జరిగింది ఒక తూరికైలాసంలో గొప్ప సభజరుగుచుండెను ఆసభలో దేవతలు ఈశ్వరుని మహాదేవా పరమశివారామాయణాన్ని చదువాలని వినాలని కోర్కె రోజు రోజుకు మాకు అధికమగుచున్నది.

## రామాయణాన్ని మూడులోకాల వారు పంచుకొనుట

కనుక ఓదేవాదిదేవా ఆరామాయణాన్ని వకతూరి ఇస్తే చదివి మళ్ళీ భద్రంగా మీకు అప్పచెప్పగలమని కోరగా భూలోక వాసులైన మన ప్రతినిధులు రుషీశ్వరులు దేవాపరమ శివా మేము కూడా రామాయణాన్ని మిమ్ములను అడుగ తలంచుకొనే వచ్చినాము వారికి తొందరపడి ఇస్తానని చెప్పకండి స్వామీ అని మన రుషీశ్వరులడుగ వెంబడే అక్కడ ఉండిన పాతాళలోక వాసులైన రాక్షసులు స్వామీ పరమ శివామేమును రామాయణం చదువాలని అడుగాలని వచ్చినామని అడుగగా అప్పుడు ఈశ్వరుడుచూడండి బాబూ ఇక్కడ ఉండేది ఒక్క రామాయణం మీరైతే త్రిలోకవాసులు ఒకేతూరి అడిగితేనేనెట్లు ఇవ్వగలను అయినా ఒక పనిచేద్దాము అందరికీ సమానంగా పంచుతాను అది మీకిష్టమేనా అంటాడు అందుకు అందరూ ఒప్పుకుంటారు ఆనూరుకోట్ల శ్లోకాలను **3** భాగాలు చేసి దేవతలకు మానవులకు రాక్షసులకుపంచుతాడు ఒక్కొక్కరికి **33-33-33-333**-పంచగా ఒక్క శ్లోకంమిగిలింది ఈ ఒక్కశ్లోకం మిగిలిందే దీనిని ఏమిచేద్దామని ఈశ్వరుడడుగగా దానిని ఏమి పంచుదాములేండి దాన్ని మీరే ఉంచుకొనండనగా అది ధర్మంకాదు దీనిని అక్షరాలుగావిభజించుదాము అని ఆశ్లోకాన్ని అక్షరాలుగా మార్చగా **32** అక్షరాలు ఆయెను వాటిని ఒక్కొక్కరికి పది అక్షరాలు ప్రకారం ఇవ్వగా రెండు అక్షరాలు మిగిలెను రెండు అక్షరాలే ఉన్నవి మూడు అక్షరాలు ఉంటే మంచికొక

అక్షరం ఇచ్చేవాణ్ణికాని ఈ రెండు అక్షరాలు నాకు ఉండనిలెమ్మనెను ఆరెండక్షరాలే రామ, ఆరెండు అక్షరాలను శివుడు ఎప్పుడూ జపంచేస్తూ ఉంటాడు పరమ శివుడు రామ భక్తుడగుట యేగాక పార్వతికి రామ తారకమును ఉపదేసిస్తాడు పార్వతికి ఉపదేశమొసగెను పరమ శివు డీరామనామం అనిశాస్త్రం ఈ ప్రాచేతరామాయణాన్ని దేవలోకవాసులైన దేవతలు భూలోకవాసులైన మానవులు పాతాళలోక వాసులైన రాక్షసులు దానిని పఠించి విని ధన్యులైనారు తరించినారు అదీరామాయణంలో గొప్పతనం ఇక ప్రాచేతసుడు బ్రహ్మచేశపింపబడి యేమైనాడో తెలుసుకుందాము. ప్రాచేతసుడు శాపకారణంగా భూలోకంలో సద్బ్రాహ్మణుడుగా జన్మించగా ఇతనికి రత్నాకరుడనే ముద్దు పేరుపెట్టి ఆదంపతులుగారాబంగా పెంచుతూ బాగా విద్యాభివృద్ధులు నేర్పిస్తూ మంచి నియమనిష్టలతో ఆశ్రమంలో అందరితో మంచిగా ఉంటూ వేదాలు వల్లిస్తూ పూజలకు కావలసిన పూలుపండ్లు సమిధలు తెచ్చే నిమిత్తమై అడవికి వెళ్తాడు అక్కడ అడవిలో ఒక శూద్రస్త్రీని చూసిఆమెను ప్రేమించి ఈయనకోర్కె తెలుపగా ఆమె నన్నువివాహం చేసుకోవాలి మాయింటికి రావాలి నాతోనేఉండాలి అనిఆమె తెల్పగా నరేనంటూ ఆమెకు బానిసై ఆమెనే వివాహమాడి ఆమె కుటుంబంలో కలసి ఉంటూ వారుతినే మధు మాంసాదులు భుజిస్తూపతనమైనాడు పూర్వజన్మలో బ్రహ్మచేశపించబడిన ప్రాచేతసుడు ఇదికాల మహిమో శాప మహిమో కామ మహిమో జరుగరానిదే జరిగింది,.

తేగి. దేవతల వంశమందున. తేజరిల్లి
అవనిరుషి వంశమందున. అవతరించి
కామమనియెడు సర్పంబు. కాటువేయ

ఘనుడు గజదొంగకాలేద. కామ మహిమ

## వాల్మీకి చరిత్ర

ప్రాచేతసుడు ఈవిధంగా నీచ జాతిస్త్రీతో సంసారం చేస్తూ సంతానమొంది ఆ సంతానాన్ని భార్యను పోషించుటకై దొంగతనాన్ని ఎంచుకోవడం కాలంకర్మ కలసి వచ్చింది సప్తర్షులనేదోచుకోవాలనివారిపై దండయాత్రకు ప్రయత్నం చేయడం వారిమాటలతో చైతన్యం కలిగివారిచే తారకమంత్రం ఉపదేశంపొంది రామనామాన్ని జపిస్తూతపస్సు ఘోరంగా చేయడం వీరిశరీరంపై పుట్టలు పెరిగినా గ్రహించకుండా కఠోర తపస్సుచేసి తపస్సిద్ధిబొంది గొప్ప మహర్షి అయినాడు ఆతపో జ్ఞానంవల్లను పూర్వజన్మసంస్కారం వల్లనూ రామాయణం వ్రాస్తాడు ఆరామాయణానికి వీరి పేరుతోనే ప్రఖ్యాతిగాంచినది వీరుతపస్సుచేయునపుడు వీరి శరీరంపై పుట్ట పెరుగుటచే వాల్మీక మహర్షి అని ఆయనకు పేరు స్థిరపడింది అదే వాల్మీకిరామాయణం **24000** వేల శ్లోకాలతో అద్భుతంగా వ్రాసినాడు నభూతో నభవిష్యతిగా వ్రాయకల్గినాడు ఇప్పుడు రామాయణానికి రెండు జన్మలు దానిని వ్రాసిన కవికి రెండు జన్మలు తర్వాత చిరకాలానంతరం రామరాజ్యంలో శ్రీరాము నిసమక్షంలో ఆంజనేయస్వామి తను వ్రాసిన రామాయణాన్ని శ్రీరామ చంద్రునకు వినిపిస్తాడు అక్కడ సభలోని వారందరూ చాలాసంతోషించి నభూతో సభవిష్యతి ఈ రామాయణాని కే రామాయణాలు సాటిరావని సభాభవనంలోని ప్రజలంతా హర్ష ధ్వానాలు చేస్తారు అప్పుడు వాల్మీకి చాలాఖిన్నుడై రామచంద్రా, నా తపశ్శక్తినంతా ధారవోసి వ్రాసిన నా రామాయణం హనుమద్రామాయణం ముందే మీ విలువలేకుండైనది నాశ్రమంతా వ్యర్ధమైనది అని శ్రీరామునితో చెప్పి బాధపడ్డాడు వాల్మీకి, అప్పుడు శ్రీరామచంద్రుడు ఆంజనేయుని పిలిచి హనుమా వాల్మీకి రామాయణముండగా మరలా ఇంకోరామాయణ మెందుకు వ్రాశావు నీ రామాయణాన్ని సముద్రంలో వేయమని ఆజ్ఞాపిస్తాడు శ్రీరాముడు ఇందుకు

కారణం వాల్మీ కేనని గ్రహించి వాల్మీకితో అంటాడు ఆంజనేయుడు ఇంత తపస్సు చేసి ఇంతరామాయణం వ్రాసి నా రామాయణం అనే స్వార్థం వదలలేదు కనుక నీవు ఈ జన్మలో తరించలేవు వచ్చే జన్మలో నా ద్వారా నే నీకు, రామ దర్శనమౌతుంది అక్కడ ఆ జన్మలో కూడా రామాయణాన్ని వ్రాస్తావు అప్పుడు తరిస్తావని అంటాడు ఆ కారణంచేతనే మళ్ళీ జన్మలో మంచిధనవంతుల యింట పుత్రుడై జన్మిస్తాడు వాల్మీకి

## తులశీ దాసుచరిత్ర

అతడుపుట్టిన వంశం గొప్పవంశంపైగా ధనవంతులు వారికి ఏకైక పుత్రుడై పుట్టుటచే యితనికి అన్ని సుఖాలు ఐశ్వర్యాలు ఉండెను ఇతనికి వయస్సు వస్తూనే మంచి రూపవంతురాలు విద్యావంతురాలు బుద్ధిమంతురాలును తెచ్చి వివాహం చేస్తారు ఆమెతో చాలా సరదాలతో సంతోషంగా కాలంగడుపుతూ ఉండగా ఒకరోజు ఆ అమ్మాయి సోదరుడు వచ్చి ఆమెను పుట్టి నింటికి పిల్చుకపోతాడు ఇతడు పగలంతా ఏదో విధంగా కాలంగడుపుతాడు రాత్రికి ఆమె కనిపించకపోవునప్పటికి ఏదో అశాంతి అసంతృప్తులతో రాత్రికి రాత్రే బయల్దేరి ఆమెపూరికి వెళ్తూ ఉంటే ఆరాత్రి భారీ వర్షాలు ఆ వర్షాలలో నదులలో భార్య ఊరుచేరడం తలుపుతట్టడం వెంటనే భార్యవచ్చి తలుపుతెరుస్తుంది వీరి వాలకం అంతాగమనించి మీరెంతమూర్ఖంగా ప్రవర్తిస్తున్నారండీ నా మీద ఉండే మమకారంప్రేమలో పదవ వంతైనా ఆశ్రీరామచంద్రునియందుండిన తరింతురే అంటూ గట్టిగా మందలిస్తూంది ఆయన భార్య రత్నావళి ఆయనలో ఏదో మార్పు వైరాగ్యం కలిగి నాకు జ్ఞానోదయం కలిగించినావు నీవేనాకుగురువంటూ నమస్కరించి అక్కడనుంచి అట్లే వెనక్కి తిరిగి రామకీర్తనలు పాడుతూ రామనామస్మరణ జేస్తూ అందులో బాగా అభివృద్ధి చెందిన తర్వాత తులసీదాసు అనే పేరుతో గొప్పరామ భక్తుడై హిందీలో రామాయణాన్ని వ్రాస్తాడు

ఆరామాయణమే తులసీరామాయణం తాను వ్రాసిన రామాయణాన్ని ప్రతిరోజూ భక్తులకు వినిపిస్తూయుంటాడు చాలామంది భక్తులు వచ్చి ప్రతిరోజు వారు చెప్పేరామాయణాన్ని విని పరమానందభరితులు అయ్యేవారు తర్వాత తులసీ దాసు సంధ్యావందనం తిలక ధారణం చేసుకున్న పవిత్రజలాన్ని ఒక చెట్టు మొదట్లో పోస్తూ ఉండేవాడు ఒకరోజు ఒక బ్రహ్మ రాక్షసి ప్రత్యక్షమౌతుంది ఇదేమిదైవ దర్శనానికైనేను ప్రయత్నిస్తూఉండగా దయ్యందర్శన మయ్యింది ఎందుకంటూ విచారిస్తుండగా ఆబ్రహ్మరాక్షసి స్వామీ నేను పూర్వం గొప్పపండితుడను పండితుడననేగర్వంతో అహం కారంతో అందరినీ పాండిత్యంతో పరాజితులను చేసి గర్వంతో పరిహసించేవాణ్ణి అప్పుడు ఒక పండితుడు మూర్ఖంగా అందరినీ అపహాస్యంచేస్తూ పరిహసిస్తూ ఉన్నావు గనుక నీవు బ్రహ్మరాక్షసుడవై పోవుదువుగాకయని శపించెను ఆశాపకారణం గా చాలా సంవత్సరాల నుండి యీవృక్షాన్ని ఆశ్రయించుకొని యుంటిని మీ పూజాతీర్థం ప్రతిరోజూ ఇక్కడపోయుటచే ఆమంత్రజల ప్రభావంతో నాకుశాప విముక్తి కలిగింది కనుక మీకేదైనా కోర్కెలుంటే చెప్పండి మీ కోర్కె తీర్చినేను పుణ్యలోకాలకు వెళ్ళుతానని తెల్పగా నాకు కోరిక లేమీలేవు రామదర్శనం కావాలనేదే నాకోరిక ఆకోరిక తీర్చగలిగితే పరమానందం చెందుతాను అని అడుగ ఆరాక్షసి అది నాకుసాధ్యంకాదు రామదర్శనం చేయించాలంటే అక్కడ ఆంజనేయుడు ఉంటాడు ఆంజనేయుడున్నచోటకు మేము వెళ్ళలేము కాని రామున్నిదర్శనం చేయు మార్గం చెప్పగలను అది ఏమనగా ప్రతిరోజు నీవురామాణాన్ని వినిపించునపుడు శ్రోతలలో అందరి కంటే ముందుగా వచ్చి అందరి తర్వాత వెళ్తాడు ఒక వ్యక్తి ఒక వృద్ధుని రూపంలో ఉంటాడు అతడెవరో కాదు అతడే ఆంజనేయుడు వారిని గట్టిగా ఆశ్రయించు నీకు రామదర్శన మౌతుందని చెప్పి అతడు అదృశ్యుడౌ తాడు తర్వాత తులసీదాసు రామాయణం వినిపించుటకు ప్రారంభించుటకంటే ముందుగానే ఒక వృద్ధుడు వచ్చి కూర్చున్నాడు అతనిని రోజూ చూస్తూనేయున్నాడు

రామాయణ ప్రవచనం పూర్తి అయిన తర్వాత అందరికన్నా చివరిగా పోతున్నవ్యక్తిని అంజనేయుడుగా గ్రహించి వారి వెంటనే వెళ్ళి ఆయన పాదాలు గట్టిగా పట్టుకుంటాడు తులసీదాసు అప్పుడు వృద్ధుని రూపంలో ఉన్న ఆంజనేయుడు ఓ స్వామిగారు మీరేమిటి మాకాళ్ళు పట్టుకోవడమేమిటి మీరు గొప్ప రామభక్తులు గొప్పపండితులు ఆతి సామాన్యుడనైన నాకాళ్ళు పట్టుకున్నారేమి స్వామీవదలండి మీకేనేను నమస్కరించాలని మారువేషంలోనున్న ఆంజనేయుడు అనగా తులసీదాసు స్వామీ వీరాంజనేయా భక్తాంజనేయానన్నను గ్రహించునా కోర్కెనేరవేర్చు తాననే వరకు నీ పాదాలు ఒదలను అని గట్టిగా నమస్కరించగా తన్నెలా గుర్తించగల్గినా వయ్యా అంటూ ఏమి నీకోరిక అని అడుగ, తులసీదాసు స్వామీ రామదర్శనం కొరకు నాజీవితంవిశేషంగా ఆతురతచెందుచున్నది శ్రీరామదర్శన భాగ్యం కలిగించిపుణ్యం గట్టుకో మహాను భావా అని పార్థించగా నీవేమి దిగులు పడకు ఈరోజు రామచంద్రునితో మాటలాడి రేపు నీకు ఏ విషయం చెబుతానంటాడు అంతే మహాభాగ్యం ప్రభూ అంటాడు ఆంజనేయస్వామి ముందుకు వెళ్ళగా తులసీదాసు వెనుదిరిగివస్తాడు మరుసటిరోజు తలసీ దాసు వెళ్ళి వృధ్ధ రూపంలో ఉన్న ఆంజనేయ స్వామితో కలసిస్వామి ఏమన్నాడని అడుగ రేపు మీయింటికి వస్తానన్నాడు అని చెప్పగా తులశీదాసు పరమానందభరితుడై స్వామి స్వయంగా నాయింటికే వస్తున్నాడని యిల్లంతా పవిత్రంగా అలంకరించియింటికి మామిడితోరణాలుకట్టిస్వామికి స్వాగతం చెప్పుటకైవేచి చూస్తూ యుండగా ఒకదున్నపోతు బురదలో పొర్లాడి దేహమంతా బురదతో వచ్చి అంతాగలీజుచేస్తూ తోరణాల తెంచుతూ హంగా మా సృష్టించగా అ య్యోనాస్వామి కొరకైనేను అలంకారాలు చేయగా ఇదేమిటి యిలా హడావిడి చేయుచున్నదని కర్రతో రెండు దెబ్బలు బాది దానిని దూరంగా అదిలిస్తాడు సాయంత్రం వరకు వేచి చూచి నారామచంద్రుడు రాలేదు అప్పుడు తులసీదాసు నిరాశాని స్పృహలతో ఆ రోజుగడపి మరుసటిరోజు వృద్ధ రూపంలో ఉన్న

ఆంజనేయునితో అదేమిటి స్వామీ శ్రీరామ చంద్రమూర్తి మాయింటికి వస్తాడన్నావు రాలేదు కదా స్వామీయని అడుగ పిచ్చివాడా శ్రీరామచంద్రడు వచ్చినాడు నీతో దెబ్బలు తిన్నాడు నీవు కొట్టిన దెబ్బలు కూడా చూపించినాడు శ్రీరామచంద్రుడు అనగా అయ్యో ఆ రూపంలో వచ్చినాడా అని బాధపడగా అదేనీ పొరపాటు అన్నింటిలో శ్రీరామచంద్రుని చూసే స్థితికి నీవింకా రాలేదు ఆస్థితికి నీవు వస్తే నీకు అంతటారామచంద్రుడు దర్శన మిస్తాడని ఆంజనేయస్వామి జ్ఞాన బోధను చేయగా ఆ అద్వైత జ్ఞానంతో సమస్తంలో సర్వేశ్వరుడైన దేవదేవుని దర్శించేస్థితికి వచ్చి తరిస్తాడు తులసీ దాసు ఇప్పుడు రామాయణానికి 3 జన్మలు రామాయణం వ్రాసిన కవికి 3జన్మలు అతడే ప్రాచేతసుడు "వాల్మీకి" తులసీదాసు శ్రీమన్నా రాయణుడు భూలోకంలో సూర్యవంశంలో జన్మిస్తాడని ముందుగా గమనించిన వారు ఇర్వురు  అందులో ఒకరు వశిష్టుడు  2రావణాసురుడు.

# అరుంధతి వశిష్టుల చరిత్ర

వశిష్టుని గూర్చి తెలుసుకుందాము వశిష్టుడు బ్రహ్మామానసపుత్రుడు మహాతపస్సంపన్నుడు శాంతశమదమాదిసద్గుణ సంపన్నుడు వీరి భార్య మహాపతి వ్రతాశిరోమణి వీరిదాంపత్య జీవితంలోకానికి ఆదర్శము అందు చేతనే వివాహమైన ప్రతి ఒక్కరికి నూతన దంపతులకు వివాహమైన వెంటనే అరుంధతీ దర్శనం వశిష్టదర్శనం ధృవనక్షత్రదర్శనం చూపిస్తారు ఎందుకనగా మీదాంపత్య జీవితం వారివలె ఆదర్శంగా ఉండాలని చూపిస్తారు ధృవనక్షత్రదర్శన మెందుకనగా అన్ని నక్షత్రాలు మారుతూ తిరుగుతూ ఉన్నా ధృవ నక్షత్రం మాత్రం మారదు కదలదు అలాగే మీరునూ ధృడవ్రతులై స్థిర చిత్తులై ఉండండనే సంకేతం కోసమే వశిష్టుడు మహా తపస్సంపన్నుడు జ్ఞాని తన రుష్యా శ్రమంలో కామధేనువు ఉండేది ఆ కామధేనువు కోరిన కోర్కెలు తీర్చేశక్తి సంపన్నురాలా కామధేనువు అట్లుండి కూడా దేశసౌభాగ్యం కొరకు సూర్యవంశ రాజా స్థానంలో ఆస్థాన పురోహితునిగా ఉ

ంటూ ఆరాజులకు మంచి సలహాలనిస్తూ దేశ సౌభాగ్యానికి తోడ్పడుతూ రాబోవుకాలంలో  శ్రీమన్నాయణుడు శ్రీరామచంద్రుని గా జన్మిస్తే ఆయనకు గురువై ఉండే మహాభాగ్యం కొరకే ఆ సూర్యవంశజుల ఆస్థానపురోహితుడై ఆస్థానాన్ని స్వాధీనంలో పెట్టుకున్నాడని అనిపిస్తుంది ఈ వశిష్టుని పుత్రుడు శక్తి మహాముని శక్తి మహాముని పుత్రుడు పారాశర్యుడు పారాశర్యుని పుత్రుడు వేదవ్యాసుడు వేదవ్యాసుడు నారాయణాంశ సంభూతుడు ఈ వశిష్టుని శిష్యుడు శ్రీరామచంద్రుడు శ్రీమన్నారాయణాంశసంభూతుడు, సుక్షత్రియుడైన విశ్వామిత్రుడు బ్రహ్మర్షి కావడానికి ముఖ్యకారకుడు ఈ వశిష్ఠుడే సప్తర్షిమండలంలో ఒక్క వశిష్టుని దగ్గర మాత్రమే ఆరుంధతి యుంటుంది మిగతా **6** ఆర్గురుమహర్షుల భార్యలు వారి చెంతయుండరు వారు ఆరుమంది కృత్తికలను పేరుతో నక్షత్రమండలంలో వేరేచోటయున్నారు వారలు అట్లు కావడానికి కుమారస్వామి జననమే కారణం వశిష్టుడు గొప్ప జ్ఞాని తపశ్శక్తి సంభూతుడు భూత భవిష్యత్తు వర్తమానములు తెలిసిన వాడు అరుంధతి సాటిలేని సాధ్వీమణి వీరిదాంపత్యం ఆదర్శ దాంపత్యం గనుకనే కొత్త దంపతులకు వీరిని చూపిస్తారు వారి దర్శనం వలన పుణ్యం పురుషార్ధాలు రెండూ లభించును.

## కౌసల్యా దశరథుల పూర్వజన్మవృత్తాంతం

కస్యప ప్రజాపతి వీరు దేవర్షి, వీరిపత్ని అదితి వీరుదంపతులు ఆదర్శ దంపతులుగా గడుపుతూ శ్రీమన్నారాయణుని గూర్చి కఠోర తపస్సు చేయగా శ్రీమహా విష్ణువు ప్రత్యక్షమై కశ్యప ప్రజాపతీ ఏమిటి మీ దంపతులు ఇర్వురూ ఇంతకఠోర తపస్సు చేయుకారణమేమిటో తెలియజేయండి తప్పక మీకోర్కెనెరవేర్చెదననగా కశ్యప ప్రజాపతి స్వామీ మీరు మాకు పుత్రుడుగా జన్మించాలని మాకోరిక నిన్ను పుత్రునిగా పెంచిపెద్దచేసి ఆనందాన్ని అనుభవించే అవకాశం కల్పించండి మహా ప్రభూ అంటూప్రార్ధించగా శ్రీమహా విష్ణువు

సంతోషిస్తూ ఓరుషి దంపతులారా మీరు పవిత్రమైన సూర్యవంశంలో దశరథమహారాజుగా కౌసల్యగా మీరు జన్మిస్తారు.

మీకు నేను పుత్రుడుగా జన్మిస్తాను మీకోర్కెను ఈవిధంగా నెరవేరుతుందని చెబుతాడు. శ్రీరామచంద్రుడుగా శ్రీమహావిష్టువు జన్మిస్తాడని ముందుగా గుర్తించిన వారు ఇర్వురు ఒకరు వశిష్టుడు ఈ వశిష్టుడు ఎంతో తపస్సంపన్నుడైయుండియు ఒక మహారాజుల కుటుంబానికి ఆస్థానపురోహితుడిగా ఉన్నాడంటే శ్రీరామచంద్రునకు గురువుగా సన్నిహితంగా ఉండాలనేదే ముఖ్య ఉద్దేశ్యం.

ఇకరావణుడు ఒకతూరి సత్యలోకంవెళ్ళి బ్రహ్మదేవునితో తాతా నాకు మృత్యువు ఏవిధంగా వచ్చునని అడుగగా రావణా **60-70** తరాలతర్వాత భూలోకంలో ఆయోధ్యానగరంలో దశరథుడు అను మహారాజుకు శ్రీమహా విష్ణువు పుత్రుడుగా జన్మిస్తాడు ఆయనచేతిలో నీవు మరణిస్తావని చెబుతాడు బ్రహ్మదేవుడు అప్పటి నుండి అయోధ్య మహారాజుల గమనిస్తూ ఆరాజుల పేర్లు వ్రాసుకుంటూ లెక్కపెట్టుకుంటూ ఉన్నాడు రావణుడు

## కౌసల్యా దశరథుల కల్యాణం

పూర్వము అయోధ్యానగరాన్ని అజ మహారాజు పరిపాలించుకాలంలో ఆయనకు దశరథుడనే పుత్రుడుండెను అతడు విద్యయందునూ రూపమందుననూ పరాక్రమమందుననూ సాటిలేనట్టి తేజస్సంపన్నుడుగా అందరిలో గుర్తింపుపొందిన వాడైయుండెను ఆకాలంలో ఈ ఆయోధ్యానగరానికి కోసలదేశమని కూడా పేరుకలదు అంతేగాక శ్రీరామ చంద్రునిస్తోత్రంలో మంగళం కోసలేంద్రాయ అంటూకూడా మనం ప్రార్థనచేస్తూ ఉంటాము ఇక్కడ అక్కడ కోసలదేశాధిపతి కూతురైనందున ఆమెకు కౌసల్య అనిపేరు ఇద్దరూ కోసల దేశాధిపతులేనా ఇద్దరు ప్రభువులు ఒకే రాజ్యాన్ని పాలిస్తున్నారా ఇద్దరి రాజ్యాలు ఒక్కటేనా ఈసంశయం

చాలామందికి కలుగుతుంది దశరథునిది కోసలే కౌసల్యతండ్రిది కోసలయే మరి వీరిరువురు ఒకేగ్రామంలో ననే ఉండేవారా ఈసంశయాలను నివృత్తినిచేసు కుందాము కౌసల్యాదేవితండ్రి బానుమంతుడు దశరథుని తండ్రి అజమహారాజు వీరి రాజ్యాలు రెండూ పొరుగు రాజ్యాలుగా ఉండేవి ఉత్తర కోసల కౌసల్యది దక్షిణకోసల దశరథునిది ఈరెండు రాజ్యాల మధ్యన సరయూనది ఎప్పుడూ ప్రవహిస్తూ ఉండేది. అందువలన ఈ రెండు దేశాలు సుభిక్షంగాసస్య శ్యామలంగా ఉండేవి ఈరెండు దేశాలకు ఎన్నో తరాలనుండి వైరం శతృత్వాలు ఉండేవి ఎందుకనగా ఉత్తర కోసలను జయించాలని వీరికి వీరి రాజ్యన్ని జయించాలని ఉత్తర కోసల మహారాజులకు ఎన్నోతరాలనుండి ఒకరి దేశాన్ని ఒకరు ఆక్రమించు కోవాలనే స్వార్థంతో ఉండేవారు ప్రస్తుతం ఉత్తరకోసల దేశాన్ని భానుమంతుడనే రాజు పరిపాలించేవాడు దక్షిణకోసల దేశాన్ని అజమహారాజు పరిపాలిస్తూన్న రోజులవి ఉత్తర కోసలదేశా ధీశుడైన భానుమంతునకు షోడశకళా పరిపూర్ణురాలును మంచి విద్యావంతురాలును బుద్ధి మంతురాలును సాటిలేని మేటిసుగుణాల రాశి అయిన కౌసల్యాదేవి అనేకుమార్తె ఉండెను ఆమెకు పెండ్లి ప్రయత్నాలు చేయుచుండెను భానుమంతుడు అప్పట్లోరాజ కు మారులలో విద్యావంతుడు రూపవంతుడు సర్వలక్షణ సంపన్నుడు, అజమహారాజ పుత్రుడు దశరథుడు అనివిని శతృత్వాన్ని బంధుత్వంగా మార్చుకుంటే బాగుంటుందని ఆలోచించి తన ఉద్దేశ్యాన్ని తన ఆస్థాన పురోహితుని ద్వారా అజమహారాజుకు తెలియజేయుటకు పంపగా యీవార్త విని అజమహారాజు చాలా సంతోషించి మాశతృత్వాలను మావారసులకూ ఇస్తూపోయే దానికంటే శతృత్వాన్ని బంధుత్వంగా మార్చుకోవడం చాలామంచిదని భావించడమేగాక ఆభానుమంతుని కూతురు యొక్క రూపురేఖలు గుణగణాలు ముందే విన్నవాడైనందు చేతను ఈసంబంధం వివాహ ప్రయత్నంచేసిన మీ భానుమంత మహారాజును చాలా ప్రశంశిస్తూన్నానని చెప్పి వారి అమ్మాయిని మా అబ్బాయికి యిచ్చి పెండ్లిచేయుట

మాకునూ చాలా ఆనందదాయకంగా ఉన్నది అని చెప్పి పంపగానే యీ వార్తని భానుమంతుడు స్వయంగా అయోధ్యానగరానికి వెళ్ళి అజమహారాజుతో వివాహ విశేషాలు గూర్చి అన్నీ మాట్లాడిన తర్వాత పెళ్ళినిశ్చయం చేసుకుంటారు మానగరంలోననే వివాహం జరిపిస్తానని అమ్మాయితండ్రి భానుమంతుడు తెల్పగా లేదు మాకు ఒకే ఒక పుత్రుడు గనుక మా అయోధ్యానగరంలోననే జరుపాలనుకున్నాము మీరే బంధుమిత్రులతో మారాజ్యానికి రమ్మని గట్టిగా పట్టుపట్టడంతో ఎంతైనా అబ్బాయివారు కాబట్టి వారిమాటకు గౌవరమిచ్చి సరేనంటాడు భానుమంతుడు ఇర్వురు మహారాజులు వివాహప్రయత్నాలు అంగరంగవైభవంగా జరిపే ప్రయత్నాలు చేయుచున్నారు రాజుకు మంత్రికి ఉండే అన్యోన్యానురాగాలు ఎంతగాఢమైనవోచూడండి దశరథుని పెండ్లి కొడుకును చేయునప్పుడు మహామంత్రి కుమారుడైన సుమంతుని తొలి పెండ్లికొడుకును చేసినారట వారిదెంత వాత్సల్యమో, మనంగమనించ వచ్చు కౌసల్యా దశరథుల వివాహాన్ని గూర్చి అనేకులు అనేక రకాలుగా వ్రాసినారు అందులో నాకు నచ్చిన సంగతినే నేను తెల్పుచున్నాను కౌసల్యాదశరథుల వివాహం మహావైభవంగా జరిగింది రాజ్యంలో ఎవరూ ఎవరి ఇంటిలో వంటలు చేసుకోకుండ ప్రతిఒక్కరు వారి ఇంటియందే వివాహం జరిగినట్లు సంతోషంగాను భాద్యతాయుతంగాను అతి వైభవంగాను వివాహం జరిగింది తర్వాత తిరుగు పెండ్లికై ఉత్తరకోసలకు ప్రయాణ సన్నాహాలు మహావైభవంగా జరిగెను రథాలపై ఏనుగులపై గుర్రాలపై ప్రయాణం చేసి సరయూనదీ సమీపానికి రాగానే రథాలను గుర్రాలను ఏనుగులను జనాన్ని పడవలపైకి ఎక్కించిరి అందరికీ సైన్యానికి తగినన్ని పడవలు సమకూర్చారు అందులో వధూవరులకు సుమనోహరంగా తయారుచేసిన ప్రత్యేకమైన పడవలో పెళ్ళికొడుకు దశరథున్ని పెండ్లి కూతురు కౌసల్యాదేవిని తొలిపెండ్లి కొడుకు దశరథునకు బాల్యమిత్రుడు అయిన సుమంతుడూ వీరిమువ్వురినీ పూలహారాలతో ముత్యాలహారాలతో అలంకరించిన

పడవపై వీరి ముగ్గురినీ ఎక్కించికోలాహలంగా నీటిలో సరదాలతో సంతోషంగా పాటలుపాడుతూ ప్రయాణం చేయుచున్న సందర్భంలో ఇదంతా గమనిస్తూ ఉన్న రావణుడు ఈదశరథునికీ కౌసల్యకు పుట్టే సంతానమే నన్నుసంహరించేది వీరినే ఇప్పుడు సంహరిస్తే వీరికి సంతానం జరిగేదెప్పుడు నన్ను సంహరించేదెప్పుడు అని తలంచి ఒకపెద్ద పర్వతం తెచ్చి వీరు వధూవరులు ప్రయాణం చేసే పడవపై వేస్తాడు ఆ పర్వతం ఆకాశమార్గం నుండి వచ్చి పడవపై బడుసరికి ఆపడవ కొద్దిగ ముందుకు పోవడము ఆపడవ చివరలో పర్వతం పడడం ఆపడవ తలక్రిందులు కావడము నూతన దంపతులతో పాటు సుమంతుడు ముగ్గురు నీళ్ళలో కొట్టుకపోతారు రావణుడు ఆ ముగ్గురినీ పైకితీసి మూడుచెక్కపెట్టెలను సృష్టించి ఆమూడు పెట్టెలలో ఆముగ్గురినీ యుంచి ఒక జలరాక్షసిని పిలిచి యీమూడు పెట్టెలను భద్రంగా కాపాడుము మళ్ళీ నేను వచ్చినప్పుడు నాకు అప్పచెప్పుము అని ఆరాక్షసికి అప్పజెప్పెను ఆజల రాక్షసి మూడు పెట్టెలను పెట్టుకొని వాటిపై పండుకొని వాటిని కాపాడుచుండెను యీవిషయం ఇట్లుండగా పెండ్లి బృందమంతా ఎంతో సంతోషంగా హైలెస్స హైలెస్స అంటూ మహా సరదాగా ప్రయాణం చేస్తూ ఉండగానే అంతలోనే కనురెప్పపాటులో కొత్త దంపతులున్న పడవ తలక్రిందులు కావడం అందరూ హడావుడిగా వెతికినా వారిని రక్షింపలేకపోయారు అందరు ఆందోళనతో దఃఖిఃస్తూ ఆయోధ్య పురవాసులు అయోధ్యకు బానుమంతుని ఉత్తర కోసల దేశస్థులు వారి రాజ్యనికి వెళ్ళి దుఃఖస్తూ దుఃఖ సాగరంలో మునిగి పోతున్నాయి రెండు రాజ్యాలు, ఇది ఇట్లుండగా ఇక్కడ ఓపరమరహస్యం తెలుస్తుంది. అదే మనగా రావణుడు దశథుని కౌసల్యను సంహరించుటకు వారి పడవపై పర్వతం వేయడం పడవ తలక్రిందులు కావడము ఆముగ్గురూ నీటిలో తేలి యాడుతున్న వారిని, మూడు పేటికలయందుంచి జలరాక్షసికి అప్పచెప్పడం యీ విషయాలన్నీ చూస్తూ ఉన్నది జటా యువను పక్షి ఆపక్షి వెళ్ళి జలరాక్షసితో పోరాడి దానిని

సంహరించి ఆమూడు పెట్టెలను ఒకటి నోటితోనూ రెండుకాళ్ళతోనూ తీసుకొని ఆయోధ్యా నగరానికి వచ్చి రాజభవనం ముందుపెట్టి దూరంగా వెళ్ళి కూర్చొనెను అప్పుడు అయోధ్యలో పరిస్థితి ప్రతి ఇంటిలో ఒకరు చనిపోయినట్లు అందరూ నిద్రాహారాలు మాని చింతాక్రాంతులైయుండగా యీపక్షిరావడమేమిటి మూడుపెట్టెలు తీసుక రావడమేమిటి మనపోయినవారూ ముప్వురే. వారేమైనా ఇందులో నున్నారేమోయని తొందర తొందరగా వెళ్ళి వాటిని తెరచి చూడగా సరయూనదిలో ప్రవాహానికి గురైన దశరథుడు కౌసల్య సుమంతుడు వారు అనుకున్నట్లు గానే అందుండిరి వారిని పరీక్షించగా ప్రాణాలతోనున్నట్లు గుర్తించి రాజవైద్యుల రప్పించి వారికి సీతలో పచారాలు చికిత్సలు చేయగా వారికి కొద్ది కొద్దిగ స్పృహ వచ్చికండ్లు తెరువగానే అందరి ఆనందాలకు హద్దులు లేవాయె అప్పుడు అజమహారాజు వెళ్ళి జటాయువును కౌగలించు కొని ఓపక్షిరాజా నీవల్ల మావంశం నిలబడింది మాసంతానాన్ని కాపాడిన నీకు నే నేమిచ్చి నీరుణంతీర్చు కోగలను ఏమిచ్చినా తక్కువే నీకేమికావాలనో కోరుకో మంటూ ప్రశంసింపగా జటాయువు మహారాజా మీవంటి వార్కి మేలుచేశే అవకాశం నాకు లభించినది అదినా అదృష్టంగా భావిస్తున్నాను అంటుంది జటాయువు ఇంతలో పూర్తిగా కోలుకున్నదశరథుడు అయోమయంగా ఏమిటినేనిట్లున్నాను అప్పుడు పడవలో ప్రయాణం చేయునప్పుడేమి జరిగిందని అడుగగా వైద్యులు జరిగిన సంగతంతా చెబుతారు జలరాక్షసిని సంహరించి మీముప్వురినీ అయోధ్యకు తెచ్చి రక్షించినది జటాయువనే పక్షి అని చెప్పగానే ఏదీ ఆపక్షి అంటూ వెళ్లి తండ్రితో ముచ్చటిస్తూ ఉండే జటాయువును గాంచి గాఢంగా కౌగలించుకొని ప్రాణ మిత్రమా ప్రాణదాతా నీకు అనంతానంత దాసోహములు ప్రాణదాతా నీ విప్పటినుండి మా రాజ్యంలోనే ఉండాలనీ ఒక విశాల భవనం కట్టిస్తాను నీకు ఏ ఆహారం కావాలన్నా కోరిన ఆహారం తయారుచేయించి పెట్టే యేర్పాటు చేస్తానంటూ పొగడ్తలతో ముంచెత్తుతుంటే జటాయువు చాలా సంతోషిస్తూ

రాకుమారా నీ ప్రేమవాత్సల్యాలు నీగొప్ప తనాన్ని తెలియజేయుచున్నవి నాకు ఒక భవనం కట్టించి అందులోపెట్టి తిండిపెట్టితే చిలుకను పంజరంలో పెట్టి ఆహారం పెట్టినట్లుండును ఆచిలుకకు ఎన్ని ఆహారాలు పెట్టినా దానికి తృప్తి ఉండదు దానికైతే స్వేచ్ఛగా తిరుగాలనే కోరిక ఉన్నట్లే మాకు ఎప్పుడైనా స్వేచ్ఛగా ఉండటము రకరకాలుగా లభించిన ఆహారాలలో నచ్చిన దానిని భుజించి తిరగడమే మాకు అనందము మీ కోరిక కాదన్నందుకు నన్ను అన్యధా భావించకండి రాజకుమారా నేను ఎక్కడున్నా ఎప్పుడైనా

## జటాయువు దశరథులమైత్రి

మీకుమిత్రుడుగా ఆత్మీయుడుగా మీశ్రేయోభిలాషిగా

ఉండగలనని ప్రమాణం చేయుచున్నాను అని చెప్పి అక్కడ ఉన్న వారందరినీ సంతోషింప చేసివారిచ్చిన అతిధ్యము స్వీకరించి హాయిగా ఆకాశానికి ఎగిరిపోయెను జటాయువు ఆజటాయువు వెళ్తుంటే అజమహారాజు దశ రథుడూ ఎదో ఆత్మీయున్ని కోల్పోయినట్లు విచారంగా చూస్తున్నారు ప్రియ శ్రోతలకు తెల్పు ముఖ్య విషయం ఈ జటాయువు సీతాప హరణంలో రావణునితో పోరాడి పడిపోయి శ్రీరామచంద్రునితో మీరు దశరథ మహారాజు కుమారులా నేను దశరథ మహారాజు మిత్రుడనయ్యా అంటాడు ఈ వాక్యానికి చాలామంది రామాయణ రచనకారులు జటాయువు దశరథునికి మిత్రుడంటారే కాని ఎక్కడమిత్రుడు యెట్ల మిత్రుడైనాడనే విషయం ఎక్కడా వ్రాయలేదని వ్రాసినారు ఆపరమరహస్యం తెలిపే అవకాశం నాకు కలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను యీజటాయువు సంపాతి వీరిరువురు సోదరులు వీరుగరుత్మంతుని సోదరుడు అనూరుని పుత్రులు అనూరుడు సూర్యుని రథసారధి, ఈజటాయువు దశరథుల మిత్రత్వం ఎంత ఆదర్శవంతమైనదో చెప్పగల మా చివరివరకు పోరాడి ప్రాణాలను లెక్కచేయకుండా శ్రమించి ప్రాణాలు ఒదలిన జటాయువు ధర్మనిరతి, స్నేహనిరతి

ఎంతని వర్ణించగలము.

గీ. మిత్రుడైనట్టి దశరథపుత్రుడైన, రామచంద్రుని భార్యకు రక్షకొరకు
ప్రాణములను లెక్కచేయని పావనుండు, సాటిలేని జటాయుకు సాటి ఎవరు.

రావణుడు దశరథుని భార్యాసమేతంగా చంపాలని ప్రయత్నంచేయగా రావణుని దుస్సంకల్పం చూశి అసహ్యించుకొని ధర్మాన్ని న్యాయాన్ని కాపాడవలయుననే సదుద్దేశ్యంతో సత్సంకల్పంతో వారిని కాపాడినాడు జటాయువు అంతేగాని జటాయువుకు అయోధ్యానగరాధీశులకు అంతకు ముందెలాంటి పరిచయాలు సంబంధాలులేవు ఈ మూలంగా జటాయువు దశరథుడూ మంచిమిత్రులయ్యారు తన ప్రయత్నం భంగమైనది జటాయువువల్లనే అని తెలిసి కూడా రావణుడే మీ చేయలేకపోయాడు ఈ క్రోధం యీపగ యీద్వేషం చివరకు జటాయువును సంహరించేంత వరకు వచ్చిం దా శత్రుత్వబీజం జటాయువు ధర్మరక్షణకై సీతను కాపాడే ప్రయత్నంలో పోరాడి ప్రాణాలపైకి తెచ్చుకొని రామాయణంలో జటాయువు తానూ ఒక ముఖ్య పాత్రధారి అయ్యాడు. ఇందులో మనంతెలుసుకోవలసిన నీతి ఆపక్షి మనకు బోధించే దేమనగా ధర్మరక్షణకై ప్రాణాలర్పించి ధర్మాన్ని కాపాడాలనే నీతిబోధిస్తుంది అందుచే కన్నతండ్రికి దహన సంస్కారాలు చేయలేక పోయిన శ్రీరాముడు ఆజటాయువుకు తన స్వహస్తాలతో దహన సంస్కారాలు చేసి పుణ్య లోకాలకు పంపినాడు.

తర్వాత దశరథునకూ కౌసల్యకు జరుగవలసిన పెండ్లి వేడుకలన్నీ జరిపి రెండు దేశాలలో అందరూమహదానందంగా ఉన్నారు పెండ్లివేడుకలన్నీ ఆయోధ్యలోనే జరిపించారు ఇట్లు కొంత కాలం జరిగిన తర్వాత దశరథునకు పట్టాభిషేకం చేసి అజమహారాజుగారు విశ్రాంతి తీసుకుంటుండెను

## దశరథునకు దశకంఠునకు పోలికలు

రామాయణంలో దశరథుడూ దశకంఠుడూ ఇద్దరూ ప్రముఖులే, దశరథుడు కౌసల్య వీరు దేవర్షులు అదితి కశ్యప ప్రజాపతులు, అక్కడ దశకంఠుడు బ్రహ్మవంశస్థుడే, దశరథుడు రాజైన తర్వాత శత్రువులకు గుండెలలో బల్లెమై ఆశ్రితులకు ప్రాణదాతయై విఖ్యాతుడై రాజ్యమేలుతూ తర్వాత సుమిత్రను కైకను వివాహమాడుటయేగాక 350 మూడువందల యాభై మందిని వివాహంచేసుకున్నాడు.

ఇక్కడ దశరథుడు వందల మందిని వివాహం చేసుకుంటే అక్కడ రావణుడు వేలమందిని బలాత్కారంగా తెచ్చుకొని అనుభవించాడు, దశరథుడు ధర్మ బద్ధంగా వివాహమాడి కామాన్ని ధర్మ బద్ధంగా అనుభవిస్తే రావణుడు అధర్మబద్ధంగా కామాన్ని అనుభవించాడు ఈదశరథుడు దశకంఠుడు ఇద్దరూ కామాన్ని జయించలేనివారే దశరథునిదిరాగబంధము రావణునిది కామ బంధము, దశరథుడు రాగబంధంతో మరణిస్తాడు అనగా పుత్రవాత్సల్యంతో రామారామా అంటూ రాగానికి బద్ధుడై దశరథుడు మరణిస్తే రావణుడు కామబంధంతో మరణిస్తాడు, శ్రీరాముడు దశరథుని రాగ బంధాన్ని లెక్కచేయక అరణ్యాలకు వెళ్ళి రావణుడనే కామాన్ని జయించి తిరిగి అయోధ్యకు చేరినాడు కనుక రాగానికి కామానికి క్రోధానికి బానిసలైన ఎంత వారైనానశించక తప్పదని మనం గ్రహించాలి రాగమనగా భార్యపై ప్రేమ పుత్రులపై ప్రేమ ప్రాపంచిక వస్తువుల పై ప్రేమ తగదని గ్రహించాలి వీరందరిపై ప్రేమ ఉండవచ్చు అతిప్రేమ ఉండరాదనేదే నీతి దశరథుని పుత్రుడు నారాయణాంశమైతేరావణుని పుత్రుడు మేఘనాధుడు అతి బాల్యంలోననే ఇంద్రుని జయించి ఇంద్రజిత్తు అయినాడు. దశరథుడూ గొప్పవాడే దశకంఠుడూ గొప్పవాడే ఆరావణుని గొప్పదన మేమనగా

శ్లో॥ జాతో బ్రహ్మకులే గ్రజోధనపతిః కుంభకర్ణానుజాః
పుత్రఃశక్రజితః స్వయందశశిరా పూర్ణా భుజా. వింశతి

శ్వేచ్ఛః కామచరో రథాశ్వ విజయే మధ్యేసాముద్రంగృహం
సర్వం నిష్ఫలితం తథైవ విధినాదైవీ బలేదుర్బలే

తా॥ రావణుడు పులశ్చ్య బ్రహ్మ వంశంలో జన్మించినాడు రావణుని అన్న ఉత్తరదిక్కధిపతి ధనాధిపతి కుబేరుడు। మహాబలాఢ్యుడు కుంభకర్ణుడు తమ్ముడు। కుమారుడు మేఘనాథుడు త్రిలోకాధిపతి అయిన దేవేంద్రుని జయించి చెరసాలలో పెట్టి ఇంద్రజిత్తు అనే బిరుదుబొందినాడు। స్వయంగా పదిశిరసులు కలవాడు స్వేచ్ఛగా అన్ని దిక్కులేగాక ఆకాశంలో ప్రయాణించే మహిమలు కలవాడు అతని రథానికి తిరుగేలేదు ఎలోకానికైనా ఎంతమందినైనా తీసుకపోగల దివ్యమైన పుష్పకవిమానం కలదు శత్రువులకు అభేద్యమైనటు వంటి సముద్ర మధ్య భాగంలో అతని లంకానగరం ఇన్ని ఉండినా సర్వం నిష్ఫలితమే అయ్యింది దైవ బలంలేనివానికి ఎన్నిబలాలున్నాని రుపయోగమేనని శాస్త్రం చెబుతుంది. అంతేగాక ఆలంకానగరంలో నవకోటి శివాలయాలున్నాయట ఆనవకోటి శివాలయాలలో ప్రతిరోజూ చమక నమకాలతో రుద్రాభిషేకాలు చేసేవాడట ఒకగుడిలో రుద్రాభిషేకం చేయాలంటేనే రెండు గంటలైనా పట్టుందే తొమ్మిది కోట్ల శివాలయాలలో ప్రతిరోజు రుద్రాభిషేకాలు ఎలా చేస్తాడని సంశయంగా ఉన్నదా. ఆరావణుడు సామాన్యుడుకాదు శ్రీమహా విష్ణువుతో శతృత్వం పెట్టుకున్నాడంటే శ్రీరామునికి సరిసమామైన వాడైతేనే అందం అందుకే అంటారు వియ్యమైనా నెయ్యమైనాకయ్యమైనా సరిసమాన స్థలతోనే చెయ్యాలని శ్రాస్త్రం చెబుతుంది తొమ్మిది కోట్ల శివాలయాలలో తొమ్మిది కోట్ల రావణులై రుద్రాభిషేకాలు చేసేవాడు రావణుడు అటువంటి ఉత్తమ శివభక్తుడు రావణుడు అతడు పరధన పరదారలను కోరేదుర్గుణమే లేకుండిన అతనికి అతడేసాటి శివభక్తియందును ఐశ్వర్యమందును తేజమునందును భోగమునందును అజేయుడై అన్న అయిన కుబేరున్ని ఓడించి పుష్పకవిమానాన్ని లంకానగరాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

# ఆలంకానగరం

శ్లో॥ షష్టియోజన విస్తీర్ణం, శతయోజనమున్నతం
అష్టద్వారపురేలంకా, సప్తప్రాకార వేష్టితః
త్రికోణకందకంచైవ. నవకోటి శివాలయాః
చాతుర్లక్షంచవీధీనాం, రావణేనసురక్షితం

తా॥ అరుబదియోజనముల విశాలమైనది లంకానగరం నూరు యోజనముల పొడవు ఆలంకా నగరానికి ఎనిమిది సింహ ద్వారాలు ఆనగరానికి ఏడు ప్రాకారాలు కోటలు ఉన్నవట మూడు కోణాలయందును కందకములు అగడ్తలు కలవట తొమ్మిదికోట్ల శివాలయాలు ఉన్నవట నాలుగు లక్షల వీధులచే శోభించేది ఆనగరం అటు వంటి మహానగరం రావణునిచే సంరక్షింపబడుతున్నదని భావము.

# రావణుని దండయాత్రలు

అట్లు రావణుడు వైకుంఠంపై దండయాత్ర చేసి విష్ణువునే జయించాలని ప్రయత్నిస్తే శ్రీమహావిష్ణువు సర్వంతెలిసిన వాడు గనుక వరగర్వితుడైన రావణున్ని జయించే అవకాశంలేదని గ్రహించెను.

అట్లు గ్రహించినవాడై రావణుడు వైకుంఠంలోనికివచ్చుసరికి శ్రీమాహా విష్ణువు అశ్వర్థ వృక్షముగాను లక్ష్మీదేవి వేపచేట్టుగాను మారిపోతారు రావణుడు వైకుంఠమంతావెదకి తిరిగి వెళ్ళి పోతాడు ఆనాడు లక్ష్మీనారాయణులు వృక్షాలు గా మారినందువల్లనే ఇప్పటికీ ఆవృక్షాలకు వివాహాలుచేయడం సంతానంలేని వారు ఆవృక్షాలకు ప్రదక్షిణాలు చేయడం జరుగుతున్నది తర్వాత బ్రహ్మతనకు ప్రత్యక్షమై వరాలనిచ్చిన వాడైనా బ్రహ్మలోకంపై దండయాత్ర చేస్తాడు బహ్మసయితం

రావణున్నీ ఏమి చేయలేమని తెలిసి బ్రహ్మ మేడి చెట్టుగాను సరస్వతి ఈశ్వరిచెట్టుగాను మారిపోతారు అక్కడ వారుకనపడక పోయేసరికి నాప్రతాపానికి భయపడి పారిపోయినారని అక్కడినుంచి వెళ్ళిపోతాడు మరల తనకు ఆరాధ్యదైవమైన కైలాసాధిపతి అయిన ఈశ్వరునిపై దండయాత్రచేయగా ఈశ్వరుడు మర్రిచెట్టు ఆయెను ఆయన జడలే ఆమర్రిచెట్టుకు ఊడలు స్వర్గలోకంపై దండెత్తగా దేవేంద్రుడు నెమలిగా మారి నాట్య మాడుచుండెను దేవేంద్రునకు సహస్రాక్షుడని పేరుంది. ఆనెమలికి శరీరం నిండా కన్నులే అగ్ని దేవునిపై దండయాత్ర చేయగా అగ్నిహోత్రుడు కోడిపుంజుగా మారిపోయెను అగ్నికి సప్తజిహ్వుడని పేరు అందువల్లనే కోడిపుంజుకు కూడా జుట్టు ఎర్రగా అగ్నివలె ఉంటూ ఏడు శిఖలుగా ఉంటున్నది.

## రావణుడు ఓడిన ఘట్టాలు

కార్త వీర్యార్జునుడు మహాపరాక్రమవంతుడు యీకార్త వీర్యార్జునుని పూర్వ వృత్తాంతం తెలుసుకుందాము వైకుంఠంలో దేవతలందరూ శ్రీమహా విష్ణువును కీర్తిస్తూ దుష్ట శిక్షణ నీవలననే జరుగుచున్నది దేవాదిదేవాయంటూ కీర్తిస్తూ ఉంటే ఆయన హస్తంలో ఉండే చక్రానికెందుకో అహంకారం కలిగింది ఆ అహంకారంతో నేను రాక్షసులనూ కౄరులను సంహరించేది నేనైతే నన్నొక్కరూ ప్రశంసించకుండ అంతాస్వామినే పొగడుతున్నారేనేనేలేకుంటే స్వామి ఏమిచేయగలదని మాట్లాడుతుంది. చక్రము. అప్పుడు దేవతలంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకుంటున్నారు ఏమంటే ఏమి ప్రమాదమోనని నిశ్శబ్దంగా ఉన్నారు నారదుడు మాత్రం నేను సమాధానం చేప్పమంటారా స్వామీ అన్నట్లు చూశాడు సరే చెప్పమన్నట్లు చూశాడు విష్ణువు అప్పుడు నారదుడంటాడు ఓ చక్రరాజమా నానుంచే శ్రీమన్నారాయణునకు కీర్తి ప్రతిష్టలు నేను లేకుంటే వీరికీ ప్రతిష్టలెక్కడివంటున్నావు కదా. నీవువారిచేతిలో ఉన్నందువల్లనే దేవతలందరి నమస్కారాలు పూజలునీకు లభిస్తున్నాయి అదే ఆయన చేతిలో ఉండకపోతే

చిన్నపిల్లలు నిన్ను దొర్లించుకుంటూ ఆడుకుందురు అని అంటాడు నారదుడు వెంటనే ఆవేశంతో ఏమీ నన్నంత అసమర్థుడుగా ఊహిస్తున్నారా సరే నాప్రతాపం నాశక్తియేమిటో నిరూపిస్తానంటూ విష్ణు చేతిలోనుండి వెళ్తుంటే చక్రరాజమానీవులేకున్నా నాపరాక్రమ మేమిటోనేనూ నిరూపించుకుంటాను సరే వెళ్ళు అంటాడు విష్ణువు అప్పుడు చక్రము భూలోకంలో హైహయ వంశంలో కార్త వీర్యార్జునుడుగా జన్మిస్తాడు

## కార్త వీర్యార్జునుని చరిత్ర

మంచి విద్యావంతుడుగా పరాక్రమవంతుడగుట యేగాక వేయి చేతులతో అవక్రపరాక్రముడై విరాజిల్లుతూ ఒక రోజు తన పట్టపురాణులతో నదికి స్నానానికి వెళ్ళగా నదిలో నీళ్ళు కొద్దిగా ఉండుట చేతను ఆకార్తవీర్యార్జునుని వందలమంది ప్రియురాండ్రు జలకేళికి అనువుగాలేదని మధ్యలో కూర్చొని అటు అయిదువందల చేతులు ఇటు అయిదువందల చేతులుచాచి నదీ ప్రవాహాన్ని బంధిస్తాడు ఇదే సమయంలో అదేనదిలో పైభాగానస్నానంచేసి శివలింగాన్ని పెట్టుకొని అభిషేకాలు అర్చనలు చేస్తుంటాడు రావణాసురుడు క్రింది భాగాన నీటిని కార్త వీర్యార్జునుడు బంధించుటచే రావణుని లింగం జలంలో కలిసిపోతుంది, ఏమిటి విశేషం నదిపై భాగానికి పారుతున్నదికారణమేమో తెలుసుకొమ్మని సేవకులనుపంపగా సేవకులు వెళ్ళి ఈదృశ్యంచూసి కార్తవీర్యార్జునుని సైనికులతో దెబ్బలు తిని పరుగెత్తుకుంటూరాగా రావణుడు వెళ్ళి కార్తవీర్యార్జునుని ఎదిరించగా కార్తవీర్యార్జునుడు రావణుని బంధించి తెచ్చి చెరసాలలో వేస్తాడు ఈ విషయం తెలసి రావణుని తాతగారైనపులశ్చ్య బ్రహ్మవచ్చి బాబూ వాడేదో తొందరపడి నిన్నెదిరించాడు క్షమించి వదలిపెట్టు బాబూ వాన్ని మన్నించు అని అర్థించగా సరేలే తాతగారూ తీసుకుపోండి మీఅబ్బాయిని అని వదలిపెట్టాడు రావణుని కార్తవీర్యార్జునుడు ఇదిరావణుని జీవితంలో చెప్పుకోతగ్గ ముఖ్యఘట్టం తర్వాత

యీకార్తవీర్యార్జునుడు జమదగ్ని ఆశ్రమానికి వెళ్ళడం మహారాజు వచ్చినాడని జమదగ్నిమహర్షి రాజుకు రాజుసైన్యానికి కామధేనువు ద్వారా ఆతిథ్యం ఇవ్వడం. అంత విశేషంగా ఆతిథ్యం యే మహారాజూ చేయలేని విధంగా క్షణాలలో అందరికీ కోరిన వంటలతో సంతుష్టుల్ని చేయడం అది కామధేనువు ద్వారా అని ఎరింగి ఆకామధేనువు నాకివ్వుము నీకెన్ని ఆవులు కావాలంటే ఇస్తానంటాడు కార్తవీర్యార్జునుడు అలా ఇవ్వడానికి వీలు కాదంటాడు జమదగ్ని రుషి బలాత్కారంగా తీసుకపోతే నీవేమి చేయగల వంటూ ఆవును లాక్కెళ్ళుతుంటే అమ్మా తల్లీ నిన్నునేను రక్షించలేను నీవే రక్షించుకో అనగానే ఆకామధేనువునుండి అనేక మంది సైనికులు వచ్చి మహారాజు సైన్యాన్ని సంహరిస్తారు సైనికులు యీ అవమానంతో తన రాజ్యానికి వెళ్ళిపోతాడు కార్తవీర్యార్జునుడు తర్వాత మహారాజు పుత్రులు వచ్చి జమదగ్ని మహాముని తపస్సు చేస్తుండగా వచ్చి ఆయనను సంహరిస్తారు ఈ విషయం అడవి నుంచివచ్చిన పరశురాముడు జమదగ్ని రుషికుమారుడు కార్తవీర్యార్జుని రాజ్యపై బడి అడ్డువచ్చిన వారినంతాతన పరశువుతో గండ్రగొడ్డలితో సంహరిస్తూ వెళ్ళి కార్తవీర్యార్జునుని కూడా సంహరిస్తాడు చక్రాంశ సంభూతుడైన కార్తవీర్యార్జునుని నారాయణాంశ సంభూతుడైన పరశురాముడు ఈ విధంగా క్షత్రియులపై ఇరవై ఒక్కతూర్లు దండయాత్ర చేసి క్షత్రియ సంహారం చేసినాడు పరశురాముడు.

## రావణుడు వాలిచేతిలో ఓడిపోవుట

వాలిప్రతిరోజూ సప్తసముద్రాలలో స్నానం చేసి సంధ్యావందనం చేశేవాడు వాలి ఒక చోట సముద్రంలో స్నానంచేసి బైట కూర్చొని సంధ్యావందనం చేయుచుండగా ఇదేసరైన సమయమని ఈవాలి చాలా పరాక్రమ వంతుడట చూడాలని వెళ్ళి వీపునవెళ్ళి గట్టిగా పట్టుకుంటాడు బందించాలని వాలి ఇదేమీ తెలియనట్లు అతనిని రావణున్ని చంకల మధ్యన గట్టిగా బంధించుకొని

ఇంకోసముద్రంలో స్నానం చేసి అక్కడ సంధ్యావందనం చేసుకొని ఈలాగున చతుస్సముద్రాలలో అతనిని వీపుపై కరిపించుకునే స్నానంచేస్తూ సంధ్యావందనాలు పూర్తి చేసి వీపుమీద చేయిపెట్టివాణ్ణి తీసి ఏమిరానీ సంగతి ఇప్పుడే ఇక్కడే సంహరిస్తే నీకు దిక్కెవరని తీవ్రంగా ఆగ్రహింపగా మహావీరాక్షమించు మీ భుజబల పరాక్రమాలు చెప్పుటచే వినియుంటిని గాని ఇప్పుడు చూడగల్గినాను మహావీరా నీపరాక్రమము నాకు చాలాసంతోషమైనది మన మిర్వురం నేటినుండి మిత్రులుగా ఉందాము నన్ను నీమిత్రమండలిలో చేర్చుకోమని వేడగా సరేనంటాడు వాలి ఈవిధంగా వాలీరావణులు మిత్రులవడానికి ఇది కారణం రావణుడు ఓడింది ఇక్కడ రెండవ సారిమాత్రమే రావణుడు ఈ విధంగా రెండుతూర్లు ఓడి మూడవతూరి శ్రీరామచంద్రుని చేతిలో హతుడైనాడు రావణుడు.

రావణుడొకసారి పాతాళ లోకంపై దండ యాత్ర చేస్తాడు అక్కడ సంకులసమరంలో కాలకేయులతో ఘోరంగా యుద్ధం జరుగుచుండెను ఆయుద్ధంలో శూర్పణఖ భర్త అయిన విద్యుజిహ్వున్ని వేరేవారనే దృష్టితో శిరస్సుఖండిస్తాడు తర్వాత చింతిస్తాడు చెల్లెలు శూర్పణఖను ఓదార్చి ఆమెకు సకలసౌకర్యాలు ఏర్పాటు చేయడమేగాక దండకారణ్య ప్రదేశాన్నంతా ఆమెకు అప్పచెప్పుతాడు ఆమెకుతోడుగా ఖరధూషణాదులను ఏర్పాటు చేసినాడు రావణుడు యిది ఇలా జరుగుచుండగా దశరథునకు సంతానం కలుగలేదనేదే పెద్దకొరత దిగులు ఉండెను అలా మహారాజు దిగులు తీర్చుటకై వశిష్టుడు మహర్షులు దశరథునితో పుత్ర కామేష్టియాగం చేపించడం ఆహోమగుండం నుండి యజ్ఞపురుషుడు దశరథునకు పాయసాన్ని ఇచ్చి మహారాజా ఈ పాయసాన్ని నీ భార్యలకివ్వండి మీకు తప్పక సంతానం కలుగుతుందని చెప్పి అంతర్హితుడౌతాడు యజ్ఞపురుషుడు. దశరథుడు పరమానంద మొంది ఆ పాయసాన్ని పంచడంలో చాలామంది చాలా రకాలుగా వ్రాసినారు అందులో అందరికి నచ్చే దానిని

మనం ఇక్కడ తీసుకుందాము దశథుడు.

## రామాదుల జననము

ఆపాయసాన్ని కౌసల్యకు సగముకైకకు సగము ఇచ్చెను అప్పుడు అచ్చుటకి సుమిత్రరాగా ఆమెకు వీరిర్వురూ సుమిత్రకు చేరీ సగమిచ్చిరి అందుచే ఆమెకు సుమిత్రకు ఇర్వురు సంతానం కలిగిరి కౌసల్యకు శ్రీరాముడు కైకకు భరతుడు సుమిత్రకు లక్ష్మణ శతృఘ్నులు జన్మించినారు అందుచే ఆమహా తల్లి సుమిత్ర తన పుత్రుల నిర్వురనూ వారి పుత్రులకు ఇచ్చేసింది అయోధ్య మహారాణుల పేర్లలో కూడా ఎంతో గొప్ప అర్థం ఉన్నది కోసల దేశాధిపతి కూతురైనందున కౌసల్య అయింది. కేకయదేశాధిపతి కూతురైనందనకైక మరి సుమిత్రనో ఒక రాష్ట్రానికి ఒక దేశానికీ హద్దులు లేనట్టిది అందరికీ సుమిత్ర అయింది ఆమహాతల్లి సుమిత్ర వీరి ముివ్వురకు సంతానం కలుగడం వారికి పేర్లు పెట్టడంలో చాలా శ్రద్దతీసుకొని కారణజన్ముడైన శ్రీరామునకు ఓన్నమోనారాయణాయ అను అష్టాష్టరీమంత్రం నుండిరాతీసుకొని ఓన్నమ శివాయలో నుండి మ తీసుకొని రామ అని పేరుపెట్టినాడు అష్టాక్షరిలో రాలేకపోయేటప్పుటకి ఆ మంత్రం శక్తి తగ్గిపోయింది పంచాక్షరీమంత్రంలో మ తీసేటప్పుటికి నమశ్శివాయలో శక్తి బలంతగ్గిపోయింది. ఈ అష్టాష్టరీమంత్రం శక్తి పంచాక్షరీ మంత్రం శక్తి రెండు "రామ"తో చేరినాయి ఆయన కారణ జన్ముడు కాబట్టి ఆయన పేరుకు ఇంతప్రాధాన్యం ఇచ్చినారు ఈ రాజపుత్రులు ఆటలాడుట మాటలాడుట అన్నీ అందరికీ ఎంతో ఆనందంగా యుండేది ఒకరోజు రాముడు భరతుడూ ఆటలాడుతుండగా భరతుడుగెలువగా భరతుడు భాధపడ్డాడట రాముడు ఆనందించినాడట ఆరోజు ఇంటికి వెళ్ళి కౌసల్యతో ఈరోజు మొత్తం ఆటలలో భరతుడే గెలిచాడమ్మా అంటూ శ్రీరాముడు చెబుతుంటే లేదమ్మా అన్నయ్య కావాలనే నన్ను గెలిపించాలనే తాను కావాలనే ఓడి పోయాడమ్మా అంటూ

భరతుడు చెబుతాడు శ్రీరాముడు మృదు మధుర మాటలతో నూతన పనుల చేతను ఎవరికి ఏ బాధ కలుగునోయని ఆలోచించుతూ శాస్త్రధర్మములను లోకధర్మములను రాజధర్మములను తప్పకుండుటదే ప్రజలందరు ఎప్పుడూ రామునే స్మరించుచుండిరి వశిష్ఠుని దగ్గెర విద్యాభివృద్ధి చేయుటయేగాక విలువిద్యలలో కూడ మంచి ప్రతి భావంతులై యుండిరి. శ్రీరాముని తర్వాత వాడు కైక పుత్రుడు ఆతనికి భరతుడని పేరు పెట్టుటలో పరమార్థం ఈతడు నమస్త లోకములకును భరణము పోషణల నొనర్చువాడు కనుక ఇతడు భరతుడుఅని పేరుపెట్టెను సుమిత్ర నందనులలో ప్రథమునకు సర్వ లక్షణ సంపన్నుడు గనుక ఇతనికి లక్ష్మణుడని పేరు పెట్టిరి నాల్గవ కుమారుడు అతని నామోచ్చరణ చేతనే శత్రువులు నశించెదరు అందుచే యీ బాలునకు శత్రుఘ్నుడని పేరు పెట్టిరి వీరు నలువురూ ఆడుతూ విద్యాభివృద్ధి చేసుకుంటూ సంతోషంగా రాజ్యంలోనున్నవారి కంతా ఆనందాన్ని కలిగిస్తూ ఉన్న సందర్భంలో రాజమందిరానికి విశ్వామిత్రుడు వచ్చెను.

## విశ్వామిత్ర మహర్షి చరిత్ర

విశ్వామిత్ర మహర్షి చరిత్ర సూర్యవంశంలోగాధియను మహారాజుండెను అతడు చాలా ధర్మ బుద్ధికలవాడు సత్యవంతుడు అతడు చక్రవర్తియేగాని అతనికి పుత్ర సంతానం లేదు ఆయనకు ఒక్కరే పుత్రిక ఆయెపేరు సత్యవతి పుత్ర హీనుడగుటచే చాలా చింతాక్రాంతుడై తమ గురువగు వశిష్ఠునికడకు పోయి తన బాధచెప్పుకొన అప్పుడు వశిష్ఠుడు గాధిరాజా పుత్రకామేష్టి యాగంచేసిన పుత్రులు కలుగుదురనెను స్వామీ అట్లైన నాచేత పుత్రకామేష్టియజ్ఞం చేయించుడనగా మహారాజా నేను చేయించుటకు వీలులేదు. ఈ ఆరణ్యమున వైవశ్వత మనుపు కొడుకు శర్యాతి శర్యాతి పుత్రిక సుకన్య ఈమె భర్త చ్యవనమహాముని ఆయున పుత్రుడు రుచీకుడను మహామునికలడు బ్రహ్మచర్యనిష్ఠతోనున్నాడు అతడు పుత్రకామేష్టిని జేయించిన నీకు పుత్రుడు

కలుగగలడు అనెను అప్పుడు గాధి మహారాజు రుచీకమహర్షి చెంతకు వెళ్ళి మహర్షీ నాకు పుత్ర సంతతి లేదు నీవు నీచేతుల మీదుగా పుత్రకామేష్టియాగం చేయించి నన్నుపుత్రవంతునిగా చేయకోరుచున్నాను అనెను అందుకు రుచీకమహర్షి మహారాజానేను బ్రహ్మర్షిని బ్రహ్మర్షి యజ్ఞయాగాదులు చేయరాదు అనగా అందుకుగాధి మహా రాజు యిట్లనెను మహర్షీ నాకు వివాహ వయస్సుగల కూతురు కలదు ఆమెను ఇచ్చి వివాహం చేస్తాను మీరు వివాహం చేసుకొని పుత్రకామేష్టి యాగం చేయించండి అనగా అందులకు సమ్మతించి ఆమహారాజు కుమార్తెను వివాహం చేసుకొని పుత్రకామేష్టి యాగం ప్రారంభించాడు ఆపుత్రకామేష్టి యాగంలో గాధిరాజుకు పుత్ర సంతతేగాక తనకూ పుత్రసంతతి కల్గునట్లు రెండు హోమగుండాలు పెట్టి శాస్త్రోక్తంగా పుత్ర కామేష్టి పూర్తిచేసి మహారాజుకు రాజలక్షణాలు కల పుత్రుడు జన్మించునట్లును తన భార్యకు బ్రాహ్మణతేజ సంపన్నుడు కలుగునట్లు రెండు పాత్రలలో పాయసం మంత్రించివారి హోమగుండాల దగ్గరపెట్టి ఉదయం సరయూనదిలో స్నానంచేసి పవిత్రంగా మీపాయసాలు భుజించండి సంతానం కలుగుతుంది అని చెబుతాడు రుచీక మహర్షి ఆతల్లి కూతుళ్ళు వేకువజాముననే లేచి సరయూనదికి వెళ్ళి స్నానాలు ముగించుకొని వచ్చికూతురుతో చూడమ్మా నీపాయసం నాకివ్వు నాపాయసంనీకిస్తానని మార్చుకుంటారు ఇర్వురు పాయసం భుజిస్తారు అగ్ని సత్తాక మంత్రంతో మంత్రించిన పాయసం సత్యవతి కడుపులోను బ్రహ్మసత్తిక మంత్రంతో మంత్రించిన పాయసంగాధి భార్య కడుపులో ఉండెను రుచికుని భార్యకు 7 మాసములు గర్భవతిగా ఉండగా ఈమె కడుపులో కౌర్యంగుణంకలవాడు శత్రు సంహారకుడు ఈమె కడువులోనున్నట్లు గ్రహించి రుచీకమహర్షి దివ్య దృష్టితో సమస్తం తెలుసుకొని తన అత్తచేశిన మార్పు గ్రహించి గాధి పుత్రుడు రాజుగా పనికిరాడు మాపుత్రుడు మాకు పనికిరాడు క్షత్రియునకు రుషిలక్షణాలు కలవాడు రుషీశ్వరునకు క్షత్రియ గుణాలు కలవారు

జన్మాంతురని తెలిసిన రుచీకుడు తన కుమారునకు గాక తన మనుమనికి క్షత్రియ గుణాలు వచ్చునట్లు ఆయోగాన్ని మార్పు చేశాడు ఆరుచీకుని కుమారుడే జమదగ్ని మహాముని జమదగ్నిమహర్షి పుత్రుడే పరశురాముడు సద్బ్రాహ్మణుడు రుషి పుత్రిడైయుండియు క్షత్రియ గుణాలతో లక్షల మంది క్షత్రియులను సంహరించాదు తర్వాత అక్కడ గాధి మహారాజు కుమారునికి రాజ్యపట్టాభిషేకం చేసితాను విశ్రాంతి తీసుకుంటుండెను. విశ్వామిత్రుడు వేటకు వెళ్ళడం అక్కడ వశిష్ట మహర్షి ఆశ్రమానికి వెళ్ళడం అక్కడ మహారాజుకు వశిష్టుడు ఆతిథ్యం ఇవ్వడం ఆతిథ్యంకామధేనువు పుత్రిక శబల ద్వారా అనితెలిసి ఆతిథ్యము రాజ భవనంలో కూదాజరుగనట్టి రుచికర భోజనాలకు ఆశ్చర్యపడి ఇన్నివంటలను ఇంతమందికి ఎట్లు తయారు చేసినారని లోపలగదిలోనికి పోయిచూడగా కామధేనువు అలంకారంగా ఉండడం ఆగోవునుండి అన్ని పదార్ధములు వచ్చుచుండెను అది చూసి ఈగోవును నాకిమ్మనెను విశ్వామిత్రమహారాజు అట్లు ఇచ్చుట కు వీలులేదని వశిష్టుడనెను బలాత్కారంగా తీసుకపోగలనని దానిని లాగగా అందులో నుండి అనేక వేలసైనికులు వచ్చి విశ్వామిత్రుని సైనికుల సంహరించి విశ్వామిత్రున్ని పరాజితున్ని చేసిపంపగా విశ్వామిత్రుడు చాలాచింతతో ఇల్లుచేరి ఆలోచిస్తూ ఛీఛీ ఈబలం పశుబలం ఉండి ఏమిలాభం బ్రహ్మతేజో బలమే బలము కావున నేను తపంబొనరించి బ్రాహ్మణుడన య్యెదగాకయని తన పుత్రునకు రాజ్యం అప్పగించి తపము చేయుటకై వనమునకు పోయెను భార్యతో వెళ్ళి తీవ్ర తపస్సు చేసి భార్యతో కలిసియుండుటచే తపోభంగ మాయెను ఆమెకు అవిష్యందుడు మధుస్యందుడు దృఢచక్షవు మహారధి అనువుత్రులు పుట్టిరి 1 ఇక్కడ ఇట్లుతపో భంగమై భార్యను ఇంటికి పంపి తీవ్రంగా తపస్సు చేసి దేవతలచే అనేక దివ్యాస్త్రముల సంపాదించుకొని వశిష్టునిపైకి యుద్ధానికి వచ్చెను వశిష్టుడే మనకుండా యోగ దండంపాతి తాను తపస్సు చేయుచుండెను ఈ అస్త్రశస్త్రాలనన్నిటిని ఆయోగ దండంతనలోలయం చేసుకొనుచుండెను ఆవిధంగా వశిష్టునితో ద్వేషంతో క్రోధంతో

తపశక్తికోల్పోయినాడు 2 మళ్ళీ కఠోరంగాతపస్సు చేసి వశిష్టుని సంతానాన్ని తొంబై తొమ్మిదిమందిని సంహరించి తప శక్తి కోల్పోయినాడు 3 మరలా వివేకంతోకఠినంగా తపస్సు చేస్తూ ఉండగా దేవేంద్రుడుమేనకను పంపడం ఆమె అంద చందాలకు ముగ్ధుడై ఆమెతో క్రీడిస్తూ చాలాకాలం కాపురం చేయడం వారికి స్త్రీసంతానం కలుగడం ఈకారణంలో తపశక్తి కోల్పోవడం 4 అప్పుడుమేనకను వదలి ఆ సంతానాన్ని వదలి కఠోర తపస్సు చేస్తూ ఉండగా మరల రంభను పంపుతాడు దేవేంద్రుడు ఇప్పుడు విశ్వామిత్రుడు కామాన్ని జయించాడుగాని కోపాన్ని క్రోధాన్ని జయించలేక పోయాడు. ఆరంభను నీవు పాషాణమై పోవుదువుగాకయంటూ శపించి తపశక్తిని కోల్పోయాడు 5. మరలా ఘోరంగా తపస్సు చేయగా బ్రహ్మ ప్రత్యక్షమై మహర్షీ ఎమినీ కోరిక అనగా పరమేష్టీ కరుణించినన్ను బ్రాహ్మణున్ని చేయండి అని కోరగా అదితప్పుఇంకేదైనా కోరుకొమ్మనగా వేరే ఏవరమూ అవసరంలేదు నీవునన్ను బ్రాహ్మణుని చేయకుండిన సృష్టికే ప్రతిసృష్టి చేస్తానని బ్రహ్మగోవును చేయగా విశ్వామిత్రడు ఎనుము (బర్రెను) సృష్టించెను బ్రహ్మవుల్లి పాయను సృష్టించగా తాను ఎల్లిపాయలను సృష్టించెను బ్రహ్మసృష్టి కరివేపాకు, విశ్వామిత్రసృష్టి వేపచెట్టు, బ్రహ్మసృష్టివంకాయ విశ్వామిత్ర సృష్టి పందిరివంకాయ బ్రహ్మ సృష్టి రామమునగ కాయలు. విశ్వామిత్ర సృష్టిమునగకాయలు, చిక్కుడు బ్రహ్మసృష్టిగోరుచిక్కుడు విశ్వామిత్రసృష్టి బీరకాయ బ్రహ్మసృష్టి నేతిబీరకాయ విశ్వామిత్ర సృష్టి ఇట్లన్నింటినీ ప్రతిసృష్టి చేయడమేగాక బ్రహ్మసృష్టికంటే మంచిగా సృష్టి చేసి తపశ్శక్తిని 6 ఆరవతూరి కోల్పోయెను అప్పుడు వశిష్టుని దగ్గెరకు వెళ్ళి నేను బ్రహ్మర్షి నయ్యానా అని అడుగ విశ్వామిత్రా నీవుచేసిన ప్రతిసృష్టి అమోఘము అద్భుతము ఎవరూ చేయలేని పనిచేశావు కానినీవు రాజర్షివే కాని బ్రహ్మర్షి వి కాలేదంటాడు మళ్ళీ విశేషంగా కఠోరతపస్సు చేసి పౌరుషత్వానికి పోయి త్రిశంక మహారాజును ఈదేహంతోనే స్వర్గానికి పంపాలని ఆపని వశిష్టుడు కాదన్నాడని ఆపని నేను చేయాలని ఆయనను

స్వర్గానికి పంపేప్రయత్నచేశి తపశక్తిని 7వడవ తూరి వృధాచేసుకున్నాడు అంబరీషుని యజ్ఞానికి యజ్ఞ పశువుగా అమ్మినముని బాలుడు శునశ్శేపుని రక్షించే నిమిత్తమై తన తపశక్తిని 8ఎనిమిదవ తూరి వృధాచేసుకున్నాడు.

## రాక్ష సవధకుముఖ్యఘట్టం

1.శూర్పణఖ లక్ష్మణునితో ముక్కు చెవులు కోయించుకొని ఖరదూషణాదుల చెంతకు వెళ్ళి తనకు జరిగిన పరాభవం గూర్చి తెల్పగా ఖరదూషణాదులు 3 ఖరుడు దూషణుడు త్రిశిరుడనే ముగ్గురు 14వేల మంది రాక్షసులకు నాయకులుగా ఉన్నారు వీరుముఫ్వురు పూర్వజన్మలో మహాపుణ్యులయిన రుషులువారి అత్యధికమైన యోగ్యతవల్ల శ్రీరామునిచేతిలో మరణించి పుణ్యలోకాలు పొందారు వీరుముఫ్వురు యాజ్ఞవల్క మహర్షి పుత్రులు వారిపేర్లు చంద్రకాంతు మహామేధ, విజయులు, వీరి శిష్యులు 14వేల మంది వీరుశాపగ్రస్తులై జనస్థానమందుండి శ్రీరాముని దర్శిస్తూ శ్రీరాముచే సంహరింపబడి పుణ్యలోకాలు పొందినారు రాక్షస వధకు ఇది నాంది శూర్పణఖ అవమాన భాధ తగ్గించుటకై ముఖ్యమైన 14 మందిని రామలక్ష్మణులపైకి యుధ్ధానికి పంపగా శ్రీరామమూర్తి లక్ష్మణుని సీతారక్షణకు వినియోగించితాను శ్రీరాముడు వారిపై యుద్దానికి సిధ్ధమై పదునాల్గుబాణములు సంధించి పదునాల్గుమంది ముఖ్యలను సంహరించెను.

## 14. కు రామాయణంలో ప్రత్యేకత ఉన్నది

2.మంథరకైకకు చెప్పినది 14 సంవత్సరాలు కైకకోరినది 14 సంవత్సరాలు శ్రీరాముని వనవాసం 14 సంవత్సరాలే 14వ సంవత్సమే శూర్పణఖ రామలక్ష్మణుల చెంతకు వచ్చినది ఇక్కడవున్నరాక్షసులు 14వేల మందే ఖరుడు మొదటపంపిన ముఖ్యలు 14మందే శ్రీరామంద్రుడు రాక్షస సంహారానికి వినియోగించిన బాణాలు 14

**3.** దశరథునకు **350** మందిభార్యలున్నట్లు కొన్నిరామాయణాల లోకలదు కాని ఆనందరామాయణంలో వారు వ్రాసిన పద్యంగమనించండి, కౌసల్య తరువాత మగధదేశాధిపతి కూతురు సుమిత్రనుకైకను వివాహమాడిన తర్వాత

తేగీ క్రమముగనుసప్తశతకళత్రముల బెండ్లి
యాడియిష్టోపభోగంబులందిభువిని
పాలనమొనర్చుచుండె, మరాళతార
హారడిండిర నిభల, సద్యశముతోడ

**4.** కైకదాశి మందర కారణజన్మురాలు దుందుభియను గంధర్వకాంత భూలోకంబున జన్మించి శ్రీరాముని పట్టాభిషేకం జరుగకుండ చేసినది మళ్ళీ జన్మలో కంసుని దగ్గెర సువాసనలు తయారు చేసేకుబ్జగా జన్మించి శ్రీకృష్ణుని అనుగ్రహానికి పాత్రురాలై శ్రీకృష్ణుని వల్ల మహా భక్తాగ్ర గణ్యుడైన సుపుత్రుని పొందుతుంది. తర్వాత ఇంత తపస్సు చేసి **8**వ తూరి విశ్వామిత్రుడు తపశక్తిని కోల్పోయి చరిత్ర సృష్టిచేశి నా వశిష్టుడు నన్ను బ్రహర్షి అనడంలేదే అతనిని చంపిన నన్నందరూ బ్రహ్మర్షి అని అందురని ఆలోచించి ఒకరాత్రి వశిష్టమహర్షి ఆశ్రమానికి వెళ్ళి రాత్రి అతడు నిదురించిన తర్వాత అతనిని సంహరించాలనే తలంపుతో వశిష్టుని ఆశ్రమంలో పూ పొదలలోదాగియుండెను ఆపుణ్యదంపతులు ఆశ్రమం బయట వేదికపై కూర్చొని వేదాంత విషయాలు మాట్లాడుకుంటూ స్వామీ ఈశరద్రుతువులోని పూర్ణిమ రోజు వెన్నెల ఎంత విశేషంగా ప్రకాశించుచున్నదోకదా స్వామీ! దేశానికంతా తెల్లటిరంగు వేశినట్లున్నదని అరుంధతి అనగా లేదు దేవీ మావిశ్వామిత్రుని తపశక్తి ఎలా ప్రకాశించుచున్నదో అలాప్రకాసిస్తుంది ఈవెన్నెల ఆ విశ్వాతృని కీర్తికూడ ఈవెన్నెల వలేనేదిగంతాలకు వ్యాపించినదని తెల్పెను ఈమాటలు పొదలో దాక్కొని యుండిన విశ్వామిత్రుడు వింటాడు అతని శరీరముపులకరించెను ఔరా వశిష్టునకు నాపై ఇంతప్రేమయా,

నాపరోక్షమున ఏకాంత సమయంలో నన్ను పొగడుచున్నాడే ఒకవేళ ప్రత్యక్షంగా పొగడితే ముఖస్తుతులు అనుకోవచ్చును పరోక్షంగా తన భార్య ఎదుట నన్నిట్లు ప్రశంశించుటయా నా గురుదేవులు నన్నుగూర్చి ఇట్లు మెచ్చుకుంటాడని నేననుకోలేదు అయ్యో నేనెంతటి దుర్మార్గుడను ఎంతటిగురుద్రోహ మొనర్చుటకు ప్రయత్నించితిని ఆయనను అనరాని మాటలు ఎన్నో అన్నాను ఆయన పట్ల చేయరానిపనులెన్ని యోచేశితిని ఆహా, సహనము ప్రేమయనిన మా గురుదేవులదే నేను చేసిన అపకారములకు దూషణలకు తావివ్వక నన్నుప్రశంశించుటయా, ఛీఛీ, నేను పరమద్రోహిని పాపాత్ముడను నా తపము కాల్చనా నేను బ్రాహ్మణుడనని పించుకొనవలయునను కొంటినికాని చండాలుడనైతిని గుర్రము కావలయునను కొంటిని కాని గాడిదనయితిని ఏనుగును కావలయునను కొంటిని కాని పందినైతిని హంసను కావలయునను కొంటిని కాని కొంగనైతిని ఛీ ఛీ పాపాత్ముడను నాపాపమునకు ప్రాయశ్చిత్తములేదే గురుదేవుడు పరమదయాళుడు నన్నుతప్పక క్షమింపగలడు సృష్ట్యాదినుండి మావంశమునకు గురువు వారిదీర్ఘచరిత్రలో నేను పరమపాపాత్ముడను గురుద్రోహియగు శిష్యుడనైతిని పరమాత్మకంటే గురువు గొప్పవాడని శాస్త్రంబులు చెప్పుచుండెనే, భగవంతుడు కోపించిన శంపించిన గురువును ఆశ్రయిస్తే ఆశాపంనుండి గురువు రక్షింపగలడు కాని త్రిమూర్తులు గురువు శపిస్తే త్రిమూర్తులు వారుసైతం రక్షింప జాలరు నేనింతకాలం నుండి గురువునకు ఎంతెంతోహాని కల్గించినా నాగురుదేవుడు, నాయెడల ముఖము సైతం చిట్లించలేదు పరుషవాక్కునైనాపలుకలేదు వెన్నకైనా కాఠిన్యమున్నదే మో గాని నా గురుదేవుని హృదయమున కాఠిన్యములేదు వెన్నకువేడి తగిలిన కరిగి ద్రవించును కాని మాగురుదేవుని హృదయం ఎవరికో పరులకు బాధకలిగిన కరిగి ద్రవించిపోవును ఇట్టి గురుదేవునకు హానితలపెట్టిన వానికి నిష్కృతికలదా అతని నే నెన్నోవిధముల పరుషవాక్కులు పలికితిని కాని నేనువారికొనర్చిన నా అపకీర్తు లాతనికి స్తోత్రములైనవి నాపరుష వాక్కులు వారికి పూల మాలలైనవి

అపకారములు ఉపకారములైనవి అంటూ దుఃఖిస్తూ ఆకత్తితో పొదలనుండి బైటికి వచ్చి ఆఖడ్గమును గరుదేవుని పాదాలచెంతయుంచి సాష్టాంగ నమస్కారముచేసి ఇట్లనెను గురుదేవా ఈ నీశిష్యుడునీచ శిష్యుడు గురుద్రోహి పరమపాపాత్ముడు నాపాపములకు మేరలేదువీడు మీకు మీకుటుంబమునకు మీకీర్తికి చాలాహాని కల్పించినాడు అయినామీరునా ఎడల పరోక్షంగా నాతప్పులమన్నించి ప్రేమను ప్రదర్శించితిరి మిమ్మల చంపబూనిన ఈ దుర్మార్గుని ఈ ఖడ్గంతో సంహరింపుడు అంటూ దఃఖిస్తూ ప్రార్థించుతుండగా వశిష్టుడు చిరునవ్వుతో ఇట్లనెను బ్రహర్షీలెమ్ము నీవు బ్రహ్మర్షివైతివి నీ గురుభక్తికి నీతపోనిష్టలకును పట్టుదలకును చాలాసంతోషిస్తున్నాను నీలో దోషమేమున్న అది నీగుణ దోషమది నీలోనుండిన ఆత్మపరిశుద్ధమైనది ఇపుడు సాత్వికబుద్ధి కలిగినది అనెను స్వామీ గురుదేవాయిప్పుడు బ్రహ్మర్షి అని అంటిరే ఈమాట ముందే అనవచ్చుకదా అని అడుగ నీలోశిరసువంచే సద్గుణం ఇంతవరకు రాలేదుగనుక బ్రహ్మర్షి వికాలేకపోయావునీలో అహంకారం నశించి సిరసువంచేగుణమే నిన్ను బ్రహ్మర్షిని చేసినదని ఆశీర్వదించిపంపెను. అక్కడ గురుదేవులతో సెలవు తీసుకొని వెళ్ళి తన సిద్ధాశ్రమం వెళ్ళి తపస్సుచేసుకొనుచుండెను అప్పుడు ఆవిశ్వామిత్ర మహర్షి ఒకయజ్ఞంచేయ తలపెట్టగా మారీచ సుబాహులు యజ్ఞంను చెడగొట్టుచుండిరి వారిని శపించిన మంచిదికాదని వారలు బలపరాక్రమ వంతులు వీరువీరితల్లియగు తాటకి బ్రహ్మదేవునితో ఇతరులచే మరణంలేకుండునట్లును భగవంతుని చేతిలోనే మరణం కల్గునట్లును వరం పొందియుండుట చేతను వీరెవరి చేతా సంహరింపబడరు భగవదవ తారపురుషుడైన దశరథ పుత్రుడైన శ్రీరామచంద్రుడైతేనే వీరిని సంహరించి యజ్ఞం పూర్తిచేయ గలడని ఆకార్యనిమిత్తమై అయోధ్యకు వచ్చెను విశ్వామిత్రుడు విశ్వామిత్రుడురాగానే దశరథుడు ఎదురు వెళ్ళి సాదరంగా ఆహ్వానించి ఆయనకు ఉచితా సనమిచ్చి అర్ఘ్య పాద్యాదులతో పూజించి తమరు వచ్చినపని తెల్పమనగా

యజ్ఞం చేయతల పెట్టడం మారీచసుబాహులు యజ్ఞంను విఘ్నం చేయుట జరుగుచున్నది యజ్ఞాన్ని కాపాడుటకునీ పుత్రుడు శ్రీరాముని పంపమని కోరుతాడు ఈవార్త వినగానే భయకంపితుడై గద్గద స్వరంతో మహర్షీనా పుత్రుడు చాలా సుకుమారుడు యుద్ధ విద్యల యందారితేరిన వాడుకాదు వారికి బదులుసైన్యసమేతుడనై నేను వచ్చెదను అనెను అందులకు విశ్వామిత్రుడు దశరథా వారిని జయింపనీ వల్ల కాదు పంపిన శ్రీరాముని పంపుములేకున్న వెళ్ళివత్తుననెను అందుకు దశరథుడు మహర్షీ లేకలేక కలిగిన సంతాన మగుటచేతనూ ఆసుందరవదనావిందం చూడకుండ క్షణకాలమైనా నుండగలనా అనగా అదేమిటి మహా రాజా ఏది కోరినా కాదనక నిత్తునంటివే మీ గురువు వశిష్టున్ని అడగండి మీ గురువు వశిష్టుడుపంపమంటేనే పంపు వద్దంటే పంపవద్దు నేను పోయివస్తాననగానే దశరథుడు వశిష్టుని వంక చూడగానే మహారాజా విశ్వామిత్రుడు అడిగిన వెంటనే శ్రీరామ చంద్రుని పంపవలశి ఉండెను అట్లు పంపలేదు గనుక అందుకు శిక్షగా రామలక్ష్మణులను ఇర్వురనూ పంపించండి విశ్వామిత్రుడంటే ఎవరనుకున్నారు వారు తలంచుకుంటే ఏమైనా చేయగలరు వారు తలంచుకుంటే మీ పుత్రులను ధనుర్విద్యలో ప్రతిభావంతుల చేయగలడని నచ్చచెప్పి విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులను పంపమని తెల్పగా ఇష్టములేకున్నను రామలక్ష్మణులను పిలువనంపగానే రామలక్ష్మణులు వచ్చి తండ్రికి వశిష్టునికు విశ్వామిత్రునకు జాబాలి వామదేవాదులకు నమస్కరింప దశరథుడు రామచంద్రా విశ్వామిత్రుని యాగ సంరక్షణ నిమిత్తమై నీవు వెళ్ళవలెననగా మంచిది తండ్రిగారూ మీ ఆజ్ఞ గురువుల ఆజ్ఞ నెరవేర్చడమే నా విధి అని సెలవు తీసుకొని విశ్వామిత్రుని వెంట బయల్ధేరుచుండగా మహర్షీ మాపుత్రులను మీ చేతులలో పెట్టుచున్నాను వారికి కష్టాలు తెలియవు యుద్ధవిద్యలు కూడా ఇప్పుడే మొదలయినవి శీతా తాపంబుల ఓర్వలేరని మరల మరలా చెబుతుంటే మహారాజా ఇంతకు ముందే చెప్పినావు కదా మరలా చెప్పనేల అనగా దశరథుడు మహర్షీ

మమకారంతో మళ్ళీ చెబుతున్నాను, మమకారాన్ని వాత్సల్యాన్ని ఆధ్యాత్మిక విషయాలను మరలా మరలా చెప్పినా అది పునరుక్తి దోషంకాదని శాస్త్రం కదా తమకు తెలియనిదేమున్నది ఇక రామలక్ష్మణులకు 16పదహారు సంవత్సరాలు కదా, కృతయుగమున యవ్వనం మైనరుతీరుట 15పదఐయిదు సంవత్సరాలు త్రేతాయుగమున 16పదహారు సంవత్సరాలు ద్వాపరయుగమున 17పదిహేడు సంవత్సరాలు కలియుగమునందు 18పద్దెనిమిది సంవత్సరాలకు మైనరుతీరినట్లు లెక్కగనుక రామలక్ష్మణులు మైనరు తీరినారన్న మాట రామలక్ష్మణులు మరలా అందరికీ పాద నమస్కారం చేసి విశ్వామిత్రుని వెంట బయల్దేరినారు అట్లు అరణ్యములో వెళ్ళుచుండగా పక్షుల కిలకిలార్భాటంలు వాతావరణం చల్లగా మనోహరంగా ఉండెను ప్రకృతి శోభాయ మానంగా ఉండెను ఇంతలో తీవ్రమగు వాయువు జంఝూ మారుతం వీయడం అంతలో భయంకర శబ్దములయ్యేను రామా మనమిప్పుడు చాలా జాగ్రత్తగా ఉండవలయును యేమిటిస్వామీ ఈ అలజడి మనకు విన్పించే భీకర శబ్దమేది అనగా విశ్వామిత్రుడు ఈమె తాటక అసురాక్షసి

## తాటకి వృత్తాంతం వధ

ఈమె సుకేతుని కుమార్తె ఈమెను సుందన అనునతనికి ఇచ్చి వివాహం చేయగా వీరికి మారీచసుభాహులను పుత్రులు ఉండగా వీరుముచ్వురు తపస్సుచేసి వరాలుపొంది వరగర్వంతో అందరినీ బాధించెడువారు ఆవిధంగా అగస్త్యుడు తపస్సుచేయుచుండగా వారిని బాధించగా అగస్త్యుడు కండ్లు తెరచి మూర్ఖులారా మీరు రాక్షసులై పోదురుగాక యని శపించగా వారు రాక్షసులైరి వీరు నేను చేసే యజ్ఞాన్ని భంగం జేయుచు బాధపెట్టుచున్నారు అనుచుండగానే తాటక భయంకరంగానోరు తెరచుకొని వీరిని మ్రింగుటకైరాగా విశ్వామిత్రుడు రామచంద్రా తొందరగా దీనిని వధింపుము అని తెల్పగా స్వామీ గురుదేవా మేమింత వరకు యుద్ధము చేయలేదు ఎవరినీ వధించలేదు మొట్టమొదటి సారిగా స్త్రీసంహారం

చేయవలయునా మాకు మా గురుదేవులు స్త్రీలను మూర్ఛితులను పారిపోవువారిని త్రాగిన వానిని దీనుని శరణాగతుని చంపరాదని సెలవిచ్చినారునీవు మొట్టమొదట స్త్రీని సంహరింపమంటారేమిటి స్వామీ అనగా శ్రీరామా ఆవిషయాలను నేను తర్వాత సమాధానం చేబుతాను శాస్త్రచర్చకిది సమయంకాదు ముందుచంపుము ఇదినా ఆజ్ఞ ఆలస్యమైన మనమువ్వురిని అదిమ్రింగగలదు అనగా వీరిపైకి వచ్చు తాటకిపై శ్రీరాముడు దివ్యాస్త్రం ప్రయోగించగా గట్టిగా అరచుచు ప్రాణాలు ఒదలెను తర్వాత విశ్వామిత్రుడు సెబాష్ రామచంద్రా ఒకేఒక్క బాణంతో సంహరించితివి నీశక్తి ప్రశంశించదగినదే రామా ఆకతాయులను స్త్రీలైనా పురుషులైనా చంపవచ్చు దోషంలేదు అని తెల్పిముందుకు వెళ్ళగా నదిసమీపించగా రామలక్ష్మణులారా మీరిద్దరు ఈనదిలో స్నానంచేసిరండు మీకు ఆకలి దప్పికలు లేనటువంటి బల అతి బల విద్యలను ఉపదేశించెదననగా వారట్లొనర్చి బల అతిబల విద్యలతోపాటు దివ్యాస్త్రములనన్నింటినీ బోధించెను తరువాత వారు సిద్ధా శ్రమముచేరి రామా యజ్ఞం ప్రారంభం చేయుచున్నాను వారు రాక్షసులు తప్పకవచ్చెదరు జాగ్రత్తగా కాపాడండని వీరికి తెల్పి విశ్వామిత్రుడు యజ్ఞం ప్రారంభించెను మారీచ సుబాహులు రాక్షసులతో కూడుకొని యాజ్ఞాన్ని ధ్వసం చేయుటకు రాగా శ్రీరాముడు మారేచుని వాయవ్యాస్త్రంతో సముద్రంలో బడవేశెను అప్పుడు మారీచుడురామ బాణం ప్రభావం శ్రీరాముని బలపరాక్రమాలు రూప లావణ్యముల తలంచుతూ శ్రీరాముడు మానవ మాత్రడు కాదని గ్రహించి సముద్రము చెంతనే కుటీరము నిర్మించుకొని రామనామ పారాయణ చేస్తూ జీవితంగడు పుచుండెను తర్వాత సుబాహుడు సైన్యంతో రాగా ఆగ్నేయాస్త్రంతో సుబాహుని సంహరించెను యాగమునిర్విఘ్నముగ పరి సమాప్తి అయి పూర్ణాహుతి జరిగెను అప్పుడు రుషులంతా వచ్చి రామ లక్ష్మణులను ప్రశంసిస్తూ మెచ్చుకొనిరి అప్పుడు శ్రీరాముడు ఇదంతా మీ ఆశీర్వాద ప్రభావమే కాని మా గొప్ప తనమేమి కాదనెను రామాశ్రమపడి రాత్రి పగళ్ళు కంటికి నిద్రలేకుండ మాయజ్ఞం

కాపాడినారు రెండురోజులు విశ్రాంతి తీసుకొనండి తర్వాత అయోధ్యకు వెళ్ళవచ్చుననెను ఆవిశ్రాంతిటయంలో సూర్యవంశపు రాజుల చరిత్రను వశిష్టుడు విశ్వామిత్రుని వైరవర్గము మొదలగు విషయములెన్నో తెలిపెను ఒకరోజు రుషులతో రామలక్ష్మణులు కలసియున్నపుడు ఇద్దరు సైనికులు గుర్రములపై వచ్చివిశ్వామిత్రునకు నమస్కరించి జనక మహారాజు మీకు ఆహ్వానం పంపినాడంటూ ఆహ్వాన పత్రిక విశ్వామితృనకు సమర్పించిరి.

## శ్రీరాముడు శివధనుర్భంగముగావించుట

ఆ ఆహ్వాన పత్రికను ఆసాంతము చదివి భవిష్యత్తు అవగాహన చేసుకున్నవాడై ఈ ఆహ్వాన పత్రికను రాములక్ష్మణులకు చూపించి రామచంద్రా మిథిలా నగరంలో జరిగే ధనుర్యాగమును సందర్శించిన తర్వాత అయోధ్యకు వెళ్ళుదామనెను శ్రీరామచంద్రుడు సరేననెను వారు వెంటనే మిథిలకు ప్రయాణమయిరి అట్లు కొంత దూరము వెళ్ళగా అక్కడ ఒక ఆశ్రమం నిర్జన ప్రదేశంగా ఉండెను అదిచూసి శ్రీరాములు స్వామీ గురుదేవాయిక్కడేదో ఆశ్రమమున్నట్లున్నది కానీ ఎవరూ లే రెందుకనగా

## ఆహల్యాదేవి వృత్తాంతం

రామచంద్రాయిది గౌతమ మహర్షి ఆశ్రమం, పూర్వకాలంలో బ్రహ్మ అపూర్వ సౌందర్యవతిని సృష్టించాలని ఓస్త్రీమూర్తిని సృష్టిస్తాడు ఆమె రూపురేఖలు అనన్యసామాన్యములు అందరు దేవతలు ఆమెను వివాహ మాడవలెనని ప్రయత్నిస్తారు అష్టదిక్పాలకులు దేవతలు గంధర్వులు అందరూ వచ్చి మీ కూతురు అహల్యను మాకిచ్చి వివాహం చేయమంటూ కోరగా ఎవరైతే ముందుగా భూప్రదక్షిణ చేసి వస్తారో వారికి నాకూతురునిస్తానంటాడు బ్రహ్మ వెంటనే వారువారి వాహనాలపై బయల్దేరుతారు అందరు. నారదుడు కఠోర తపస్సులోనున్న గౌతముని

దగ్గెరకు వచ్చి మహర్షీ అహల్యా స్వయంవరం జరుగుతున్నది కనుకరమ్ము నీకు ఆమెను ఇచ్చి పెండ్లి జరిపించగలననగా గౌతముడు అదేమి నారదా వారేమొ భూప్రదక్షిణకు వెళ్ళగా నాకు అమ్మాయిని ఎట్లివ్వగలరనగా మహర్షీ నీవు రెండు ముఖముల గోవుకు ప్రదక్షిణ చేశావు కనుక ఆగోప్రదక్షిణ భూప్రదక్షిణకంటే గొప్పది అనిచెప్పెను రెండు ముఖాల గోవు అనగా ఆవు ప్రసవం జరుగునప్పుడు ఇక్కడ దూడ ముఖం అక్కడ తల్లిముఖం అదే రెండు ముఖాలగో ప్రదక్షిణ అది ఎంతో శ్రేష్టమైనది అని చెప్పి బ్రహ్మచెంతకు నారదుడు గౌతమునితో వచ్చి విషయం చెప్పగా బ్రహ్మకూడాసరేనని వివాహం చేస్తాడు అహల్యకు గౌతమునకు దేవతలంతా ప్రదక్షిణ చేసివచ్చు సరికి వివాహం పూర్తైనది అయినా ఆకోరిక దేవేంద్రునిలో వదలలేదు సమయం కొరకై వేచి వేకువ జామున దేవేంద్రుడు కోడైకూశి కోడికూత విన్నవెంటనే గౌతముడు నదికి స్నానానికి వెళ్ళగానే దేవేంద్రుడు అహల్య చెంతకు ముని రూపుతో వచ్చి ఆ అహల్యతో సురత సుఖాలను అనుభవించునపుడు దేవేంద్రుడని తెలిసినా నిరాకరించలేదు అహల్యకారణమేమనగా భర్తవృద్ధుడు గనుక తానెప్పుడూ సుర త సుఖాలలో తేలియాడలేదు గనుకపైగా తనను కోరిన వాడు సామాన్యుడేమీకాదు గనుక కసితీరా కామషుఖాలు అనుభవించినది అట్లెంతో ఆనందంబును పొంది దయచేసి మీరుతొందరగా వెళ్ళండి అంటుండగానే ఇంద్రుడు ఎన్నోరోజుల నుండి వేచివున్న సమయం అనుభవించుటం చేసి మరీ మరీ సుఖాలు అనుభవించుతూ సమయం ఎరుంగరైరి కామాతురులకు కాలమెట్లు గోచరించును ఇక వెళ్ళండి మీరు మహర్షి కోపానికి బలికాకుండానన్నూ బలికాకుండా కాపాడండి అంటూ తొందరచేయగానే సరే వెళ్ళి వస్తానంటూ బయల్దేరగానే గౌతముడు రావడం విషయం గ్రహించెను గౌతముడు అగ్రహోదగ్రుడై మూర్ఖుడా ఎంతకు సాహసించినావు అంటూ ఇంద్రుని శపించి దఃఖిస్తూ తలదించుకొనియున్న అహల్యను ఓసీ మూర్ఖురాలా ఇంత జరుగుతున్నాబండలా పాపానికి వడిగట్టిన నీవు బండరాయివై పోవుదువుగాక

యని శపిస్తాడు అహల్య తప్పు క్షమించి శాపని వృత్తి చేయమని ప్రార్థించగా కొన్నివేల సంవత్సరాలకు శ్రీరామచంద్రుడు వచ్చి వారిపాదంసోకగానే నీవు మామూలుగా స్త్రీగా మారగలవు అప్పుడు నీవు పవిత్రురాలవుకాగలవు అప్పుడు నిన్ను నేను స్వీకరిస్తానని చెప్పి హిమాలయాలకు తపస్సుకై వెళ్ళుటచే ఆశ్రమంయిలా కళావిహీనంగా ఉన్నదని తెల్పిరామా ఆశిలనే అహల్య మీపాదం తాకించుమనగానే ఆమె అహల్యగా మారడం గౌతముడు రావడం అంతా సుఖాంతమైనది అక్కడి నుండి బయల్దేరి. గంగానదిని సమీపించిరి అక్కడ నావనడుపు వాడుగుహుడు అతడు శ్రీరామచంద్రుని పాదస్పర్శచే రాయినాతి అయిన సంగతి తెలిసినవాడు విశ్వామిత్రుడు మమ్ములగంగానది దాటించుమని కోరగా మిమ్మందర దాటిస్తాగాని ఆరామచంద్రుని మాత్రం దాటించననెను కారణమేమనగా ఆయన పాదంసోకి రాయిస్త్రీ అయినది నా పడవస్త్రీ అయినచో నాకెన్నో సమస్యలనగా మరి ఎలాగయ్యా మేము తప్పక అవతలి ఒడ్డుచేరాలనే ఎలాగంటే సరే అయితే ముందు ఆయన పాదాలు కడిగిన తర్వాత ఓడపైకెక్కమనండని చెప్పిరామచంద్రుని పాదాలు కడిగినావ పై కెక్కించు కొనిగంగానదిని దాటిస్తాడు గుహునికి రామునికి ఇది తొలిపరిచయం ఆవిధంగా గంగానది దాటి, మిథి లానగరం చేరుతారు విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో గ్రామ వీధులలో పోతుంటే చంద్రకాంతసౌ ధాలనుండి శ్రీరాముని సౌందర్యమును గూర్చి ప్రశంసిస్తూ ఉండగా రాజమార్గంలో వెళ్తుండగానే జనకరాజేంద్రుడు ఎదురొచ్చి వారి నాహ్వానించివారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాత విశ్వామిత్రునితో మహర్షి ఎవరీ తే జోమూర్తులనగా అయోధ్యా వాసుడైన దశరథుని పుత్రులు మహాపరాక్రమ వంతులనగా చాలా సంతోషించి మీరు రావడం ఒక భాగ్యం ఇటువంటి వీరపుత్రులతోరావడం ఇంకాభాగ్యం అని క్లుప్తంగా మాట్లాడివారి.

## సీతారాముల వివాహము

విడుదులకు వెళ్ళిరి మరునాడు ఉదయం సీతాస్వయంవరం ముందు ధనుస్సును చూపించి వందిమాగధులు ఓరాజకుమారులారా మీలోఎవరైనను ఈ దనుస్సు ఎక్కు పెట్టిన వారికి జనక జామాతయగును, యెక్కుపెట్టలేనివారికి జనకజ మాతయగును అని తెల్పగా ఎందరెందరో రాజులు వచ్చి ధనుస్సును లేపలేక వెనుదిరిగిరి యే మీ సభలో వీరులే లేరా అని అంటూ ఉండగానే విశ్వామిత్రునికను సైగలతో శ్రీరాముడు వచ్చి శివ ధనుస్సును అవలీలగా ఎత్తి ఎక్కుపెట్టగానే ఆ ధనువు విరిగెను ఒక్క క్షణంలో ఎత్తడం ఎక్కుపెట్టడం విరగడం వెంట వెంటనే జరిగిపోగా నూతన వధువు సీతాదేవి వచ్చి శ్రీరాముని మెడలో పూలహారము అలంకరించెను సభలోని వారంతా జయజయ ధ్వానాలు చేసినారు జనకమహారాజు విశ్వామిత్రునితో మాట్లాడి ఈ విషయం అయోధ్యలోని దశరథునకు తెలియజేసి వివాహానికి సపరివారసమేతంగా రమ్మని పత్రికా ముఖంగా తెలియజేశాడు. దశరథుడు పరమానంద భరితుడై మిధిలానగరానికి వెళ్ళడం జనకునితో కుశల ప్రశ్నలు చేసి విశ్వామిత్రుని సలహా ప్రకారంగా జనక మహారాజుసోదరుడు కుశద్వజుని కూతుళ్ళను భరత శత్రుఘ్నులకునూ సీతను శ్రీరామునకు జనకునిచిన్న కూతురు ఊర్మిళను లక్ష్మణునకునూ ఇచ్చి వివాహం చేయుటకు పెద్దలందరు సమాలోచనలు చేసి నిశ్చయించిరి ఆవిధంగా రామాదుల వివాహాలు మహా వైభవంగా జరిగెను శ్రీరాముని వైవాహం చాలా క్లుప్తంగా తెల్పడమైనదని గ్రహించ ప్రార్థన ఆవిధంగా శివ ధనుర్భంగం గా వించి వివాహాలు పూర్తిచేసుకొని వేడుకలన్నీ పూర్తి అయిన తర్వాత అందరును నూతన దంపతులతో అయోధ్యానగరానికి బయలుదేరిరి వారట్లు కొంతదూరం ప్రయాణం చేయునప్పటికి విపరీతమైన జంఝూ మారుతం వాతావరణం ఇంతలో ఇంత మార్పుకు కారణమేమని దిక్కులు చూస్తూ ఉండగా కోపా వేశాలతో ఎర్రటి నేత్రాలతో పరశు రాముడు ధనుర్బాణాలతో ప్రత్యక్షమాయెను.

## పరుశురాముని చరిత్ర

ఇతడు మహాపరాక్రమ సంపన్నుడగుటయేగాక సాక్షాత్ ఈశ్వరుని శిష్యుడు ఈశ్వరుడు పరశురామునికి అనేక దివ్యాస్త్రములేగాక పరశు అనుగంద్ర గొడ్డలిని కూడా ప్రసాదించినాడు ఒక సందర్భంలో దేవతల కూ రాక్షసులకూ యుద్ధం జరుగుచుండగా ఆయుద్ధంలో తోడ్పడమని పరమ శివున్ని దేవతలు కోరగా ఆపనికి తన శిష్యుడు పరశురామున్ని పంపగా పరశురాముడు వెళ్ళి రాక్షసుల జయించి దేవతలకు విజయం చేకూర్చాడు ఇంకో సందర్భంలో వీరి తల్లితండ్రులు జమదగ్ని రేణుకలు రేణుక గొప్పపతి వ్రత ఆమెనదికి వెళ్ళి ఇసుకతో కడవచేసుకొని నీళ్ళు తీసుకొని వచ్చేది ఒకరోజు గంధర్వులు జంటగాజల క్రీడలాడుతుండగా చూసి వారి సౌందర్యమును మనసులో మెచ్చుకున్నది ఆకారణంచే ఆరోజు ఇసుక కడవగా తయారు కాలేదు ఇంటికి వట్టిచేతులతో వస్తుంది విషయం తెలుసుకున్న జమదగ్ని తన కుమారులలో పెద్దవారిని పిలిచి మీ తల్లి తలఖండించమని చెప్పగా వారు మేమాపని చేయలేమనిరి అప్పుడు పరశురాముడు లోపలికి రాగా పరశు రామా మీ తల్లి శిరసుఖండించమని తెల్పగా సరేనంటూ తల్లి శిరసుఖండించెను అపుడు జమదగ్ని సంతోషించి కుమారా  ఏమి కోరుకుంటా వో కోరుకో అనగా తండ్రీ మా తల్లిని బ్రతికించుము అన్నలపై ఆగ్రహం వీడండి అని కోరగా సరేనంటూ రేణుకాదేవిని బ్రదికించెను అప్పుడు జమదగ్ని మహర్షి దేవీ ఇపుడు నీవు పవిత్రురాలవు భవిష్యత్తులో రేణుకా మాతగా భూలోకంలో విశేషంగా పూజలందుకుంటూ భక్తుల కోర్కెల నీడేర్చగల వంటూ వరమిచ్చెను పరశురాముడు భూలోకంలో 21 తూర్లు రాజుల సంహారం చేసిన మహాపరాక్రమశాలి ఆయనను చూడగానే దశరథుడు భీతావహుడై చలించిపోయాడు ఎవడురా మా గురువుగారి శివధనస్సును భంగం చేసినవాడనగానే దశరథుడు చేతులు జోడించి క్షమించండి స్వామీ ఇతడు పసివాడు నాకుమారుడు క్షమించండని వేడుకుంటుండగా పరశు రాముడు

ఇంతకింతకు ఆవేశపరుడౌతూ నేను పరశురాముడు ఉండగా శ్రీరాముడు

నీవెవరు భూలోకంలో ఈ రాముడుందగా ఇంకోరాముడుండవీలు లేదు పేరు మార్చుకో నీపరాక్రమ మేమిటో నాదగ్గెర చూపించుమనగా శ్రీరాముడు శాంతంగా స్వామీ పసువు బట్టలతో ఉన్నాను పైగా నాచెంత ఆయుధాలు లేవనగా అలాగుననా. నాచెంత విష్ణు ధనస్సు ఉన్నది దీని ధరించుము నీశక్తిసామర్థ్యాలు తెలియగలవనగా సరేనని శ్రీరాములు చేయిచాచగా విష్టు ధనస్సును శ్రీరాముని చేతిలో పరశురాముడు పెట్టగానే పరశురాముని శక్తి అంతయు శ్రీరామునిలో చేరి పోయెను శ్రీరామునిలో శ్రీమహావిష్ణువును దర్శించుకొనెను అపుడు పరశు రాముడు చేతులు జోడించి పరంధామా నాకు కనువిప్పు కలిగించిన కరుణామూర్తీ నీకు జోహార్లు అంటూ సెలవు తీసుకొని ఆధనస్సును శ్రీరామునకు సమర్పించి వెళ్ళిపోయెను.

## శివ ధనస్సు చరిత్ర

విశ్వకర్మ రెండు ధనస్సులను నిర్మించి వాటిని విష్ణువుకు ఒకటి ఈశ్వరునకు ఒకటి ఇచ్చెను ఈశ్వరుని ధనస్సు ఈశ్వరుడు త్రిపురాసుర సంహారం తర్వాత ఆదనస్సును దక్ష యజ్ఞంలో వాడుకున్నాడు. తర్వాత జనకరాజేంద్రుని వంశలో పూర్వరాజైననిమి మహారాజుకు ఇచ్చెను అప్పటినుండి జనకుని ఇంట ఉండెను దానిని శ్రీరాములు ఖండించెను.

## విష్ణు ధనస్సును గూర్చి విశేషాలు

ఇక విష్ణు ధనస్సును గూర్చి తెలుసుకుందాము ఆధనస్సు విష్ణు దగ్గెరయుండగా దానిని ముచ్చటపడి బ్రహ్మ తీసుకొని నూరువేల సంవత్సరాలు ధరించాడు తర్వాత ప్రజాపతి పదహారువేల సంవత్సరాలు ధరించాడు. తర్వాత ఇంద్రుడు 15వందల సంవత్సరాలు ధరించాడు తర్వాత రుచికుడు తర్వాత జమదగ్ని తర్వాత పరశు రాముడు పరశురాముని నుంచి శ్రీరాముడు వీరి నుండి వరుణుడు కోరి ఇప్పించుకున్నాడు. అయిదువందల సంవత్సరాలు వరుణుడు ధరించాడు అగ్ని

హోత్రుండు దానిని కాండవ దహన సందర్భంలో అర్జునునకు ప్రసాదిస్తాడు ఇవి శివధనుస్సు విష్ణు ధనుస్సుల చరిత్ర ఆవిధంగా పరశురాముని గర్వభంగం చేసి దశరథుడు కొడుకులు కోడళ్ళతో ఆయోధ్యానగరానికి చేరినాడు.

# సీతాదేవి వంశ వృత్తాంతం

జనక మహారాజు శివ ధనుర్భంగం తర్వాత దశరథ మహా రాజును సగౌరవంగా మిథిలానగరానికి ఆహ్వానించి వివాహ కార్యక్రమారంభంలో దశరథుడు వారివంశలోని చక్రవర్తులు వారి వారి త్యాగాలు వారి ఔదార్యాలు వారిపరాక్రమాలను వారి సత్యనిష్టనూ సగర్వంగా తెలియ జేయగా జనకుడు పరమానంద భరితుడై ఇటు వంటి సత్కుటుంబానికి మాకన్యలను కన్యాదానం చేయడం మా పూర్వజన్మసుకృతం అంటూ ప్రశంశిస్తూ వశిష్ట మహార్షీ, ధశరథ మహారాజా మావంశాన్ని గూర్చి కూడా తెలియజేస్తాను దయచేసి వినండి పూర్వం మావంశంలో నిమి అనే రాజు ఉండే వాడు ఆతడు చేసిన మంచిపనుల వల్ల 3లోకాలలో ప్రఖ్యాతి పొందినవారి కొడుకు మిది ఇతడు తన పేరుతో యీమిధిలాగనరాన్ని నిర్మించాడు మా వంశానికి మూల పురుషుడు ఆయన అది మొదలు మావంశానికి జనకులని పేర్లు వచ్చాయి ఆయన పుతృడు ఉదావసువు వారి పుత్రుడు నంది వర్ధసుడు వీరి పుత్రుడు సుకేతుడు వీరి పుత్రుడు దేవరాతుడు వీరుధార్మికుడూ రాజర్షి దేవరాతుని పుత్రడు బృహద్రథుడు వీరిపుత్రుడు మహావీరుడు పేరుకు తగ్గట్టు ఆయన గొప్ప ప్రతాపవంతుడు వీరి పుతృడు సత్యపరాక్రమవంతుడు వీరి పుత్రుడు సుధృతి వీరి పుత్రుడు మహిధర్మాత్ముడు దృష్టకేతువు రాజర్షి వీరిపుత్రుడు హర్యశ్వడు వీరిపుత్రుడు మరుడు వీరి పుతృడు ప్రతింధకుడు వీరిపుతృడు కీర్తిరధుడు వీరి పుతృడు దేవమీధుడు దేవమీదుని పుత్రుడు విబుధుడు విబుధుని పుతృడు మహీధ్రకుడు వారి పుతృడు కీర్తిరాతుడు వారి పుత్రుడు మహారోముడు మహాబలశాలి వీరిపుత్రుడు ధర్మాత్ముడైన

స్వర్ణరోముడు వీరిపుత్రుడు హ్రస్వరోముడు ధర్మజ్ఞుడు మహాత్ముడు వారికిద్దరు పుత్రులు అందులోనేను పెద్దవాణ్ణి నాతమ్ముడు కుశధ్వజుడు మాతండ్రి నాకు రాజ్యభారము తమ్ముడి భారము నా మీదపెట్టి వాన ప్రస్థాశ్రమం స్వీకరించాడు ఈ విధంగానేను రాజ్యపాలన చేస్తుండగా మావంశంలో అతిప్రసిద్ధుడు మామూల పురుషుడైన నిమికి ఈశ్వడు తన ధనుస్సుని ఇవ్వగా నాటి నుండి నేటివరకు మావంశీయులంతా ఈ శివధనుస్సును పూజిస్తూ ఉండే వారము ఇట్లుండ సాంకాశ్యపురాధిపతి అయిన సుధన్వుడు మానగరాన్ని ముట్టడించి యుద్ధం ప్రకటించాడు. కారణమేమని కోరగా నీ దగ్గెర అతివిలువైనవి ఒకటి శివధనస్సు రెండవది నీపుత్రిక అయిన సీతను నాకు సమర్పింపుము యుద్ధం విరమించడంతో వియ్యము సఖ్యము చేయగలనులేకున్న మిమ్ములజయించి ఆరెంటి నీ నేను బలాత్కారంగా దక్కించుకోగలననగా నేను యుద్ధంచేసి అతన్ని వధించి ఆరాజ్యానికి నాతమ్ముడిని ప్రభువుగా పట్టంగట్టి తిని అని తన వంశ క్రమం తెల్పినాడు జనకుడు ప్రస్తుతం ఆయోధ్యలో నల్వురుపుత్రులు మహారూపగుణ సంపన్నులైన నల్వురు కోడండ్రతో దశరథుడు భూలోక దేవేంద్రునివలె ప్రకాశిస్తున్నాడు రోజూ వేడుకలు బంధుమిత్రులు కానుకలు సమర్పించు కోవడం వచ్చిన వారికి వినోద కార్యక్రమాలు శ్రీరాముడు విశ్వామిత్రయాగ సంరక్షణము అహల్యాశాప విమోచనం శివధనుర్భంగం సీతారాముల కల్యాణ ఘట్టాలను ప్రజలు బంధు మిత్రులు కథలుగా ప్రతిచోటా చెప్పుకుంటున్నారు.

## అయోధ్యాకాండ

కేకయ మహారాజు కుమారుడు యుధాజిత్తుసయితం మిథిలానగరంలో దశరథునితో కలువగా అదేమిటోయ్ ఈ వివాహ విషయానికి సమయంలేనందున మీకును తెల్పలేకపోయితిని అయినా ఆహ్వానంలేకున్నా ఎలారాగలిగావు యుధాజిత్తు వారి బావగారైన దశరథునితో బావగారూ మాతండ్రిగారు భరతున్ని చూడాలని పిల్చుకరమ్మని చెప్పగా నేను అయోధ్యకు వచ్చితిని అక్కడ తెలిసింది

విషయం మీరంత మిథిలానగరానికి వివాహ నిమిత్తమై వచ్చినారని తెలిసెను ఇక్కడికే వచ్చితి ననగా చాలా సంతోషం మంచిపని చేశావునీవురావడం మాకెంతో సంతోషాన్ని కల్గించిందని సంతోషించాడు వివాహ కార్యక్రమాలన్ని పూర్తిఅగునంత వరకుండి నేను వెళ్తున్నాను భరతున్ని పంపకోరుచున్నానని చెప్పి అతడు వెళ్ళిపోయెను ఆ విషయం జ్ఞాపకం తెచ్చుకొని భరత శతృఘ్నులను కేక యరాజ్యానికి దశరథుడు పంపెను అక్కడ భరత శత్రుఘ్నులు మంచిగా సంతోషంగా ఉండగా ఇక్కడ అయోధ్యలో రామలక్ష్మణులు మాత్రమే ఉన్నారు శ్రీరాములు రాచకార్యాలలో తండ్రికి తోడ్పడుతూ ప్రజలకు మంచిని చేకూర్చుతూ పెద్దలతో వృద్ధులతో సాంగత్యానికి ఎక్కువ సమయంకేటాయించేవాడు లక్ష్మణుడు ఎప్పుడూ శ్రీరాముని అనుసరిస్తూ ఉండేవాడు అయోధ్యలో ఎవరు ఏకష్టంలోనున్నా వారింటకి వెళ్ళి వారియోగ క్షేమాలు తెలుసుకునేవాడు శ్రీరాముడు రామునిపై ప్రజలకు ఎనలేని అభిమానం గౌరవం కలిగియుండేవారు ఇట్లుండ ఒకనాడు సభలో ప్రియమైన మంత్రి హిత పురోహితులారా రాజ్యంలోని ప్రజలారా మీ అందరితోనేనొక విషయం ఆలోచించాలనుకొనుచున్నాను నాకు వయస్సువచ్చింది సమర్థుడు ప్రయోజకుడు విద్యావంతుడు బుద్ధిమంతుడు మహాపరాక్రమవంతుడైన జ్యేష్టపుత్రుడైన శ్రీరామునికి పట్టాభిషేకం చేయాలనుకుంటున్నాను మీ అందరి అభిప్రాయం తెలియ జేయవలశిందిగా కోరుచున్నాననగానే అందరూ హర్షధ్వానాలు చేస్తూ పరమానంద భరితులై మిక్కిలి ఆనందం వ్యక్తపరుస్తూ మహారాజా ఎంత సంతోష వార్త వినిపించారు ప్రభూ అంటూ అందరూ పరమానందం వ్యక్తం చేయగా ఏమయ్యా ప్రతిఒక్కరూ శ్రీరాముని పట్టాభిషేకం చేయాలని ముక్త కంఠంతో చెబుతున్నారు. ఏంనేను రాజ్యపాలన మంచిగా చేయుటలేదా మీకేమైనా నాపరిపాలన కష్టంగా ఉన్నదా అంటూ ప్రశ్నించగాలేదు మహారాజా మీరు మమ్ములను చక్కగా పాలించినారు శ్రీరాముడు ఇంకా చక్కగా మమ్మందరపాలించగలడు ఆయన మాఇండ్లకే వచ్చి మా మంచిచెడ్డలు

విచారిస్తుంటాడని తెల్పగా దశరథుడు సంతోషించి శ్రీరాముని సభకు పిలువనంపి రేపే నీకు పట్టాభిషేకం అందరూ ఆమోదించారని తెల్పి రేపు తెల్లవారుఝామున లేచి పూజలకు సిద్ధంగా యుండమని శ్రీరామునకు తెల్పి అంతటితో ఆనాటి సభ ముగించి ఈ సంతోష విషయం కౌసల్యకు సుమిత్రకు తెల్పవారి ఆనందమునకుమేర లేకుండెను ఇక్కడ ఇట్లుండ అయోధ్యనగరమంతా అలంకరించడము.

## శ్రీరామపట్టాభిషేకం భంగమునకు దేవతల ప్రయత్నం

ప్రతి ఒక్కరు తమయింటిలో శుభకార్యం జరిగినట్లు ఆనందంగాయుండగా దేవతలంతా సమాలోచనలు చేసి శ్రీరాముడుగా భూలోకంలో శ్రీమాహావిష్ణువు జన్మించినది రావణ సంహారానికిగాని అయోధ్యా రాజ్య పరిపాలనకే నా ఆయన అవతరించినదని అందరూ సమాలోచనలు చేసి బ్రహ్మాచెంతకు వెళ్ళి విషయం తెల్పగా ఆయన ఆలోచించి వాగ్దేవి అయిన సరస్వతీ దేవీ శ్రీమహా విష్ణువు రావణ సంహారానికై భూలోకంలో జన్మించాడు ఆయనకు ప్రస్తుతం పట్టాభిషేక ప్రయత్నాలు జరుగుచున్నవి ఆయనకు రాజ్యపట్టాభిషేకంగనుక జరిగితే ఆరావణ సంహారం మళ్ళీ ఎప్పుడు జరుగుతుందో చెప్పలేము గనుక నీవుకైక చేత శ్రీరామునకు ఆరణ్యవాసము జరుగునట్లు భరతునకు రాజ్యపట్టాభిషేకం జరుగునట్లు నీవు ఆమె నాలుకపైయుండి ఆకోరిక  కోరునట్లు నీవు చేయవలయుననగా సరస్వతీదేవి ఏమిస్వామీ ఆ ఆయోద్యానగరంలో అందరు ఎంతో రంగరంగ వైభవంగా శ్రీరామునకు రాజ్య పట్టాభిషేకం చేయుటకు ఎంతో ఉత్సాహంగా సంతోషంగా ఉన్న సమయంలో ఆశుభకార్యం విఘ్నం కలిగించుటకు నేను కారకురాలనై వారందరినీ ఆవేదనకు దఃఖానికి నేను కారకురాలనుకాలేను స్వామీఅనగా దేవీ ఏమీ తెలియని అమాయకులవలె నీవు మాట్లాడ దగునా దేవీ మనం ఏమిచేసినా లోక కల్యాణం కొరకే కదా ఇందువల్ల నీవు చేసినపనిలో నీకే

మీచెడ్డపేరురాదు భూలోకంలో ఎవరికీ కష్టం నష్టం జరుగదు అని ఆమెను ఒప్పించారు దేవతలు.

## కైక పూర్వ చరిత్ర

ప్రస్తుతంకైక దశరథున్ని వరాలు కోరడం శ్రీరాముల పట్టాభిషేకం భంగం జరుగుటకు కారణం “కైక” ఈకైకను గూర్చి తెలుసుకుందాము. కేకయ దేశాన్ని కేకయ మహారాజు పాలించేవాడు ఆరాజుకు కైక అను కూతురు యుధాజిత్తు అనుకుమారుడు ఉండిరి అందులో కైక చాలా అహంకారిగ గర్విష్టి అయివుండెను ఇట్లుండగా ధవళాంగుడు అను మహర్షి వచ్చి మహారాజా మీ రాజ్యంలో చాతుర్మాస వ్రతం పూర్తిచేయాలని సంకల్పించినాను నాకు ప్రశాంత స్థలం నివాసం ఏర్పాటు చేసిననిక్కడ ఉండి వ్రతం పూర్తి చేసుకోగలననగానే, మహా భాగ్యం మహర్షీ మాకే ఆభాగ్యం కలిగించినందులకు చాలా సంతోషముగా ఉన్నది అని సంతోషిస్తూ అన్ని ఏర్పాట్లు చేసి తన కూతురుకైకను ఆయనకు సేవచేయుటకు నియమించెను పెద్దల సేవలో పెద్దల సాంగత్యంలో ఈమెలో మార్పువస్తుందనే ఆశతో ఆమెను నియమించినాడు ఈమెకైక మహాగయ్యాళి అవి తల్లి బుద్దులు పిల్లలకు వస్తాయందురు.

## కైక తల్లిచరిత్ర

దానినే ఇంటితనం అంటారు. కేకయ మహారాజు మంచిధర్మ పరుడు ఆయన సిద్దులను మహర్షులను భక్తితో సేవించెడి వాడై ఒక సిద్ధపురుషునిద్వారా సమస్త జీవ జంతువుల భాషలు తెలుసుకునే విద్యను నేర్చుకున్నాడు ఈ విద్యను బోధించిన సిద్ధుడు నీకు తెలిసిన ఈ విద్యను గూర్చి నీవు ఎవరికీ చెప్పరాదు. అట్లు చెప్పిన నీతల పగిలి చస్తావని చెప్పెను సరే చెప్పనని వాగ్దానము చేశెను ఇట్లుండగా ఒక రోజు హంసతూలికాతల్పంపై రాజ దంపతులిరువురు శయనించియుండగా ఒక చీమల గుంపు బారుకట్టి పోతూ ముందుఉన్న చీమ వెనుక చీమలతో ఇక్కడ

రాజుగారి తల్పం ఉన్నదే ప్రక్కకు తిరిగి పోదామా ఆమంచము క్రిందదూరి పోదామా అని ముందు ఉన్న చీమ అడిగితే వెనుక ఉన్న చీమలు తిరిగి ప్రక్కకు పోవడమెందుకు ఆమంచాన్ని ఎత్తి ప్రక్కకు పారవేయండి అలాపారవేసి వెళ్దామనెను ఈ చీమల మాటలు విని రాజు కిలుక్కున నవ్వెను ఆయన భార్య ఏమండి నవ్వుచున్నారనెను ఏమిలేదు ఊరికెనే నవ్వితిననెను లేదు చెప్పండి కారణం లేకుండ ఎందుకు నవ్వుతారు చెప్పండి అని ఈమె ఊరికేనని రాజు అమె విడువదు ఈయన చెప్పడు చివరకు కోపము వచ్చిన మహారాజు విసుగుతో చెప్పరాదు చెప్పితే తల పగిలి చస్తాను అనెను అయినా పరవాలేదు చెప్పండి అని బలవంతపరచెను ఛీ ఛీ పాపాత్మురాలా నేను చెబితే చనిపోతాను అన్నా వదలకుండా చెప్పాలంటున్నావే దుర్మార్గురాలా నీవు నాకు భార్యగా ఉండతగవు పొమ్మని ఆమెను పుట్టినింటికి పంపివేశాడు అటువంటి పట్టుదలగల తల్లి కూతురుగనుకనే దశరథుడు శ్రీరాముడు అడవికి పోతేనేను బ్రతుకను నేను మరణిస్తాను అన్నా వదలకుండా అమెకోర్కె తీర్చుకున్నది కైక. ఇవి తల్లి బుద్దులేనో ఏమో తర్వాత ధవళాంగుడను మహర్షికి పట్టణానికి సమీపంలోని ఉధ్యాన వనంలో ఆయనకు అన్ని వసతులు ఏర్పాటు చేసి ఆయనకు సేవ చేయుటకు తన కూతురైన కైకను వినియోగించెను ఇట్లు జరుగుచుండగా ఆయన పూజా పాత్రలు శుద్ధిచేసి ఇవ్వడము పూజకు పూలు పండ్లు మొదలగునవి సమకూర్చుతూ సేవలు చేస్తూ ఉండేది సమయానికి ఇంటినుండి మహర్షికి ఆహారం తెచ్చి ఇస్తూ ఉండేది ఇట్లుండ కొద్ది రోజుల తర్వాత రాజుకుమార్తె మహర్షికి ఆహారం తీసుకొని వచ్చుసరికి ఆయన ధ్యానంలో సమాధి స్థితిలో బాహ్యస్మృతి లేకుండ ఉండెను అ సమాధి స్థితి గూర్చి చిన్న బాలికకైకకు ఏమి తెలుసును అమె ఆహారం తెచ్చి స్వామిని పిలిచెను ఆ రుషిపలుకలేదు గడ్డం పట్టి ఊపెను పలుకలేదు సరే నీకు తగిన పనిచేస్తానంటూ దీపారాధన పెట్టే గూటికి ఉండే మశిప్రేలుతో తెచ్చి ముఖానికి పూసెను అటూ ఇటూ గీతలు పెట్టెను పాప మాసంగతి ఆయనకు తెలియనే తెలియదు ఆయన

పలుకనందున అమె ఆహార పాత్రతో ఇంటికి వెళ్ళెను.

కొంతసేపటి తర్వాత మహర్షి బాహ్య స్థితికి వచ్చి చూడగా ఆమెకైక ఇంకా ఆహారం తేలేదేయని కొంత సమయం చూసెను కాని ఆమె రాలేదు సరే ఏ అనివార్యకారణం వల్లనో అమ్మాయి ఆహారం తీసుకరాలేదు పోనీలే నేనే అంతఃపురానికి వెళ్ళామని వెళ్ళెను ఆయన రాజ మార్గంలో వెళ్తుంటే ప్రతి ఒక్కరు నవ్వుకుంటూ ప్రక్కకు తప్పుకోవడం చూస్తూ ఏమిటినన్ను చూసి ఇలా నవ్వుకుంటున్నారు అనుకుంటూ అంతఃపురానికి వెళ్తే అక్కడా మహారాజు మహారాణీ భయపడుతూలోలోన నవ్వుకుంటూ ఆయనకు ఉచితాసన మిచ్చి కూర్చోబెట్టి ఆయనతో మాట్లాడు చుండగా కైక నవ్వుకుంటూ ఓ వచ్చితివా నేను వచ్చి అన్నంతినమని ఎన్నిమార్లు అడిగినా మీరుపలుకలేదు ఇదుగో అద్దం చూసుకోండి ఈ పనినేనే చేశానని గర్వంగా అద్దమును ముందు పెట్టిమసి పూసినతన ఎడమ చేతి చిటికెన వ్రేలును చూపించెను.

అతడద్దములో తనముఖమును చూసుకొని తనను చూసి లోకమంతయు నవ్వుతున్న కారణం తెలుసుకొని అమెనిట్లు శపించెను దౌర్భాగ్యురాలా నీవునాముఖమునకు మశిపూసి లోకమంతయు నవ్వునట్లుగా చేసితివి గనుక నీవును లోకమంతయు అపకీర్తియను మసిని చూసి నవ్వుదురుగాక, నీవే వ్రేలితో మసినిదీసి నాముఖము నకు పూసితివో ఆవ్రేలు వజ్రకఠినమగును గాక అని శపించి వెడలిపోయెను ధవళాంగుడను మహర్షి ఇట్లామెకు శాపము కలిగిన తర్వాత తల్లితండ్రులు బాగాదండించుటచేతను అందరు విసుగుకొనుటచేతను ఆమెలోకొంత మార్పువచ్చినది మంచి బుద్ధులు వచ్చుచుండెను అమ్మాయి యుక్తవయస్సురాలాయెను. అందంగా ఒయ్యారంగా గెంతుతూ పూతోటలో పూలు గోయుచూ చెలులతో ఆడుకొనుచుండెను ఆ సమయంలో దేశాటనంలోయున్న దశరథ మహారాజు విశ్రాంతి కొరకై ఆదే ఉద్యాన వనమునకు వచ్చెను అక్కడ ఆ

సౌందర్యరాసి అయినకైకనుచూసి ముగ్ధుడాయెను అతడు ఆమె సమీపమునకు వెళ్ళి ఓసుందరీ నీవెవ్వరవు నీతండ్రి ఎవరు అతడేమి చేయును అని అడుగ కైక ఇట్లనెను ఆర్యానేను కేకయ మహారాజు యుధాజిత్తుగారి పుత్రికను నన్ను కైకఅని అందురు మేముక్షత్రియులము, అలాగుననా నీకు వివాహమై నదా. లేదు ఇంకను కాలేదు. మంచి సంబంధం వచ్చిన వివాహం చేసుకోగలవాఅనగా వివాహ విషయం మా తల్లితండ్రుల బాధ్యత ఆవిషయంలో నాకు అధికారం ఉండదనగా సరేనని ఈయన దశరథుడు చక్రవర్తి గనుక వెంటనే కేకయ మహారాజును పిలువనంపగా అతడు భయభక్తులతో కానుకలతో వచ్చి నమస్కరించి నిలువగా కూర్చొనండి మహారాజా, ఈ ఉద్యానవనంలో రూపవంతురాలైన నీ కూతురునుగాంచితిని నాకు ఇర్వురు భార్యలు గలరు సంతానంలేదుగనుక నీపుత్రిక అయిన కైకనునేను వివాహ మాడదలంచినాను ఆమెను నాకొసం గుటకు నీకు సమ్మతమేనా యని అడుగ కేకయ మహారాజు సమ్మతమేగాని మీరు మీపట్ట పురాణికి పుట్టిన సంతానానికే రాజ్యపట్టము కట్టు దురుకదా నాబిడ్డ పిల్లలు గుర్తింపులేకుండ జీవించ వలసి వస్తుందనగా వారికి సంతానంలేక నేగదయ్యా నీ పుత్రికను నేను వివాహం చేసుకుంటుందనగా అప్పటికి ఆమెకు సంతానం కలుగవచ్చుగదాయనగా అలా జరిగిన సంతోషమే అట్లైన పట్టాభిషేక సమయం అప్పుడు జ్ఞాపకం చేసిన మీ అమ్మాయివుత్రునకే తప్పక పట్టంకట్టెదను మా వంశంలో మేము మాట తప్పమను సంగతి మీకు తెలుసుననగానే సంతోషించి

కైకకంటే ముందుగా మగధ దేశాధిపతి కూతురైన సుమిత్రను

వివాహమాడెను

## దశరథుడు

తన కూతురు కైక నిచ్చి వివాహం ఘనంగా జరిపెను క్రొత్త భార్యతో అయోధ్యకురాగానే కౌసల్య సుమిత్రలు ఈమెను ఎంతో గౌరవించి అందరు

కలసిమెలసి చాలా అన్యోన్యంగా ఉండేవారు తర్వాత కొంతకాలానికి దేవతలకు శంభరాసురునికీ యుద్ధం జరుగుచుండగా మహావీరుడైన దశరథుని దేవతలు సాహాయం కోరగా దేవతలకు తోడుగా దశరథుడు వెళ్ళి యుద్ధం చేయుచుండగా యుద్ధం భయంకరంగా జరుగుచుండెను అసమయంలో దశరథుని రథచక్రం సీల ఊడిపోయినది రథం క్రింద పడిన శత్రువులు చుట్టుముట్టి వధింతురు రథ చక్రంసీల చూసుకుంటున్నావారు పైబడి వధింతురు ఈ క్లిష్ట పరిస్థితిలో మహారాజా మీరే మీ ఆలోచించవద్దు చక్రం సంగతి నేను చూసుకుంటానని రథచక్రం సీల రంధ్రంలో తనచేతి చిటికెన వ్రేలుపెట్టి ఆ ఇక్కట్టు నుండి దరిజేర్చెను ఆ తీవ్రయుద్ధంలో రాక్షస సైన్యం భయపడిపారిపోయిరి. దేవతలు చాలా సంతోషించి దశరథున్ని ఇంద్రలోకంలో దేవేంద్రుడు తన ప్రక్కన కూర్చోపెట్టు కొని ఘనంగా సన్మానము చేసెను అపుడు దశరథుడు దేవీ నీవు యుద్ధంలో నీవు చేసిన సహాయం చెప్పతరంకానిది నీవేమైన రెండు వరాలు కోరుకో ఇస్తానంటాడు సంతోషంగా సరే, మహారాజా అవసరమైనప్పుడు కోరుకుంటానని అప్పుడు చెప్పినది. ఆసమయం ఇప్పుడు వచ్చినది. కైకకు. అంతేగాక మందరసైతం పూర్వం దేవతల అనుమతితో భూలోకంలో జన్మించిన కారణజన్మురాలు దుందిభి అను గంధర్వకాంత మందరగా జన్మించి కైక చెలికత్తెగా జన్మించి దైవకార్యం నెరవేర్చిన ధైర్యవంతురాలు ఆమె దుర్బోధ చేయడం, ఆబోధకు తలవంచింది కైక ఆరోజు సత్య లోకంలో వాగ్దేవిని ఎవరినోటినుండైనా ఏదైనా పలికించి శ్రీరాముని పట్టాభిషేకం జరుగకుండునటుల చేయమనగా ఆమె దృష్టిలో ఈమందర, కైక కనిపించినారు వారి మనస్సులో ఈమార్పు జరుగునట్లు సరస్వతి వారిని వారి మనస్సులను మార్చినది. కైకకు ఆశాపమెందుకు, ఆరథచక్రం చీలవూడిపోవడం, అక్కడ ఈమెవ్రేలు పెట్టడం, దశరథుడు వరాలు అడగమనడం, అవసరమైనప్పుడు తీసుకుంటాననడం, వలన అవి ఇప్పుడు శ్రీరామ వనవాసానికి మార్గం సుగమమైనట్లు చేసినవి దశరథుడు శ్రీరామ పట్టాభిషేక విశేషాన్ని కౌసల్యకు

సమిత్రకు తెల్పి, కైక మందిరానికి వెళ్ళెను. ఇక్కడ మందరదుర్భోధచే సిద్ధంగా ఉన్న కైక మందిరానికి వచ్చిన దశరథుడు ఆ వాతావరణమును చూసి

## కైక దశరథుని వరాలు కోరుట

ఆశ్చర్యపడుతూ, కైకను కోప గృహంలో దర్శించి దేవీ ఏమి ఈ దుఃఖానికి కారణం తెలియచేయి, నీకోరికేమిటో తెలియ జేయమని ఎంతో వినయంగా అడుగగా, నీవు నాకుశంబరాసుర సంహారంలో ఇచ్చిన వరాలు నాకు ఇవ్వవలెను ఆవియేమనగా భరతునకు రాజ్యపట్టాభిషేకం రామునికి 14 సంవత్సరాలు అరణ్యవాసమని కోరగా, ఆయన ఎన్నివిధాలుగా చెప్పినా, వేరే ఏవైనా కోరుకో మనగా ససేమిరా అనెను ఏవిషయం చెప్పలేక దశరథుడు మూర్ఛబోయెను ఉదయం సుమంతుడు రాగా, శ్రీరాముని వారితండ్రి పిలుస్తున్నాడు మీరు వెళ్ళి శ్రీరాముని తీసుకరమ్మని తెల్పెను కైక సుమంత్రుడు వెళ్ళి శ్రీరామునితో వచ్చెను. శ్రీరాముడు తండ్రిని చూసి, ఆయన పరిస్థితికి కారణమే మమ్మా! అని కైకనడుగగా తాను భరతుని పట్టాభిషేకం నీకు 14సంవత్సరాలు అరణ్యవాసమని కోరగా ఈ వరాలు నేను కోరడం, ఆ విషయం నీకు తెల్పలేక బాధపడుచున్నాడు అనెను ఆయన కోర్కెనెరవేర్చుమనగా మహాభాగ్యమని శ్రీరాముడు వెళ్ళి కౌసల్య దగ్గర సెలువు తీసుకొని, సీతకు తెల్పగా ఆమె నేనూ వచ్చెదననెను. రాములు వద్దనెను. చివరకు శ్రీరాముడు అంగీకరించక తప్పదాయెను. తర్వాత లక్ష్మణుడు వచ్చి ఆగ్రహోదగ్రుడై ఎవరు అడ్డు వస్తారో వారినందరిని సంహరించి నిన్ను పట్టాభిషుక్తున్ని చెస్తానని ఆవేశంతో ఊగిపోతాడు. శ్రీరాముడు లక్ష్మణున్ని వారించుతూ తొందరపడవద్దు, అది తండ్రిగారి ఆజ్ఞ దానిని నెరవేర్చుట నావిధి నీవు ఇంటి దగ్గర తల్లిగారలనుతండ్రిని మంచిగా చూసుకో, వారిమీద ఆవేశంచూపవద్దనగా, అన్నా మీరులేని ఈ అయోధ్యలో నేనుండగలనా నేను మీవెంటనే వస్తున్నానని లక్ష్మణుడనగా, నీ భార్య అనుమతి, తల్లిగారి అనుమతి

తీసుకొని, రమ్మనగా, తల్లిగారితో విషయం చెప్పగా, చాలా సంతోషం నాయనా నీకా భాగ్యం లభించడం నీ అదృష్టం, చాలా సంతోషం నాయనా, పోయిరమ్మని చెప్పిందా ధన్యురాలు. భార్య ఊర్మిళకు ఈ విషయం తెల్పగా నేను మిమ్ము వదలిఉండను నేను వచ్చెదననగా నీవు నావెంట ఉండిన అన్నావదినెల సేవ సక్రమంగా నిర్వర్తించలేనని తెల్పెను తిరిగి అయోధ్యకు వచ్చు వరకు నా ఆహారము నా నిద్రను నీవే అను భవించమని చెప్పి, అన్నగారి దగ్గరకు వచ్చెను. ముప్పురూ కలశి రాజమార్గంలో కైక భవనానికి వెళ్ళి, తండ్రి పాదాలకు నమస్కరించి, కైక పాదాలకు నమస్కరించి, బయలుదేరిరి. వారిని అడవిలో విడిచివచ్చుటకు సుమంతుడు రథం తయారు చేసి యుంచగా, ఆరథము నెక్కి బయలుదేరిరి.

## సీతా లక్ష్మణులతో కూడి శ్రీరాములు అరణ్యాలకు వెళ్ళుట

కైక శ్రీరాముని పదునాల్గు సంవత్సరాలు అరణ్యవాసం చేయమని ఎందుకు కోరినదనగా కృతయుగమున రాజ్య స్వాధీనపు హక్కు పదునెనిమిది సంవత్సరాలు. త్రేతాయుగమున స్వాధీనపు హక్కుపదునాల్గు సంవత్సరాలు. ద్వాపరయుగమున 13 సంవత్సరాలు అందుకే పాండవులును పదుమూడు సంవత్సరాలు అరణ్యవాసం రాజ్యం వదలిపొమ్మనిరి కలియుగమున స్వాధీనపు హక్కుపండ్రెండు సంవత్సరాలు. అటులనే కృతయుగమున యుక్త వయస్సు పదునైదు సంవత్సరాలు, త్రేతాయుగమున పదునారు సంవత్సరాలు, ద్వాపరయుగమున పదునేడు సంవత్సరాలు, కలియుగమున యుక్త వయస్సు పదునెనిమిది సంవత్సరాలు. ప్రపంచంలో సత్సంగ ప్రభావముకన్న, దుస్సంగ ప్రభావం త్వరగా పనిచేయును. దుస్సంగ ప్రభావమున చెడిపోని వాడు ప్రపంచంలోనే లేడు, శ్రీరాముడు రథమెక్కి బయలుదేరగానే అయోధ్యాపుర ప్రజలందరు శ్రీరాముని రథము వెంట అరణ్యానికి బయులుదేరిరి. ఎంత వద్దన్నా ఎవరునూ వినలేదు.అట్లు సముద్రంలా జనం తనవెంట తరలివస్తూ యుండగా, శ్రీరాముడు అరణ్య వాసానికి వెల్తుంటే రాష్ట్ర

ప్రజలంతా దుఃఖించుటేగాక, నగరంలోని గోవులు అరణ్యాలలోని గోవులు, పక్షులు, జంతువులు కూడా విశేషంగా దుఃఖించాయి. వాటన్నిటి దుఃఖాలు చూస్తూ వాటి ప్రేమానురాగాలకు మనసులో కృతజ్ఞతలు తెలుపుకుంటూ ప్రయాణం సాగించుచుండెను. అలా ప్రయాణించి రాత్రికి తమ సానది సమీపించిన శ్రీరాముడు ఆరాత్రి అక్కడే విశ్రాంతి తీసుకొనుటకై నిర్ణయించగా, ప్రజలంతా విశ్రాంతి తీసుకున్నారు. చాలా దూరం నడుచుట చేతను ఆహారపానీయాలు లేనందువల్లనూ, నదీ జలంత్రాగి గాఢ నిద్రచెందిరి. శ్రీరాముడు అర్ధరాత్రి సుమంతునిలేపి రథం తయారు చేయుము వీరు నిద్రించుచుండగానే మనం ఇక్కడినుండి బయల్దేరి వెళ్ళాలి. వీరు నిద్రలేచారంటే మనలను వెళ్ళనివ్వరంటూ తెల్పి, రథమెక్కి కొంత దూరం వెనుదిరిగి వచ్చి మారుమార్గంలో ముందుకు ప్రయాణం చేస్తారు. అలాగంగా నది ఒడ్డున ప్రయాణం చేస్తూ సాయం సంధ్యా సమయం వేళగంగానదిలో స్నానం చేసి ఈరాత్రికి ఇక్కడే విశ్రమించవలెనను కొంటూ విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో గుహుడు తన పరివారం ద్వారా శ్రీరాముడు తన సమీపంలోకి వచ్చినాడని తెలిసి తన భృత్యులతో కలసి పండ్లుతేనె, మొదలగు వస్తువులతో వారి చెంతకు బయల్దేరుతాడు.

## గుహుని పూర్వజన్మ వృత్తాంతం

ఈ గుహుడు పూర్వజన్మలో వశిష్టుని శిష్యుడు అయిన మందరుడనువాడు. విశ్వామిత్రుడు త్రిశంకు మహారాజును స్వర్గానికి పంపుటకై యజ్ఞం చేయుచుండగా ఈ మందరుడు చండాలుడు యజ్ఞం చేయుట, క్షత్రియుడు యజ్ఞం చేయించుట బాగుగానే ఉన్నది అనెను త్రిశంకుడు శాపము వల్ల చండాలుడుగా ఉన్నాడు ఈ మాటలు విన్న విశ్వామిత్రుడు కోపముతో ఇట్లు శపించెను. నీఛుడా! నీవునీచ కులమున జన్మింతువుగాకయని శపించెను. అప్పుడు మందరుడు క్షమించమని ప్రార్థించగా, నీవునీచ కులమున జన్మించినను సాక్షాత్తు పరమాత్మ

రామావతారమెత్తినపుడు ఆయన పాదములు కడిగే భాగ్యం కల్గుతుంది. నీజన్మం ధన్యమౌతుందనెను. ఆకారణంబున అతడు గుహుడయ్యెను. ఈ విషయముపై ఇంకొక కథకూడాగలదు ఒక ఆశ్రమంలో ఒక ఋషీశ్వరుడు ఉండేవాడు, అతడు గొప్ప జ్ఞాని, తపస్సంపన్నుడు, ఆయన భార్యాపుత్రులతో సంతోషంగా ఆశ్రమ జీవితం గడుపుతూ ఉండేవాడు. ఒకరోజు ఆముని వేరే ఆశ్రమానికి వెళ్తూ తనకుమారునితో బాబూనేను వేరే ఆశ్రమానికి యజ్ఞం చేయుటకు వెళ్ళుచున్నాను. నేను వచ్చు సరికి మూడురోజులవుతుంది, ఆశ్రమంలో యేలోపాలులేకుండ అన్ని బాధ్యతాయుతంగా చూసుకొమ్మనిచెప్పి వారు వెళ్ళిరి. అట్లువారు వెళ్ళిన తర్వాత రెండవరోజు ఆ రాజ్యానికి ప్రభువైన మహారాజుగారు ఆశ్రమానికి దిగాలుగా వస్తూ, బాబూ, స్వామిగారైన మీ తండ్రిగారున్నారాయని అడుగగా మాతండ్రిగారు లేరు వేరే చోట యజ్ఞం జరిపించుటకు వెళ్ళినాడు. ఇంకా ఒకటిరెండు రోజులకుగానిరాడు, విషయమేమిటో చెప్పు అని అడుగగా అది మీతండ్రిగారి నడుగవలశిన విషయం స్వామీ! అనగాయేమీ పరవాలేదు. చెప్పు, ఆయన వచ్చువరకు ఎవరికీ ఏలోటులేకుండ నన్నుచూసుకొమ్మని చెప్పినాడు కనుక, మీసమస్యయేమిటో తెల్పుమనగా, స్వామీ! నేను రథముపైవచ్చుచుండగా చిన్నప్రాణి అయిన కుందేలు మా రథచక్రాల క్రిందపడి చనిపోయినది ఆ పాప నివృత్తికై ప్రాయశ్చిత్తం ఏమిచేసుకోవాలో అడుగుదామని వచ్చియుంటిని అని అనగా, ఓహో అలాగా శ్రీరామనామాన్ని చిత్తశుద్ధిగా అయిదు తూర్లు జపించుము, నీకు పాప పరిహారమౌతుందని చెప్పి పంపెను. మంచిది స్వామీ అంటూ నమస్కరించి మహారాజు వెళ్ళిపోయెను. తండ్రిగారు వచ్చిన తర్వాత ఋషి, కుమారునితో ఏమిటి విశేషాలు నేను ఆశ్రమంలోలేని సమయంలో విశేషములేమని అడుగగా, తండ్రిగారూ! మన రాజ్యానికి ప్రభువులయిన మహారాజుగారువచ్చి, తన ధర్మ సందేహము అడిగెను. అందుకు సమాధానం చెప్పి పంపితిననగా, ఏమీ మహారాజుగారేవచ్చియుండిరా? ఎందుకు

వచ్చియుండెను, వారికి నీవేమి చెప్పితివనగా, రాజుగారు అడిగిన విషయము, అందుకు పాపదోష పరిహారానికై శ్రీరామ మంత్రాన్ని చిత్తశుద్ధిగా అయిదుతూర్లు జపం చేయమని చెప్పిపంపితిననగా, ఓరీ మూర్ఖుడా ! ఆరామమంత్రం నీ దృష్టిలో అంతతేలికగా కన్పట్టుచుండెనా? ఊరపిచ్చుకపై బ్రహ్మాస్త్రమా? అంత చిన్నపాపానికి ఎంతోశక్తివంతమైన రామనామం అయిదు తూర్లు జపించవలయునా? రామనామం శక్తి ఎరుంగక రామనామానికి అంత తేలికగా వెలగట్టినావు గనుక, భూలోకంలో పల్లెవాసుల కుటుంబలో ఆటవికునిగా జన్మింతువుగాక యని శపించెను. ఆశాపం పొందిన ఋషి పుత్రుడే ఈ గుహుడు. పూర్వ జన్మ సంస్కారం వల్ల ఇక్కడ శృంగబేరపురపు నిషాదరాజుగారి ఇంట్లో జన్మించి, నావలు నడుపుతూ, ప్రజలనందరిని ఆవలిదరికి చేర్చుతూ, కాలం గడుపుతుండగా, శ్రీరాముడు మన అరణ్యానికి వచ్చినాడని తెలిసిపరమ సంతోషంతో ఎదురు వెళ్ళి వారి నాహ్వానించెను. ఈ గుహునకు ఆరామచంద్రునకు ఇది రెండవ సమాగమము. ఇంతకుముందు విశ్వామిత్రుడు మిథిలా నగరానికి వెళ్ళునప్పుడు శ్రీరాముని నదిని దాటించాడు ఆనాటి పరిచయంతోనే ఈనాడు ఇంత సంతోషంగా శ్రీరాముని ఆహ్వానించుట జరిగింది గుహుడు శ్రీరాముని సమీపించి సాష్టాంగన మస్కారములు చేసి శ్రీరామునకు పండ్లు, తేనె మొదలగు ఆహార పదార్థాలు సమర్పించి శ్రీరామా! ఏమిటి మీరు అరణ్యవాసానికి రావడం, పైగా నారవస్త్రాలు ధరించుట నాకేమీ అర్థం కావడంలేదనగా ! శ్రీరాముడు గుహునితో జరిగిన విషయాన్ని తెల్పి పదునాల్గు సంవత్సరాలు అరణ్యావాసం చేయదలంచి వచ్చితి మనగా గుహుడు చాలా భాధపడుతూ రామచంద్రా! నా రాజ్యనికి ప్రభువుగా ఉండిమమ్ముల రక్షించండి మేమంతా మీకు సేవలకులమై మెలంగుతామని సవినయంగా తెలియజేయగా శ్రీరాములు చిరునవ్వునవ్వి మిత్రమా! నీవు మిత్రుడవేకాదు, సోదరుడవు కూడా, ఇప్పటినుండి నాకు ముప్పురుతమ్ములు కాదు నీతో కలశి నలువురు తమ్ములు

అంటూ గుహున్నిగాఢా లింగనం చేసుకొనెను తర్వాత శ్రీరామడు మిత్రమా! నీ రాజ్యంమేలడమే కాదు, నేను గ్రామాలలోగాని, పల్లెలలోగాని, పట్టణాలలో గాని, కాలు పెట్టను అడవులలోననే సంచారం చేస్తానని ప్రతిజ్ఞ చేశాను. అటువంటి నేను నీరాజ్యన్ని ఎట్లు ఏలగలను నీఅభిమానము మరువరానిదని ప్రశంసించి, గుహుడు ఇచ్చిన పండ్లు తిని, గంగా నది తీర్థాన్ని త్రాగెను. అక్కడ సీతారాములు నిదురించుటకు లేత చిగురుటాకులను పరచగా ఆ చిగురుటాకులపై సీతారాములు శయనించిరి. లక్ష్మణున్ని కూడ పరుండమని గుహుడు చెప్పగా లేదు నేను సీతారాముల సేవకే అంకితం అదేనా పరమార్థమని చెప్పెను. అందరు శయనించుటకై వెళ్ళిరి లక్ష్మణుడు మాత్రం ధనస్సు ధరించి బాణం సంధించి దానిని బాగాలాగిపట్టుకొని సీతారాముల చుట్టు తిరుగుచుండెను. ఈ దృశ్యము చూసిన గుహునకు అనుమానం కలిగెను. ఏమయ్యాస్వామీ బాణం ఎక్కుపెట్టి అంత తీవ్రంగా వారి చూట్టూ తిరుగుచున్నావు, ఇక్కడ కౄరమృగాలుగాని, రాక్షసులుగాని లేరు. ఒకవేళ ఉన్నా, వారువచ్చిన  తర్వాత బాణం ఎక్కుపెట్టవచ్చు గదా అనగా, అలాకాదు, ఇలాగే నాధర్మం నేను నిర్వర్తించాలి అని తెల్పెను. అయినా గుహునికి అనుమానం పోలేదు. "దాయాదులను నమ్మరాడు" ఒక తమ్ముడు రాజ్యాన్ని లాక్కొని, అన్నను అరణ్యానికి పంపినాడు ఇతడు వెంట ఉ ండి శ్రీరాముణ్ణి సంహరించవచ్చు గదా, ఆ ఎక్కుపెట్టిన బాణం రామచంద్రునిపై ప్రయోగించవచ్చు. అలా శ్రీరామునిపై గనుక బాణం ప్రయోగిస్తే వెంటనే లక్ష్మణున్ని సంహరించాలని చెట్ల చాటున ఉండి గుహుడు లక్ష్మణునిపై బాణం ఎక్కుపెట్టు కొనియుండెను. ఈ విషయం గుహుని పరివారంలో ఎవ్వడో చూచి, ఆవిషయం వేరే వారికి చెప్పడంతో వారికి గుహునిపై అనుమానంకల్గింది "యాచకః యాచకః శత్రో" అని ఇతడే వారిని సంహరించాలని బాణం ఎక్కుపెట్టినట్లు న్నాడు. ఆపనే గనుక జరిగినట్టులైన, వెంటనే మనం గుహున్ని సంహరించాలని, చాలమంది

పొదలచాటున నుండి గుహునిపై బాణాలు ఎక్కుపెట్టుకొని యున్నారు తెల్లవారేవరకు ఏమి ఆటవికుల అభిమానము శ్రీరాముడు ఉదయమే మేల్కొంచి, కాల కృత్యములు తీర్చుకొని, స్నాన సంధ్యాద్యనుష్టానంబులు ముగించుకొని, గుహుడు సమర్పించిన పండ్లు భుజించి, గుహునితో మర్రిపాలు తెప్పించుకొని వెంట్రుకలకు పట్టించుకొని జడలుగచేసుకొని ముడిపెట్టు కొనెను. గుహునితో మేము గంగానది దాటుటకు నావను తెప్పింపు మనగా, వెంటనే నావను సిద్ధంచేసెను. అప్పుడు సుమంత్రుడు దఃఖిస్తూ, రామచంద్రా! నన్ను మీ వెంట తీసుకపొండు నేను మీ వెంటవచ్చి మీసేవ చేసుకుందునను దుఃఖించగా, మహామంత్రీ! అయోధ్యలో అందరూ దఃఖాబ్ధిలో క్రుంగి తేలుతున్నారు. వారందరికీ ధైర్యం చెప్పవల శినవాడవు నీవు నావెంటవస్తే వారికి ధైర్యం చెప్పువారెవరున్నారు. నీవు మహాధైర్య వంతుడవు, తండ్రికి ఆప్తుడవు, నీవులేకున్న అయోధ్యలో ఆలోటు తీర్చు వారెవరు? కనుక నీవు రథాన్ని తయారు చేయుమనగా సుమంతుడు గుర్రాలను రథానికి కట్టి, దీనంగా శ్రీరామునకు నమస్కరించి రథాన్ని కదలించగా గుర్రాలు తలలు ఊపుతూ ముందుకు కదలలేదు. ఆదృశ్యాన్ని చూచిన గుహుడు సుమంతుడు భోరున విలపించారు. మళ్ళీ గట్టి ప్రయత్నం చేసి గుర్రాలను అదలించి రథాన్ని కదిలించాడు సుమంతుడు ఇక్కడ శ్రీరామ చంద్రుడు గంగదాటుటకు ప్రయత్నం చేయగా సీతాదేవి పడవ ఎక్కింది. లక్ష్మణుడు నావను ఎక్కాడు. శ్రీరామచంద్రుడు పడవనెక్కుచుండగా ప్రభూ! ఆగండి, ఆగండి, ఆనాడు మీ పాదధూళి సోకిరాయి స్త్రీగా మారింది ఇప్పుడు మీ పాదధూళిసోకి ఈ పడవ గనుక స్త్రీగా మారితే నాకెన్ని సమస్యలో? కనుక ఆగండి ముందుగా మీ పాదాలు కడుగుతాను, ఆపాద ధూళిపోయిన తర్వాత పడవను ఎక్కుదురుగాని, అంటూ శ్రీరామచంద్రుని పాదాలు కడుగుతూ పాదాల క్రిందకు చేతులు చేర్చి కడుగుతూ ఉంటే, అదేమయ్యా! నన్ను క్రింద పడవేస్తావాయేమి? అనగా అలాగైతే స్వామీ నా తలపై మీ రెండుచేతులు పెట్టండి మీరు క్రింద పడకుండ యుందురనగా

అప్పుడు రాముని హస్తాలు రెండూ గుహుని తలపై పెట్టెను. ఆహా! ఏమి ఈ గుహుని భాగ్యము. ఈదేవాదిదేవునకు పాదాలు కడిగే భాగ్యం ఒక్క జనక మహారాజుకు మాత్రమే కన్యాదానం చేయునప్పుడు లభించింది. ఆ భాగ్యం మరలా ఈ గుహునకు లభించిందా అంటూ దేవతలు పుష్పవర్షం కురిపించారు గుహునికి శ్రీరాముని పాదాలు కడుగునప్పుడు రామచంద్రుని రెండు హస్తాలు గుహుని తలపై పెట్టుటచే "హస్త మస్తక న్యాయం" ఆపరమ పవిత్రమయిన హస్తం గుహాని శిరస్సుపై యుంచడం గుహునిదెంత భాగ్యమో కదా, ఆవిధంగా పాదాలు కడిగి శ్రీరాముని పడవపై నెక్కించుకొని గంగానదిని దాటించెను. ఆవిధంగా గంగానది దాటిన తర్వాత శ్రీరాముడు ముందు నడుచుచుండగా సీతాదేవి మధ్య నడుచుచుండగా లక్ష్మణుడు వెనుకనడుచుచుండెను. రాముడు దేవుడు సీతమాయ, లక్ష్మణుడు జీవుడు ఈ జీవుడు ఆదైవ దర్శనం చేసుకునేటందుకు మాయ అనే సీత ఆటంకం కలిగించుచుండెను. ఇట్లు పయనిస్తూ సాయం సమయానికి వారు భరద్వాజా శ్రమం చేరినారు.

## శ్రీరాముడు భరద్వాజా శ్రమంచేరుట

భరద్వాజుడు మహా తపస్సంపన్నుడు ఆయనకు కొన్ని వేలమంది శిష్యులుండిరి. భరద్వాజుడు వాల్మీకి మహాముని శిష్యుడు మహా తపస్సంపన్నుడు శ్రీరాముని రాకను గమనించి భరద్వాజుడు ఎదురు వెళ్ళి శ్రీరాముని ఆదరంగా ఆహ్వానించి, తన ఆశ్రమానికి తీసుకొని వెళ్ళెను. శ్రీరామా నీవృత్తాంతమంతా దివ్యదృష్టితో గ్రహించితిని. కైక ఆకోర్కెలు కోరి, మంచిపని చేసినది లేకున్నచో నీ దర్శన భాగ్యం మాకు లభించేది కాదు గదా అంటూ, అనేకానేక విషయాలు ముచ్చటిస్తూ ఆరాత్రి గడిపిరి. ఉదయమే, మేల్కొంచి, త్రివేణీ సంగమంలో స్నానమాడి, సంధ్యావందనాదులు పూర్తిచేసుకొని, ఓ మహామునీ ! మేముండుటకు

మంచి స్థలం తెలియజేయు మనగా రామచంద్రా నీకు తెలియని విషయాలు గలవా? నీకు తెలియనివి నేను తెలుపగలనా? అయినా అడుగుచున్నావు గనుక చెబుతున్నాను. ఇచ్చటికి సమీపమున చిత్రకూటపర్వత ప్రాంతం మీకు మంచిగా ఉండును. అక్కడ మందాకినీ నది ప్రవహించుచుండును. దానికి "కామదగిరి" యను పేరుగలదు అనగా అక్కడున్న వారికి వారి కోర్కెలు నెరవేరును.

## చిత్రకూట పర్వత ప్రాంతంలో నివాసము

చిత్రకూట పర్వత ప్రాంతానికి దారి చూపుటకు కొందరు శిష్యులను పంపగా వారు కొంత దూరము వచ్చి మార్గం చూపించి, శ్రీరామునితో సెలవు తీసుకొని వెళ్ళిరి. అలా కొంత దూరం ప్రయాణం చేసి, వాల్మీకి మహర్షి అశ్రమం చేరిరి. ఆమహర్షి శ్రీరాముని దర్శించి "పెన్నిధిన్గన్న పేద చందంబున" ఆనంద పరవశు డై శ్రీరామునితో ముచ్చటిస్తూ పండ్లు కంద మూలాదులు సమర్పించగా అవి స్వీకరించి, మహర్షీ! మేము ఎక్కడ నివసించినచో మంచిగా యుండునో తెల్పండి యనగా, రామా! నీవు సద్గుణుడవైలోకములను పావన మొనర్చుటకు సత్య ధర్మశాంతి ప్రేమలను గూర్చి శిక్షణయొసంగ వచ్చిన దివ్యావతారుడవు కావున నీవుండవలశిన స్థలమును గూర్చి తెలిపెద వినుము ఇచ్చటికి కొద్ది దూరంలో అత్రి మహర్షి ఆశ్రమంకలదు ఆయన భార్య అనసూయ, అనగా అసూయలేనిది అన్నమాట. ఆమె సకల సద్గుణ సంపన్న పతివ్రతలలోమిన్న ఆమె అంతటి సమర్థురాలుగాకున్న త్రిమూర్తులను పసి పిల్లలుగా చేయగలదా? ఆ అత్రి అనసూయల ఆశ్రమానికి సమీపంలో గంగానది ప్రవహించుచుండును ప్రతిరోజూ నదికి వెళ్ళుట అనసూయకు శ్రమయని తలంచి, ఆనదినివారు ఆశ్రమ సమీపానికి తెప్పించుకున్నాడు తనత పోబలముతో అత్రి మహాముని, అని వాల్మీకి మహర్షి తెలియజేసెను. ఆవిధంగా వాల్మీకి మహర్షి దగ్గర సెలవు పొంది, వారు చెప్పిన

ప్రకారంగా అత్రిమహర్షి ఆశ్రమంచేరినారు.

## అత్రిమహర్షి ఆశ్రమం చేరుట

అత్రిమహర్షి సగౌరవంగా వారిని ఆహ్వానించి, ఆతిథ్యమిచ్చి కు శలప్రశ్నల తర్వాత శ్రీరాముడు సీతాదేవితో దేవీ! అనసూయాదేవి గొప్ప పతివ్రతా శిరోమణిలోపలికి వెళ్ళి ఆమెదర్శనం చేసుకోమని తెల్పగా, సరేనని సీతాదేవి ఆశ్రమం లోపలికి వెళ్ళగా అనసూయ వచ్చి సీతను ఆలింగనం చెసుకొని, ఏమిటిమ్మా! నీ వివాహం స్వయం వరంగా జరిగిందటగా, ఏదీ, ఎలా జరిగిందో చెప్పు, అంటూ సవివరంగా అడిగి తెలుసుకొని, ఆమెకు చీర రవిక పూలు, పసువు, కుంకుమలు ఇవ్వగా, అదేంటి అమ్మగారూ, మీకు మేమివ్వాలిగాని, మీరు మాకివ్వటం ధర్మమేనా? అని సీతాదేవి అనగా అయ్యో! పిచ్చితల్లీ ఇవినీకు చాలముఖ్యంగా ఉ పయోగపడగలవు ఇవి మాయని వస్త్రాలు, వాడని పూలు, ఇవి నీకు అవసరమంటూ ఆశీర్వదించి ఇస్తుంది. అక్కడ వారి అనుమతి పొంది చిత్రకూటపర్వతం చేరి, అక్కడ ప్రశాంత వాతావరణంలో కుటీరం నిర్మించుకొని కాలక్షేపం చేయుచుండిరి. ఇట్లుండగా, ఇక్కడ అయోధ్యానగరానికి సుమంతుడు ఖాళీ రథంతోరాగానే ఏది? శ్రీరాముడు ఎక్కడ సీతా లక్ష్మణులు వారురాలేదా? అంటూ రామా, రామా, రామా అంటూ ప్రాణాలు ఒదిలెను దశరథుడు. అప్పుడు వశిష్టుడు వచ్చి అందరినీ ఓదార్చి, దశరథుని అంత్యక్రియలు చేయుటకు ఒక్క కుమారుడూ లేకపోయెనే అని అత్యవసరంగా కేకయ రాజ్యానికి వార్తాహారులను సమర్థులను ప్రయాణం చేసి, మీరు వెళ్ళి భరత శతృఘ్నులను అత్యవసరంగా రమ్మని తెల్పండి ఇక్కడి విశేషాలేమీ చెప్పకుండా వారిని తొందరగా పిలుచుకొని రమ్మని చెప్పి పంపగా, వారు వాయువేగంతో ప్రయాణించే గుర్రాలపై ప్రయాణం చేసి, కేకయ రాజా స్థానంలో ఉన్న భరత శత్రఘ్నులకు నమస్కరించి, మీరు వెంటనే బయలు దేరి రావాలని మమ్ముల పంపినారని తెల్పగా, భరతుడు నాకెందుకో ఎడమకన్ను

అదురుచున్నది. అందరు క్షేమమేనా? అనగా అందరూ క్షేమంగా ఉన్నారు మీరు త్వరగా బయల్దేరండి రాజకుమారులారా! అనగా భరత శత్రఘ్నులు తాతగారి దగ్గర మామగారి దగ్గర సెలవుపొంది అయోధ్యకు బయల్దేరినారు వారు అయోధ్య చేరగా, అయోధ్య అంతాబోసిపోయినట్లుగా ఉన్నది. అయోధ్య ప్రజలు వీరిని చూసి తలలు ప్రక్కకు తిప్పుకొని వెళ్ళుతున్నారు. ఈ దృశ్యాలు చూస్తూ ఏదో ఘోరం జరిగిందని ఊహించుకుంటూ, కైక మందిరానికి వెళ్ళగా కైక ఎంతో సంతోషంగా కుమారున్ని ఆలింగనం చేసుకొని, తాతగారు బాగున్నారా? మామగారు బాగున్నారా? అంటూకుశల ప్రశ్నలడుగుచుండగా అందరూ బాగున్నారుగాని, మాతండ్రిగారెక్కడ? మా అన్న శ్రీరామచంద్రుడు ఎక్కడ ? అని అడుగగా నాయానా! నీకు రాజ్యపట్టాభిషేకం చేయునట్లును, శ్రీరాముడు పదునాలుగేండ్లు అరణ్యవాసంవెళ్ళునట్లును నేను రెండువరాలు కోరినాను. మహారాజు ఇచ్చినాడు. పెద్ద వయసుకాబట్టి పరమపదం చెందినాడు దశరథ మహారాజు అనగా ఓసీ! పాపిష్టిదానా, నేనేనాడైనా రాజ్యంకావాలని కోరియుంటినా, శ్రీరాముని అడవికి పంపినేను రాజ్యం ఎలా ఏలుతాననుకున్నావు? నేనే అరణ్యవాసం వెళ్ళి శ్రీరాముని రాజ్యపట్టాభిషిక్తుని చేస్తాను. అప్పుడు నీకు బాగా సరిపోతుందని తల్లిని ధిక్కరించి, కౌసల్యాదేవి మందిరానికి వెళ్ళగా, అందరికంటే ఎక్కువ దుఃఖం అనుభవిస్తూ ముద్దుల పుత్రుడు శ్రీరాముడు అరణ్య వాసానికి వెళ్ళడం, భర్త పరలోకం వెళ్ళడం వలన ఆమె హృదయం పూర్తిగా ఛిన్నాభిన్నమైనది. అలా దుఃఖిస్తున్న కౌసల్యాదేవి పాదాలపై పడి, భరత శతృఘ్నులు దుఃఖించగా, భరతున్ని చూడగానే శ్రీరాముని చూసినట్లైనది భరత శతృఘ్నులను దగ్గరకు తీసుకొని తొడలపై కూర్చోబెట్టుకొని దుఃఖిస్తూనే ఇలాగున అన్నది. కుమారా! మీతండ్రి పరలోకాలకు, మీ అన్న అడవులకు వెళ్ళినా, నీకొరకే మొండి ప్రాణాలతో బ్రతికియున్నాను. ఇంక ధర్మంగా రాజ్యపాలన చేసుకో. మీ తండ్రికోరిక, మీ అన్నకోరిక, మీ అమ్మకోరిక, చివరకు మా కోరికా

అదియే బాబూ. అంటూ చెప్పగానే అమ్మా! కైక పుత్రునికి చెప్పవలశిన మాటనే చెప్పినావు నేను శ్రీరాముని సాక్షిగా చెప్పుచున్నాను. నాకు రాజ్యకాంక్షయుండి, నా ప్రమేయం వల్లనే నాతల్లి ఇట్లు చేసినచో నా హృదయమిప్పుడే బ్రద్దలైపోవునుగాక ! ఇందులో నాప్రమేయమే యుండినచో గోహత్యకు బ్రహ్మ హత్యకు పాల్పడిన వానికేగతి కల్గునో నాకు అదేగతులు కలుగుగాక! పరధనాలను పరస్త్రీలను కోరిన ఏపాపములు వచ్చునో ఆపాపంబులునన్నంటుగాక! సురాపానమొనర్చుట, గురు భార్యాసంగమము, పంచ మహాపాతకములు చేసిన వాడే పాపములు బొందునో ఆపాపములు నాకు అంటుగాక! ఇలాంటి అనేకానేక పాపములునన్నంటుగాక! అంటూ ప్రతినలు చేయగా, కౌసల్య ఇట్లనెను "నాయనా భరతా నేనునిన్ను గూర్చి అన్యథా భావించుటలేదు, నీవు రామునియందు అచంచల భక్తి విశ్వాసములు గలవాడవు, అయినా దైవవిధి వలన జరుగవలశినది జరిగింది. దీని కెవరూ కారణం భూతులుకారు, అని అనగా తల్లీ! ఈ సర్వానర్ధములకు కారణంనేనే, నేను కైకేయి గర్భమున పుట్టకుండిన ఈ సర్వానర్ధములు జరుగకుండెడివి తల్లి రూపమునున్న ఆపిశాచి పురిటింటనే నన్ను చంపియుండిన ఎంత బాగుండెడిది అంటూ విలపించెను. ఆసమయమున భరతుడు వచ్చినాడను వార్త తెలిసి వశిష్టుడు, వామదేవాదులు సుమంతాది మంత్రులు విచ్చేసిరి. భరతా! ఇది దుఃఖించుటకు సమయముకాదు, మీతండ్రికి అంత్యక్రియలు చేయవలసిన పనియున్నది అని తెల్పగా, భరతుడు తండ్రికి అంత్యక్రియలు నెరవేర్చెను. వశిష్టుడు తెల్పిన విధంగా శాస్త్రబద్ధంగా కార్యక్రమాలు పూర్తి చేసిరి అన్ని కార్యక్రమములు పూర్తి అయిన తరువాత వశిష్టుడు సుమంత్రుడు, తల్లులనందరిని ఒక చోట చేర్చిరి.అప్పుడు వశిష్టుడు భరతకుమారా! విధి ఎటుల జరుగవలయునో అటుల జరుగును సీతారామ లక్ష్మణులు పిత్రాజ్ఞప్రకారంగా అడవులకు వెళ్ళిరి. వియోగమును భరించలేక మీతండ్రి ఈ శరీరమును తుచ్ఛముగ వదలివెళ్ళెను. అరువదివేల సంవత్సరములు ప్రజారంజకంగా రాజ్యం పాలించెను.

శంబరాసురాది దైత్యుల నిర్జించి దేవేంద్రుని అర్థ సింహాసనాన్ని అధిష్టించిన పరమ పావనుడు యజ్ఞయాగాదులు విశేషంగాచేశి కీర్తించబడెను ఆయన చేయని ధర్మకార్యాలులేవు, చతుర్విధపురుషార్థములవలె, మిమ్ములనల్వురను గన్నట్టి మహానుభావుడు అలాంటి ఆయనకు అంత్యక్రియలు దివ్యంగా జరుపడమైనది. ప్రస్తుతం రాజ్యాన్ని పరిపాలించువారులేకపోతే, రాజ్యం అరాచకంగా తయారగును.కనుక భరత కుమారా! నీవుత్వరగా రాజ్యపట్టాభిషుక్తుడవు కమ్మువస్తు సంభారములు అన్నియు సిద్ధంగా ఉన్నవి అని వశిష్టుడు తెల్పగా, గురుదేవా! మీరును కైకేయి పుత్రునికి చెప్పవలసిన మాటలే చెప్పినారు. శ్రీరామ వనవాసము గూర్చి కృంగిపోవుచున్నాను. అటువంటి నన్ను రాజ్యపట్టాభిషేకంచేసుకొమ్మని మీరు తెల్పడంపుండు పై కారము చల్లినట్లున్నది. నేను శ్రీరాముని సేవకుడను ఆయన రాజ్యాన్ని ఏలే అధికారం, శక్తినాకులేవు, అనగా అప్పుడు కౌసల్యాదేవి కూడా బాబూ! నీ తప్పేమి ఇందులోలేదని మాకు తెలుసు కావున రాజ్యపట్టంబొందునాయానా! అని అనేక విధాలుగా చెప్పింది. మిగతా రాజోద్యోగులు పెద్దలు అందరూ అనేక విధాలుగా చెప్పగా వారందరికీ నమస్కరిస్తూ మీ అందరి మాటలు కాదన్నందుకునన్ను క్షమించండి. ఇదిరామ రాజ్యమేకాని, భరత రాజ్యంకాదు. నేనెట్టి పరిస్థితిలోనైనా సరే రాజ్యం ఏలను కనుక మనమందరం వెళ్ళి రాముని ప్రార్థించి, అర్థించి వేడుకొని వారిని తీసుకవచ్చి రాజ్యపట్టాబిషిక్తుని చేయవలయును. అందుకు మీ అందరి తోడ్పాటు కావలయును అని అన్ని విధాలా అందరికీ సమాధానం చెప్పగా అందరూ సరేనని శ్రీరామునితోడ్తెచ్చుటకు సంతోషంగా ఒప్పుకున్నారు. ప్రజలందరు భరత శతృఘ్నుల మూలంగా శ్రీరాముని మరలా దర్శించే అవకాశమొచ్చినందుకు అమితానంద భరితులైనారు. గురువులు, తల్లులు, మంత్రులు సేనాధిపతులు, వశిష్ట వామదేవ, జాబాలి, గౌతమ ఋషీశ్వరులకు ప్రత్యేకంగా ఒక్కొక్కరికి ఒక్కొక్క రథం ఏర్పాటు చేయగా అందరూ "శ్రీరామ జయరామ జయజయరామ" అంటూ

నామస్మరణచేస్తూ ప్రయాణించి మొదటి రోజు శ్రీరాముడు నివసించిన తమసానదీ తీరమును చేరిరి. అచ్చట నుండి శృంగిబేరపురము వైపునకు బయలుదేరిరి. వీరి ప్రయాణానికి సూర్యుడు వేడి తగ్గించి సహకరించగా ప్రకృతి మొత్తం వీరి ప్రయాణానికి సహకరిస్తుండగా వీరిప్రయాణం సాగింది. అందరూరథికులు, పల్లకీలు ఎక్కినా, భరత శతృఘ్నులు మాత్రం పాదచారులై నడుస్తూ, ప్రయాణం చేయుచున్నారు. వారి పాదములు కందిపోవునని రాళ్ళు మెత్తగామారుచుండెను. ఈ భరతునిసైన్యాన్ని దూరంనుంచే గుహుడు గుర్తించెను కైకమ్మపుత్రుడు రాజ్యాన్ని నిష్కంటకంగా చేయుటకు రాజ్యాభిలాషతో శ్రీరామునిపై దండయాత్రకు వస్తున్నాడని తలంచి, తనసైన్యాన్ని అందరినీ సమావేశ పరచి "భరతుడు రామునిపై దండయాత్రకు వెళ్ళుచున్నాడు మనం ఎదిరించి, రణ మొనరించవలయును మీరందరు మీ మీఆయుధాలతో సిద్ధంగా ఉండమని "తెల్పితాను ముందు వెళ్ళిచూడగా ఆ సైన్యములో ఎవరిదగ్గెరా ఆయుధాలు లేవు. భరత శత్రుఘ్నులు దీనంగా నడుచుచుండిరి. వారిని చూడగానే కారణం గ్రహించి వారిపాదాలపై బడి గుహుడు దుఃఖించెను. భరత శత్రుఘ్నులు దుఃఖించిరి. గుహున్ని శ్రీరాముని వృత్తాంత మడుగగా, అన్ని విషయాలు తెల్పివారు రాత్రిశయనించిన స్థలమును చూపగా, భరతుడు విశేషంగా దుఃఖించెను గుహుడు ఆపరివారానికందరికీ కందమూలాలు, పండ్లు, తేనెలను ఆహారంగా సమకూర్చెను. ఆరాత్రి అక్కడ విశ్రమించి మరుసటి రోజు ఉదయం నదిలో స్నానమాచరించి, గుహుడు సమకూర్చిన పడవలపై రథ, గజ, తురగ, సైన్య పరివారమంతానదినిదాటింది. అక్కడ నుండి గుహుడుతోడు రాగా ముందుకు ప్రయాణం చేయుచు, భరద్వాజా శ్రమంచేరగా, భరద్వాజుడు భరతుని గొప్పతనం నీతి తెలిసినా, "భరతా శ్రీరామునిపై యుద్ధానికి బయల్దేరితివా అనగా, మహర్షీ మహానుభావులైన మీకు నేను అలా కనుపిస్తున్నానా? కైకమ్మ కడుపున పుట్టిన పాపానికి అందరిచేశం కింపబడిన వాడనౌతున్నాను అనగా, భరత కుమారా! నీ సంగతి నాకు తెలుసుకాని

ప్రపంచానికి నీ సత్య ధర్మాలు తెలియాలనే. నేను అలా అడిగితిని అని అందరినీ ఆహ్వానించి, అందరికీ భోజన వసతి సౌకర్యాలు కల్పించి అందరికి విశ్రాంతి తీసుకొనుటకు పెద్ద భవంతిని అందులో ప్రతి గదిలోనూ అన్ని రకాల సౌకర్యాలు ఉండునట్లు సంకల్ప మాత్రంచే అన్నింటినీ సృష్టించెను అతి రుచికర పదార్థాలు, హంస తూలికాతల్పాలు అన్నీ ఉన్నా, భరతుడు ఏదానినీ ముట్టలేదు. నారాముడు కంద మూలాలు భుజించుచుండగా నేను రుచికరపదార్థాలు భుజించుటనా? అని తన అభిప్రాయం అలా రాత్రంతా దుఃఖిస్తూ ఉండడాన్ని భరద్వాజుడు దివ్య దృష్టితో గమనిస్తూయుండెను. భరతుని వంటి త్యాగి ఇంతవరకు పుట్టలేదు, పుట్టబోదు అని భరద్వాజుడు మురిసిపోయాడు. మరుసటి రోజు ఉదయం ప్రయాణం సాగిస్తూ, వాల్మీకి ఆశ్రమానికి చేరుకొని వాల్మీకి దర్శనం చేసుకొని, శ్రీరాముడు నివసించు స్థలం గురించి అడిగి తెలుసుకొని అక్కడికి బయల్దేరినారు వారంతా చిత్రకూట పర్వతం చేరగానే శ్రీరాముని చూసి లక్ష్మణుడు అన్నయ్యా! భరతుడు సైన్యంతో మనపైకి యుద్ధానికి వస్తున్నాడు. నాకు తొందరగా అనుజ్ఞ ఇస్తే అక్కడికక్కడే అందరినీ సంహరిస్తానంటూ ఆవేశపడుతాడు. శ్రీరాముడు చిరునవ్వు నవ్వి తొందర పడవద్దు చూస్తూ ఉండమంటాడు లక్ష్మణుడు శేషాంశం గనుక చాలా సార్లు ఇలా తొందర పడినాడు లక్ష్మణునిది జీవలక్షణం గనుక ఆతొందరపాటు గుణాలున్నాయి. భరత శతృఘ్నులతో వెళ్ళిన గుహుడు దారి చూపగా దూరము నుండి శ్రీరాముని దర్శించి భరతశతృఘ్నులు చేతులు కట్టు కొని నిలబడి యుండగా, గుహుడుముందు వెళ్ళి భరతుడు వచ్చినాడని తెల్పగానే శ్రీరాముడు ఏడి నా భరతుడు అంటూ పరుగెత్తు కుంటూ వెళ్ళెను.శ్రీరాముని దర్శించగానే భరత శత్రఘ్నులు పరుగెత్తి వెళ్ళి శ్రీరాముని పాదాలపై పడి నమస్కరించారు. వారిని లేవ దీసి బిగ్గరగా కౌగలించుకున్నాడు తర్వాత భరతుని చేయిపట్టుకొని, వారి కుటీరం ముందుండే వేదిక దగ్గరకు తీసుకపోయాడు. భరత శత్రుఘ్నులు సీతాదేవికి నమస్కరించి ఆమె ఆశీర్వదంపొందారు. లక్ష్మణ

భరతులుగాఢా, లింగనం చేసుకున్నారు. తర్వాత అయోధ్యావాసులంతా ఒక్కరు వస్తుండగా చూచి, గురువులకు, తల్లులకు నమస్కరించి తండ్రి మరణ వార్త విని విశేషంగా దుఃఖించెను. శ్రీరామచంద్రుడు తల్లులు వచ్చినారని తెలిసి, ముందుగా కైక పాదాలుకు నమస్కరించి అమ్మా! ఎప్పుడు ఏమిజరుగవలయునో అదియే జరుగుతుంది. దాని నెవరూ తప్పింపలేరు. దానికై ఎవరూచింతించరాదు, అని చెబుతుంటే కైకనోట మాటరాలేదు. వెక్కివెక్కి ఎడ్చుచుండెను. రామా! ఈ అనర్థముల కన్నిటికీనేనే కారణము అనెను. తర్వాత కౌసల్య సుమిత్రలకు నమస్కరించెను. సీతాదేవి అత్తలందరి దగ్గరకు వెళ్ళి అందరికీ నమస్కరించెను. వశిష్టుడు శ్రీరామునితో రామచంద్రా! నీ ఆరణ్యవాసం వల్ల అన్నీ అనర్థాలే జరిగాయి. మీ తండ్రిని గూర్చి ఏమి దుఃఖించవద్దు ఆయన గొప్ప పుణ్యాత్ముడు. అరువదివేల సంవత్సరములు ప్రజారంజకంగా రాజ్యపాలన చేశాడు. మీలాంటి సుపుత్రులగన్నాడు అంటూ ఓదార్చగా, తర్వాత గుర్వాజ్ఞ ప్రకారంగా తండ్రికి ఉత్తర క్రియలు, పిండ ప్రదానాలు చేశారు. ఆయోధ్యానగర వాసులంతా ఆటవికులు తెచ్చి ఇచ్చిన ఫలమూలా దులను ఎంతోప్రేమతో స్వీకరించారు. తర్వాత అయోధ్య వాసులందరితో కూడు కొని భరతుడునేనైతే రాజ్యమేలను, మీరు గురువులు తల్లులు ఏ విధంగానైనా శ్రీరాముని ఒప్పించి రాజ్యమేలునట్లు చేయండని అందరినీ కోరెను. అప్పుడు కౌసల్య భరతునితో "నీవైనా రాముడైనా, నాకు సమానమే" అయినా అందరూ శ్రీరాముడు.ఆయోధ్యకు రావలయుననే కోరుచున్నారు. అందరం కలసి రాముని కోరుదాము. పోదాం పదండి అనగా, అందరూ శ్రీరాముని చెంతకు వెళ్ళి, భరతుడు తన దీనగా ధనువెల్లడించాడు. ఆ మాటలకు శ్రీరాములు నాకు అరణ్య వాసమని, నీకు రాజ్యభిషేకమని సెలవిచ్చినాడు మన తండ్రిగారు మహారాజు ఆజ్ఞను వారి పుత్రులమైన మనమే నిర్వర్తించకుండిన, ప్రజలెట్లు రాజాజ్ఞను పాలింతురు కనుక నేను అరణ్య వాసంచేశే తీరాలి నీవు రాజ్యపరిపాలన చేశేతీరాలి. అని గట్టిగా చెప్పగా, అప్పుడు భరతుడు అలాగైతే

నీకు బదులుగా నేను అరణ్యవాసం చేస్తాను మీరు రాజ్య పరిపాలన చేయండని కోరగా, అది సాధ్యమయ్యే పనికాదు. నాకు చెప్పినపని నేను చేయాలి నీకు చెప్పిన పని నీవు చేయాలి అనెను. అప్పుడు కైక ఇట్లనెను "నాయనా రామచంద్రా నేను లోకంలో ముఖం చూపించలేక పోతున్నాను, నా పాపానికి అంతులేదు, పాప బుద్ధి ఎందుకు పుట్టిందో తెలియదు అంటూ దుఃఖిస్తూ శ్రీరాముని రాజ్యమున కురమ్మని కోరెను. అందుకు శ్రీరాముడు అమ్మా నీవు ఈవిధంగా బాధ పడవద్దు నీవల్ల నాకే బాధలేదు జరిగేదేదో జరుగాల్సిందే ! 14 సంవత్సరాలు తొందరగా పూర్తి చేసుకొని వచ్చి మీకందరకు ఆనందం కలిగిస్తాను. నా నిర్ణయానికి మార్పులుండవని తెల్పెను. అందుకు భరతుడు అన్నా! నీకునేను సేవకునిగానే ఉండాలని నాకోరిక నేనెట్లు ప్రభువును కాగలను అనెను. అందుకు శ్రీరాముడు సేవకుడు చెప్పిన పనిచేయాలే గాని, ఎదురు చెప్పరాదనెను. అలాగైతే అన్నగారూ! మీపాదు కలివ్వండి, పాదుకలకు పట్టాభిషేకం చేసి నేను సేవకుడిగా ఉండి సేవచేస్తాననెను. అందుకు శ్రీరాముడు సమ్మతించెను. అయోధ్యావాసులు తల్లులు, గురువులు, అందరూ సంతసించిరి. కాని శ్రీరామ చంద్రుని పట్టాభిషేకమునకు తెచ్చిన దివ్య తీర్థాలన్నీ మావెంట తెచ్చినాము. అవి ఎక్కడ ఉంచమంటారు అని అడుగగా శ్రీరాముడు ఈ సమీపముననే పూర్వము దేవతలు నిర్మించిన కూపముగలదు. అందులో ఆపవిత్ర జలాలను పోయుడు. ముందు ముందు. ఈబావిలోని తీర్థముతో ఎవరు స్నానమొనర్తురోవారు సమస్త తీర్థములందు స్నానమొనర్చిన ఫలితము దక్కును "అని చెప్పగా, భరతుడు ఆతీర్థములనన్నింటిని ఆబావిలో పోసెను. అది ఇప్పటికిని" భరత తీర్థము అనుపేరుతో ప్రసిద్ధమైయున్నది. అక్కడినుండి పాదుకలను శిరముపై పెట్టుకొని" శ్రీరామ జయరామ జయజయరామ" అంటూ సంకీర్తన జేయుచు అయోధ్యానగర సమీపములోని నందిగ్రామంలో పాదుకలకు పట్టాభిషేకం చేసి ఆపాదుకల పూజిస్తూసేవిస్తూ, భరతుడు కాషాయ వస్త్రాలు ధరించి, అన్నగారు

కందమూలాలు తింటూ ఉంటే, నేను రుచికర పదార్థాలు తినరాదని భరతుడు సైతంకంద మూలాలే భుజిస్తూ, నేలపై శయనిస్తూ, రాజకార్యాలు నిర్వహిస్తున్నాడు. భరతుడు శ్రీరామునితో "పదునాల్గు సంవత్సరాలు పూర్తి అయినవెంటనే నీవు అయోధ్యకు రావలె, అట్లురాకుండిన అగ్నిగుండంలో పడి శరీరాన్ని వదులుతానని ప్రతిజ్ఞ చేసిన గొప్ప రామభక్తుడు భరతుడు.

## అరణ్యకాండ ప్రారంభము

శ్రీరాముడు చిత్రకూట పర్వతములోనుండగా అయోధ్యానగర వాసులు అందరూ వచ్చుచుండుట చేతను, తాను చేయవలసిన పని "దుష్టశిక్షణము శిష్టరక్షణము" గనుక ఇక్కడ నివసించడం ఇప్పటికే ఒక సంవత్సరమైనందువల్లను, వేరేచోటికి వెళ్ళుట మంచిదని భావించి అక్కడికి దక్షిణ దిక్కునగల దండ కారణ్యమునకు బయల్దేరవలెనని తలంచి లక్ష్మణునితో తెల్పగా, అలాగే అన్నగారూ అనెను. లక్ష్మణా కందమూలములు తీసుకొనిరమ్మేనెను. లక్ష్మణుడు వెళ్ళగానే, ఇంద్రుని పుత్రుడైన జయంతుడు వచ్చి, సీతనుగాంచి, ఆసౌందర్యమునకు అబ్బురపడి ఈ సౌందర్యవతినెట్లైనా తాకవలెనని తలంచెను ఈనాడు కూడా ధనవంతుల సంతతి చాలాచోట్ల ఇలాంటి మూర్ఖపు పనులు, చెడు

## కాకాసురుని శిక్షించుట

పనులుచేసి పతనమగుట మనమిప్పటికినీ చూస్తూనే ఉన్నాము. దేవతలు కామ రూపులు గనుక, జయంతుడు శ్రీరాముని శక్తి పరీక్షించాలని కాకిగా మారి సీతను తాకవలెనని ప్రయత్నించెను. దేవేంద్రుని పుత్రుడైన జయంతుడే ఆమె సౌందర్యం చూసి ఆశ్చర్యపడినాడంటే ఆమెసౌందర్యమెంత గొప్పదో ఊహించుకొనండి. "పక్షీణాం కాకచండాల" పక్షులలో కాకినీచం, అని ఆమూర్ఖుడికి

కాకిరూపంనచ్చింది. కాకిగా మారిన జయంతుడు శ్రీరాముడు సీత తొడ పైశయనించియుండగా వెళ్ళి, సీతాదేవి పాదాలను ముక్కుతో పొడుచుచుండెను కదలితే శ్రీరామునకు నిద్రాభంగమగునని ఆమె అలాగే ఓర్చు కొని యుండెను. అయినా శ్రీరాముడు గ్రహించి, అక్కడ రక్తంకారుట చూసి, అక్కడయున్న ఒక దర్భపుల్లను తీసుకొని అభిమంత్రించి వదలగా, అది బ్రహాస్త్రమై తరుమ సాగెను. వాడు ప్రాణభయంతో తండ్రిని రక్షించమని వేడుకొనగా, మూర్ఖుడా! ఎంతపనిచేశావు.ఆరామ బాణం నుండి కాపాడడం నా వల్ల కాదనెను. అక్కడనుండి వెళ్ళి బ్రహ్మను శరణుకోరగా నావల్ల కూడా కాదనెను. ఈశ్వరుని శరణు కోరగా, నా ఆరాధ్యదైవమైన రాముని రామ భాణంనుండి నిన్ను కాపాడటం నావలన కూడా కాదు. నీవు బ్రతుకదలంచుకుంటే, శ్రీరామునే శరణు వేడుకొమ్మనెను. అపుడు జయంతుడు వచ్చి సీతారాముల పాదాలపై పడి, కాపాడమని వేడుకొనగా, శరణన్న వారిని రక్షించుట నాధర్మం. వదలిన బాణానికి సంహరించుటే కర్తవ్య ధర్మం గనుక దానిని శాంతింపచేయుటకు మధ్యేమార్గంలో ఆలోచిద్దాం! నీ అవయవాలలో ఏదైనా ఒకటి ఇవ్వుము, అప్పుడు బాణం పని సరిపోతుంది, శరణార్థిని నిన్ను కాపాడినట్లు అవుతుందనగా, ఆకాకి కాలు ఇస్తే నిలువలేను. రెక్క ఇచ్చిన ఎగురలేను. కన్ను ఒకటిలేకున్నా జీవించవచ్చని ఆలోచించి, నాకన్ను ఒకటి ఇస్తాననగానే ఆదివ్యాస్త్రము వచ్చి కన్నును గ్రుచ్చి వదలిపెట్టెను. ఆకారణంచేతనే ఇప్పటికి కాకిని గ్రుడ్డికాకి అని అందురు ఇప్పటికీ కాకికి, ఒకకన్నే పని చేస్తుంది. రెండు కన్నులు పని చేయువు. ఎక్కడ చూస్తే అక్కడ ఒక్క కన్ను పనిచేస్తుంది. ఒక్క కాకిచేసిన చెడుపనికి, కాకులన్నీ ఆశాప ఫలితాన్ని అనుభవిస్తున్నాయి. సందర్భం వచ్చింది గనుక చెప్పుకుందాం ఒక్క ఉడుత చేసిన మంచిపని చూశి శ్రీరాములు ఆ ఉడుతను నిమురగా ఆవ్రేలు గుర్తులు ఇప్పటికి ఉడుతల వంశానికంతా వచ్చింది కదా) తర్వాత లక్ష్మణుడు వచ్చెను. ఈసంగతి లక్ష్మణునకు తెలియదు. ఇంతలో శ్రీరాముడు దక్షిణా పథమునకు పోవుచున్నాడని

తెలిసి, శ్రీరాముని దర్శించుటకు వచ్చిన ఋషీశ్వరులు ఆముగ్ధ మోహనసౌదర్యంచూసి ఆలింగనం చేసుకొనుటకు ముందుకు వెళ్ళగా, శ్రీరాముడు వెనుకకు తగ్గెను. ఆగండి! నా ఆలింగన భాగ్యం ఒక్కసీతాదేవికి తప్ప కామభావంతోనన్నెవరు ఆలింగనం చేయరాదు. గుహుడికి ఆలింగన భాగ్యం కలిగించినానంతే, అది సోదర భావమే కాని కామభావంకాదు. మీరు కామ భావంతో వచ్చారు గనుక, ఈ మీకోర్కె వచ్చే జన్మలో కృష్ణావతారంలో నెరవేరుతుంది నాకు భార్యలుగా, ప్రియురాండ్రులుగా మీకోరిక అప్పుడు నెరవేర్తుననెను అప్పుడు రుషీశ్వరులు తలలు వంచుకొని, ఈ భాగ్యం అపుడైనా కలిగినందుకు అదే మహాభాగ్యమని లోపల సంతసించిరి. లక్ష్మణునితో శ్రీరాముడు ఇక్కడ ఉండినచో అందరు రావడం, ఈ సంబంధాలు ఎక్కువగును కనుక రేపే మనప్రయాణమనెను. అప్పుడు సీతాదేవి ఏమండీ సమీపములోనున్న అనసూయాదేవిని దర్శించుకొని బయల్దేరుదామంటే సరేననెను. అప్పుడు సీతాదేవి స్వామీ! అన సూయాదేవి చాలా పరమపతివ్రతాశిరోమణి

## అనసూయాదేవి చరిత్ర

గదా అమెను గూర్చి క్లుప్తంగా తెలుయజేస్తారా అనగా, శ్రీరాముడు చెబుతున్నాడు. అనసూయాదేవి దేవహూతి, కర్ధముల కుమార్తె. అత్రి మహర్షి నవబ్రహ్మలలో ఒకరు పతి భక్తిలో ఆమె అగ్రగణ్యురాలు. ఒక సారి నారదుడు ఈమెపాతివ్రత్య ప్రభావాన్ని లోకానికి తెలియచేయాలనే ఉద్దేశ్యంతో ఉక్కుశెనిగలు తీసుకొని సత్యలోకమునకు వెళ్ళి సరస్వతితో తల్లిగారూ, ఈశెనిగలు వండిపెట్టగలరా? యని అడుగ నీకేమైన పిచ్చిపట్టలేదుగదాయని ప్రశ్నించెను. లేదమ్మా! పతివ్రతలు వీటినివండి వడ్డించగలరని తెలిసింది. ఆ గొప్పతనం మీకే లభించాలని నీకొరకే తెచ్చాను. ఇవి వండి, వడ్డించిన మీకీర్తిదిగ్ దిగంతాలకు వ్యాపించుననగా సరేనంటూ, వాటిని వండుటకు ప్రయత్నం చేయగా ఎంతసేపైనను అవిమెత్త

పడలేదు. నారదా! అవి వండుటనా వల్ల కాదని వెనక్కు ఇచ్చెను. ఇదే విధంగా కైలాసంలో పార్వతిని, వైకుంఠలో లక్ష్మిని కలసి, ఇదేవిధంగా నారదుడు చెప్పడం, వారు ప్రయత్నించి అవి ఉడకక పోవుటచేత వాటిని తిరిగి నారదునికే ఇచ్చిరి. అప్పుడు అమ్మా! సరస్వతీ దేవి! పార్వతీ దేవి!, లక్ష్మిదేవి! మీరు, అవి ఉడకవని తేల్చిచెప్పారు. ఇక నేను భూలోకం వెళ్ళి అక్కడ ప్రయత్నంచేస్తాననగా, నారదా మావల్లనే ఆపనికానప్పుడు, అనేక విషయ సుఖాలలో తలమునకలైయుండు మానవస్త్రీలెట్లు వీటిని ఉడికించగలరనిరి అపుడు భూలోకంలో అనసూయాదేవి దగ్గరకు వచ్చి తల్లీ ఈ ఇనుప గుగ్గిళ్ళను ఉడికించి పెట్టవలెనని కోరగా, సరే నారదా! అంటూ తీసుకొని, భర్త పాదాలకు నమస్కరించి, వారిపాదాలు కడిగి, పాదతీర్థంతో ఉడికించి తెచ్చి ఇచ్చెను. ఆ ఇనుప గుగ్గిళ్ళు మెత్తగా మారిపోయెను. అవి తీసుకొని పోయి త్రిమూర్తుల భార్యలకు చూపగావారు ఆశ్చర్యపడి, మేము చేయలేని పనిని సామాన్యమానవ స్త్రీచేసినదే, ఈ విషయాన్ని నారదుడు మూడులోకాలలో ప్రచారం చేస్తాడే, అనిచింతిస్తూ, అసూయతో అనసూయపై ద్వేషం పెంచుకొని అనసూయ పాతివ్రత్యాన్ని భంగం చేసిరావలెనని, కోరిరి భర్తలు ఎంత వలదని చెప్పినా వినక భర్తలను భూలోకానికి పంపిరి. వీరుముప్పురు బ్రాహ్మణవేషాలతో అత్రి ఆశ్రమానికిరాగానే, అనసూయాదేవి స్వామీ! విప్రోత్తములారా! మీరు ఎవరో మహానుభావులు. త్రిమూర్తులవలె మా ఆశ్రమానికి విచ్చేసినారు మా అతిథ్యము స్వీకరించుడని ప్రార్థించి వారికి అర్ఘ్య పాద్యాదు లిచ్చిత్వర త్వరగా వంటలు పూర్తి చేసి, విస్తర్లు వేసి, బోజనాదులు వడ్డించుటకు రాగావారు, అమ్మా! మాకు ఒకనియమమున్నది. అనియమంపాటిస్తేనే మేము భోంచేస్తా మనగా, ఏమిటి స్వామీ ఆనియమము అని అనసూయ ప్రశ్నించగా, వారు మాకుబోజనం వడ్డించునపుడు మీరు వస్త్రం ధరించకుండా, వివస్త్రలై వడ్డిస్తేనే మేము భోంచేస్తామన్నారు అప్పుడు అనసూయాదేవి భర్తకు పాదపూజచేసి భర్త పాదాలు కడిగి, ఆతీర్థము తెచ్చి వీరిపై చల్లెను, వారు వెంటనే

పసిపిల్లలైపోయిరి. వారలను ఊయలలో వేసి ఉగ్గుపాలను పెట్టెను. అక్కడ వీరి భార్యలు వీరికై ఎదురుచూస్తూ ఉండగా, నారదుడు వెళ్ళి ఇంకెక్కడ వస్తారమ్మా! మీభర్తలు పసి పిల్లలై ఊయలలో ఉగుతూ హాయిగా నిద్రిస్తున్నారని చెప్పగానే, నారదా మా భర్తలు మా కులభించే మార్గం చెప్పు! అని అడుగగా నేనేమి చేయగలనమ్మా! వెళ్ళండి, వెళ్ళి ఆమెను అర్థించి మీ భర్తలను తెచ్చుకోండి అనగానే, వారు వెళ్ళి అనసూయాదేవి ఆశ్రమం ఎదుట దీనంగా నిల్చి ఉన్నారు. ఎవరమ్మా! మీరు సాక్షాత్తు జగన్మాతలవలె ఊన్నారంటూ ఆశ్రమంలోనికి తీసుకవెళ్ళి, ఆసీనుల గావించెను. అక్కడ ఊయలలో ఊగుతున్న వీరి భర్తగారలను చూసి, విస్మయపడినారు. అమ్మా! వీరు మాభర్తలు, బ్రహ్మవిష్ణు మహేశ్వరులు. మేమువారి భార్యలము మాకు మాభర్తలనిచ్చిమమ్ము అనుగ్రహించండని వేడుకోగా, ఏమీ! వీరు త్రిమూర్తులా, మీరు వీరి భార్యలా? చాలా సంతోషము, మీ భర్తలు మీకు కావలయునా? సంతోషంగా తీసుకపొండని చెప్పగా వారు వారి భర్తలు ఎవరోకూడా గుర్తు పట్టే పరిస్థితిలో లేరు. అప్పుడు వారు క్షమింప వేడుకొని, పూర్వరూపాలతో భర్తలను ప్రసాదించమంటూ ప్రార్థింపగా, ఆమె భర్తకు నమస్కరించి ఆపాద తీర్థం వీరి మీద చిలకరించగానే, వారు మామూలుగా పూర్వరూపాలతో ప్రత్యక్ష మయిరి అప్పుడు వారు అనసూయాదేవికి నమస్కరిస్తూ, అమ్మా మీపాతివ్రత్యాన్ని తెలియజేయుటకే మేము ఈనాటక మాడాము. మీకోరిక ఏమో తెలియజేయండి, మీకోరిక నేరవేర్చదమనగా, అత్రి అనసూయలు ఓమహానుభావులారా! మీరు మాఇంటిలో చిన్నపిల్లలుగా ప్రాకుతూ ముద్దుముద్దుగా ఉంటే మాకూ సంతానం కావాలనే కోరిక, కల్గింది. ఆకోరిక నెరవేర్చండనగా, తప్పకుండ తల్లీ! మేమే మీకు పుత్రులమై జన్మిస్తాము, అని విష్ణు అంశంతో దత్తాత్రేయులుగాను, బ్రహ్మ అంశంతో చంద్రుడు, శివాంశతో దుర్వాసుడుగానూ ఆ దంపతులకు పుత్రులుగా

జన్మించినారు. ఇది ఉదాహరణగా ఆమె గొప్పతనం గూర్చి తెల్పాలంటే ఇలాంటి సంఘటనలెన్నోగలవు ఈమె శిష్యురాలు సుమతి చరిత్రకూడా చాలాప్రధానమైనదే అని తెల్పి, మరునాడు ఉదయమే సీతారామ లక్ష్మణులు అత్రి ఆశ్రమానికి వెళ్ళగా అత్రి మహాముని ఎదురొచ్చి సాక్షాత్తు భగవంతుడే వచ్చినాడని రామలక్ష్మణులనులోనికి ఆహ్వానించెను. వారికి అర్ఘ్య పాద్యాదులిచ్చి ఫలపుష్పములు సమర్పించి, శ్రీరామునితో ఇష్టా గోష్టిగా ధర్మప్రసంగాలు చేయుచుండగా, అనసూయాదేవి సీతాదేవితో లోపలిమందిరంలో ఇష్టా గోష్టిగా మాటలాడుకుంటూ సీతారాముల వివాహ విశేషాలు ఇతర విశేషాలన్నీ సీత నడిగి ఆమెనోటితో చెబుతుంటే అనసూయాదేవి ఎంతో ముచ్చటగా విని, వారికి ఆహారాదులు సమర్పించెను వారు బయల్దేరుటకు సిద్ధమై అత్రి అనసూయలకు ముప్వురూ నమస్కరించివారి ఆసీస్సులు పొంది, అక్కడ నుండి బయల్దేరి దక్షిణ దిశగా పయనిస్తూ ఉండగా క్రూరమృగాలు సైతం మోరలెత్తి జాలిగా చూచుచుండెను. వారిపాదాల క్రింద భూమిమెత్తగా మారుచుండెను. ఇట్లు పయనిస్తూ ఉండగా విరాధుడను రాక్షసుడు వచ్చి, మిమ్ముల ముప్వురసూ

## విరాధవధ

నములుకొని తింటానని రామలక్ష్మణులను ఇర్వురనూ రెండుచేతులతో పట్టి కొని పరుగెత్తుకుంటూ వెళ్తుండగా, సీతాదేవి దుఃఖిఃచెను రామలక్ష్మణులు ఇర్వురూవాని రెండు హస్తాలను ఖండించగా వాడు క్రిందపడి, వాని దేహంనుండి ఓ దివ్య పురుషుడు ప్రత్యక్షమై రామా! నీవు కారణజన్ముడవు మీనుండి నాకుశాపని వృత్తి జరిగినది. నేను పూర్వం గంధర్వుడను.రంభను నేను ప్రేమించి, బలాత్కారంగా తీసుకొని వెళ్ళుతుండగా, ఓరీ మూర్ఖుడా! రాక్షసునిలా ఇష్టంలేని స్త్రీని అపహరించుకు పోతున్న నీవు "రాక్షసుడవై పోవుదువుగాక"! యనిశపించెను. ఆకారణంచే నేను రాక్షసుడుగా జన్మించి, బ్రహ్మను గురించి ఘోరతపస్సు చేయగా,

బ్రహ్మ ప్రత్యక్షమై నీవు అజేయుడుగా ఉండగలవు. తర్వాత రామలక్ష్మణులచేత నీ చేతులు ఖండింపబడి నీవు మరణించి మరలా పూర్వజన్మబొందగల వని వరమిచ్చెను. రామా! నీ చేతిలో నాకు శాప నివృత్తి జరిగినందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఇక్కడినుండి దక్షిణ దిక్కుకు వెళ్ళిన శరభంగ మహాముని ఆశ్రమంకలదు. ఆయన గొప్ప తపస్సంపన్నుడు. అక్కడికి వెళ్ళమని చెప్పి నమస్కరిస్తూ గంధర్వ లోకంవెళ్ళి పోయెను. రామలక్ష్మణులు విరాధుని దేహానికి దహన సంస్కారములు చేసి, శరభంగ మహాముని ఆశ్రమం వైపువెళ్ళిరి. అక్కడ శరభంగ మహామునిని స్వర్గానికి సగౌరవంగా ఆహ్వానించుటకు దివ్యమణిమయ విమానంతో దేవేంద్రుడు స్వయంగా వచ్చెను. ఆశరభంగ మహామునిని ఇంద్రుడు సగౌరవంగా స్వర్గలోకానికి ఆహ్వానించగా నేనిప్పుడు రాలేను. సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపమైన శ్రీరామచంద్రుడే మా ఆశ్రమానికి వస్తుండగా ఈ అవకాశాన్ని వదులుకొని నేను స్వర్గానికి ఎలావచ్చెదననగా, దేవేంద్రుడు వెను దిరిగి పోయిన కొద్ది సమయానికే సీతారామ లక్ష్మణులు వీరి ఆశ్రమానికి వచ్చిరి శరభంగుడు ఎంతో పరమానందంచెంది, వారికి ఆతిధ్యమిచ్చికుశల ప్రశ్నలు వేసుకొనిన తరువాత రామచంద్రా! నా జీవితం ధన్యమైనది. నేను దేహంవదిలే సమయము అసన్నమైనదనగా మహర్షీ! మేము ఎక్కడ ఉండవలయునో తెలియజేయండి అని రాముడు కోరగా, శ్రీరామా! దక్షిణదిశగా వెళ్తే,

## సుతీక్ష్ణ మహాముని చరిత్ర

అక్కడ సుతీక్ష్ణుడు కలడు. అతడు అగస్త్యమహాముని శిష్యుడు. వారు మహా తపస్సంపన్నులు వారిని దర్శించు వారు చెప్పిన చోట నివసించమని తెల్పి శ్రీరామచంద్రుని దర్శిస్తూ యోగాగ్నిని సృష్టించుకొని అందులో లీనమైపోయెను. నది సముద్రంలో కలసి తన పూర్వరూపు పొందినట్టు బ్రహ్మైక్య సిద్ధిని పొందెను. శ్రీరామచంద్రుడు అక్కడ చేరిన మహర్షులకు నమస్కరించి సుతీక్ష్ణమహర్షి ఆశ్రమమునకు బయలు దేరెను సుతీక్ష్ణ మహర్షిఅగస్త్య మహర్షి శిష్యుడు. అగస్త్యుడు

సుతీక్ష్ణనకు" రామతత్వాన్ని" ఉపదేశించెను. దీనినే "అగస్త్య సంహిత" యందురు అగస్త్యుడు మహాశక్తివంతుడు వారిని గూర్చి తెల్పాలంటే ఒక గ్రంథంకాగలదు. వారు మహాశక్తి వంతులు సముద్రం అంతటిని త్రాగడం, వాతాపిని తన కడుపులో జీర్ణం చేసుకోవడం ఇలాంటి పనులను లోకరక్షణార్థమై ఎన్నో చేసినాడు. అగస్త్యుడు సుతీక్ష్ణనకు రామోపాసనంను ఉపదేశించాడు. రామతత్వాన్ని విని పునీతుడైన సుతీక్ష్ణుడు స్వామీ, గురుదేవా? ఇంత పవిత్రతత్వాన్ని బోధించి నాజన్మ చరితార్థం చేశారు. ఇందుకు గురుదక్షిణ ఏమి కావాలో సెలవియ్యండని కోరగా, విరాగివి నీవు, నాకేమి ఇవ్వగలవు అనగా లేదు స్వామీ, ఏది ఏమైనా మీకు గురుదక్షిణ తప్పక యివ్వ వలయును. కావున ఏమికావలయునో సెలవివ్వండి అనగా. సుతీక్ష్ణా! నీవేమిచ్చిన నేనిచ్చిన రామ మంత్రానికి సమముగావు. మంత్రము అపా కృతము. నీవేమిచ్చినను అవిప్రాకృతమేకదా! అప్రాకృత వస్తువునకు ప్రాకృత వస్తువులు ఎట్లు సరితూగగలవు, అనగా స్వామీ! అందుకు సరితూగునట్టి అప్రాకృత వస్తువునే తెల్పండి, తెచ్చి మీకు సమర్పించగలను అనెను. ఆమంత్రమునకు సరితూగు వస్తువు మంత్రమూర్తియే! రామమంత్రమును ఇచ్చితిని కావున శ్రీరామునే గురుదక్షిణగా యివ్వవలసి యుండును అనెను. అందకు సుతీక్ష్ణుడు అలాగే గురుదేవా! శ్రీరామునేమీకు గురుదక్షిణగా యిచ్చెదను అని సెలవు తీసుకొని, రామోపాసన చేయుచుండెను. అందువల్లనే శ్రీరామచంద్రుడు ముందుగా సుతీక్ష్ణుని ఆశ్రమానికే ముందుగా వెళ్ళెను. శ్రీరాముని దర్శించగానే సుతీక్ష్ణడు పరమానంద భరితుడై శ్రీరామచంద్రుని ఆలింగనం చేసుకొని పరమానందభరితుడై శ్రీరామా! వేదాంత వేద్యా నిరాకార పరబ్రహ్మస్వరూపా, అంటూ ప్రశంసిస్తూ ఉంటే శ్రీరాముడు మహర్షీ! నీ సంకీర్తనలకు నేను సంతసించితిని. నీకేమి కావలెనో కోరుకొమ్మనగా, స్వామీ వరాలు ఏప్పుడూ కోరలేదు కోరుటకు కూడానాకు తెలియదు. నీకేది మంచిదని తోస్తే, అది ప్రసాదించండనగా, శ్రీరాముడు మహర్షీ నీకు భక్తి జ్ఞానవైరాగ్యాదులు ప్రసాదించితి

ననగా అప్పుడు సుతీక్ష్ణుడు శ్రీరామచంద్రా వాటిని మీరుప్రేమతో ఇచ్చితిరి ఇక నేను కోరిన వరమును ప్రసాదింపుడని ప్రార్థించగా సరేతెల్పు మనెను. మాగురుదేవుడు అగస్త్యముని ఆశ్రమం కలదు నేను మీకు దారి చూపిస్తాను, వెళ్ళుదాము రండని వారిని తీసుకొని వెళ్తూ, అగస్త్య ఆశ్రమం సమీపించగానే గురుదేవా! ఇదిగో నా గురుదక్షిణ గ్రహించరండని కేక వేయగా అగస్త్యుడు పరుగు, పరుగునవచ్చి రాముని ఆలింగనం చేసుకొని ఆశ్రమంలో ఉచితాసనములపై కూర్చోబెట్టి పండ్లు, పాలు సమర్పించి రామచంద్రుని అనేక విధాలుగా కీర్తించెను. తర్వాత రామచంద్రా! రాక్షస సంహారమునకు తన దగ్గరనున్న దివ్యాస్త్రములను శ్రీరామునకు సమర్పించెను. అక్కడనుండి బయల్దేరి అగస్త్య భ్రాతయగు సుదర్శనుని దర్శించెను అక్కడ వారి దగ్గర సెలవుపొంది, పంచవటికి చేరెను. పంచవటిలో పర్ణశాలను నిర్మించుకొని నివసించుచుండిరి. ఓరోజు అన్నగారి పాదాలకు నమస్కరించి ఫలపుష్పాదులు కందమూల ముల నిమిత్తమై లక్ష్మణుడు అడవిలోనికి బయల్దేరెను.

## జంబు కుమారుని సంహారము

పూలు పండ్లు సేకరిస్తూ ముందుకు వెళ్ళగా అక్కడ అంతరిక్షంలో వ్రేలాడుతూ ఒకఖడ్గం కనిపించింది. దానిని లక్ష్మణుడు అందుకొని దాని అందానికి చాలా ముచ్చట పడ్డాడు. దానితో ఆసమీపంలోని వెదురుపొదను ఖండించగా, అందులో తపస్సు చేస్తున్న వ్యక్తి తల ఖండింప బడుతుంది. ఆదృశ్యం చూసి చాలా దుఃఖిస్తూ అన్నగారి చెంతకు వెళ్ళి పాదాలపై బడి ఏడ్వగా, తమ్ముడూ! అరివీర భయంకరుడవు సచ్ఛీలవంతుడవు, సత్య సంధుడవు, అయిన నీవిట్లు దుఃఖించుటకు కారణమేమి? అంటూ అడుగు చుండగానే మునులు ఋషులు వచ్చి, రామచంద్రా! లక్ష్మణుని దుఃఖకారణం మేము తెల్పెదము. రావణుని చెల్లెలు సూర్పణఖ కుమారుడు ఆపొదలలో తపస్సు చేయుచుండెను క్రూరుడు గనుక వాని సంహారం వల్ల

మాకందరకూ మంచే జరిగింది అనగా, ఎందుకు తపస్సు చేస్తున్నాడు కారణమేమనగా శ్రీరామా! రావణుని చెల్లెలు శూర్పణఖ ఈమె భర్త విద్యుజ్జిహ్మాడు ఒకరోజు రావణుడు దండయాత్రకు వెళ్తూ, విద్యుజ్జిహ్నుని లంకానగర రక్షణభారం అప్ప జెప్పివెళ్ళగా ఈ విద్యుజ్జిహ్మాడు పాతాళ లోకంవెళ్ళి మాయలు మంత్రాలు నేర్చుకొని ఈ లంకానగరాన్ని తానే స్వాధీనం చేసుకోవలయునను తలంపుతో పాతాళ లోకంలో ఉండగా, రావణుడు వచ్చి విషయం తెలుసుకొని పాతాళలోకం వెళ్ళి, మూర్ఖుడా! నీకు మాయలు మంత్రాలు కావలెనా! అంటూ ఖడ్గంతో తలఖండించి లంకకు వచ్చి సూర్పణఖా! నీ భర్తదురాలోచనలకు ఆగ్రహంతో తలనరికితిని. శూర్పణఖతో నీకిష్టమైన వానిని ఎవరినైనా వివాహంచేసుకోమని చెప్పెను. అప్పుడు శూర్పణఖ 3 మాసములు గర్భవతి. తర్వాత ఆమెకు జంబుకుమారుడు జన్మించెను. వీడు బుద్ధివచ్చిన తర్వాత తన తండ్రిమరణ వార్త తెలిసి, తాను తపస్సు చేసి వరాలుపొంది రావణున్ని సంహరించాలని తపస్సు చేయ ప్రయత్నించి, సూర్య నారాధించుచుండెను. వాని తపస్సుకు మెచ్చి, సూర్యుడు ఒక భటునితో ఈ దివ్యఖడ్గమును పంపెను. ఆయన వచ్చి ఇవ్వకుండా, వేరేవారితో పంపుతాడా, అదినాకక్కరలేదని స్వీకరించలేదు. అది అలాగే అంతరిక్షంలో ఉ ండగా, లక్ష్మణుడు తీసుకొని ఆ పొదలను నరకడం అందులో ఉన్న జంబు కుమారుడు మరణించుట జరిగినదని తెల్పుతూ, రామచంద్రా! ఇందులో పాపంలేదు తప్పులేదని వారు తెల్పిరి. శూర్పణఖ రోజూ కుమారుని దర్శించుటకురాగా, వాడు సంహరించ బడియుండగా చూచి, దుఃఖించి, దహన క్రియులుచేసి ఆ వనంలో సంచరిస్తూ, శ్రీరాముని చూసి ఆయనను కామించి, తనకోర్కె తెల్పెను. అప్పుడు శ్రీరాముడు నాకు భార్య ఉన్నది, అక్కడ లక్ష్మణుడు ఉన్నాడు. ఆయన దగ్గరకు వెళ్ళమనెను ఆయన మళ్ళీ రాముని వద్దకు పంపిన తర్వాత, లక్ష్మణా! ఈమె నీచెంతకు వచ్చుచున్నది. భూవేదములను సరిచేయుము అనెను. భూమి అనగా వాసనను గ్రహించునది ముక్కు వేదములనగా శృతులను

శ్రవణము చేయునవి చెవులు. వీటిని ఖండించుమని అర్థము, ఆపనిని లక్షణంగా అన్నగారు చెప్పినట్లే చేసెను లక్ష్మణుడు శూర్పణఖ విలపిస్తూ పోయి ఖరధూషణాదులకు తెల్పగా, ఆ సోదరుల కెంత ధైర్యము?, కత్తితో నీముక్కు చెవులు కోసి ఇంత అవమానం చేసినవారింక ఎట్లు బ్రతుకగలరు? అంటూ ఖరధూషణాదులు పదునాల్గు వేలసైన్యంతో యుద్ధానికి రాగా, శ్రీరామచంద్రుడు ఒక్కడే సునాయాసంగా అందరినీ సంహరించెను.

## శ్రీరామచంద్రుని శూర్పణఖ ప్రేమించడం ఎందుకు

శ్రీరాముని ప్రేమించని వారెవ్వరు? శ్రీరాముని ముగ్ధమోహన సౌందర్యమును గూర్చి ఆంజనేయుడు తన స్తోత్రంలో "కందర్ప కోటి సమసుందర దివ్యమూర్తే" అంటూధ్యానిస్తాడు. అటువంటి పురుష శ్రేష్టుడు. అనగా కోటిమన్మథులకు సమమైన రూపంకలవాడా! అని. అయోధ్యానగర వాసులు మొత్తం అయోధ్య వదలి నీవెంట వస్తామంటూ అంతగాఢంగా ప్రేమించారు. దశథుదు రామున్ని వదలి ఉండలేక ప్రాణాలే ఒదిలాడు. తల్లుల ప్రేమగూర్చి చెప్పనవసరం లేదు. సోదరుల ప్రేమ, భక్తి గౌరవాలు అత్యంత దుర్లభమైనవి. తర్వాత విశ్వామిత్రాది ఋషులు ప్రేమించారు. మిథిలా నగర వాసులు ప్రేమించారు శ్రీరామున్ని అడవిలో వదలి వెళ్తుంటే, అరథానికి ఉన్న గుర్రాలు కళ్ళు నీళ్ళుపెట్టుకుంటూ, అడుగు ముందుకు వేయలేక శ్రీరామున్నే చూస్తూ విలపించాయి. ఆటవికుడు అయిన గుహుని భక్తి ప్రేమలు రామాణంలోనే ఒక మైలురాయిగానిల్చి పోయాయి తర్వాత అడవులలో మునులు ప్రేమించారు. ఆటవికులు ప్రేమించారు. తుదకు శూర్పణ అను రాక్షసి ప్రేమించింది ముందు ముందు వానరులు, భల్లూకాలు గోలాంగులు, అనే జంతువులు ప్రేమించాయి. అడవిలో జంతువులు ప్రేమించాయి. రావణుడు మారీచున్ని జింకగా మారి రామలక్ష్మణులను దూరం చేయుమనగా, ఆమారీచుడంటాడు "ఆ రామబాణం రుచిచూచిన వాణ్ని నేను" శ్రీరాముడు గొప్ప పరాక్రమవంతుడు కారణజన్ముడు,

నాకిప్పటకి" రాయి, రత్నము, రమ్యము "లాంటి పదాలాలోని "ర" శబ్దాన్ని వినేటప్పుటికే నాలోభయం, గుండెదడ, పుడుతుంది. ఆయన పురుషోత్తముడంటూ మారీచుడు ప్రేమించాడు.

**శ్లో॥ రామోవిగ్రహవాన్ ధర్మః సాధుః సత్యపరాక్రమః**
**రాజాసర్వస్యలో కస్య దేవానామివవాసవః**

అంటూ శత్రువు రాక్షసుడు మారీచునిచే ప్రశంసింపబడిన వాడు శ్రీరాముడు "ఉడుత" ఇది జంతువుకాదు, పక్షికాదు, అది ఒక చిన్న ప్రాణిమాత్రమే దాని ప్రేమ, భక్తి చిరస్థాయిగా సూర్యచంద్రులు ఉండునంత వరకు గుర్తు ఉండేటట్లు వీపున చేతి వ్రేళ్ళు గుర్తులు పెట్టించుకొని తన వంశానికంతా అందజేసిన ఘనత ఉడుతది. ఆవిధంగా ఆ ఉడుత ప్రేమించినది. సుగ్రీవుడేగాక మరణ సమయంలో వాలి సయితం శ్రీరాముని ప్రేమించి పూజించి ధన్యుడైనాడు శ్రీరాముని శత్రువుతమ్ముడైన విభీషణుడు శ్రీరాముని ప్రేమించి, రాముని అనుగ్రహానికి పాత్రుడైనాడు. వీరందరేగాక రామరావణయుద్ధంలో రావణుడు నిరాయుధుడైతే, రావణా! నిన్ను ఇప్పుడు సంహరించడం నాకు చాలా సులభంకాని చంపను ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకొని అస్త్ర శస్త్రములు సమకూర్చుకొని రేపురమ్మని చెప్పగా, ఔరా! శ్రీరాముని గొప్పతన మెంత కొని యాడదగినదని రావణుడే ప్రశంసించినాడు శ్లాఘించినాడు. ఇంత మందితో శ్రీరాముడు ప్రేమించబడుతున్నాడంటే ఆయన "ప్రేమ స్వరూపం" ఆ శ్రీరాముడు అందరినీ ప్రేమిస్తున్నాడు గనుక ఆయనను అందరూ ప్రేమిస్తున్నారు ఎవరినీ ప్రేమించనివ్యక్తిని ఎవరూ ప్రేమించరనే నీతి మనకు అర్థమగుచున్నది. ఇక అసలు కథలో ప్రవేశిద్దాము. శ్రీరామచంద్రుడు ఖరదూషణాదులనే రాక్షసులను పదునాల్గు వేలమందిని సంహరించగా, అనేకమైన ఆవేశంతో, ఆగ్రహంతో శూర్పణఖ లంకానగరానికి వెళ్ళి రావణునితో, విశేషంగా దుఃఖిస్తూ ముక్కు చెవులు

ఖండించబడిన వికార స్వరూపంతో విలపిస్తూ అన్నయ్యా! నీ వేమి రాక్షసరాజువు! రాజ్యంలో ఏమి జరుగుతుందో తెలుసు కోవలసిన పనిలేదా? చిత్రకూట పర్వతంపై ఇర్వురు సోదరులు, మరియు మహారూప సౌందర్యవతియైన ఒక స్త్రీవారితో పాటు ఉన్నది ఆమె రూపు రేఖలకు సరితూగే వారు ఈభూలోకంలోనే లేరు. ఆమె నీకు సరైన జోడి అని, ఆమెను నీకుకానుకగా ఇవ్వాలని నేను వెళ్ళగా, వారునన్నీ విధంగా కురూపిగా చేశారు. ఈ విషయం ఖరధూషణా దులకు తెల్పగావారు వారిపై దండయాత్ర చేశారు వారినందరిని ఆ సోదరులు అవవీలగా హతమార్చడం జరిగింది. ఇన్ని జరుగుతుంటే నీవేమో ఏమీపట్టనట్లు హాయిగా ఉన్నావు. నీవు వారికి ఎదుట పడివారిని జయించలేవుగనుక, ఏదో ఒక విధంగా మోసంతోనే ఈపనిచేయుట మంచిదని నాసలహా! అని చెప్పగా చెల్లీ! నీవేమీబాధపడవద్దు. ఆ విషయం నాకు వదలిపెట్టు, ఆసంగతి నేను చూసుకుంటాను, అని చెప్పి పంపెనామెను ఇప్పుడు రావణుడు ఆప్రయత్నం ప్రారంభించాడు మారీచుని దగ్గరకు వెళ్ళి, జరిగిన విషయం తెల్పి జరుగవలసిన విషయం తెల్పగా, రావణా! ఆరోజు మా తల్లి తాటకను, మాసోదరుడు సుబాహుని. సంహరించి నన్ను సముద్రంలో పడునట్లు చేసినాడు. అప్పుడు ఆశ్రీరాముని వయస్సు పదునాల్గు సంవత్సరాలే. ఆవయస్సులోనే అఖండబలపరాక్రమవంతులైన మావారిని సంహరించాడంటే ఇప్పుడు ఆశ్రీరామునితో ఎవరూ ఎదిరించలేరు నీవా ప్రయత్నం మానుకో, బాగుపడుతావు అనగా రావణుడు మూర్ఖుడా! నేను చెప్పిన పని చేసెదవా లేక ఇప్పుడే ఈ చంద్రహాసంతో నీ శిరస్సుఖండించవలయునా? అనగానే మారీచుడు ఆలోచించాడు. వెళ్ళనంటే రావణుడు చంపుతాడు, వెళ్ళితే శ్రీరాముడు చంపుతాడు గనుక, ఈ దుర్మార్గుని చేతిలోచచ్చుటకంటే శ్రీరాముని చేతిలో మరణిస్తే పుణ్యమైనా దక్కుతుందని నిర్ణయించుకొని, మంచిది రావణా! నీ మాటకాదంటానా, తప్పక నీవు చెప్పిన పని చేస్తానని రావణునికి చెప్పి వెళ్ళిపోయెను.

# లక్ష్మణునకు పరీక్ష  సీతాపహరణము

మారీచుడు బంగారు జింకగా మారి చిత్రకూట పర్వత సమీపంలో సీతారాములు నివసించు ప్రదేశములో సంచరించుటకు ముందు, సీతాదేవి శ్రీరాముని తొడపై తలపెట్టి నిద్రించుచుండెను. అప్పుడు శ్రీరాముడు లక్ష్మణుని పిలిచి లక్ష్మణా! నాకు బహిర్భూమికి వేళ్ళే పనియున్నది. మీ వదినె నిద్రించుచున్నది. కనుక ఈమెతల నీతొడపై పెట్టుకొని కూర్చొనుమని చెప్పి శ్రీరాముడు వెళ్ళెను. లక్ష్మణుడు సీతాదేవితలను తొడపై పెట్టుకొని కూర్చొనియుండగా ఎదుటచెట్టు కొమ్మపై కూర్చొని చిలుక లక్ష్మణా పర స్త్రీతల తొడపై పెట్టుకొని కూర్చున్నావే ఇది నీకు తగునా? అంటూ లక్ష్మణా! అంతేగాక

శ్లో॥ మాతాస్వస్రా మహిత్రావా, సవివిక్తావసేభవేత్
బలవాన్నింద్రియగ్రామో, విద్వాంస మపికర్షతి

తా॥ లక్ష్మణా! ఏకాంత ప్రదేశంలో స్త్రీ సమీపంలో, పురుషుడు ఉన్నట్లయితే బలమైన ఇంద్రియాదులు వివేక వంతులను, విద్యావంతులను సయితం పతనావస్థకు తెచ్చునని కదా శాస్త్రము అంతేగాక

శ్లో॥ ఫలంధృష్ట్వా పుష్పంధృష్ట్వా – స్త్రీ ముఖ పంకజం ధృష్ట్వా
త్రీణిరత్నాని దృష్ట్వేవ – కస్యనోచ్ఛలతే మనః

తా॥ లక్ష్మణా! ఫలాన్ని చూసినా, పుష్పాన్ని చూసినా స్త్రీముఖకమలంచూసినా, ఈ మూడురత్నాలను దర్శించిన పురుషుని మనస్సు, వాటిపై అనురక్తిని జెందుననిగదా శాస్త్రం, అని చిలుక అనగా లక్ష్మణుడంటాడు.

శ్లో॥ పితాయస్యశుచిర్భూత । మాతాయస్యపతి వ్రతా
ఉభయోర్య సముధ్భూత, తస్యనోచ్ఛలతే మనః

తా॥ ఓచిలుకా ! మాతండ్రి మంచి శుచిర్భూతుడు ! మాతల్లి పతివ్రత వారలకు

జన్మించిన నాకు, నీవుచెప్పే సామాన్య మానవులకు సంబంధించిన మూర్ఖపు ఆలోచనలు నాలో జన్మించవు.ఆసమాధానానికి చిలుక ఈవిధంగా అంటుంది లక్ష్మణా!

శ్లో॥ అగ్నికుండ సమానారీ, ఘృతకుండ సమఃపుమాన్
ఊరుస్థితా పరస్త్రీచేత్ - కస్యనోచ్చలతేమనః

తా॥ లక్ష్మణా! స్త్రీ అగ్నిగుండముతో సమానమయినది పురుషుడు నేతి కుండతో సమానమైన వాడని, ఈ రెండువస్తువులు సమీపంగా ఉంటేకూడా కరిగి కలిసిపోతాయని శాస్త్రం చెబుతుండగా, నీవు ఆమెతలను నీ తొడపై పెట్టుకొనియున్నావే, నీ మనస్సు ఎట్లు చలించకుండును, అనగా, లక్ష్మణుడు ఓపక్షి రాజమా! నా సమాధానం వినుమంటూ

శ్లో॥ మనోధావతి సర్వత్ర, మదోన్మత్త గజోయధా
జ్ఞానాంకు శేన విద్ధశ్చేత్ - తస్యనోచ్చలతే మనః

తా॥ ఓ పక్షిరాజమా! మనస్సు విషయమై నీవు చెప్పినది సామాన్యులకు వర్తించును గాని, నేను. మనస్సు అనే మత్తగజాన్ని "జ్ఞానం" అనే అంకుశంచే నిలువరించి దానిని నాచెప్పు చేతలలో పెట్టుకొనియుంటిని కాని, దాని చెప్పుచేతలలో నేను లేను, ఆ మనసు నన్ను భ్రమింపజేయలేదనగానే, ఆచిలుక శ్రీరాముడిగా ప్రత్యక్షమై, లక్ష్మణా! నీవెంతో ధన్యుడవయ్యా, అంటూ ఈక్రింది శ్లోకంతో సంభోధిస్తాడు.

శ్లో॥ హే లక్ష్మణా మహాబాహూ, సత్యవాదిన్ మమానుజ
ఇక్ష్వాకుకుల సంభూత, బ్రహ్మాచారిన్ నమోస్తుతే

తా॥ ఓలక్ష్మణా మహాపరాక్రమ, విక్రమ స్వరూపా! సత్యవాక్పరిపాలకా!
నీవు నాకుతమ్ముడవు కావడం నాభాగ్యము. సూర్యవంశానికే కీర్తిని

సంపాదించగల పురుషశ్రేష్టా! బ్రహ్మచారీ, నీకు నా నమస్కారం అంటూ శ్రీరామచంద్రుడు లక్ష్మణుని ప్రశంసించినాడు. అప్పటినుండి" చిలుకకు రామచిలుక" అనుపేరు వచ్చినది

ఆ తర్వాత ఓ రోజు సీతారాములు కలసియుండగా సమీపంలో ఎంతో అందంగా ముద్దుగా ముచ్చటగా శరీరం బంగారు రంగుతోమెరయుచుండిన గుర్తులు కలిగిన జింక విహరించుచుండగా, సీత ప్రభూ! ఆజింకను చూడండి ఎంత ముచ్చటగా ఉన్నదో దానిని నాకు తెచ్చి ఇవ్వరా దానిని పెంచుకోవాలని నాకు చాలాకోరికగా ఉన్నద"నగా శ్రీరాముడు సరే అనెను. లక్ష్మణుడు అన్నయ్యా! ఇలాంటి జింకలు భూమండలంలో ఎక్కడైనా ఉండునా ఇదేదో రాక్షస" మాయగా ఉన్నదనగా, లక్ష్మణా అది ఏదైనాగాని సీత కోరక, కోరక, ఒక కోరిక కోరింది. ఆమెకోరిక కాదనుట యేల ? ఆచిన్న కోరికను నేను తీర్చకుంటే ఎలా?అంటూ, లక్ష్మణా! నీవు ఇక్కడే ఉండి మీవదినెకు రక్షణగా యుండుము నేను దానిని బంధించి తీసుకువచ్చెదనంటూ బయల్దేరి వెళ్ళెను. అది రామునికి దొరక కుండా పరుగెత్తెను శ్రీరామచంద్రుడు బాణప్రయోగం చేయడంతో ఆమాయా మృగం మరణిస్తూ హాసీతా ! హాలక్ష్మణా! అంటూ మరణించెను ఆశబ్దం విని సీతాదేవి శ్రీరామునకు అపాయమేమైనా జరిగెనేమో?యని సందేహించి, లక్ష్మణా! మీ అన్నగారికేమో అపాయం జరిగినట్లుతోస్తున్నది. నీవు వెంటనే బయల్దేరమంటుంది. సీత. లక్ష్మణుడు అమ్మా! మా అన్నయ్యకు అపాయమా? అన్నిలోకాలు ఏకమైనా, వారికి అపాయం జరుగదని అంటాడు అప్పుడు సీతాదేవి కఠినంగా, కఠోరమైన వినరాని మాటలు అనడంతో లక్ష్మణుడు చెవులు మూసుకొని, సరే తల్లీ, వెళ్ళు తాను, కానీ, ఇదిగో ఇక్కడ మూడు గీతలు గీయుచున్నాను. ఎట్టి పరిస్థితిలోనూ ఈ గీతలు దాటి వెలుపలికి రావద్దు అని చెప్పి, వన దేవతలకు నమస్కరించి, శబ్దము వచ్చిన దిక్కుకు వెళ్ళెను అక్కడ జింక రూపంలో ఉన్న మారీచున్ని సంహరించి శ్రీరాముడు తిరిగివస్తూ లక్ష్మణా! ఏమిటి, మీ వదినను వదలి ఎందుకు

వచ్చావు, అని అడుగగా అనివార్యకారణాల వల్లనూ మావదిన గారు కఠినంగా మాట్లాడుటచే తను రావలసి వచ్చిందని చెప్పెను వెంటనే పరుగు పరుగున ఇర్వురు ఆశ్రమానికి వెళ్ళిరి సీత కుటీరంలో కనబడలేదు. వీరువచ్చు సరికి రావణుడు కపటసన్యాసి రూపంలో వచ్చి భిక్షమడుగగా భిక్షానికి రావణుడు ముందుకుపోగా లక్ష్మణుడు గీసిన గీత సమీపానికి వచ్చు సరికి గీతలో నుండి అగ్ని జ్వాలలు రావడంతో రావణుడు వెనుకకు జరిగి సాధ్వీ! బిక్ష ఇచ్చుటకు నీవే బయటకు రమ్మని కోరెను. అప్పుడు. ఆమాయావి రావణుడు నిజస్వరూపంతో సీతను అపహరించుక పోయెను. అలా అపహరించి వెళ్తుండగా,

## వేదవతి వృత్తాంతం

మార్గ మధ్యంలో అగ్నిదేవుడు ఎదురై రావణా! నీవు చాలా మోసపోయావు. మాయా సీతను అపహరించుకపోవుచున్నావు. అసలు సీతను నాదగ్గర దాచి ఉంచినాడు శ్రీరాముడు అనెను ఏదీ నీ? చెంత ఉండిన సీతను చూపించమనెను. పూర్వం ఎన్నో వందల సంవత్సరాల క్రితం పద్మాక్షుడను ఒక భక్తుడు వేదాలు బోధిస్తూ ఉండగా ఒక పద్మంలో నుండి ఒక బాలిక జన్మిస్తుంది. ఆ బాలికను చూసి పద్మాక్షుడు, ఈ మహా తల్లి సాక్షాత్ లక్ష్మీ స్వరూపురాలు. వేదాలు వల్లించుచుండగా జన్మించినది గనుక, ఈమెకు వేదవతి అని పేరు పెట్టి, అల్లారు ముద్దుగా పెంచుతుండగా, ఒకరోజు రావణాసురుడు ఆకాశాన పుష్పకవి మానంలో వెళ్తూ, ఆమె సౌందర్యం చూసి క్రిందికి దిగి, పద్మాక్షునితో ఎవరీమె? అని అడుగుతూ ఈమెను నాకివ్వు అనెను ఈమె నాకూతురు, దైవాంశ సంభూతురాలు, ఆమెను నీకివ్వను అనెను. అనగానే రావణుడు పద్మాక్షుని సంహరించి, ఆమెను బలాత్కరించబోగా, ఆమెధ్యాన నిమగ్నమై అగ్నిహోత్రుని స్మరిస్తూ అగ్నిలో ఆహుతి అవుతుంది. అప్పటినుండి శ్రీమహా విష్ణువునే భర్తగా కోరుతూ, అగ్నిహోత్రుని చెంతనే ఉండిన ఆవేదవతిని, రావణునకు చూపించగా, ఔరా! శ్రీరాముడెంత

మోసకారి, అని మనంబున ఆలోచించి, నిజమైన సీతను అగ్నిహోత్రునకు అప్పగించి మాయా సీతను తీసుకువెళ్తాడు ఆమె శ్రీరాముని భర్తగా కోరి, శ్రీరాముని భార్యగా వేదవతి ఆకష్టాలు అనుభవించినదని కొన్ని రామాయణాలు ఆధారాలు తెలుపుతున్నాయి రావణ సంహారం తర్వాత సీతకు అగ్ని పరీక్ష పెట్టగా, అగ్నినుండి ఇర్వురు సీతలు బయటకి వస్తారు. అప్పుడు అందరూ విస్మయపడిచూచు చుండగా, అగ్నిహోత్రుడు ప్రత్యక్షమై, వేదవతి వృత్తాంత మంతయు తెల్పి, శ్రీరామచంద్రా! ఇమె వేదవతి నిన్నేవరించి నిన్ను వివాహమాడవలెనని మీకొరకై లంకలో అనేక కష్టాలు అనుభవించినది. గనుక ఈమెను కూడా వివాహం చేసుకొని ఆమెకోర్కె నెరవేర్చుమని కోరగా, ఆమెను వివాహం చేసుకొనుట అసంభవం. ఈ రామావతారంలో" ఒకే మాట, ఒకే భార్య", ఒకే బాణం" కనుక రాబోయే క్రిష్టావతారంలో ఈమెను వివాహం చేసుకుంటానని మాట ఇస్తాడు. ఆమె అదే మహా భాగ్యమని అగ్నిలో అదృశ్యమవుతుంది.

అలా రామక్ష్మణులు సీతను వెదుకుతూ ముందుకు వెళ్ళగా, ఒకచోట ఓపక్షిపడి ఉండడం ఆ ప్రదేశమంతా రక్తసిక్తమైయుండుటగాంచి, ఇదేదో రాక్షస పక్షి అయి ఉండవచ్చు ఈపక్షే నాసీతను భక్షించి ఉండవచ్చు ఇప్పుడే దీనిని సంహరిస్తాననగా నే అపక్షి రామచంద్రా! నేను జటాయువును, మీతండ్రికి స్నేహితుడను. నీ భార్యసీతను లంకాధిపతి రావణుడు అపహరించుకొని పోవుచుండగా ఆమెను కాపాడుటకై శక్తియున్నంతవరకు పోరాడి, వానిచే సంహరించబడి, ఈవార్త మీకు తెలుపుటకై ప్రాణాలతోనున్నాననగానే శ్రీరాముడు ఆప్యాయతతో ఆపక్షిని తన ఒడిలోపెట్టుకొనెను. ఈవిషయం చెప్పి జటాయువు ప్రాణాలు వదిలెను. మాతండ్రి దశరథునికి మిత్రుడు ఐతే మాకు పితృ సమానుడని రాముడు భావించి దానికి చితిపేర్చి, దహన సంస్కారాలు చేశెను. ఆపక్షి భాగ్యమెంత గొప్పదో, శ్రీరాముని దర్శిస్తూ శ్రీరాముని చేతిలో ప్రాణాలు వదిలి శ్రీరాముని చేదహన సంస్కారాలు

చేయించుకునే భాగ్యం ఆపక్షిరాజుకు దక్కినది. శ్రీరాముడు తండ్రికి దహన సంస్కారాలు చేయలేదుగాని జటాయువుకు చేశినాడు.

ఆతర్వాత కబంధుడను రాక్షసుని, విరాధుడను రాక్షసులను సంహరించి వారికి దహన సంస్కారాలు చేశి వీరందరికి ఉత్తమ గతులు కల్పించినాడు రామచంద్రుడు. అక్కడి నుండి ముందుకు వెళుతాడు శ్రీరాముడు.

## భక్త శబరి చరిత్ర

శబరి బోయకులములో జన్మించిన శూద్రజాతి స్త్రీ వీరి తల్లితండ్రులు దక్షిణదేశంలోని శబరిమల పర్వత ప్రాంతంలో ఉండెడివారు. ఈమెతల్లితండ్రు లొక వివాహ సమయంలో జీవహింస, మాంస భోజనమునకు ప్రయత్నంచేయుచుండగా, శబరి వారిని వారించగా వారందరు ఈమెను కొట్టి వెళ్ళగొట్టిరి. ఆమె అక్కడినుండి బయలుదేరి అరణ్య ప్రాంతాలలో సంచరిస్తూ, తుంగభద్రానదీ తీరాన సాత్వికాహారాలు తింటూ, దేవుని ప్రార్థిస్తూ జీవనం గడువుచుండగా, నారదుడు దర్శనమిచ్చి అమ్మా! నీవు ఎవరినైనా గురువును సేవించుము. గురుసేవా బాగ్యంతో నీవు చరితార్థురాలవుకాగలవని తెల్పగా, ఆమె అనేక గురువుల ఆశ్రమాలకు వెళ్ళగా, అక్కడి శిష్యులు శూద్రస్త్రీయని ఆమెను నిందించి కొట్టుట జరిగినది. చివరకు మతంగ మహర్షి ఆశ్రమమునకు వచ్చెను. మతం గుడుసగుణ నిర్గుణో పాసకుడు. కరుణామయుడు. శిష్యవాత్సల్యముగల వాడు. శబరి ఆయన దర్శనం చేసుకొని వారి సేవచేస్తూ వారితో రామతారక మంత్రో పదేశంపొంది, భక్తితో గురువును సేవిస్తూ ఉ ండెను. ఇట్లుండగా నీచ జాతిస్త్రీని ఆశ్రమంలో చేర్చుకున్నాడని ఆశిష్యులలో చాలామంది మతంగ మహర్షి ఆశ్రమం వదలివెళ్ళిరి. ఇంతలో మహోదయ పుణ్యకాలము వచ్చెను. ఈమహోదయ పుణ్యకాలములో సముద్ర

స్నానంఒనర్చినచో మూడు కోట్ల యాభైలక్షల తీర్థములలో స్నానంచేసిన ఫలితం లభించునని, అందరూ సముద్ర స్నానానికి వెళ్ళుచుండగా, మతంగా శ్రమంలో ఉన్న నలుగురు శిష్యులు కూడా సముద్ర స్నానానికి వెళ్తూ, ఈ శబరితో "మేము సముద్రస్నానానికి వెళ్తున్నాము. నీవు వచ్చెదవా"అని అడుగగా ఆమె, నేను రాజాలను. గురువుగారిని ఒంటరిగా వదలి వెళ్ళుటకు నాకు బుద్ధి పుట్టుటలేదు. ఆయన వృధ్ధుడు. గురుసేవను మించిన తీర్థాలు, క్షేత్రాలు ఎక్కడ ఉన్నవి. గురువునరరూపంలో ఉన్న భగవంతుడు అని నానమ్మకము అనెను.

ఋషులు, ఋషి కుమారులు, శిష్యులు వెళ్ళిన తర్వాత, మతంగ మహర్షి శబరితో ఇట్లనెను. "శబరీ! నీవుత్వరగా పంపాసరోవరంలో స్నానం చేసిరమ్మా ఋషులు, ఋషికు మారులు నేడుపశ్చిమసముద్రంలో స్నానం చేయుచుందురు. ఆఫలితాన్ని నీకు ఇక్కడే కలుగచేసెదననెను. గుర్వాజ్ఞ ప్రకారంగా శబరి పంపా సరోవరమునకు వెళ్ళి స్నానం చేసి రెండుసొరకాయ బుర్రలతో, పంపాసరోవరంలోని నీళ్ళు తీసుకొనివచ్చెను. అపుడు మతంగ మహాముని ఆమె ప్రక్కన నిలబడి, ఇక్షు(చెరుకు) సముద్రమును ఆహ్వానించెను. ఇక్షు సముద్రుడు, మతంగుని ఎదుట నిలిచి, ఏమి ఆజ్ఞ మహర్షీ!యని అడుగగా, ఈరోజు మహోదయము. మా శబరికి స్నానం చేయించవలెననెను. మహాప్రసాదమని ఇక్షు సముద్రం ఇర్వురినీ తన నీటిలో ముంచి, సెలవుతీసుకొని వెళ్ళెను. తర్వాత సర్పినేయి సముద్రం, ధధిసముద్రం క్షీరసముద్రం, లవణ సముద్రం, స్వచ్ఛ జలసముద్రముల నాహ్వానించిస్నానం చేసెను. శబరిచే చేయించెను. అట్లు సప్తసముద్రాలలో స్నానం చేయించి శబరీ! నీకుతృప్తి కలినదా? ఈరోజు అందరు ఒక్క సముద్రంలో మాత్రమే స్నానం చేసినారు. నీవు సప్తసముద్రాలలో స్నానం చేసినావు. తృప్తికల్గినదా? అనగా శబరి యిట్లనెను. స్వామీ! ఎన్ని సముద్రాలలో స్నానం చేసినా మీపాదోదకమునకు సమమగువా? అనగా మతంగుడు వెళ్ళి అరుగుపై కూర్చొనెను. శబరి మతంగుని పాదములకడ కూర్చొని గురుపాదములను

తలపై పెట్టుకొనితాను తెచ్చిన జలాన్ని గురుపాదాలయందు గుమ్మరించెను. ఆపాద తీర్థములతో స్నానమాడి సంతృప్తిచెందెను.

ఒకరోజు మతంగ మహాముని శబరీ!నేనీ దేహాన్ని వదలుచున్నాను. త్వరలో రామలక్ష్మణులు మన ఆశ్రమానికి రాగలరు వారిని నీవు ఎట్లు ఆదరించెదవో నీయిష్టమని చెప్పి, శ్రీరాముని అనుగ్రహంపొందుమని చెప్పి, దేహం వదిలి దివ్యదేహం ధరించి, దివ్యస్థానం పొందెను. తర్వాత శబరి రామదర్శనం కోరుతూ, ఆమార్గాన్ని చూస్తూ శ్రీరాముని సేవకు తగిన సంభారములన్నీ ప్రతి రోజు క్రొత్తవాటిని (అనగా కొత్త పండ్లు కొత్తపూలు అన్నింటినీ) సమకూర్చుకుంటూ, శ్రీరామదర్శనానికి నిరీక్షిస్తూయుండగా, ఒకరోజు కొంతదూరంలో రామలక్ష్మణులు రావడం గమనించి శబరి, ఎదురేగి, వెళ్ళి, వారిపాదాలపైబడి, పూజించి వారిని సగౌరవంగా ఆహ్వానిస్తూ, ఓ ఉన్నత పీఠంపై వారిని కూర్చుండ పెట్టి వారిపాదాలు కడిగి, వారికై సమకూర్చిన ఫలాలు తెచ్చి రామచంద్రునియందు గల భక్తి తన్మయత్వంతో రుచిగల పండ్లు సమర్పించాలనే కోరికతో కొరికి, రుచి చూచి ఇచ్చినదని ప్రతీతి. రామాయణంలో ఈశబరి చరిత్ర, ఉడుత చరిత్ర ప్రసిద్ధంగా అందరికీ గోచరిస్తాయి. రామచంద్రునితో శబరి యిట్లనెను. స్వామీ! రామచంద్రా? మా గురుదేవుడు ఇక్కడే సప్తసముద్రాలను ఇక్కడికి ఆహ్వానించి, వాటితో స్నానం చేయించాడు. వారు నిత్యము చేయు హోమగుండాలు ఇప్పటికి సమిధలు వేయకనే వెలుగుచున్నవి. మా గురుదేవుడు వాడిన పుష్పాలు ఇప్పటికే వాడిపోకుండా, తడిగానేయున్నవి అని తెల్పగా ఆశ్రమంలోని విశేషాలన్నీ చూసి ఆశ్చర్యపడి శ్రీరామచంద్రుడు, శబరీ! మా సీతాదేవి జాడ నీకేమైనా తెలియునాయని అడుగగా రామచంద్రా! ఆ సంగతి నాకే మీతెలియదుగాని అదిగో ఆకనపడు రుష్యమూకపర్వతంపై సుగ్రీవుడు సపరివారంగాయున్నాడు. ఆతనితో మీరు స్నేహమొనర్చిన అతడు మీ కార్యమంతయు నెరవేర్చి పెట్టగలడు అనెను. అప్పుడు

రాముడు మంచిది శబరీ, తప్పక నీ సూచన పాటిస్తాను అనగానే, శబరిస్వామీ! మాగురుదేవుడు సెలవిచ్చిన ప్రకారంగా మీ దివ్యదర్శనం కోసం వేచి యుంటిని ఆకోర్కె నెరవేరినది. ఇక ఈ పాంచ భౌతిక దేహాన్ని వదిలి, మీ దివ్యసన్నిధానాన్ని చేరుతాను అనుజ్ఞ ఒసంగుడు, అనివేడుకోగా, సరే మంచిదని శ్రీరాముడు అనుజ్ఞ యొసంగెను. ఆమె దేహము దివ్యకాంతితో ప్రకాశించెను. ఆదివ్యదేహానికి శ్రీరామచంద్రుడు దహన సంస్కారాలు పూర్తిచేశెను. శబరి తిరిగిరాని దివ్యధామంచేరెను అక్కడినుండి రుష్యమూక పర్వత ప్రాంత సమీపమునకు రామచంద్రుడు వెళ్ళెను.

## పార్వతి శ్రీరామచంద్రుని పరీక్షించుట

సీతాదేవిని పోగొట్టు కొని శ్రీరాముడు మహా దుఃఖముతో చెట్లచాటునా, గుట్టలచాటున వెదుకుతూ జంతువులనూ, పక్షులనూ చెట్లను, మా సీతాదేవి విషయం మీకేమైనా తెలుసునాయంటూ అడుగుతూ మహా దుఃఖంతో సీతా, సీతాయని విలపిస్తూయుంటే అదే సమయంలో ఆకాశమార్గాన వృషభ వాహనారూఢులై ప్రయాణిస్తూ ఉన్న పార్వతీ పరమేశ్వరులు, అరణ్యంలో దుఃఖిఃస్తూ విలపిస్తూ, గుట్టలు పుట్టలు ఎక్కివెదుకుతున్న ఈరామలక్ష్మణులను చూడగానే పార్వతికేవో సంశయాలు కల్గినవట. అప్పుడు పార్వతి శివునితో అంటుంది. “శ్రీరాముడు తారకపరబ్రహ్మ స్వరూపమని, రామతత్వాన్ని గూర్చిచెబుతూ శ్రీరాముడు జ్ఞాన స్వరూపుడని ఈప్రపంచానికంతా ఆధార భూతుడని ఈ ప్రపంచమంత ఆయన సంకల్ప ప్రకారంగా జరుగుతుందని రామతత్వాన్ని గూర్చినాకు ఉపదేశించినారే మీరు, ఇక్కడ శ్రీరాములు సామాన్యమానవునివలె దుఃఖిస్తున్నాడే, జ్ఞాని కష్టాలు వచ్చినప్పుడు దుఃఖిఃస్తాడా?

ఒకవేళ అతడు దైవశక్తి సంపన్నుడైతే సీత ఎక్కడుండేది తెలుసు కోలేడా? రావణుడు సీతను అపహిరించుటను ముందుగా గ్రహించలేడా” అంటూ ప్రశ్నల

వర్షం కురిపిస్తుంది పార్వతి. అందుకు పరమశివుడు దేవీ! అదిదైవరహస్యం నీకు చెప్పినా అర్థం కాదు, మనం వెళ్దాం పద అంటాడు. అదేమిటి నాసంశయం నివృత్తి చేయకుండా వెళ్ళిపోదామంటున్నావు. నేనే వెళ్ళి నాసంశయంని వృత్తి చేసుకుంటానంటూ భూలోకానికి దిగివచ్చింది. గౌరీదేవి వచ్చి శ్రీరాముని పరీక్షించే నిమిత్తమై సీతాదేవి రావణుడు అపహరించునపుడు ఎట్లుండెనో అలాగే తయారై సీతాసీతా అని విలపిస్తూ వెదుకుతూ ఉండే శ్రీరాముని సమీపిస్తూ, స్వామీ, నాధా! అంటూ వచ్చింది.  ఈ దృశ్యాన్నిచూచిన శ్రీరాముడు తల్లీ, జగన్మాతా! ఎందుకమ్మానన్ను పరీక్షించుటకు ఇలా వచ్చావు. నిన్ను గుర్తించలేనట్టి అవివేకినను కుంటివా తల్లీ, అసలుసీతను పోగొట్టుకొని ఉంటే కద, నీవు సీతవని నేను భ్రమపడేది. అసలు సీతనా దగ్గరనే ఉంది. చూడమ్మా, అంటూ తన హృదయంలో సీతను చూపిస్తాడు. మరి సీత నీచెంతనే ఉంటే సీతా నాసీతా అంటూ ఎందుకు దుఃఖిఃసున్నావనగా అమ్మా నాఅవతారం ఆదర్శావతారం. భవిష్యత్తులో నన్ను చూచి అందరు నడుచుకోవలెను. నేను దుష్ట రావణుని సంహరించాలంటే కారణం చూపాలిగదా, భార్యను అపహరించినందుకు రావణ సంహారం చేసినాడని అందరికీ  తెలియాలి, అని చెప్పగానే నమస్కరించి వెళ్ళిపోతుంది పార్వతి.

## కిష్కింధాకాండ ప్రారంభము

శ్రీరామలక్ష్మణులు ధనుర్బాణములు ధరించి, ఆరుష్యమూక పర్వత ప్రాంతమునకు రాగానే, కొండపై నుండి వీరిని చూచిన సుగ్రీవుడు భయకంపితుడై, గడగడ వణుకుతూ పర్వతంపైకి పరుగెత్తుతున్నాడు. (రామాయణంలో ముఖ్యపాత్రధారులైన ఆంజనేయుడు, సుగ్రీవుడు, వాలి, జాంబవంతుడు మొదలగు వారిక్కడే దర్శనమిస్తారు) సుగ్రీవుడు అలాపరుగెడుతూ భీతిచెందుతూ తనకు ముఖ్యులైన జాంబవంతుడు, ఆంజనేయుడు, మొదలగు వారితో చూస్తున్నారా? ఎవరో మహాపరాక్రమవంతులు ధనుర్బాణములు ధరించి ఈ పర్వతంపైకే

వస్తున్నారు. వాలినన్ను వధించడానికి తాను ఈ పర్వతంపైకి రాలేక, మహావీరులను పంపుతున్నాడని భయాందోళనలు చెందగా, మహా బుద్ధివంతుడైన ఆంజనేయుడు మిత్రమా! ఎందుకు అంతగా, భయపడుచున్నావు. నేను వెళ్ళి వారి విషయాలు తెలుసుకొని రాగలనని, అతనిని భయపడవలదని చెప్పి, తాను రామలక్ష్మణుల చెంతకు వెళ్ళెను.

## ఆంజనేయుని చరిత్ర

పూర్వము సృగాలాసురుడను ఒక రాక్షసుడుండెను అతడు శివుని గూర్చి తపస్సు చేయుగా, శివుడు ప్రత్యక్షమై వరము కోరుకొమ్మనెను. నాకు అవసరమైనపుడు, నేను కోరినపుడు నన్ను కాపాడమనెను. సరేనని, శివుడు అంతర్ధాన మాయెను. అతడు వరబలంతో ఋషులను సాధువులను హింసించుచుండుగా, వారంతా వెళ్ళి శ్రీమహా విష్ణువును మొరపెట్టుకొనగా, భయపడకండి, రేపు ఉదయం చక్రాయుధంతో వానిని సంహరింతునని వారికి మాట ఇచ్చెను. ఆరాక్షసుడు ఈ విషయం శివునకు తెల్పగా, శివుడు నీవేమి భయపడకు, నిన్నురక్షించుటకు నేనున్నాను. నీకేమీ భయంలేదనెను,విష్ణువు వానిని సంహరించుటకు రాగానే, శివుడు విష్ణువుతో స్వామీ ఇతనిని రక్షించెదనని నేను మాట ఇచ్చినాను. కనుక ఇతనిని నీవు సంహరింపలేవు అనెను. పరమశివా! మీరెప్పుడూ దుర్మార్గులకు వరాలిచ్చెదరు. అదిమంచిదికాదు. ఇతనిని నేను సంహరింపక తప్పదు కాబట్టి నీవు కాపాడలేవ నెను విష్ణువు అలాగైతే నేను ఇతనిని రక్షింపలేక పోయినచో నేను మీకు దాసుడనయ్యెదను. నీవు ఆతనని సంహరించలేక పోయినచో మీరు మాదాసులుకాగలరా అనెను. సరే అనెను విష్ణువు. అప్పుడు విష్ణువుచక్రము వదిలెను, ఈశ్వరుడు పాశుపతాస్త్రము వదిలెను. ఆరెండు దివ్యాస్త్రాలు. ఘోరంగా పోరాడి పాశుపతాస్త్రంకాడను తుంచుకొనివచ్చి, సృగాలాసురుని సంహరించెను. అప్పుడు శివుడు విష్ణువుతో, దేవా! మనం

అనుకున్న ప్రకారంగా, నేను మీకుదాసున్ని. నాసేవలు వినియోగించుకొమ్మనగా, పరమశివా! నీవు, నేను ఇర్వురం సమానులమే గనుక నీతోసేవచేయించు కోవడం మంచిది కాదు గనుక నీ అంశతో జన్మించిన నీ పుత్రునితో సేవచేయించుకుంటానని చెప్పి శివుని ఒప్పించెను.

## ఆంజనేయుడు ఎవరి పుత్రుడు

ఆంజనేయుడు ఈశ్వరాంశ సంభూతుడు అని, శివాంశ అనియు కేసరి అనువానర ముఖ్యుడు ఆంజనేయుని తండ్రియనియు, వాయునందనుడనియు అందురు. మనమింతకు ముందుశివాంశ సంభూతుడైన హనుమ జన్మించి శ్రీరామచంద్రునకు సేవకుడై నాడని గ్రహించినాము దీనిని ఇంకాకొద్దిగలోతుగా పరిశీలించుదాము.ఒక రోజు పరమశివుడు పార్వతీ సహితంగా వృషభవాహ నారూఢులై ప్రయాణం చేయుచుండగా, క్రింద అడవులలో కోతులు సంగమంచేయుచుండెను. ఆదృశ్యమును పార్వతి వీక్షిస్తూ, ఏమిటిది అలా ఆరు బయట ప్రదేశంలో, పగటివేళ అవి అలాసంగమం చేస్తున్నాయి అనెను. అందుకు శివుడు "అవికోతులు, జంతువులు వాటికే నియమాలుండ వనెను" అయినా పార్వతి వాటినే చూస్తుండెను. ఆమె మనసు ఎరింగిన పరమశివుడు తాను కోతిగా మారి, ఆమెను కోతిగా మార్చి ఆకాశమార్గంలో సంగమం చేయుటతో ఆపరమ శివుని మహాశక్తివంతమైన వీర్యము భూపతనం అవుతుండగా, సర్వాంతర్యామి అయిన వాయుదేవుడు, ఆవీర్యమును తనదోసిటపట్టుకొని వెళ్ళి తపస్సుచేస్తున్న అంజనాదేవికి ఇచ్చెను. ప్రతిరోజు యీవాయుదేవుడు పండ్లు, ఫలములు తెచ్చి అంజనాదేవికి ఇవ్వడం అవి ఆమెతినడం జరిగేది. ఆవుద్దేశ్యంతో ఈ రోజు వాయుదేవుడు తెచ్చియిచ్చిన ఈ మహాశక్తివంతమైన శివుని వీర్యమును ఆమె మ్రింగడంతో గర్భవతియై కుమారుని ప్రసవిస్తుంది. అతడే బాల వీరాంజనేయుడు. తర్వాత ఆమె భర్త కేసరిగనుక "కేసరీపుత్ర హనుమంత, కీర్తివంతా" అని కీర్తిస్తారు. దీనికి వాయుదేవుడు కారకుడైనందున వాయునందనుడనియు,

వాయుపుతృడనియు నామములేర్పడినవి. అవి అన్నీ సత్యములేనని మనకు అర్థమగుచున్నది. ఇది. ఆంజనేయుని జన్మవృత్తాంతం ఈ హనుమంతుని చరిత్రలు ఎన్నో గొప్ప గ్రంధాలలో ఉన్నవి. ఆంజనేయుడు బాల్యంలో సూర్యుని మ్రింగుటకు వెళ్ళడంతో దేవేంద్రుడు వజ్రాయుధంతో కొట్టెను. బాల ఆంజనేయుడు క్రిందపడి పోవడంతో, తనపుత్రుని దీనావస్థ చూసి దుఃఖిస్తూ వాయువును స్తంభింపజేస్తాడు వాయుదేవుడు ఆకాశంలో విహరించే పక్షులూ విమానాలూ అన్నీ నేలకూలిపోయి, ప్రజలు, ప్రాణులు శ్వాసాడక బాధపడుతుంటే, ఈ పరిస్థితి ఎందుకు జరిగింది, ఏమిటీ దారుణమని, బ్రహ్మదివ్య దృష్టితో జూచి, బ్రహ్మదేవతలతోపాటు హనుమ దగ్గరకు వచ్చి ఆంజనేయుడు చిరంజీవిగా, జీవిస్తాడని బ్రహ్మాస్త్రాదులతో కూడా ప్రాణభయంలేకుండునట్లును, జలా గ్నులచే ప్రమాదం జరుగకుండునట్లు వరాలిచ్చి వాయు దేవున్ని సంతృప్తి పరచిరి. తర్వాత ఆంజనేయుడు తపస్సు చేయగా బ్రహ్మ ప్రత్యక్షమై, యేమి నీకోరిక? అనగా నాకు గురువెవరని అడిగెను హనుమానిన్నెవరైతే నీపేరుతో పిల్చుదురో వారే నీగురువు నీశరీరంపై ఉండే ఆభరణాలు ఎవరికైతే కన్పించునో, వారే నీగురువనీ బ్రహ్మ తెలియజేసెను అప్పటినుండి ఆసద్గురువు కొరకు వెదకుచున్నాడు మన వీరాంజనేయుడు.

సుగ్రీవునికి ధైర్యం చెప్పి వడివడిగా రామ లక్ష్మణుల చెంతకు వెళ్ళి, వినయ వినమితోత్త మాంగుడై, వారికి నమస్కరించి స్వామీ! మీరెవ్వరు, మీ ఆకారాలేమో మునివేషాలు కానీ వీరుల వలె అస్త్ర శస్త్రాలు ధరించారు. మీరెవ్వరని వినయంగా అడుగగా, లక్ష్మణుడు" మేము దశరథ మహారాజు పుత్రులం వారు మాఅన్నగారు, వారిపేరు శ్రీరాముడు, నాపేరు లక్ష్మణుడని" క్లుప్తంగా తెలియజేయగానే శ్రీరాముడు ఆంజనేయా! అంటూసంబోధించి, నీవెవరవు? వ్యాకరణ పండితునివలె చాలా

మృదువుగా మాట్లాడుచున్నావు. అంటూ, లక్ష్మణా ! ఇతని ఆభరణాలు చూడు ఎంత అందంగా ఉన్నాయో! అని అనగానే, ఆంజనేయుడు శ్రీరాముని పాదాలపై బడి, రామచంద్రా! ఎన్నో ఏండ్లనుండి తపస్సుచేసి నట్లు మీదర్శనం కొరకై వేచిన నాకోర్కె యిప్పుడు యీడేరింది అంటూ ఆనందించుచుండగా, ఏమిటయ్యా! నీ ఆనందానికి కారణమనగా, బ్రహ్మ ఇచ్చిన వరం సంగతి సవిస్తరంగా తెలియజేసి, మీరే నాగురుదేవులని తెల్పగా, రాముడు "మేముచాలా కష్టాలలో ఉన్నాము. నాభార్య సీతాదేవిని వేము కుటీరంలో లేని సమయంలో రాక్షసులు అపహరించుకుపోయినారు. మేము ఆమెను వెతికే పనిలో ఉన్నాము. మీకేమైనా తెలియునా! అని అడుగగా, మాప్రభువు సుగ్రీవుడు ఈ కొండపై ఆత్మీయులతో కూడుకొనియున్నాడు. ఆయన దగ్గర అనేక మంది బలపరాక్రమములు కల వానరులుకలరు. సుగ్రీవుడు కూడా మీవలెనే కష్టాలలో ఉన్నాడు. మీరిద్దరూ ఒకే కష్టాలలో ఉన్నారు గనుక, మీ ఇరువురమైత్రి ఉభయులకు మంచిదని యుక్తి యుక్తంగా తెల్పి రామ లక్ష్మణులను ఋష్యమూక పర్వతం పైకి తీసుకొని వస్తున్నాడు. ఆంజనేయుడు నవవ్యాకరణములను సూర్యుని దగ్గర నేర్చుకున్నధీరోదాత్తుడు. మహా పండితుడు. అందువలననే ఆంజనేయుడు ఏదిమాట్లాడినా యుక్తి యుక్తంగా మాట్లాడే వాడు అంజనేయుడు బ్రహ్మచర్య వ్రతం పాటిస్తూ, ఒంటరిగానే ఉంటూ, అరణ్యములోనున్న క్రూరరాక్షసులనెందరినో సంహరించెను. అందులో ఖడ్గరోముడు, త్రిశూలరోముడు ముఖ్యులు. ఖడ్గరోముడనగా రోమములేఖడ్గాలుగా కలవాడు. త్రిశూలరోముడనగా, రోమములే త్రిశూలాలుగా గలవాడు వీరి వధించిన మహావీరుడు హనుమ ఎంతబలవంతుడో అంతధైర్యవంతుడు ఎంతధైర్య వంతుడో అంతశౌర్యవంతుడు ఎంతటి శౌర్యవంతుడో అంత పరాక్రమవంతుడు. ఎంతధైర్యశాలియో అంతభక్తుడు. ఎంతటి భక్తుడో అంతటి మహాజ్ఞాని.

# వాలి సుగ్రీవుల చరిత్ర

అహల్యచాలాగొప్ప రూపవంతురాలు బ్రహ్మకూతురు. ఆమెను వివాహ మాడాలని దేవతలంతా వచ్చి బ్రహ్మను కోరగా బ్రహ్మ- ఎవరు ముందు భూప్రదక్షిణ చేసివస్తే వారికివ్వగలనని తెల్పగా, దేవతలందరు భూప్రదక్షిణకు వెళ్ళగా, గోవు ప్రసవించునపుడు రెండు ముఖముల గోవుకు ప్రదక్షిణ చేసినచో, భూప్రదక్షిణకంటే గొప్పయని శాస్త్రం ఆశాస్త్ర ప్రకారంగా గోప్రదక్షిణ చేసిన గౌతమునకిచ్చి వివాహము చేసెను. బ్రహ్మ అప్పటినుండి దేవతలందరు బ్రహ్మమమ్ములను వంచించినాడని, ఈ రూపవంతురాలితో ఈ గౌతముదు ఎలా కాపురం చేస్తాడని, అందరూ కసిగా ఉండిరి. ఓరోజు సూర్యుడు దేవేంద్రుడు గౌతమ మహర్షి ఆశ్రమానికి రాగా వారి రువురు నీ వెందుకు వచ్చినావు? నీవెందుకు వచ్చినావని? అడిగి తెలుసుకొనిరి. ఇద్దరూ అహల్యను కోరివచ్చినారు కానీ, గౌతముడు తను బయటకు వెళ్ళునవుడు ఆమె ప్రాణాలను తనతోపాటు తీసుకొని పోయేవాడు. అందువలన వీరు ఇర్వురూ మాట్లాడు కొని, ఆమెదేహంలో సూర్యడు ప్రవేశించగా, దేవేంద్రుడు ఆమెతో క్రీడించెను. తర్వాత దేవేంద్రుడు ఆమె దేహంలో ప్రవేంచగా సూర్యుడు క్రీడించెను. ఇట్లు జరిగిన తర్వాత కొద్ది రోజులకు ఇర్వురు పుత్రులు జన్మిస్తారు. అహల్యకు ఆ బాలురు ఎంతో అందంగా, తేజోవంతులైయుండిరి. గౌతముడు వారినెంతో అల్లారు ముద్దుగా పెంచుచుండెను. ఒకరోజు నదికి స్నానానికి వెళ్తూ, కొడుకులను భుజాలపై ఎత్తుకొని, కూతురైన అంజనాదేవిని నడిపించుకుంటూ వెళ్తాడు.అప్పుడు అంజనాదేవి నాన్నగారూ, పరులకు పుట్టిన వీరిని ఎత్తుకున్నావు నీపుత్రికనైననన్ను నడిపిస్తూన్నావే? అంటుంది ఆమాటలకు గౌతముడు ఆశ్చర్యపడి, వారి రువురిని, వీరు నాపుత్రులైతే ఇప్పుడున్న రూపంలోనే ఉందురుగాక వేరే సంతానమైతే, ఇర్వురూకోతి ముఖాలు గలవారగుదురుగాక, అని నీళ్ళలోముంచెను. వెంటనే వారిరువురు కోతిముఖాలతో బయట కురాగానే, వారినక్కడనే వదలివెళ్ళెను వాళ్ళు మహా పరాక్రమవంతులై, కిష్కింధానగరాన్ని నిర్మించుకొని ఆరాజ్యానికి

ప్రభువులైరా జ్యమేలుచుండిరి

అంజనాదేవి చరిత్రలో ఇంకొక రహస్యం (నవగ్రహపురాణం ఆధారం)

పుంజికస్థలయను గంధర్వ కాంత బృహస్పతి ఆశ్రమంలో ఉంటూ గురువుగారి ఆశ్రమంలో పనులు చేస్తూ వారిచెంత విద్యా బుద్దులు నేర్చుకుంటూ ఉత్తమ జీవితం గడుపుతూ ఉంటుంది ఇట్లుండ ఒకరోజు పూలతోటలోనికి వెళ్ళి పూజకు పూలు కోయుచుండెను.

తారాదేవిగారు బృహస్పతి భార్యనదికి నీటికి వెళ్ళియుండెను యీమె పుంజిక స్థల పూలుకోయుచుండగా చెట్ల పొదలచాటున ఎదో అలికిడి కిలకిలా రావాలు సడి జరుగుచుండగా చప్పుడు కాకుండ నెమ్మదిగా వెళ్ళి ఆ పొదలచాటున జరుగుచుండిన దృశ్యాన్ని చూచెను అచట ఒక గంధర్వుడు గంధర్వ కాంతరతి క్రీడలు జరుపుచుండిరి ఆదృశ్యాన్ని చూచునప్పటికి ఆమెలోని స్త్రీత్వము మేలు కొన్నది ఆ ఆనందాన్ని కసికసిగా అనుభవించాలనే కోరిక ఇంతకింతకు హెచ్చైనది ఆవేడి ఆకోరికలను అదుపులో ఉంచుకోలేక పోయినది ఇంక అక్కడ నిలువలేక పోయినది వెంటనే కోసిన పూలు ఒ1డిలో అలానే ఉంచుకొని ఆశ్రమానికి వెళ్ళినది ఆశ్రమంలో పూజకు పూలకై ఎదరుచూస్తున్న బృహస్పతి ఏమిటి పుంజిక ఇంత ఆలస్యంగా వస్తున్నావు పూలు కూడా కొద్దిగనే తెచ్చావేమిటి అలా ఉన్నావు అని అంటూ ఉండగానే స్వామీ మనపూదోటలో గంధర్వదంపతులు క్రీడించుట తటస్థించినది ఆదృశ్యముచూచినప్పుటి నుండి నాలో ఆకోరికలు హద్దులు దాటుచున్నవి వాటిని నిలువుకోలేకున్నాను ఆసుఖాన్ని ప్రసాదించండి నన్ను బ్రతికించండి అంటూ బృహస్పతినిగాడంగా కౌగలించుకున్నది ఓసీ, నీకామంపాడుగాను ఇంతబరితెగించి పోయావేమిటే అంటుండగానే స్వామీ కామంనన్ను దహించివేయుచున్నది ఎలాగైనా మీరునన్నీ బాధనుండి బ్రతికించండని వారిని చేయిపట్టి లాగగా ఓసీ మూర్ఖురాలా వానరకామానికి గురైన నీవు వానరస్త్రీవైజన్మించి బలవంతుడైన వానరుని ఇల్లాలివై వానరులవలె

విపరీతమైన కామ సుఖాలు అనుభవించు అంటూ శపించగా భూమిపైపడి దుఃఖిస్తున్న పుంజిక స్థలనుచూసితార విషయం తెలుసుకొని ఎందుకండీ అలాశపించారు ఇంత రూపవంతురాలు కోతిగా జన్మించవలశిందేనా అనగా తప్పదు అక్కడ మహావీరాధి వీరుడురామభక్తునకు తల్లికాగలదు అందులో ఎంతో తృప్తి ఆనందాలుచేకూరగలవు ఇదీ ఒక మంచికే జరిగిందనెను. వాలిసు గ్రీవులు కిష్కింధా రాజ్యాన్ని నిర్మించుకొని వానర సామ్రాజ్యానికి రాజులై రాజ్యపరిపాలన చేయుచుండిరి. ఈవిషయమంతా తెలిసి అహల్య, అంజనాదేవితో నీవల్లనే ఇదంతా జరిగింది కనుక, నీకూ కోతిముఖము కల వాడే జన్మించుగాక! అని శపించెను. ఆశాప ఫలితమే ఆమెకు వానరుడు జన్మించుటకు కారణం.

## అంజనా దేవి చరిత్ర ఇంకోవిధంగా

ఈ అంజనాదేవి పూర్వజన్మలో పుంజిక స్థలయను గంధర్వకాంత మహారూప వంతురాలు ఒక రోజురావణడు ఈమెను చూసి, బలాత్కరించి, ఆమెతో సంగమించెను. ఈ సంగతిని ఆగంధర్వకాంత బ్రహ్మకు తెల్పి దుఃఖించగా, ఇప్పటినుండి ఇష్టములేని స్త్రీని బలాత్కరించినా, ఆమెతో కలిసినా, వెంటనే రావణుడు తలపగిలిచచ్చుగాక !యని శపించెను. మరొక సందర్భంలో రంభ, తన ప్రియుడు అయిన నలకూబరుని చెంతకు వెళుతుండగా, మార్గ మధ్యంలో రావణుడు కనిపించి ఎంత చెప్పినా, ఎన్ని రకాలుగా ప్రార్థించినా, వదలకుండ బలాత్కారంగా ఆమెతో సంగమంచేస్తాడు. ఈ విషయాన్ని దుఃఖిస్తూ వెళ్ళినలకూ బరునకు తెల్పగా, నలకూ బరుడు ఆగ్రహించి ఇప్పటి నుండి ఇష్టము లేని స్త్రీని బలాత్కరించినచో రావణుని తలవేయి వ్రక్కలై పోవును గాక! యని శపించెను. ఈ శాపాలు సీతాదేవికి రక్షణ కవచాలైనా యేమో? తర్వాత ఆ పుంజిక స్థలయను. గంధర్వకాంత శాపవశమున భూలోకంలో అహల్యా గౌతములకు అంజనాదేవిగా జన్మించుట, ఆమెకు హనుమంతుడు జన్మించుట జరిగినది. ఈ ఆంజనేయుడు

వానరరాజైన వాలి దగ్గర కిష్కింధలో ఉంటూ, సుగ్రీవునితో మిత్రత్వంగా యుండు సమయము మహాబలాఢ్యుడు, రావణుని బావమరిది దుందుభి వాలిపై యుద్ధమునకు వచ్చెను. ఇర్వురూ భీకరంగా యుద్ధం చేసిరి. వాలి దుందుభిని చంపి, వానిదేహమును బంతినితన్నినట్లు తన్నగా ఆదుందుభి దేహం మతంగ మహాముని ఆశ్రమప్రాంతంలో, ఋష్యమూక పర్వతంపై పడెను. ఆపరిసరాలంతా నెత్తురు మాంసమయమాయెను మతంగ మహాముని దివ్యదృష్టితో జూచి, సర్వం గ్రహించెను. వాలిబలగర్వంతో ఉన్నాడని ఎరింగి, ఈపర్వతముపైకి వాలివచ్చినచో తలపగిలిచచ్చుగాక యనిశపించెను. అప్పటి నుండి వాలి ఆపర్వతంపైకి రాకుండ జాగ్రత్తగా ఉండెను. ఇట్లుండగా కొన్నాళ్ళకు వాలికి తాటి పండ్లనిన చాలా ఇష్టం తాటిపండ్లు తెచ్చిపెట్టుకొని స్నానసంధ్యానాదుల తర్వాత తినాలని అక్కడ పెట్టివెళ్ళెను. స్నాన సంధ్యావంద నాదులు ముగించుకొని వచ్చి తాటిపండ్లను తినే ప్రయత్నం చేయగా, ఆపండ్లపై పెద్ద సర్పం పండుకొనియుండెను. ఆపామును జూచివాలి “నీచురాలవై, నా ఆహారమైన తాటిపండ్లపై పండుకున్నావు గనుక, నీవు అటులనే వాటిపైనే మరణింతువుగాక! యని శపించెను” ఆపాముకూడా సామాన్యమైన దేమికాదు “ఈ ఏడుతాటిపండ్లు ఏడుచెట్లుగా మొలకెత్తి మహావృక్షాలగును. వీటిని ఏడింటిని ఒకే బాణంతో ఎవరు కూల్చుదురో, వారిచేతిలోనే నీవు సంహరింపబడుదువని శపించెను” ఇది ఇట్లుండగా దుందుభితమ్ముడు మాయావి మహాపరాక్రమవంతుడు. తన అన్న అయిన దుందుభిని వాలిసంహరించి నాడని తెలిసి వాలిని సంహరించాలని వాలిపైయుద్ధానికి వచ్చెను. వాలివానితో భీకరంగా పోరాడుతూ, ఒక గుహలో ప్రవేశించెను. అప్పుడు వాలి సుగ్రీవునితో 15రోజులవరకు నాకొరకు చూడుము. నేనును అలారా కుండిన నేను మరణించినాననుకో! అని చెప్పిలోపలికి పోయెను. లోపలినుండి గధా యుద్ధము, కొట్టుకోవటాలు వినిపించుచుండెను అందులో మాయావి అనుచరులేమైనా యున్నారేమా తెలియదు. గుహలోపలి నుండి బయటకు రక్తము.పారుచుండెను. చెప్పిన గడువు 15రోజుల దాటిపోయెను.

వాలికి ఏదో అపాయము జరుగిందని ఊహించిన, సుగ్రీవుడు మాయావి బయటకు వచ్చునను భయంతో గుహ ముఖద్వారానికి ఒకటి పెద్దగుండు అడ్డంగా పెట్టి ఇంటికివస్తాడు. అన్నగారు మరణించారని అందరి సలహాప్రకారం,గా అన్నయ్యకు కర్మసంస్కారాలు చేసి, మంత్రుల కోరికపై కిష్కింధా రాజ్యాభిషేకం చేసుకొని సుఖభోగాల ను భవిస్తూ ఉండగా, వాలిమాయావిని వధించి వాలి రావణుని ఓడించుటే గాక వాని బావమరదుల నిర్వురినీ సంహరించాడు అలాసంహరించి

బయుటకి రాబోగా, గుహాముఖ ద్వారానికి పెద్దగుండుబలంగా అడ్డుపెట్టియుండెను. యేమిటి ఈ దుర్మార్గము? మాతమ్ముడు నా సైనికులు ఇక్కడ లేకపోవుటేగాక రాతి గుండు అడ్డు పెట్టడం ఎమిటి? అనుకుంటూ అతి ప్రయాసతో గుండును తొలగించుకొనిరాగా, అక్కడ ఎవరూలేరు ఈపనిని సుగ్రీవుడు కావాలనే చేశాడని, తానిక్కడేమరణిస్తే అతను శాశ్వతం గా రాజ్యం అనుభవించవచ్చునని, ఈపనిచేశాడని అగ్రహొ దగ్రుడై, ఆవేశంతో ఎర్రటికళ్ళతో వాలివస్తుండగా చూసిన వారంతా పరుగెత్తుతున్నారు వాలి అలా ముందుకుపోయేసరికి సింహాసనాసీనుడైన సుగ్రీవుని చూసి, పండ్లు పటపట కొరుకుతూ వేగంగా వెళ్ళిలేచి ఎదురొస్తున్న సుగ్రీవుని ఒక తన్ను తన్నగా క్రింద పడిదొర్లుతూపరుగెత్తెను. అలా సుగ్రీవుడు పరుగెత్తగా వాలి అతన్ని వెంబడిస్తూ భూమండలమంతా పరుగెత్తించాడు. అలాపరుగెత్తి పరుగెత్తి వచ్చి చివరకు ఋష్యమూక పర్వతం ఎక్కాడు అప్పుడు వాలి తరుముట మానుకొని, కిష్కింథకు వెళ్ళి తన భార్యతారతో నూతమ్ముడి భార్య అయిన రుమతోనూ క్రీడిస్తూ, కాలక్షేపం చేస్తున్నాడు. ఈ పరిస్థితిలో రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతప్రాంతానికి రావడంతో వారితో కలిశివస్తానని, హనుమ వెళ్ళి శ్రీరామచంద్రుని దివ్యదర్శనం చేసుకొని, సుగ్రీవుని చెంతకు వారిని ఆదరంగా తన భూజాలపై ఎక్కించుకొని, పై కెగసికొండపై దిగెను. సుగ్రీవుడు

మొదలగువారంతా వినయంగా వచ్చి రామచంద్రుని నరికివేయబడిన ఎత్తైనది మహావృక్షము యొక్క మూలముపై కూర్చుండ బెట్టి, సుగ్రీవుడు తన దీనగా ధనంతయు చెప్పుకుంటూ, నేను చేసిన పొరపాటుకు నన్ను దేశమంతా తరిమి, శాపకారణంగా ఈ కొండపైకి తానురాలేడు గనుక, ఎవరినైనా బలాఢ్యులను, పంపుతాడేమోననే భయంనన్ను అవరించినది, ఎవరిని చూసినా వారు వాలి పంపిన వారేమోనని భయం కల్గుతున్నది. ఆ విధంగా నన్ను తరిమిన వాలి కిష్కింధకు వెళ్ళి రాజ్యపట్టాభిషేకం చేసుకొని, నాభార్యను సైతం తన భార్యగా చేసుకున్నాడు. అన్న భార్య తమ్మునకు తల్లితో సమానం. తమ్ముని భార్య అన్నకు కూతురుతో సమానం కదా! ఇలాంటి నీచానికి ఒడిగట్టినాడు వాలి అని, కొందరు హనుమదాదులు అతన్ని వదలి నా చెంతకు వచ్చినారని తన దీనగా ధనంతయుచెప్పెను అప్పుడు లక్ష్మణుడు సరే సుగ్రీహ! మా విషయం చెబుతాను విను అంటూ, వారు అయోధ్య వదిలిన దాదిగా జరిగిన సంగతులు చెబుతూ, మేములేని సమయంలో మా వదినె సీతాదేవిని ఎవరో అపహరించుకొని పోయినారు ఆమెను వెదుకుతూ వస్తుండగా ఈ హనుమ పరిచయం, తద్వారా మీ పరిచయం జరిగింది రామ, సుగ్రీవుల కష్టాలు ఒకేరకంగా ఉన్నవని లక్ష్మణుడు చెప్పగా, ఒక రోజు ఆకాశ మార్గంలో రావణుడు ఒక స్త్రీని తీసుకపోతూఉండగా ఆస్త్రీ ఆక్రందనచేయడం మేముగమనించితిమి. ఎక్కడ రూపవంతులుండినా వారిని బలాత్కరించడం, తన వెంట బాలాత్కారంగా తీసుక పోవడం వాడికి మామూలేనని మేమేమి లెక్కచేయలేదు. అప్పుడు ఆమెనగలను మూట గట్టి క్రిందికి వదిలినది "అని చెబుతూ ఆంజనేయా! ఆ రాళ్ళ మధ్యపెట్టిన ఆ మూట తెమ్మనగా ఆంజనేయుడు తెచ్చాడు. ఆమూట తెచ్చి వారి ముందుపెట్టగానే, రాముడు లక్ష్మణా! చూడుము ఈ నగలు, మీవదినగారివేమో అనెను" లక్ష్మణుడు అనగల మూట విప్పి చెవికమ్మలు, కంఠహారాలు, ఒక్కొక్కటి తీసి ప్రక్కకుపెట్టుచుండెను. శ్రీరామునికేమో ఆనగలను చూడగానే అవి సీతాదేవి నగలేనని అర్థమయ్యింది.

కాని లక్ష్మణుడు ఎంత కూయిూమాట అనడంలేదు. చివరకు కాలి అందెలు చూడగానే, అన్నయ్యా! ఈ అందెలు మావదినె గారివే, అనెను. ఐతే మిగతా ఆభరణాలు మీ వదినెగారివి కావా? అనెను రాముడు ఏమో అన్నయ్యా! నాకు తెలియదు ప్రతిరోజు ఉదయం ఆమెపాదాలకు నమస్కారాలు చేసే వాణ్ణి, కాబట్టి ఇవి మాత్రం నాకు బాగా తెలుసు. మిగతావి నేనెప్పుడూ చూడలేదు. ఆమెయే నగలు ధరించేది కూడా నాకు తెలియదనెను. పదుమూడు సంవత్సరాలు అరణ్యంలో కలిసిమెలిసి యుండినా ఆమెను ఎప్పుడూ సృష్టంగా దర్శించనటువంటి ఉత్తమ భక్తుడు లక్ష్మణుడు ఈ నగలన్నీ సీతాదేవివేయని తెలియగానే ఆమెను రావణుడు అపరించుకపోయాడని, రావణ సంహారంచే యాలనే నిర్ణయానికి వచ్చారు. అప్పుడు సుగ్రీవుడు రామచంద్రా! రావణుడు వాలి ఇర్వురూ మిత్రులు వాలినా భార్యను అపహరించాడు. రావణడు నీ భార్యను అపహరించినాడు. మనమిర్వురం ఒకే స్థితిలోనున్నాము. మీరు నాకు సహకరించాలి వాలి సంహారము చేసి, నాభార్యను నాకు అప్పజెప్పినచో, నీ భార్యను వెదుకుటకు, రావణ సంహారమునకు నా వానర సైన్యాన్నం తటినీ కూర్చుకొని, నీకు నాసాహాయ్యము అందజేయగలననెను ఇది ఎట్లున్నదనగా “సామాన్య ప్రజలు స్వామీ! నాకు లాటరీ తగిలితే, నీ కొండకు వచ్చితల నీలాలు ఇవ్వగలను. నాబిడ్డకు పెండ్లి జరిగితే, నాకుమారునకు ఉద్యోగం వస్తే నీ కొండకు పాదయాత్ర చేస్తానని భక్తులు మ్రొుక్కుకున్నట్లు'' సుగ్రీవుడు కూడా నా పనిచేసిపెడితే, నీ పని నేనుచేస్తానంటున్నాడన్న మాట. శ్రీరాముడు సరేనన్నాడు.

## శ్రీరామ సుగ్రీవుల మైత్రి

అప్పుడు ఆంజనేయుడు అగ్నిని వెలిగించి అగ్నిసాక్షిగా ఇర్వురితో ప్రమాణం చేయించెను. కానీ సుగ్రీవునకు మనసులో కొంత అనుమానం వేధిస్తూనే ఉంది. వాలి చాలా గొప్ప పరాక్రమవంతుడు. శ్రీరాముడు వాలిని సంహరించగలడా

అని. గతంలో 7తాటిచెట్ల వృత్తాంతం మనం తెలుసుకున్నాము కదా, ఆవిషయం సుగ్రీవునకుజ్ఞప్తికి రాగానే, రామచంద్రా! ఇచ్చటికి సమీపంలో ఏడు తాటి వృక్షాలు కలవు. ఏడింటిని ఒకే బాణంతో కూల్చగలవాడే వాలిని సంహరించగలడని సుగ్రీవుడు తెల్పగా, సరే, వాటిని చూపుమని శ్రీరాముడడుగగా, సుగ్రీవాదులు వాటిని చూపిరి. వాటిని ఒకే బాణంతో కూల్చెను రాముడు అపుడందరికి, శ్రీరాముని శక్తి సామర్థ్యాలపై విశేషమైన నమ్మకం కలిగెను. అప్పుడు శ్రీరాముడు సుగ్రీవా! నీవురేపు ఉదయం వాలితో యుద్ధం ప్రకటించుము. నేను దూరముగా ఉండి ఒకే బాణంతో వాలిని సంహరించగలను అనెను. మరుసటిరోజు వాలిపై యుద్ధానికి వెళ్ళిన సుగ్రీవుడు రారా! ఈ రోజు నీఅంతుచూస్తాను. నీవునన్నుతరిమి కొట్టిన విషయం నేను మరవలేదు నీ అంతు చూచుటకే వచ్చినాననెను. అప్పుడు సుగ్రీవునితో యుద్ధానికి వాలి బయలు దేరుతుండగా తారవచ్చి, సుగ్రీవుడు నీపైకి యుద్ధానికి వస్తున్నాడంటే, ఏదో విశేషమున్నది. అయోధ్యా మహారాజు కుమారుడైన శ్రీరామునితో మైత్రి చేశినాడట ఆశ్రీరాముడు దైవాంశ సంభూతుడు. ఆయన తోడులేనిదే ఇతడు మీపైకిరాగలడాయని తెలపగా, దేవీ! నాకేమీ భయంలేదు. శ్రీరాముడేకాదు, ఎవరూనాముందు నిల్చి యుద్ధం చేయలేరు. పైగా ఆయననన్నెందుకు చంపుతాడు. ఆయనకు నాకు శతృత్వమున్నదా? ఏది ఏమైనా సుగ్రీవున్ని మాత్రం ఈసారి వదలను అంటూ యుద్ధభూమికి వచ్చెను. వాలి, సుగ్రీవుల పోరాటంలో గదా యుద్ధాలు, ముష్టియుద్ధాలు భీకరంగా సాగుచుండెను. సుగ్రీవుని బలం తరుగుచుండెను. వాలి గధాఘాతాలకు రక్తముక్రక్కుచుండెను. రాముని వైపుకు దీనంగా చూచుచుండెను. కాని శ్రీరామునినుండి ఎటువంటి స్పందన రావటంలేదు. అప్పుడు ప్రాణరక్షణ కొరకై ఎగిరి ఋష్యమూక పర్వతంపైకి చేరెను. అప్పుడు అందరూ సుగ్రీవుని చుట్టుచేరిరి. అప్పుడు సుగ్రీవుడు రామచంద్రా ఎందుకింత మోసం చేశావు. ఎందుకు అన్నిగదా ఘాతాలు తినిపించావు. ఒరులనమ్మి పెద్దకార్యక్రమాలు తలపెట్టడం నాతప్పే!

అంతసేపు నన్నుకొడుతూంటే, ఎలాచూస్తూ ఉండగలిగావంటూ బాధతో ప్రశ్నించగా, సుగ్రీవా! బాధపడకు మీరిరువురు అన్నతమ్ములు. ఒకే పోలికతో ఉంటారు అని నాకు తెలియదు. ఏదైనా పొరపాటున నాబాణం గనుక నీకు తగిలితే అపుడు ఎంత ప్రమాదమో ఊహించుకొమ్మురేపు ఉదయం గజమాల ధరించి యుద్ధానికి వెళ్ళుము త్వరగా నిన్ను గుర్తించగలను. తప్పక వాలి సంహారం చేస్తానని నచ్చజెప్పెను. మరునాడు సుగ్రీవునకు ఆంజనేయుడు గజమాల తయారుచేయగా, లక్ష్మణా! ఆమాల సుగ్రీవునకు అలంకరించమని చెప్పి, సుగ్రీవా! నిర్భయంగా ధైర్యంగా బయలుదేరుము.ఈ రోజు వాలి మరణం తప్పదని ధైర్యం చెప్పి పంపెను. శ్రీరామునిపై నమ్మకంతో సుగ్రీవుడు రెండవసారి వాలిపైకి యుద్ధమునకు బయల్దేరి వెళ్ళి కేక పెట్టి వాలిని యుద్ధానికి పిలిచెను. వాలి ఆశ్చర్య పడుతూతప్పించుకొని పరుగెత్తి వెళ్ళినవాడు మరలా ఎలా వచ్చినాడని, సరే వానిని ఈ రోజు బ్రతుకనివ్వరాదని యుద్ధానికి బయలుదేరుచుండగా, తార నాథా! సుగ్రీవుడు మళ్ళీ నీపైయుద్ధానికి రావడంలో ఎదోమోసముంది. మీరు వెళ్ళవద్దని అనేక విధాలుగా చెబుతుంది. అప్పుడు వాలి అంటాడు నాతో యుద్ధం చేసి ఎవరూగెలువలేరు ఒకవేళ శ్రీరాముడు భగవంతుడంటున్నావు కనుక భగవంతుని చేతిలో మరణించినా పుణ్యమే! కాని, యుద్ధానికి పిల్చినా, పోకుండా ఉండలేను ఈరోజు సుగ్రీవుని మాత్రం వదలనంటూ యుద్ధానికి బయలుదేరెను. ఇద్దరికి పోరుఘోరంగా జరుగుచున్న సందర్భంలో శ్రీరాముడు తీవ్రమైన బాణం వదలగా వాలి యుద్ధభూమిలో పడిపోవడం క్షణాలలో జరిగిపోయెను. వాలి భూమిపైపడగానే శ్రీరాముడు వాలి సమీపానికి వచ్చెను.

## వాలి శ్రీరామునితో సంభాషించుట

తనను సమీపించిన శ్రీరాముని చూసి వాలి ఇలా అంటాడు" రామచంద్రా! నిన్నందరూ ధర్మమూర్తి అంటారే, అలాంటి నీవునన్ను అకారణంగా

చంపడమెందుకు? పైగా నీకునేను శత్రువును గాను నీ శత్రువులకు మిత్రుడిని కాను అంతేగాక, నన్నుచంపాలనుకుంటే నాఎదుటికివచ్చి చంపవచ్చుగద్గా దూరంగా, చాటున దాగినన్ను చంపడమెందుకు? నీకూ నాకూ ఏనాడు విరోధములేదు. శతృత్వంలేదు, పైగా రాజులు జంతువులను వేటాదురుగాని కోతులను చంపరే, ఒక వేళనన్ను మృగంగానే భావించి చంపినానంటావేమో, అలాగయితే నారక్త మాంసాదులను భక్షించగలవా?" అంటూ ప్రశ్నలు సంధించగా,

శ్రీరాముడు సామాధానం చెబుతున్నాడు నీవు అధర్మవృత్తిలో సంచరిస్తున్నందున నిన్ను సంహరించవలసి వచ్చింది. అన్న భార్య తమ్మునికి తల్లితో సమానమని, తమ్ముని భార్య అన్నకు బిడ్డతో సమానమని ధర్మం చెబుతుంది. ఆధర్మాన్ని విడనాడి తమ్ముని భార్యను బల్మితో అనుభవిస్తున్నావు. అందుకేనిన్ను సంహరించవలసి వచ్చినది. నీవు శత్రువువే, నాకుఎట్లనగా సుగ్రీవుడు మిత్రుడు గనుక మిత్రుడి శత్రువు నాకూ శత్రువువే, ఎదుటికి వచ్చి చంపలేదెందు అంటావేమో? శాఖా మృగాలను చాటున ఉండి చంపుట దర్మమే! అంటూ సమాధనం తెల్పగా, వాలి మరలా ఇలా అంటున్నాడు.

రామచంద్రా! సుగ్రీవుని ఆశ్రయించినావు. అదే నాచెంతకు వచ్చియుంటే రావణున్ని పిలువనంపి సీతను నీకు క్షణాలలో ఇప్పించే వాడను. నేనంటే రావణునకు మహాభయం, అనగా శ్రీరాముడు "వాలీ నీవు, రావణుడు విపత్తు సమయాలలో ఒకరి కొకరం సహకరించుకోవాలని ఒప్పందం చేసుకున్నారు గదా. అలాంటి నిన్ను నేనెలా కలిసేది. పైగా నాశత్రువుకు మిత్రుడవైనందున నీవూ నాకు శత్రువువే, అందుకే నిన్ను సంహరించవలసి వచ్చినది అనగా అయితే రామచంద్రా! రాజ్యంలో దుష్టుల శిక్షించే అధికారం భరతునికే ఉందికాని, నీకా అధికారం ఎక్కడిది? అనగా, శ్రీరాముడు రాజ్యమేలుతున్నది భరతుడయినా ఆయన ప్రతి నిధులుగా రాజ్యంలో అన్యాయం జరిగినప్పుడు దండించడం

మాధర్మం అని సమాధాన పరచగానే, సుగ్రీవుడు వచ్చివాలి చెంత దుఃఖించగా తమ్ముడూ గొప్పవారిని ఆశ్రయించినావు, నీకు జయంకల్గుగాక, నాభార్య తారను, నాపుత్రుడు అంగదుని మంచిగా కాపాడు అంగదున్ని యువరాజుగా చేయి అని చెబుతుండగా, వాలిరామబాణంతో కూలి పోయాడన్నవార్త తారకు చేరింది. వెంటనే తార విలపిస్తూ అంగదుణ్ణి వెంటపెట్టు కొని యుద్ధభూమికి వస్తుండగా, వానరులంతా భయభ్రాంతులై, అమ్మా! మీరు అక్కడికి వెళ్ళవద్దు అక్కడ అంగదుడికిగాని, మీ కుగాని ఏదైనా ప్రమాదం జరుగవచ్చు. వాలినే సంహరించినవారు మీకు కూడా అపాయం కలిగించవచ్చునగా, మహాబలుడైన వాలే పోయిన తర్వాత, మాకు ఏమైతే ఏమి అంటూ ధైర్యంగా యుద్ధభూమికి వచ్చి, వాలిపై బడి విలపించగా వాలి తారనోదారుస్తూ, దేవీ! నీవు చెప్పిన మాట పాటించక పోయితిని అందుకే యీశిక్ష అంటూ సుగ్రీవుని పిలచి తమ్ముడూ! దురదృష్టవశాత్తుగా ఇలా జరిగింది. ఇందులో అంగదున్ని, తారనునీకు అప్పచెబుతున్నాను. వీరిని మంచిగా చూసుకో. యీ ద్వేషాలు మనమునందుంచు కోవద్దు ఇంకో విషయం॥ నామెడలోని వజ్రాలతో తయారు చేశిన, బంగారు పతకములతో నిండినదైన ఈ హారంలో రాజ్యలక్ష్మి నివసిస్తుంది. ఈ హారం తీసుకో. నీవు ధరించు, రాజ్యపట్టాభిషేకం చేసుకో, రామకార్యం తొందరగా నెరవేర్చు అంటూ పచ్చులహారం తీసి సుగ్రీవుని మెడలో వేశాడు. ఈ దృశ్యంచూశి సుగ్రీవుడు మొదలగు వారంతా చాలా దుఃఖించారు. అప్పుడు, వాలి రాముని చూస్తూ రామచంద్రా ఈబాణంనన్ను చాలా బాధపెడుతోంది. దీన్ని తీయుము అనగా, రాముడు అది తీస్తే నీప్రాణం పోతుందని తెల్పగా" రామచంద్రా ఆ విషయం నాకు తెలుసును. అందుకే నేనా కోరిక కోరుతున్నాను అనగా, రాముడు బాణంతీయడంతో, రామున్నే దర్శిస్తూధ్యానిస్తూ ప్రాణాలు వదిలాడువాలి.వాలిదేహం వదలగానే అందరూ విశేషంగా దుఃఖించారు శ్రీరాముడు వాలికి దివ్యలోక ప్రాప్తి చేకూర్చాడు.

# వాలిమరణం సుగ్రీవరాజ్యపట్టాభిషేకం

వాలికిదహన సంస్కారాలు చేసిన తర్వాత, లక్ష్మణుడు వెళ్ళి సుగ్రీవునికి పట్టాభిషేకం చేయడం జరిగింది ప్రస్తుతం వర్షాకాలం జరుగుతోంది. కనుక సీతను వెదుకుటకు అనువుగా ఉండదు వర్షాకాలం తగ్గిన తర్వాత సీతా న్వేషణకు మంచిగా ఉండునని, ఆపనిని వాయిదా వేసిరి. వర్షాకాలం తర్వాత వానర సైన్యాన్ని భల్లూక సైన్యాన్ని గోలాంగుల సైన్యాలన్నింటినీ రప్పించి, వారందరిలో కొందరిని తూర్పు దిక్కుకు, కొందరిని ఉత్తరదిక్కుకు, కొందరిని పడమరదిక్కుకు, ముఖ్యమైన ఆంజనేయుడు, జాంబవంతుడు, అంగదుడూ మొదలగు వారిని దక్షిణ దిశకు వెళ్ళునట్లు అందరినీ ఏర్పాటు చేసి, వారందరికీ అక్కడనదులు, గుహలు అక్కడి జనుల స్వభావాలను, ఆప్రాంత పరిస్థితులనన్నిటిని చెబుతూ ఉంటే, ఇవన్నీ నీకెలా తెలుసని సుగ్రీవుని శ్రీరామచంద్రుడడుగగా, వాలినన్ను తరుముతూరాగా, నేను దేశమంతా పరుగెడుతూ, భూభాగమంతా చూడడమైనదని చెబుతాడు. అందరూ, అన్నిదిశలకు బయలుదేరిన తర్వాత దక్షిణ దిక్కుకు వెళ్ళువారిలో ముఖ్యుడు ఆంజనేయుడని, ఆంజనేయునితో నీతో ఈపని నేరవేరునని తెలిసి, ఆంజనేయుని పిలిచి, తన అంగులీయకము ఇచ్చి, దీనిని సీతాదేవికి ఆనవాలుగా చూపమని రాముడనెను. ఆంజనేయుడు మహాప్రసాదమని దానిని కన్నుల కద్దు కొని, దానిని భద్రంగా దాచుకొని శ్రీరాముని పాదాలకు నమస్కరించి, శ్రీరామచంద్రునకు జై అంటూ శ్రీరామజయరామజయజయ రామా" అంటూ అందరూ బయలుదేరిరి. సరిగా ఒక నెలకు మీరంతా తిరిగి రావలెనని సుగ్రీవుడు వారికి చెప్పిపంపెను అట్లు రాకున్నచో వారిని చాలాకఠినంగా శిక్షింతుననియు చెప్పిపంపెను. అందుకే అంటారు సుగ్రీవ ఆజ్ఞ అని.

# సీతాన్వేషణము

ఇలా అందరూ అన్ని దిక్కులనూ వెదుకుతూ వెళ్తూ ఉన్నారు. దక్షిణ దిశకు వెళ్ళిన హనుమదాదులు చాలా దూరం వెళ్ళి, సీతాదేవి జాడ తెలియక దిగులుచెందుతూ,ఆలోచిస్తూ బాగా దాహానికి గురి అయి ఆప్రాంతాలలో నీళ్ళు ఎక్కడా కనుపించక వెదుకుతూ ఉండగా, ఒక గుహలో నుండి నీటి పక్షులు రావడం, వాటిరెక్కలు నుండి నీటి బిందువులురాలడం గమనించిన ఆంజనేయుడు మిత్రులారా! మీరేమి భయపడకండి. యీగుహలోనికి వెళ్ళిన లోపలనీరుండునని నాకు తోచుచున్నది. గనుక నేనుముందు వెళ్ళుతాను మీరంతా నాతోకపట్టుకొని నావెంట రండి అని చెప్పి, ఆంజనేయుడుముందు వెళ్ళగా, వానరులంతా ఆయనవెంట వెళ్ళిరి. లోపల సువిశాల ప్రదేశం, మంచినీటి సరస్సు, పండ్లు తోటలువాటి మధ్య ఒక స్త్రీమూర్తి రామనామ జపంచేస్తూయుండగా ఆమెయే సీతాదేవియని వానరులంతా ఆమెచుట్టు ప్రదక్షిణ జేస్తూ రామనామంజపంచేస్తూ ఉండగా, ఆమెకన్నులు తెరిచి ఎవరు నాయనా మీరు? రామభక్తుల వలెనున్నారు. నేనూ రామభక్తురాలినే ఆనగా, మీ పేరేమి తల్లీ అనిరి నాయనలారా! నాపేరు హేమ ప్రభయిక్కడ తపస్సు చేస్తున్నాను. మీరుముందుగా ఆకొలనులో స్నానంచేయండి యీతోటలో అన్నిరకాల పండ్లుకలవు కడు పారాభుజించండి అనగానే, వీరంతావెళ్ళి ఆకొలనులో స్నానంచేసిరి అక్కడి పండ్లుబాగా కడుపునిండాతిని, ఆ చల్లని నీరుకడుపునిండా త్రాగి, అమ్మా! మేము గొప్పకార్యంలో ఉన్నాము. చెప్పినగడువు పూర్తికావస్తున్నది మేము బయటకు వెళ్ళే మార్గం తెలుపండనగా, అప్పుడు స్వయంప్రభ సరేనాయన లారా! మీరంతా కళ్ళు మూసుకొనండి అనెను. వారంతా కళ్ళు మూసితెరిసే లోపలవారు గుహ బయట సముద్రంసమీపంలో ఉండిరి. ఆమెశక్తిని వారంతా ప్రశంసించుకుంటూ, సీతాన్వేషణలో మనమేమీ సాధించలేక పోతిమి. నెల గడువు సమీపిస్తూ ఉన్నది.

మనం వట్టిచేతులతో వెళ్ళినచో సుగ్రీవుడు.

## సుందరకాండ

మనలను క్షమిస్తాడా? మహాను భావుడు జటాయువు రామ కార్యార్థమై తనువు బాసి శ్రీరామునితో దహన సంస్కారాలు చేయించుకున్న పుణ్యాత్ముడు అని అనుకొనుచుండగా, సంపాతి అనుపక్షి ఆహారం నిమిత్తమైవస్తూ, ఈ వానర సైన్యాన్ని జూచి, నాకు బాగా ఆహారం దొరికిందనుకుంటూ, వారినోట జటాయువను పేరు విని, నాయనలారా ఎవరు మీరు? మాతమ్ముడైన జటాయువును గూర్చి మాటలాడుచున్నారు జటాయువు క్షేమమేనా? అని అడుగగా మీరెవరు? ఆజటాయువును గూర్చి అడుగుచున్నారనగా, జటాయువు నేను అన్న తమ్ములము నాపేరు సంపాతి అతడు నాకుతమ్ముడు. మేమిరువురం ఒకరోజు సూర్యునిచెంతకు ఎవరు ముందుచేరగలరో చూడాలని పందెం వేసుకొనిపైకి పైకి, అతిపైకి నేను వెళ్ళడంతో సూర్యుని వేడికి నారెక్కలుకమిలి కాలి పోవడం నేనుక్రిందపడిపోవడం జరిగింది. నాటి నుండి నేటివరకూ మేము మళ్ళీ కలువలేదని తన చరిత్ర చెప్పెను. తర్వాత యీవానరులు జటాయువు చరిత్ర తెల్పి మేము సీతా అన్వేషణలో ఉన్నాము అనగా ఆసంపాతి “మేము సూర్యుని రథసారథి అయిన అనూరుని పుత్రులం” అని చెబుతూ ఉండగానే అతనికి రెక్కలు వచ్చెను రామ భక్తులను కాంచినప్పుడు నీరెక్కలు మరలావచ్చునని మాగురువు తెల్పియుండెను. నాకురెక్కలు వచ్చినవి. ఇప్పుడు నాతమ్ముడికి తర్పణ వదలవలెనని తర్పణవదిలెను. తర్పణవదలిన తర్వాత అంతా ఒకతూరి తేరి పారజూచి, దక్షిణ సముద్రమధ్య లంకానగరంలో సీతాదేవి ఉన్నది. నాకు వృద్ధాప్యం వచ్చినందున నేను మీకేమీ సహాయం చేయలేను. మీరు ప్రయత్నం చేయండి. మీకు దేవుడు మంచి చేయగలడని చెప్పి అక్కడినుండి వెళ్ళిపోయెను. అప్పుడు వీరంతా దక్షిణ సముద్రం ఒడ్డుకు వెళ్ళి, ఈ సముద్రాన్ని దాటుట యెలా అంటూ ఆలోచిస్తూ ఉ

న్నారు. అప్పుడు అంగదుడు నూరు యోజనాల దూరం వెళ్ళగలనుకాని, తిరిగిరావడం కష్టమనెను. సముద్రం దాటుటకు ఎవరూ ముందుకు రానందున నేను వెళ్తానని, అందుకు అంగదుడు సిద్ధంకాగా, యువరాజా! నీవు మాకు నాయకుడవు నీవు వెళ్ళడం మంచిదికాదు, యీ సముద్రాన్ని దాటగల వీరుడు ధీరుడు శూరుడు, పరాక్రమశాలి మనలో ఉన్నాడు. అతడు దీనిని అవలీలగా దాటగలడు. అతనితో నేను మాట్లాడుతానంటూ జాంబవంతుడు హనుమంతుని దగ్గరకు వెళ్ళిమహావీరా! నీవే ఇలా దూరంగా ఉంటే, ఈ కార్యక్రమం ఎవరుచేయగలరు? నీవు అసమాన బలపరాక్రమవంతుడవు. నీవు అతి చిన్నవయసులోనే సూర్యుని పండనుకొని మ్రింగజూచిన మహావీరుడవు. నిన్నెలాంటి అస్త్ర, శస్త్రాలు ఏమీచేయలేవు. వాయుదేవుడే నీతండ్రి గనుక, ఆకాశంలో వెళ్ళడం నీకు అతి తేలిక విషయం. అదియున్ను గాక, శ్రీరామ చంద్రుడు నీ మీద నమ్మకంతో అంగులీయకం నీకే ఇచ్చినాడు. ఇన్నిమంచి అవకాశాలు కల్గిన నీవు, ఇక్కడ దూరంగా ఉండదగునా అని అంటుంటే, వీరాంజనేయునిలో పరాక్రమము, ఉత్సాహము ధైర్యము సాహసము ఉప్పెనలా పొంగుతూ ఉండగా హనుమ, మీరేమీ భయపడకండి, నేను తప్పక సముద్రాన్ని లంఘిస్తాను, లంకానగరం చేరుతాను, సీతాదేవిని దర్శిస్తాను, ఆసంతోష వార్త మీకు తెల్పుతాను, అక్కడ సీతాదేవిగనుకలేకుండిన లంకానగరాన్ని కూకటివేళ్ళతో సహా పెకలించుకొని తెస్తాను. లేదా రావణున్ని బంధించుకొని తీసుకొనివస్తాను అంటూ, ఆప్రక్కనే ఉన్నమహేంద్రగిరిపైకి ఒక్క ఉదుటున లంఘించెను. వీరంతా కూడా ఆపర్వతంపైకి లంఘించిరి. అప్పుడు అక్కడ ఆంజనేయుడు అలా, అలాపెరుగుతూనే ఉన్నాడు. అలా త్రివిక్రమునిలా పెరిగి నాల్గుదిక్కులూ కలియచూశాడు. అష్టదిక్పాలకులకు, సూర్య చంద్రులకు, తండ్రివాయుదేవునకూ నమస్కరించాడు. శరీరంపై రోమాలన్నీనిక్క పొడుచుకున్నాయి.

# ఆంజనేయుడు సముద్రలంఘనం

తనతోకను ఒకతూరిజాడించాడు జాంబవంతుడు మొదలగు వారందరికీ నమస్కరించి ఆశీర్వదించమన్నాడు. నింగికెగిరే ప్రయత్నంచేస్తూండగా, దేవతలుపుష్పవర్షం కురిపించారు. అప్పుడు ఆంజనేయుడు నక్షత్రాలలో చంద్రునిలా ప్రకాశించి కిందికి వంగిచెంగున పైకెగిరెను. ఆదృశ్యము చూచుటకు ఎంతో ముచ్చటగా ఉన్నది. లతలు తీగెలు చెట్లు అన్నీ ఆంజనేయుని వెంటవెంట వెళ్తుంటే చాలాకాలం తర్వాత వచ్చిన బంధువును సాగనంపుటకు కొంతదూరం వారివెంట వెళ్ళినట్లు అవి అన్ని ఆంజనేయుని వెంట వెళ్ళి, మధ్యమధ్యలో సముద్రంలో పడిపోవుచుండుట చూచువారికెంతో ముచ్చటగా ఉండెను. అలా యీరామదూత రామ బాణంలా దూసుకొని పోవుచుండెను. అప్పుడు సముద్రుడుమైనాకునితో ఒపర్వతరాజమా! రామకార్యార్థమై ఆంజనేయుడు ప్రయాణం చేయుచున్నాడు నీవు సముద్రంపైకి లేచి ఆంజనేయునికి కొంత విశ్రాంతిని కలిగించుము అలాచేసినచో పుణ్యం, పురషార్థం లభించుననగా, సరేనని మైనాకుడు ఆంజనేయునకు అడ్డంగా వచ్చెను. యిదేదోరాక్ష సమాయలాగానున్నదే

## ఆంజనేయుని మైనాకుడు అడ్డగించుట

యని, ఒక్క ఉదుటున వక్షస్థలంతో ఆపర్వతాన్ని ఢీకొట్టెను ఆదెబ్బకు పర్వతం ప్రక్కకు ఒరిగి, మహానుభావా! నాపై కోపం చేయవద్దు నేను నీశ్రేయోభిలాషిని. సముద్రుని సలహా ప్రకారంగానీకు కొంత విశ్రాంతి కలిగించాలనే కోరికతో వచ్చాను. నామీద కొద్దిగ విశ్రమించు అనేకానేక ఫలవృక్షాలు ఉన్నవి. ఆపండ్లను ఆహారంగా ఉపయోగించుకొని వెళ్ళుము నీకు తప్పక జయం కల్గుననగా, ఆంజనేయుడు ఆపర్వతానికి కృతజ్ఞతలు తెలియజేసి, లేదు మిత్రమా! రామాబాణంవలె గమ్యం చేరేవరకు ఎక్కడా నిల్వరాదని, నిర్ణయం తీసుకున్నాను. మీకు నా నమస్సులు అంటూ ఆపర్వతం పై చేయిపెట్టి, అక్కడి నుంచి

బయలుదేరెను అలాముందుకు పోతూ ఉంటే దేవతలకు అనుమానం వచ్చి, ఆంజనేయున్ని పరీక్షించాలని అనుకున్నారు మైనాకునిది "సాత్విక విఘ్నము" లంకానగరంపైకి ఒకే ఒక్కడు వెళుతున్నాడే? లంకలో ఆజేయబల పరాక్రమవంతులు, రావణునికి సరితూగగలవారు చాలామందికలరు ఇతడు అక్కడ ఏమి చేయగలడని, నాగమాతయగు "సురస" నుప్రేరేపించి, ఆంజనేయుని పరీక్షించమని తెల్పిరి. అప్పుడు సురస

## ఆంజనేయుని సురస అడ్డగించుట

ఇది ఆంజనేయునకు "రాజస విఘ్నము" అప్పుడు సురస నోరుపెద్దగా తెరచుకొని ఆంజనేయునకు అడ్డముగా నిల్చెను. నిన్ను ఆహారముగామ్రింగెద ననెను. నాకు చాలా ఆకలిగా నున్నదనెను. అందుకు హనుమ, నేను రామకార్యార్థమై వెళ్ళుతున్నాను. నాకు ఆటంకం కలిగించకు, ఆపనిపూర్తిచేసుకొని వచ్చిన తర్వాత నీకు నేను ఆహారం కాగల ననెను. అలాకాదు నీవిప్పుడే నాకు ఆహారంకా వలయును. నాకు చాలా ఆకలిగానున్నదనెను. హనుమంతుడు భారీగా పెరిగినన్నెలా మ్రింగగలవనెను. అప్పుడు సురస కూడా భారీగా పెరిగెను అప్పుడు ఆంజనేయుడు అంగుష్ట మాతృడుగా మారి, ఆమె కడుపులోనికి పోయి, బయటకి వచ్చెను. అమ్మా! నీనోటిలోనికి పోయి వచ్చితినిగదా అనగా, సురస సంతోషించి వాయునందనా! దేవతలు నిన్ను పరీక్ష చేయమనగా, నేను వచ్చితిని నీవు బలవంతుడవేగాక, బుద్ధి శాలివి కూడా కనుక నీకు జయమగుగాక, రామకార్యాన్ని జయప్రదంగా నేరవేర్చుకొనిరమ్ము, అని చెప్పి నమస్కరించి పంపెను. "తర్వాత తామస విఘ్నము" ఆంజనేయుడు అలాముందుకు సాగి పోవుచుండగా ఎవరో ముందుకు పోకుండ వెనుకను లాగినట్లాయెను అది సింహికయను ఛాయాగ్రహము ఈమె హిరణ్య కశిపుని సోదరి, విప్రచిత్తుడను దానవుని భార్య సముద్రము నీటి యందావరించి, పైన వెళ్ళే పక్షులను, విమానములను, వాటినీడను బట్టి క్రిందికి లాగుకొని, వాటిని భుజించెడిది. ఆమె ఈ ఆంజనేయుని బట్టి లాగి,

భక్షించే ప్రయత్నం చేయగా, ఆంజనేయుడు ఆమె కడుపులోనికి వెళ్ళి ఆమె గుండెలను చీల్చుకొని బయటకు వచ్చి, ప్రయాణం సాగించుచుండెను. ఈ దృశ్యమునంతయు దేవతలు ఆకాశము నుండి చూచుచు, ఆంజనేయుని ప్రశంసించి, ఆశీర్వదించిరి అలా ఆంజనేయుడు సింహిక నుసంహరించి అక్కడినుండి బయల్దేరి లంకా నగరంలోని త్రికూట పర్వతంపై దుమికెను. అక్కడ తన విశాలకాయమును ఉపసంహరించుకొని, సూక్ష్మదేహుడాయెను. కొద్దికొద్దిగా చీకటి పడిన తర్వాత హనుమంతుడు లంకానగర ప్రవేశమునకు సిద్ధమాయెను.

## ఆంజనేయుడు లంకా నగరప్రవేశము

త్రికూట పర్వతంపై నుండి లంకానగరాన్నంతా చూచి, చాలా ఆశ్చర్యపడి దుర్భేధ్యమైన కోటలు, అసాధ్యమైన కందకాలు, ఆకాశాన్నంటే భవనాలు చూస్తుంటే చాలా ఆశ్చర్యమైనది. అయినా అధర్మవర్తనునకు ఎన్ని ఉన్నా నశించకమానవని నిర్ణయం చేసుకొని, చీకటిపడిన తర్వాత సూక్ష్మదేహంతో, లంకలో ప్రవేశిస్తుండగా, సింహద్వారం దగ్గర ఉన్న "లంఖిణి" అడ్డగించి, ఎవరు నీవని అడుగగా, హనుమ "లంకానగరం చాలా శోభాయమానమని చూచుటకు ఎంతో మనోహరమని విన్నాను. అందుకైలోపలకు వెళ్తున్నాననెను" ఓరీకోతీ! నా అనుమతిలేక ఈలంకానగరంలోకి ఏప్రాణీవెళ్ళే అవకాశం లేదనెను. అయినా తోసుకొనిపోతున్న ఆంజనేయుని ఒక గ్రుద్దు గ్రుద్దెను. ఔరా స్త్రీ అని నేను అశ్రద్ధచేసినందుకు నాకు మంచిగుణపాఠం నేర్పినదని, తిరిగి లంకిణి యెదపై ఒక పిడిగ్రుద్దు గుద్దగానే రక్తం కక్కుతూ క్రిందపడి, మహానుభావా! నీవుకారణ జన్ముడవు, నన్నెవరైతే సంహరిస్తారో అప్పుడే లంకానగరం శత్రువుల పాలయి, పతనమవుతుందని పూర్వము బ్రహ్మదేవుడు తెల్పియుండెను.

ఆసమయం ఇప్పుడు ఆసన్నము అయినదని నాకు అర్థమగుచున్నది. ఇక నీవు లంకానగరంలోనికి చల్లగా వెళ్ళుము. అంటూ ప్రాణాలు వదిలింది. అక్కడినుండి హనుమ సూక్ష్మ రూపంతో ప్రతివీధి, ప్రతి గృహము, వెదకుతున్నాడు.

ఎక్కడా సీతాదేవి కనుపించలేదు. చివరకు అంతఃపురంలో హంసతూలికాతల్పంలో శయనిస్తూన్న మండోదరిని చూచి ఈమె సీతాదేవి యేనా? అని పరీక్షగా చూసి, సీతాదేవి గొప్పపతివ్రత ఇంత శృంగారంగా అలంకరించుకొని ఇంత హాయిగా నిర్భయంగా నిద్రించునా? నేను చాలాపొరపడితినని, అలాగే అంతఃపురమంతా వెదకుచుండగా, చాలామంది స్త్రీలుపతులతో కలసి కామసుఖాలతో తేలియాడి, అస్తవ్యస్తంగాను, శరీరంపై వస్త్రాలులేకుండగానూ ఉన్న కాముకులను, చూసెను. అందరినీ పరీక్షగా చూస్తూ నేను చాలాపాపంచేసితినేమో? అనుకుంటూ, స్వామి కార్యంకొరకై చేయవలసిన పని చేసితినే గాని, చెడు ఉద్ధేశ్యంతో చూడలేదని, మనస్సులో తృప్తిపడి వెదకిన ప్రదేశాలు వదలి, మిగతా ప్రాంతమంతా వెతికెను. కానీసీతా దర్శనం జరుగలేదు. ఒక భవంతిపైకి ఎక్కి అంతాచూసెను. ఇంత కష్టపడి లంకానగరానికి వచ్చినా లంకానగరమంతా పరిశీలించినా సీతాదేవిని చూడలేక పోయానే, నేనువెళ్ళి సీతాదేవి లంకలోలేదని తెల్పితే శ్రీరాముడు జీవించగలడా? శ్రీరాముడు లేకుండిన లక్ష్మణుడు బ్రతుకగలడా? ఈ రామలక్ష్మణులు లేకుండిన అయోధ్యా వాసులైన కౌసల్య సుమిత్రకైక భరత శత్రుఘ్నులు జీవింతురా? నావలన ఇంతమందిమరణించవలసిందేనా? అని ఆలోచిస్తూ ఆకనపడే మనోహరమైన పండ్లతోటలో చూస్తే నా పనిపూర్తి అవుతుందని ఆలోచిస్తూ అశోకవనానికి వెళ్ళెను. అందులో గొప్ప వృక్షం నీడలో

## లంకలో ఆంజనేయుడు సీతాదేవిని దర్శించుట

చింతాక్రాంతురాలై దుఃఖిస్తూ ఉన్న స్త్రీమూర్తినిగాంచెను. ఆమె ఉన్నవృక్షంపైకి చేరిగు బురుగా ఉన్న కొమ్మలో నుండి పరిశీలించుచుండగానే తెల్లవారుఝామున, రాక్షస రాజైనరావణుడు వస్తున్నాడహో అంటూ, పరిచారకులు పరుగులు పెడుతున్నారు. అందరూ హడావిడి చేయుచుండగా, రావణుడు వచ్చెను. అతడు సీతాదేవితో దేవీ! నీ సౌందర్యము, నీరూపము, నీయవ్వనము వృధాగా అడవిగాచిన

వెన్నెలలా నిరుపయోగం చేయుచున్నావు. నీమీద ప్రేమతో నిన్ను హింసించకుండా, మంచిగా, నీప్రేమను పొందాలనుకుంటున్నాను. అడవి మనుషుల్లా సంచరించే నీభర్త, నాలంకానగరాన్ని దర్శించగలడా, సముద్రం దాటగలడా? ఈ దగలడా?

గీ॥ జడలు తాలిచి తపసుల చందముసను తమ్ముదును తానుఘోర దుర్గమ్ములందు
కూరగాయలు కూడగా గుడుచునట్టి రాముడేరీతి లంకకు రాగలండు,

అంటూ దరహాసంగా, తన బలపరాక్రమములను శ్రీరాముని అసమర్థతను గూర్చి వర్ణిస్తూ, తన పరాక్రమాన్ని, తనబలపరాక్రమాలను తానే వర్ణించుకొనుచుంటే సీతాదేవి ఇలా అంటుంది. నీవంతబల పరాక్రమములుండిన వాడవైతే శ్రీరాముడులేని సమయంచూసినన్ను అపహరించుకొని రావడమెందుకు? నాభర్త సమక్షంలో నన్ను తెచ్చినచో నీబలపరాక్రమములు తేటతెల్లమయ్యేవి. ఇంతేగాక నాస్వయం వరసమయంలో శివధనుస్సుసు యెత్తజాలక, దానిని మీద వేసుకొని, గిజిగిజలాడు చుండగా, పరాక్రమవంతుడైన నాభర్త వచ్చి, ఆధనువును తీయుటచే బ్రతికి బయట పడినసంగతి మరచావా? నీవు కదలించలేని శివధనస్సును అవలీలగా ఎక్కుపెట్టి దానిని తృంచిన మహావీరుడు శ్రీరాముడు.

ఆయన బాణాగ్నిలో నీవూ, నీలంకా నగరం భస్మంకాక తప్పదు. నీవు బ్రతికి బాగుపడాలనుకుంటే నన్ను శ్రీరామునకు అప్పజెప్పి, క్షమాపణ కోరుకో! ప్రాణాపాయం నుండి బ్రతికి బయటపడగలవు. అంటూ, సీతాదేవిపల్కగా రావణుడు, ఆవేశపరుడై "దేవీ! బుద్ధిహీనురాలవై ప్రవర్తిస్తున్నావు నీ సౌందర్యమునకు దాసుడనైనందున నిన్ను ఇన్నాళ్ళు క్షమించి వదలిపెట్టుచున్నాను.నీరూపమునకు దాసుడనై,నిన్నేమీ చేయబుద్ధిపుట్టుటలేదు, అనెను. అప్పుడు సీతాదేవి రావణా! నీబలపరాక్రమముల గూర్చి నిన్ను నీవు పొగడు కోవలసిందే, నీవు నిజమైన పరాక్రమమవంతుడవైతే, దొంగవేషముతో వారులేని సమయంలోనన్నెందుకు అపహరించినావు. మావారు ఉండగా నీవు వచ్చివుంటే, ఖరధూషణాదులకు

పట్టినగతే నీకు పట్టేది. అంతేగాక నిన్ను, నీలంకా నగరాన్ని సమూలంగా శపించగలను. కాని నాభర్త అనుమతిలేని పనిచేయరాదని ఉపేక్షిస్తున్నాను అనగా, సుందరీ! నీభర్త నీవు నీ మరది నాలంకానగరాన్ని కూడా దర్శించలేరు. రెండు మాసములు గడువిస్తున్నాను. బాగా ఆలోచించుకో నీబుద్ధిమార్చుకో నామాట విన్నావంటే నాప్రియురాండ్రు అందరు నీకుపరిచారికలుగా ఉందురు. ఈసుఖ భోగాలు అనుభవించు.అంటూ రావణుడు వెనుదిరిగిపోయెను ఈ సంభాషణలన్నియు అశోకవృక్షముపై ఆకులచాటునుండి, అంతా ఆంజనేయుడు గమనిస్తున్నాడు అప్పుడప్పుడు ఆవేశంలో ఊగిపోతూ, ఇప్పుడే క్రిందికి దూకి రావణునికి తగిన విధంగా బుద్ధిచెబుదామా అనుకొని, ఇప్పుడు తొందరపడితే వచ్చిన పనిచెడిపోవునని, మనసును నిగ్రహించుకున్నాడు. అప్పుడు అక్కడయుండిన రాక్షసస్త్రీలు ఏమిటి అమ్మాయీ. మా మహారాజు నీమీదెంతో ఇష్టపడికోరుతుంటే, నీవేమిటి ఆయన కోర్కెనిరాకరిస్తున్నావు నీకేమైన పిచ్చా? అంటూ వారందరూ రకరకాలుగా చెబుతూ ఉండగా, అప్పుడువారితో సీతాదేవి మీకేమైన పిచ్చిపట్టిందా? నేను మానవస్త్రీని. మానవస్త్రీ రాక్షసులను ఎలా వివాహము చేసుకుంటుంది? అంతేగాక, నేను ప్రాణాలైనా వదలగలను గాని, నాపాతివ్రత్యాన్ని వదలలేను అని ఆమెచెబుతుంటే, విభీషణుని కూతురు సాత్వికురాలు, అయిన "త్రిజట" అప్పుడే నిద్రలేచి, ఎందుకు ఆమెను హింసిస్తున్నారు ఆపండి నాకు ఇప్పుడే సూర్యోదయవేళకు ముందు కలవచ్చింది. నాకలలు ఎప్పుడూ సత్యమవుతాయి. ఆకలలో శ్రీరామచంద్రుడు సకలపరివారంతో రావడం, రావణున్నిజయించడం, యుద్ధభూమిలో రాక్షస సైనికులు పీనుగపెంటలుగా పడియుండడం కలలో చూశాను. యీామె తన భర్తతో కలసి పల్లకీలో వెళ్ళినట్లు కలగన్నాను. ఇదితప్పక జరుగుతుంది ఇప్పుడు యీామెను మనం బాధించితే, మనమీద ఈమెతన భర్తకు చెప్పి మనలను త్రీవంగా హింసించవచ్చు కనుక ఆమెను హింసించకండి, అని చెబుతుంది సీతాదేవి రావణుడు 2మాసములు

గడువుపెట్టి పోవడము, పదిమాసాలు గడిచినా శ్రీరామునినుండి ఎటువంటి వార్తలు రాకపోవుట చేతను, సీతకు జీవించాలనే కోరికసన్నగిల్లెను. కొంగుతో గొంతుకు, ఉరి బిగించుకొని ప్రాణత్యాగం చేయాలని ప్రయత్నించగానే, ఆంజనేయుడు వృక్షముపైనుండి శ్రీరామచరితంగానం చేయప్రారంభించెను. ఆరామగానం వినపడగానే సీతాదేవి ఆత్మహత్యాప్రయుత్నం వదలుకొని ఆగానం వినారంభించెను. అప్పుడు ఆంజనేయుడు క్రిందికి దిగి తనను పరిచయం చేసుకొని, శ్రీరామచంద్రుడు లక్ష్మణునితో కూడుకొని క్షేమంగాయున్నాడు. వాలి సంహారముచేసి సుగ్రీవుని సహాయంతీసుకున్నాడు. సుగ్రీవుడు తనచెంత ఉన్న అనంతసైన్యాన్ని శ్రీరామచంద్రునికి సహాయంచేయుటకు, మిమ్ముల వెదకుటకై నలుదిక్కులకు పంపినాడు. అందులో మేము దక్షిణ దిశకురావడము జరిగింది. అందులోనేను సముద్రాన్ని లంఘించి, లంకచేరడం, రాత్రివేళ లంకానగర మంతా వెదకిమిమ్ములగానక, నిరుత్సాహపడి, ఈవనంలో మాత్రం వెదకలేదు అని ఇక్కడికి రావడము, వలన ఇక్కడ మీ సందర్శనం లభించినది అంటూ, చెబుతుంటే, రావణుని మాయలలో యిదీ ఓభాగమేనని, దుర్మార్గుడా! నీ మాయమాటలు నేను నమ్మనని ఆమెముఖం త్రిప్పుకొనెను. అప్పుడు ఆంజనేయుడు ఆమహాతల్లికి ఏమిచెప్పినా నమ్మదు ఈమెను నమ్మించుట ఎలా? అంటూ జ్ఞాపకంచేసుకున్న వాడై, తల్లీ నేను రావణుడువచ్చినీతో అసభ్యంగా మాటలాడునప్పుడు నేను చెట్టుపైనే ఉంటిని అప్పుడు వెంటనే క్రిందికి దుమికి రావణుని భరతంపట్టే వాడినే, కానివచ్చిన పనిచెడుతుందని ఓపికపట్టి ఉన్నాను. శ్రీరాముడు నీజాడ చూసి రమ్మన్నాడు. గాని, చెప్పనిపని చేయరాదని ఓపికపట్టుకున్నాను తల్లీ! ఇంకోముఖ్యవిషయం శ్రీరామచంద్రుడు గుర్తుగా రామముద్రిక ఇచ్చినాడు. చూడమ్మా! అంటూ తన దగ్గెర పదిలంగా దాచి ఉంచుకున్న రామముద్రిక తీసి సీతాదేవి

# రామముద్రిక సీతాదేవికి సమర్పించుట

చేతిలో పెట్టగానే ఆ రామముద్రిక చూడగానే శ్రీరాముని చూచినంత సంతోషం కల్గినదామెకు నాయనా హనుమా రామలక్ష్మణులు క్షేమమేనా త్వరలో రాగలడా నాకు రావణుడు రెండునెలలు మాత్రమే గడువుపెట్టినాడని తెల్పుము అంటూ ఆరామముద్రికను మరలమరలా కళ్ళకు అద్దుకుంటూ ఆనంద పర వశురాలైనది శ్రీరాముడు అరణ్యవాసానికి బయల్దేరునప్పుడు సమస్త ఆభరణాలు విసర్జించిన వాడు యీముద్రిక ఎందుకు విసర్జించలేదు అదే రాముని దివ్య జ్ఞానదృష్టికి నిదర్శనం ఇలాంటి వెన్నోమనకు సూక్ష్మ దృష్టికే అర్థమౌతుంది. ఇలాంటిదే విశ్వామిత్ర యాగ సంరక్షణలో సుబాహున్ని సంహరించిన శ్రీరామచంద్రుడు సుబాహునితో పాటు మారీచుని కూడా సంహరించవచ్చుకదా సంహరించే అవకాశం ఉండి కూడా సంహరించకుండా వాయవ్యాస్త్రంతో సముద్రంలో పడునట్లు కొట్టివాన్ని మిగిల్చినాడు ఎందుకనగా ముందర వీనితో పని ఉందని వీనిద్వారా సీతా పహరణానికి నాంది జరుగాలని, వాన్ని ఆనాడేచంపకుండ వదలిపెట్టిన దేవాదిదేవుడు శ్రీరాముడు! సీతాదేవి శ్రీరాముని ముద్రికచూడగానే శ్రీరాముని దర్శించినంత ఆనందంపొందింది. ఈ ముద్రికను జనకుడు శ్రీరామునకు సమర్పించినది ఇప్పుడు సీతాదేవి తానుతనవేలుకు ధరించి సంతోషించి తాను తన దీన గాథనుచెబుతూ రావణుడు ఇక రెండునెలలే గడువు విధించినాడు ఆరెండు నెలలలోపల రామలక్ష్మణులు రాకుండిన నేను బ్రతికి యుండనని తెల్పుము అని తెల్పగా తల్లీ శ్రీరాముడు తప్పకరాగలడు రావణ సంహారము చేయగలడు నిన్ను రక్షించగలడు అంతేగాక నేను తల్చుకుంటే లంకను గంగలో కలుపగలను నిన్ను నాబుజాలపై కూర్చోబెట్టుకొని శ్రీరామచంద్రునకు సమర్పింపగలను అనగా యీ రాక్షసులు సామాన్యబల పరాక్రమములు కలవారనుకున్నావా వీరంతా గొప్ప బలపరాక్రమ సంపన్నులు నీ వింతచిన్న వానివి వారలనెలా వధించగల వనగా

అమ్మా సందేహిస్తున్నావా తల్లీ నేను సూక్ష్మరూపిని కాగలను అతి గొప్పవాడనుకాగలను చూడు తల్లీ అంటూ అలా అలా ఆకాశానికి పెరుగగా నాయనా హనుమా నీ రూపును తగ్గించుము నిన్నుచూస్తుంటే నాకు భయమేస్తున్నది అని సీతాదేవి కోరగానే మరలా సూక్ష్మరూపుడైనాడు హనుమంతుడు అప్పుడు సీతాదేవి హనుమా శ్రీరాముని ద్వారా నీవు అంగుళీయకం ఆనవాలుగా తెచ్చి ఇచ్చినావు నేను నీకు ఆ నవాలుగానా తలలోనున్న చూడామణిని ఇస్తున్నాను దీనిని మాతల్లి సునయనాదేవికి మామామయగు దశరథ మహారాజుకు నాభర్త అయిన శ్రీరామునికి నాకు తప్ప ఎవరికి తెలియదు దీనిని నీవు శ్రీరామునకు అందజేయుము అప్పుడు వారు నీవునన్ను దర్శించినావని నమ్మకం ఏర్పడుతుంది తొందరగా వచ్చినన్ను కాపాడు కొమ్మని చెప్పు అని సీతాదేవి తెల్పగా ఆంజనేయుడు ఆ చూడామణిని కళ్ళకద్దు కొని తనదగ్గెర భద్రంగా దాచుకొనెను తర్వాత అమ్మగారూ చాలా ఆకలిగా ఉన్నది యీతోటలో పండ్లు చాలా ఉన్నవి మీరు అనుమతి ఇస్తే యీతోటలో పండ్లు భుజిస్తానమ్మా నిన్నటినుంచి నిన్నువెదికే పనిలో ఉండుటచే ఆహారం సంగతే మరిచిపోయినానని తెల్పగా మంచిది ఆంజనేయా జాగ్రత్తగా వెళ్ళుకావలి వారలు చాలామంది ఉందురు జాగ్రత్త అనెను ఆవిషయాలు నేనుచూసుకుంటాను నాకేమీ భయములేదని చెప్పిపండ్లతోటలో ప్రవేశించెను ఓచెట్టుపై నుండి ఇంకోచెట్టుపైకి దుముకుతూ ఆచెట్లను పడగొడుతూ వాటిని విరిచివేస్తూవుంటే కావలి వారలు ఆయుధాలు బాకులతో రాగా వారినందరినీ ఎక్కడి వారినక్కడే హతమార్చగా బ్రతికి బయటపడిన వారు పరుగెత్తి రావణదర్బారులో రావణునికి తెల్పగా వెంటనే అనేకమంది సైనికులను పంపెను ఆకోతిని శిక్షించిరండని చెప్పి పంపెను వారందరు ఆయుధాలతో రావడం హనుమచేతిలో అవలీలగా సంహరింపబడిన విషయాన్ని పరుగెత్తుకుంటూ వెళ్ళి యీవార్త

రావణునకు తెల్పగా అతడు తన కుమారుడైన ప్రహస్తుని అతనికితోడుగా అనేక మంది సైనికులను పంపెను. వారిని చూసిన ఆంజనేయుడు తనబలమేమిటో వారిబలమేమిటో తెలుసుకోవాలనే ఉత్సాహంతో ద్వారం గోపురంపైనుండి వచ్చివారినందరినీ వృక్షాలతోనూ బండలతోనూ గుండ్లతోనూ అందరినీ హతమార్చు చుండెను యీసమరంలో జంబుమాలిని అనే ప్రముఖుని కూడా సంహరించెను యీజంబుమాలిమంత్రి పుత్రుడు మంచివీరుడు ఆసైనికుల నందరినీ హతమార్చి ప్రహస్తకుమారుని సంహరించెను ఇట్లు పీనుగులు పెంటలుగా బడియుండెను చచ్చిన ఏనుగులు గుఱ్ఱములు సైనికులు దారుణంగా సంహరింపబడిరి రక్తము కాలువలై ప్రవహించుచుండెను తర్వాత దుర్ధరుడు అనేక సైనికులతో వచ్చి హనుమచేతిలో సంహరింపబడెను తర్వాత యూపాక్షుడు విరూపాక్షుడు ఇనుపదిమ్మెలతో హనుమంతునిమోదిరి ఆవజ్రకాయునకు అవి ఒకలెక్కా ఇలా అందరూ సంహరింపబడుతూ ఉంటే రావణుడు ఆశ్చర్యముతో ఇక సైనికులకీ పని అసాధ్యమని అక్షయకుమారుని పంపెను.

## అక్షయ కుమారుడు యుద్ధంలో మరణించుట

అక్షయకుమారుడు బంగారు రథముపై దివ్యాస్త్ర పరంపరలతో గొప్ప సైన్యాన్ని వెంటపెట్టుకొని యుద్ధభూమికి వస్తుంటే ఆతని ఉత్సాహము చూస్తుంటే గొప్పవీరు డనిపిస్తుంది కోటగోడపై నుండి చూశాడు ఆంజనేయుడు, అంతలోనే అక్షయకు మారుని నుండి రివ్వునరెండు దివ్యాస్త్రాలు అగ్నిజ్వాలల విరజిమ్ముతూ హనుమపైకి వచ్చెను హనుమచెంగునపైకెగిరి వాటి నుండితప్పించు కొనెను ఇట్లు ఇరువురికి సంగ్రామం భీకరంగా జరుగుతుండగా ఆంజనేయుడు అక్షయకుమారుని రథమును గుఱ్ఱాలను సారథిని ధ్వంసంచేశి అక్షయకుమారుని రెండు పాదాలు పట్టుకొని గిరగిరా త్రిప్పి ప్రక్కన గుండుకు బండకు కొట్టగా అక్షయకుమారుడు రక్తము క్రక్కుతూ ప్రాణాలు వదిలెను యీరావణపుత్రుడు హనుమచేతిలో మరణించగానే

మిగిన సైన్యం పరుగెత్తి వెళ్ళి రావణునకీ సంగతి తెల్పగా రావణుడుచాలాచింతిల్లి ఏమిటీ కోతి ఏమిటి మాకుమారుని మహావీరుని సంహరించడమేమిటి అని చాలాబాధపడి తనవారసుడు తనంతటి పరాక్రమశాలి. బాల్యంలోననే ఇంద్రలోకంవెళ్ళి ఇంద్రుని జయించి ఇంద్రజిత్తు అను పేరుపొందిన తనగారాల పుత్రుడైన మేఘనాథుని పిలువ నంపి కుమారా నీవు మహా వీరుడవు మన అశోకవనాన్ని కూలదోసిన కోతిని సంహరించుటకు వెళ్ళి మనమంత్రిపుత్రుడు నాకుమారుడు అక్షయ కుమారుడు మొదలగు వారు ఆకోతిచేత సంహరింపబడడము చాలా విచారకర విషయం కనుక నీవువెళ్ళి వానిని బంధించి తీసుకరమ్ములేకున్న సంహరించిరమ్ము అని తెల్పి ఇంద్రజిత్తుని ఆంజనేయునిపైకి పంపెను.

## ఇంద్రజిత్తుతో ఆంజనేయుడు యుద్ధం చేయుట

ఇంతవరకు వచ్చినవారంతా ఒక యెత్తు ఇప్పుడువచ్చిన ఇంద్రజిత్తు ఒక యెత్తు ఈ తని రూపము తేజస్సుగంభీరము చూస్తుంటే రావణుడే అన్నట్లుండెను ఆతని రాకను దూరంనుండే చూస్తున్నాడు ఆంజనేయుడు యీ ఆంజనేయునిపై బాణవర్షం కురిపిస్తున్నాడు ఇంద్రజిత్తు ఆబాణవర్షం పర్వతంపై వర్షం కురిసినట్లుండెను ఆఇంద్రజిత్తుతో ఆంజనేయుడు అనేక రకాల యుద్ధం చేస్తూ ఓమహావృక్షాన్ని పెకలించి వేయగాదానిని తన బాణాలతో మధ్యలోననే ముక్కలుచేశెను మరలా ఓగుండు తీసి వేయగా దానిని కూడ మధ్యనే తనబాణాలతో ముక్కలు చేశెను ఒకరికిఒకరు తీసిపోకుండా పోరాడుతున్నారు ఇర్వురూ యీతనిని ఎలా జయించాలని ఆలోచనలో ఉన్నారు. ఇకలాభం లేదు యీతనిపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తానని ఇంద్రజిత్తు ఆంజనేయునిపై బ్రహ్మాస్త్రం ప్రయోగము చేయగా ఆంజనేయడు బ్రహ్మాస్త్రానికి మనసులోననే నమస్కరించాడు ఆబ్రహ్మాస్త్రం చేత

కూడా మరణంలేకుండునట్లు ఆంజనేయునకు బాల్యంలోననే బ్రహ్మదేవుడు వరమిచ్చాడు గనుక అది వీరాంజనేయునికి హానియేమీ చేయక హనుమను బంధించెను హనుమ కూడా బంధింపబడాలనే తలంచాడు ఆమహావీరుడు బంధింపబడగానే రాక్షసులంతా చుట్టుముట్టి త్రాళ్ళతో బంధించిరి వారట్లు త్రాళ్ళతో బంధించగానే బ్రహ్మాస్త్రం విడిపోయింది నాపై అపనమ్మకంతో త్రాళ్ళతో కట్టిన ఇంకనాతోనేమిపనియని ఆపని బహ్మాస్త్రాన్ని అవమాన పరచినట్లైనది అందుచే బ్రహ్మాస్త్రంతన భాధ్యతలనుండి తప్పుకున్నది యీతనిని బంధించుకొని యీడ్చుకరండి మాతండ్రిగారిసన్నిధికి అని సేవకులకు ఉత్తర్వులు జారీచేశి రథముపై నగరానికి బయలుదేరెను ఆతని వెంట బంధించిన హనుమబందీగా వారి వెంటనడుస్తూ ఉండెను అలావెళ్ళి రావణదర్బారుకు వెళ్ళి ఇంద్రజిత్తు హనుమనుచూపిస్తూ తండ్రిగారూ యిదిగో యీకోతిని బంధించి తెచ్చినానని చెప్పి తన స్థానంలో కూర్చొ నెను మంత్రీ యీకోతి చరిత్ర ఏమిటో ఎందుకు వచ్చిందో ఎవరితరుపున వచ్చాడో విచారించు అన్నాడు రావణాసురుడు, అప్పుడు మంత్రివెళ్ళి నీవెవరవు ఎవరుపంపగా వచ్చావు యీసముద్ర మధ్యనగల మాలంకానగరానికి ఎలారాగలిగావు దేవేంద్రుడు పంపగా వచ్చావా విష్ణువు, పంపగా వచ్చావా కుబేరుడు పంపగా వచ్చావా ఎందుకు వచ్చావు మామనోహరమైన అశోకవనాన్ని ఎందుకు కూలతోశావు మా వారినెందుకు సంహరించావని ప్రశ్నల వర్షం కురిపించగా రావణుడు తనుకోతితో మాట లాడితే తనగౌరవానికి లోటుగా ఉంటుందని మంత్రిని విచారించమని చెప్పగా యీఆంజనేయులవారు ఆప్రశ్నలకు సమాధానం మంత్రికి చెప్పకుండానేరుగా రావణునికే సమాధానం చెబుతున్నాడు ఎందుకనగా మధ్యవర్తితో మాట్లాడడం తనకు చిన్నతనంగా తోచినది నేను శ్రీరామచంద్రుని దూతను సీతాన్వేషణకై అందరం అన్నిదిక్కులకూ వెళ్ళగా నేను ఇక్కడకు వచ్చాను మీరు నన్ను బంధించినారని ఊహించుకుంటున్నారుగాని నన్నీ త్రాళ్ళుబంధింపలేవు

ఇదిగోచూడుదు అంటూ ఆంజనేయుడు తనను బంధించిన త్రాళ్ళను తెంపిపారవేశాడు,రావణా నిన్ను చూడాలని నీకు నీతి బోధించాలని యీత్రాళ్ళ తో బంధింప బడినట్లు నటించాను కాని యీత్రాళ్ళు నన్ను బంధించగలవా రావణా నీ వింకా బ్రతకాలనే కోరిక ఉంటేదయాసముద్రుడయిన మా శ్రీరామచంద్రున్ని శరణువేడు సీతాదేవిని సమర్పించు నిన్నుతప్పక క్షమించి తీరుతాడు, శ్రీరాముడంటే ఎవరనుకుంటున్నావు నిన్ను సప్త సముద్రాలలో ముంచి తేల్చిన వాలిని ఒకే ఒకబాణంతో సంహరించిన మహావీరుడు శ్రీరామచంద్రుడు, అంటూ ఆంజనేయుడు చెబుతూ ఉంటే రావణుడు కోపోద్రిక్తుడై ఒరేకోతీ నీతలఖండిస్తాను నిన్నెవ్వరు కాపాడుతారో చూద్దాం అంటూ తన చంద్రహాసంధరించి లేవబోవగా విభీషణుడు అన్నగారూ మీరువేదవేదాంగాలు ధర్మశాస్త్రాలు చదివిన మహావీరులు రాయబారిని చంపడం ధర్మంకాదని మీకూ తెలుసు కనుక అతనిని ఎదో విధంగా అవమానం చేశిపంపవచ్చుగాని, సంహరించుట రాజనీతికాదు ఆవిషయం నీవెరుంగనిది కాదు అని వినయంగా తెల్పగా సరే యీకోతులకు తోకచాలా ముఖ్యం గనుక యీకోతి తోకకు నిప్పంటించి వీధులలో ఊరేగించండని సేవకులకు ఆజ్ఞాపించి రావణుడు సభచాలించెను ఆరాక్షసులు యీకోతి మూలంగా వారివారు చాలామంది చనిపోయారని కోపంతో నూనెలోబట్టలు అద్ది అవి ఆంజనేయుని తోకకు చుట్టి నిప్పు పెట్టే ప్రయత్నం చేయుచుండగా యీవిషయం సీతాదేవికి కాపలా ఉండే రాక్షసస్త్రీలు సీతాదేవికి తెలుపగా సీతాదేవి దుఃఖిస్తూ నాకొరకై అనంతశ్రమలకోర్చి వచ్చిన నీకు ఇలాంటి శిక్షలా ఆంజనేయాయని భాధపడుతూ మనస్పూర్తిగా అగ్నిభట్టారకునికి చేతులు జోడించి ప్రార్థిస్తూ అగ్నిదేవా.

గీ॥ధర్మమార్గంబు దప్పని. దాననేని-సత్యనిష్టను నిరతంబు సలుపుదేని మరల మరలను రాముని. మరువనేని-అగ్ని దేవుడ కాపాడు. హనుమ నెపుడు

అంటూ అగ్నిహోత్రుని ప్రార్థించినది. అక్కడ హనుమ తోకకు బట్టలు చుట్టి ఆతోకను నూనెలో ముంచి తోకకు అగ్ని పెట్టిరి తోక విశేషంగా మండినా హనుమకు వేడి తగలలేదు ఏమిది విచిత్రంగా ఉన్నది ఇది మాతల్లి సీతాదేవి ఆశీర్వాదమేనని మనసులో నమస్కరించి వీరందరకీ తగిన బుద్ధి చెప్పవలయునని వారందరినీ అగ్నికి ఆహుతి చేశి అంతటితో తృప్తి పడక లంకానగరాన్నంతటినీ అగ్నికి ఆహుతి చేశి, సముద్రంలో అగ్నిని ఆర్పుకొని వచ్చి సీతాదేవిని దర్శించుకొని ఆమెకు నమస్కరించి ఆంజనేయుడు తిరుగు ప్రయాణం చేశాడు సముద్రం ఒడ్డున ఉన్న వానరులంతా హనుమరాకకై వేచిచూస్తూ ఉండిరి అంతఆకాశ మార్గంలో దూసుకొనివస్తున్న హనుమను చూశి వానరులంతా హర్ష ధ్వానాదులతో కేకలు కేరింతలు హర్షాతి రేకాలు చేయుచుండగా మేఘాలలో సూర్యునిలా ప్రకాశిస్తూ తమ కొరకై వేచిచూస్తూన్న వానరయోధుల ముందర త్రికూట పర్వతముపై దూకెను వానరులు అడుగకమునుపే చూచితిని సీతనని చెప్పెను ఎలావెళ్ళితివి విశేషాలన్నీ చెప్పమని జాంబవంతుడు కోరగా తాను బయలుదేరినది మొదలు జరిగిన విశేషాలన్ని సవిస్తరంగా తెలియజేసెను అందరు సంతోషంతో గంతులేస్తూ మనకు సుగ్రీవుడిచ్చిన నెలసమయం పూర్తి అయినది మనము త్వరగా శ్రీరాములకు యీవిశేషం తెలియజేయవలెనంచూ గంతులేస్తూ అందరూ తిరుగు ప్రయాణంచేశి కిష్కింధకు చేరి శ్రీరాములను సుగ్రీవుని సందర్శించి సీతను దర్శించిన విశేషాలు చెప్పితాను బయలుదేరినప్పటినుండి అంతవరకు జరిగిన విషయాలన్ని తెలిపి శ్రీరాముడు ఇచ్చిన ముద్రికను సీతాదేవికి ఇచ్చి సీతాదేవి ఇచ్చిన శిరోరత్నాన్ని శ్రీరామునికి సమర్పించగా సీతను చూచినట్లుగా శ్రీరాముడు దానిని తన హృదయానికి హత్తుకొని కన్నీళ్ళతో విశేషంగా బాధపడి అన్ని విశేషాలు సీతాదేవి చెప్పిన విశేషాలు మరీమరీ అడిగి తెలుసుకున్నాడు ఆంజనేయునితో ఆంజనేయా ఇంత సంతోష వార్త చెప్పిన నీకు నేనేమి ఇవ్వగలనంటూ ఆంజనేయుని గాఢా లింగనం చేసుకున్నాడు యీగాఢా లింగనం ఒక్క సీతాదేవికే

తప్ప ఎవరికీ దక్కని యీగాఢాలింగనం యీఆంజనేయునికి మాత్రమే దక్కింది ఆంజనేయుడు రామచంద్రా ఇంకో ముఖ్యమైనమాట రావణుడు సీతాదేవికి రెండునెలలు గడువిచ్చినాడట ఆగడువులోగా వచ్చినన్నురక్షించకపోతే నేను ప్రాణత్యాగం చేస్తానన్నదని చెప్పగా సుగ్రీవుడు హనుమా భయమేమీలేదు తొందరలోనే మనకపి సైన్యంతో లంగానగరంపై దండయాత్రకు ప్రయాణానికి మనం సంసిద్ధం కావాలన్నాడు.

## యుద్ధకాండ

ఆంజనేయాలంకానగరములోని విశేషాలు తెల్పుమనగా స్వామీ లంకానగరము చాలాశక్తి వంతులైన సైనికులచే రక్షింపబడుచున్నది ఆలంకానగరంలో అందరూ మంచి విద్యావంతులే అందరి ఇండ్లలో ప్రతిరోజూ హెూమాలు

### లంకానగర విశేషాలు శ్రీరాములు హనుమతో తెలుసుకొనుట

చేయుచుందురు రావణుని సంపద ఐశ్వర్యము భోగాలు చెప్పతరముకానివి రావణుని దగ్గెరలెక్కలేనంత మంది సైనికులు బలపరాక్రమవంతులు కలరు ఆలంకానగరము శత్రువులకు దుర్భేద్యమైనది అయినా అన్నివున్నా అందులో నున్నవారందరికీ సత్యము శౌచము దయాగుణములుండవు వారందరూ మాయా విద్యలు బాగుగా తెలిసినవారే అని హనుమతెల్పగా

ఆంజనేయా వారికెన్నివిద్యలు ఎన్నిమాయలున్నా ఎంత బలమున్నా దయాశాంతి శౌచములు లేనివార్కి ఆవేద ఫలితములు లభించవు మన చేతిలో తప్పక సంహరింప బడుదురు అని శ్రీరాముడు తెల్పగా శ్రీరామునితో ఆంజనేయుడు రామచంద్రా మనకు ప్రథమ సమస్య సముద్రం దాటడమే సముద్రం దాటినామంటే లంకా నగరాన్ని జయించడం పెద్ద పనేమీ కాదు అని చెప్పెను అందుకు రాముడు ముందు మనం సముద్రం చెంతకు చేరాలి అన్నీ శుభశకునాలు గోచరించుచున్నవి ఉత్తరదాటి హస్తానక్షత్రము వచ్చినది మనమిప్పుడే ప్రయాణంచేయాలి అనగానే

జైశ్రీరామచంద్రునకు అంటూ ప్రయాణానికి సిద్ధమై శ్రీరామచంద్రుని తన భుజముపై ఎత్తుకొనెను ఆంజనేయుడు అంగదుడు లక్ష్మణుని భుజముపై ఎత్తుకొనెను జయజయ శ్రీరామా అంటూవానర సైన్యం పెద్ద సమూహంగా క్రమశిక్షణతో ప్రయాణం సాగిస్తున్నారు రామచంద్రుడు వానర సమూహము దుముకుచూ పరుగెత్తుతూ ఒకరి భజము మీది నుండి ఇంకొకరి భజముపై గెంతుతూ కాయలూ పండ్లు తింటూ సముద్రం ఒడ్డుకు చేరుకున్నారు.

## వానరసేనతో శ్రీరాముడు సముద్రం ఒడ్డు చేరుట

వీరు ప్రయాణం చేయునపుడు నదులు దాటునప్పుడు వీరందరూదిగగానే నదివేగం స్థంభించివీరుదాటిన తర్వాత ప్రవహించెడిది। నగరాలు పట్టణాలు మీదుగా కాకుండా అడవిగుండానే ప్రయాణించి సముద్రం చెంతకు చేరినారు ఆసముద్రం ఎంతో గంభీరంగా అలలతో చాలా గంభీరంగా ఉండెను అప్పుడు శ్రీరాముడు సుగ్రీవునితో మనవానరసైన్యం బాగోగులు శ్రద్దగా జూచుకొనుము. మనమిప్పుడు సముద్రందాటే విషయమై ఆలోచించాలి

## లంకలో రావణసభ

అక్కడ లంకలో లంకానగరానికి హనుమంతుడు రావడము రాక్షసులను అందులో ప్రముఖులను చాలామందిని సంహరించడంతో పాటు లంకా దహనంచేశి పోవడం తర్వాత అందరినీ సమావేశం చేశి రావణుడు అందరి సలహాలూ తీసుకుంటున్నాడు అప్పుడు మొట్టమొదట రావణుడు మాట్లాడుతూ ప్రియమైన మిత్రులారా బంధువులారా అరురోజుల క్రితం ఒక కోతిలంకానగం ప్రవేశించి చాలా మందిని సంహరించి లంకానగరాన్నిదహించి పోయినది యీ కోతివెళ్ళి శ్రీరామునకీ విషయం తెల్పగా అతడు తన వానర సమూహంతో వస్తున్నాడని సముద్రం ఒడ్డుకు చేరినాడని తెలిసిందని ముఖ్యులైన మంత్రులతో మిత్రులతో

తెల్పెను ఆసభకు కుంభకర్ణుడు విభీషణుడు కూడావచ్చిరి.

అప్పుడు ప్రహస్తుడు రావణునితో మహారాజామీకెందుకు యీఅనుమానం కలిగినది అప్పుడు ఆవానరంవచ్చినప్పుడు మేము అశ్రద్దగా అలక్ష్యంగా ఉండుటచే అతడు మనవారలను సంహరించి వెళ్ళినాడు మనముజాగ్రత్తగా ఉండి ఉంటే అలా జరిగేదికాదు అనెను తర్వాత వజ్రదంష్ట్రుడు మహెూదరుడు మహా పార్శ్వుడు నికుంభుడు కుంభుడు కుంభకర్ణుని పుత్రుడు అందరూ మనకే జయము మనదగ్గెర అనేకమయినదివ్యా యుధాలు శస్త్రాలు ఫిరంగులు సమృద్ధిగా ఉన్నవి ఇంద్రాది అష్టదిక్పాలకులు ఆశ్రీరామకితోడై వచ్చినామనమే జయిస్తామని తెల్పుతుండగా ఇంద్రజిత్తుతండ్రీ మీరెందుకు ఆలోచిస్తారు నేను ఒక్కడినే వారందరినీ ఓడిస్తాను మీరు నిర్భయంగా ఉండమనిచెప్పెను అప్పుడు చివరిగా విభీషణుడు అన్నకు నమస్కరించి అన్నగారూ మీరు తండ్రితో సమానులు వీరందరూ చేప్పేమాటలన్ని నిన్ను నష్టకష్టాలుపాలు చేయడం తప్పమేలుచేశే వాక్యాలు కావుఇవి నేను నీకుమేలు కోరిచెబుతున్నాను. నామాట వినండి శ్రీరాముడు సామాన్యుడు కాదు నాకు గురువయిననారదుడు తెల్పగా విన్నాను శ్రీరాముడు కారణ జన్ముడు అంతెందుకు వాలి నిన్నుచంకలో ఇరికించుకొని సప్తసముద్రాలలో ముంచి తేల్చిన వాలిని ఒకే ఒక్క బాణంతో కూల్చినాడు తర్వాత నిన్ను అవలీలగా ఓడించిన కార్తవీర్యార్జునుని సంహరించిన పరుశురామున్ని భంగపరచిన శ్రీరాముని సామాన్యునిగా ఎట్లు తలంచుతున్నావు ప్రభువుకు మంచి సలహా ఇచ్చువాడే నీతి పరుడుకాని లేని దర్పాలు చెప్పినిన్నుకష్టాలకు గురిచేయు సలహాలకంటే సత్యము ధర్మము యధార్థముగా తెల్పుట మంచిదని తెలుపుచున్నాను. యీ నామాటలు నీకు నచ్చకుండిననన్ను, క్షమించవలసిందిగా ప్రార్థిస్తున్నానంటూ పాదాలకు నమస్కరించగా అగ్రహెూదగ్నుడైన రావణుడు. విభీషణుని శిరముపైతన్నెను మూర్ఖుడా అసలునిన్నెవరు పిలిచారు సభకు వచ్చినావు పో పెద్దాచిన్నాతారతమ్యం లేకుండనన్నే అపేక్షిస్తావా నీకు తెలిశిన యీశ్రీరంగ నీతులు నాకు తెలియవా

మూర్ఖుడా. నీవు నాకు ముఖంచూపించకు నీకు ఎవరు దిక్కోవారిని ఆశ్రయించు అంటూ సభలో అవమానంచేశి సభవెడలిపొమ్మన్నాడు రావణుడు లంకలో విశేషాలిట్లుండగా శ్రీరాములు వానరసైన్యం సముద్రం ఒడ్డుకు చేరినారు ఇప్పుడు యీమహావానరసైన్యంతో సముద్రం దాటడమెలాగని ఆలోచిస్తూ శ్రీరాముడు సముద్రుణ్ని ప్రార్థించిన మనకు మార్గం ఇవ్వవచ్చునని ఆలోచించుచుండగా విభీషణుడు ఆకాశమార్గంలో వచ్చి తనకు అత్యంత ముఖ్యులైన నలువురు మంత్రులతో కలసి వచ్చి తన సమస్యలు తననురావణుడు రాజ్యంవదలివెళ్ళ మనడముతో పాటు ఇంకో మంచి మాటకూడా చెప్పినాడు చావు సమీపించినవానికి మందులు రుచింపనట్లు రావణునకు పరమ భాగవతోత్తముడైన విభీషణుని వాక్కులు రుచించలేదు, కామము క్రోధము. లోభము, మోహము మదము మాశ్చర్యము అసూయ దొంగతనము పిసినిగొట్టుతనము, డంబము, అహంకారము, అన్యాయము నింద మూర్ఖత్వము పరాభవము రాగము ద్వేషము అశుభము అనాచారము శ్రుతిద్వేషము బ్రాహ్మణ ద్వేషము ఇవి అన్నియు రావణుని ఆశ్రయించినవి ఇవి ఉన్నచోట నిక ఉండరాదని తన నల్గురు మంత్రులతో కలశి ఆకాశమార్గానవచ్చి శ్రీరామచంద్రునితో రామచంద్రానేను పరమ దుర్మార్గుడు లోకకంటకుడైన రావణుని తమ్ముడను విభీషణుడను వాడను రావణునికి అనేక విధాల ధర్మముల చెప్పితిని సీతాదేవిని మీకు అప్పగించమని తెల్పితిని నామాటలు వినకపోగా నాశిరసుపై తన్నినన్నుయీ రాజ్యము వదలిపొమ్మని ఆజ్ఞాపించెను పైగా నాశత్రువురాముని ఆశ్రయించమని మంచిమాటచెప్పినాడు నేను మిమ్ముశరణు వేడుచున్నాను మీరు కరుణామయులని తెలసిమిమ్ముల శరణువేడుటకై వచ్చితిని అని చెప్పి ఆకాశమునుండి దిగి శ్రీరాముని పాదములపై బడెను అపుడు శ్రీరాముడు సుగ్రీవునివై పుజూచెను సుగ్రీవుడు స్వామీరామచంద్రా వీరిని నమ్మరాదు ఇతడు రావణుని తమ్ముడు ఇతడు మనబలములను చూచుటకు మనరహస్యాలు అక్కడ తెల్పుటకై వచ్చిన వాడైయుండవచ్చును మీరుసెలవిస్తే

వీనినిపుడే సంహరిస్తామనగా అప్పుడు శ్రీరాముడు సుగ్రీవామనం అప్పుడే తొందరపడి నిర్ణయంతీసుకోరాదు నీకంటే ముందు లంకకు పోయివచ్చిన ఆంజనేయుడు ఉన్నాడు కదా అతనిని అడిగి సలహా తీసుకోవడం మంచిదని అంజనేయుని వంక చూడగా ఆంజనేయుడు ఇతడు మనల ఏమీచేయలేడు అవసరమయితే ఇతనిని మనం ఎప్పుడైనా, శిక్షించగలం, కాని ఆనాడు లంకలో రావణుడు, నన్ను సంహరిస్తానంటూ ఖడ్గం తీసుకొని నాపైకి రాగా ఇతడే నివారింపచేశెను కనుక ఇతని వలన మనకు ప్రమాదమేమీ జరుగదనే, నానమ్మకమనెను ఆమాటకు శ్రీరాముడు ఆంజనేయా నీవువెళ్ళి సముద్రంలో నీళ్ళుతెమ్ము ఇతనికి లంకా రాజ్యపట్టాభిషేకం చేస్తాననెను అందకు సుగ్రీవుడు అదేమి స్వామీ మనం లంకానగరం చేరలేదు లంకను జయించలేదు రావణ సంహారం చేయలేదు అప్పుడే విభీషణునకు పట్టాభిషేకం చేస్తున్నారు ప్రభూ అంతేగాక రావణడు వచ్చి శరణువేడితే ఎట్లనగా ఆరావణునకు అంత మంచి బుద్ధి పుట్టి శరణువేడిన అతని లంక అతని కిచ్చి ఇతనికి నా అయోధ్యానగరాన్నే ఇతనికిచ్చి నేను మరల అరణ్య వాసాలకు వెళ్ళుతాననెను అని ఓ విభీషణా పంచభూతాల సాక్షిగా అష్టదిక్పాలకుల సాక్షిగా నీకు లంకారాజ్యపట్టాభిషేకం చేయుచున్నానని పట్టాభిషేకం చేశి. మిత్రమా నీవుమా సోదరులలో నీవూ ఒక సోదరుడవని  అతనిని కౌగలించుకొనెను. విబీషణా మీలంకానగర విశేషాలు గూర్చి తెల్పుమనగా రామచంద్రామాలంకా నగరము అనేక మయిన శత్రుదుర్భేద్యములైన కోట బురుజులతోడను గొప్ప అగడ్తలతోను విశేషమైన బలపరాక్రమవంతులైన సైనిలకులతో కూడినదియు అష్టదిక్పాలకులు మా అన్నగారిచేతిలో ఓడి మాలంకా నగరంలో ఊడిగములు చేయుచుందురు నవగ్రహాలను మెట్లగా వేసుకొని సింహాసనముపై కెక్కును రావణుడు ఎన్ని ఉ ఒడినా అధర్మపరుడు కనుక మీచేతిలో హతుడగును  అందుకు సందేహములేదు రామచంద్రాయని చెప్పెను తర్వాత సముద్రున్ని గురించి ప్రార్థన చేశాడు

శ్రీరామచంద్రుడు కాని సముద్రునిలో స్పందనరాలేదు శ్రీరాముడు కోపంతో లక్ష్మణానాధనుర్బాణాలు ఇటుతెమ్ము యీసముద్రం అహంకారంతో నాప్రార్థనకు స్పందించుటలేదు. దీని అహంకారానికి తగిన శిక్షఅనుభవిస్తాడు అంటూ ధనస్సుతీసుకొని యీ సముద్రాన్నంతా ఇంకిపోయేటట్లు చేస్తానంటూ బ్రహ్మాస్త్రాన్ని ధనస్సుకు సంధించేసరికి సముద్రుడు గడగడలాడుతూ పూలమాలతో వచ్చిరామచంద్రా క్షమించు జడ స్వభావులపై మీరాగ్రహించిన మమ్ము రక్షించేవారెవరు రామచంద్రా మీకు నేను మార్గం ఇవ్వలేను కాని మీసైనికులలో నలుడు నీలుడు అనుసోదరులు కలరు వారు బాల్యంలో పూజావస్తువులు విగ్రహాలను సాలగ్రామాలను వారి ఇంటిలో పెరటిలో ఉండేబావిలో వేశేవారు. వారిపనులకు విసుగువచ్చివారి తండ్రివీరునీటిలో ఏవస్తువువేశినా అవి నీటిలో తేలి ఉండుగాకయని శపించాడు కనుక మీదగ్గర మహాసైన్యం ఉందిగనుక రాళ్ళు వృక్షాలు గుండ్లు బండలు తెచ్చివారికిచ్చి వారి చేతినుండి సముద్రంలో వేయించండి అవి తేలుతూ ఉండును గనుక ఆపనిచేయండి ఆవిధంగా సేతువుని నిర్మించుకొని దానిపై లంకానగరానికి చేరండి అని సలహా ఇచ్చాడు సముద్రుడు అదే విధంగానే చేస్తామని శ్రీరాముడు చెప్పెను మంచి ముహూర్తంలో సేతువు కట్టే ప్రయత్నం చేశారు.

## సముద్రంపై సేతువు కట్టుట

ఆశేతువుకట్టునప్పుడు గుండ్లు బండలు తెచ్చి వేస్తున్నారుకాని అందులో వేశినవి నీళ్ళపై తేలి యాడుతో కొట్టుకొనిపోవుచుండెను. ఆవిషయం శ్రీరామునికి తెల్పగా వేశేప్రతి గుండుపై బండపై “రా” మ, అని వ్రాశివేయమని చెప్పెను అట్లు రామ అనివ్రాశివేయగా ఒకదానికొకటి అతుక్కుంటున్నవి కాని జతలు జతలుగా కొట్టుకొని పోవుచుండెను అప్పుడు శ్రీరాముడు సేతువు కట్టునప్పుడు రా, కు, మా, ను మాకు, రాను, అక్షారాలతో ఉన్న గుండ్లను అతికించమనెను అప్పుడు

ఒకదానికి ఒకటి అతుకుకొనుచుండెను. గాని ఆతొలుకుల వేగానికి వంతెన ఎగిరెగిరి పడుచుండెను ఆవిషయం గ్రహించిన శ్రీరాముడు సముద్రుడా ఆగుము తొలుకులు లేకుండ ఉండుము అనెను వీరుసేతువు కట్టే ప్రదేశంలో తొలుకులు లేకుండా నిర్మలంగా చెరువులో నీళ్ళవలె ప్రశాంతంగా ఉండెను యీ సత్యాన్ని తొలుకులు లేకుండ ఉండడము వేశిన రాళ్ళుతేలి ఉండడము ఇప్పటికే అక్కడ చూడవచ్చు రామేశ్వరం యాత్రకు వెళ్ళినవారికి ఆసేతువుకు కట్టిన శిలలను తెచ్చివాటిని ముక్కలుగా చేశియాత్రికులకు, ఆమ్ముచుందురు అవియిక్కడికి తెచ్చి నీళ్ళలోవేశి వారి బంధుమిత్రులకంతా చూపుదురు ఆదృశ్యాన్ని నేను కూడా చూడడం జరిగింది ఆశేతువు ఇప్పటికి ఉన్నది. ఆశేతువును పగలగొట్టి ఓడలకు షీమర్లకు అనువుగా చేయాలని కొందరు చారిత్రాత్మకమైన యీకట్టడాన్ని కూల్చరాదని కొందరూ వాదోపవాదాలు చేసి శేతువును భిన్నం చేయడం విరమించుకోవడం జరిగింది యీవిధంగా వారిధి నిర్మాణంచేయుచుండగా ఒక ఉడుత తానూ వారధినిర్మాణంలో సహాయం చేయాలని నీళ్ళలోమునిగి ఇసుకలో దొర్లి వచ్చి ఆరాళ్ళసందులలో ఇసుక దులుపుతూ తానూ తన, శక్తికి తగినట్లుగా సేవ చేయుచుండగా ఆదృశ్యము చూచిన శ్రీరాముడు ముద్దుగా దాని వీపుమీద తన మూడువ్రేళ్ళతో, దూవగా ఆవేళ్ళగుర్తులు ఆ ఉడుత వీపుపై మూడుగెర్రెలు ఏర్పడినవి ఆనాటి గుర్తులు ఉడుతలకు యీనాటికీ ఉన్నవి ఆవిధంగా సేతువు నిర్మాణం జరుగుచుండగా అన్నీరాళ్ళు తేలుచున్నవి కదా, నేను రాయివేసిన తేలునా లేదాయని అనుమానంతో శ్రీరాముడు ఓరాయి సముద్రంలో వేశెను ఆరాయివెంటనే మునిగిపోయెను యీదృశ్యం ఎవరైనా చూశిరేమోనని ప్రక్కలకు చూడగా హనుమంతుడు ప్రభూరామచంద్రా మీచేతిలో రాయి నీళ్ళలో మునిగిపోయిన సంగతి నేను చూచితినంటాడు, హనుమా ఎవరికీ చెప్పవద్దెనెను, శ్రీరాముడు. లేదు ప్రభూ అందరికీ చెబుతాను ప్రభూ మీచేతిలోనుండి జారి మీకు దూరమైన వారందరు కూడా ఆరాయివలె సంసారసముద్రంలోపడి

మునిగిపోకుందురా, ప్రభూ అనెను.

## శ్రీరాముడు శివప్రతిష్ఠాకార్యక్రమం చేయుట

ఆవిధంగా సేతునిర్మాణం రోజుకు 6మైళ్ళు 7మైళ్ళు దూరంతయారగు చుండగా శ్రీరామునికి ఒక ఆలోచన కల్గిందట రావణుడు మహత్తరమైన శివభక్తుడు ప్రతిరోజు 9కోట్ల శివాలయాలలోతొమ్మిదికోట్ల రావణులై చమకనమకాలతో రుద్రాభిషేకం చేసే ఉత్తమ శివభక్తుడు అతనిని నేను జయించాలంటేనేనూ శివభక్తుణ్ణి కావాలి యీస్థలంలో యీసముద్రం ఒడ్డున శివప్రతిష్ట చేయాలని సంకల్పించి ఆంజనేయుని పిలిచి ఆంజనేయా యీపవిత్ర స్థలంలో శివప్రతిష్టచేయాలను కున్నాను నీవు కాశీనగరం వెళ్ళి శివలింగాన్ని తీసుకరావలయును అనగా అలాగే స్వామీ అంటూ తెల్లవారే లోపల శివలింగం తెచ్చినాడు ఆంజనేయుడు అప్పుడు పురోహితులుగా సప్తర్షులనుస్మరించగా సప్తర్షులు వచ్చి ఏమిరామచంద్రా నీవు మమ్ములస్మరించుట కేమి విశేషమని అడుగగా అప్పుడు శ్రీరాముడు వారందరికీ నమస్కరించి మహానుభావులారా। రావణుడు మహాశివ భక్తుడు ఆతనిని జయించాలంటే నేనూ శివభక్తుణ్ణి కావాలని కోరిక కలిగింది ఆశివప్రతిష్టా కార్యక్రమం మీరు జరిపించాలి అని సప్తర్షులను శ్రీరాములు కోరగా, సప్తర్షులు రామచంద్రా మాకు వైష్ణవ ఆగమంలు తెలుసుగాని శైవాగమములు మాకు తెలియవే అనగా అదేమిస్వామీ మహామహులు సృష్టికి ప్రతి సృష్టిచేయు సమర్థులు మీకే తెలియదంటే యీపని ఇంకెవరు చేయగలరని అడుగ, లేకేమి శివభక్తాగ్రగణ్యుడు రావణుడు ఉన్నాడు కదా! ఆ తనిని ఆహ్వానించు నీకోర్కెనెరవేరు తుందనగా అది ఎలాసాధ్యము అతడు నాకు శత్రువుకదా. అతడెట్లు వచ్చుననగా రామచంద్రా ఆ, ఆలోచన లేమీ చేయవద్దు నీవు రావణున్ని ఆహ్వానం చేయుము అతడు వచ్చిన మనకార్యక్రమం మనపని నెరవేరును ఇటులైన ఒకలాభం

అతడు రాకుండిన మనకురెండు లాభాలు అనితెల్పిరి సప్తర్షులు, అప్పుడు శ్రీరాములు అదేమిస్వామీ అతడు వచ్చిన ఒకలాభంరాకుండిన రెండు లాభాలంటరి, అదెట్లు స్వామీ అని అడుగ, రామచంద్రాతాను శివభక్తుడైయుండి శివ ప్రతిష్టకురాకుండిన అతడు శివద్రోహి అవుతాడు శివద్రోహపాపం వలన అతడు తొందరగా మనచేతిలో హతుడౌతాడు వచ్చినచో మనకార్యక్రమం నెరవేరుతుంది ఎలాగైనా మంచిదే కనుక రావణునకు ఆహ్వానం పంపమని తెల్పినారు సప్తర్షులు. అంతేకాకుండ ఆకార్యక్రమం పూర్తి అయ్యేవరకు మేము కూడ ఇక్కడే ఉంటాము అని తెల్పినారు సప్తర్షులు ఇక్కడ యీప్రదేశం కూడా చాలామంచిగా ఉన్నదనిరి సప్తర్షులు ఇకరావణున్ని ఆహ్వానం చేయుటకు ఎవరు సరిపోతారని ఆలోచించి ఆంజనేయా మార్గం లంకానగరము అడ్రసు నీకు బాగాతెలుసు యీరోజు తెల్లవారు ఝాముననే శివప్రతిష్టకు ముహూర్తంగనుక నీవు వెళ్ళి రావణున్ని మన ప్రతిష్ట నిర్వహించుటకు రావలశిందిగా శ్రీరాముడు ఆహ్వానం చేసినాడని తెల్పి అతనిని ఆహ్వానించుటకు లంకానగరానికి పోయిరావలసిందిగా తెల్పెను అలాగే ప్రభూ పోయి రావణున్ని ఆహ్వానంచేసి వచ్చెదననగా, శివప్రతిష్టకు తగిన వస్తు సంభారాలు కూడా తీసుకొని రమ్మనిచెప్పెను సరేలెమ్మని శ్రీరామునకు నమస్కరించిరివ్వున పైకెగిరి వెళ్ళెను ఆంజనేయుడు రామబాణంవలె ఆకాశమార్గంలో వెళ్ళిలంకానగరంలో రావణుని అంతఃపురం చేరి రావణుని తట్టిలేపెను రావణుడు కండ్లు తెరచి ఎవరు నీవవెను నేను రామ దూతను ఆంజనేయుణ్ణి యేమి యీరాత్రికాలంలో నాశయనాగారంలోనికి ఎలా రాగలిగావు సరే వచ్చిన పని తెల్పమనగా యీతెల్లవారుఝామున నాల్గుగంటలకు మాప్రభువు శ్రీరామచంద్రుడు శివప్రతిష్టాకార్యక్రమంచేయ తలంచినాడు ఆకార్యక్రమంనకు మీరు వచ్చినెరవేర్చవలెననిమిమ్ము ఆహ్వానించుటకు వచ్చినాను ఆప్రతిష్టా కార్యక్రమానికి కావలసిన వస్తుసంభారాలన్నీ మీరే తీసుకొని రావలయునట అని తెల్పగా సరే అలాగే ఇపుడే ప్రయాణం చేస్తాను నీసంగతి

ఎట్లనగా  నాసంగతి నేను ఏదో విధంగా వస్తాను మీరుసరైనటయానికి మీరు చేరండని చెప్పగా సరేనంటాడు రావణుడు ఆమాట చెప్పి తిరిగి అదేవేగంగా శ్రీరాముని చెంతకుచేరి రావణునితో మాట్లాడిన సంగతి రావణుడు వస్తున్న సంగతి తెల్పినాడు ఆంజనేయుడు, అప్పుడు శ్రీరాముడు వానరసభనుద్ధేశించి ఇలా చెప్పినాడు. మిత్రులారా ఇప్పుడు రావణుడు వస్తున్నాడు అతడు మనకు శత్రువని అతడే సీతాదేవిని అపహరించినవాడని అతని మీదికే మనం యుద్ధానికి పోతున్నామనే దృష్టితో అతనిని చూడరాదు అతనిని శివప్రతిష్టానిర్వాహకుడైన పురోహితునిగానే మనం చూడాలని అందరికీ తెల్పగా అలాగే స్వామీ, మీరు ఎలాచెబితే అలానే చేస్తామన్నారు విభీషణ సుగ్రీవ జాంబవంతలు మొదలగు వారందరున్నూ అంతలోననే ఆకాశమార్గం ద్వారా శివ స్వరూపుడుగా పురోహితునిగా సదాచార సంపన్నునిగా చక్కనివేషధారణలో శ్రీరాముడు ఉన్న ప్రదేశానికి రావణుడు రాగానే శ్రీరాముడు ఎదురేగి నమస్కరించి గౌరవంగా తీసుకవచ్చి ఒక ఎత్తైన వేదికపై కూర్చుండపెట్టెను అప్పుడు రావణునకు శ్రీరామునకు చక్కని సంభాషణ జరిగింది ఆసంభాషణ వారి మాటలలోనే విందాము.

రావణుడు: రామ చంద్రా శివప్రతిష్టా కార్యక్రమంఫలాపేక్షతో చేస్తున్నావా ఫలాపేక్షరహితంగా చేస్తున్నావా

శ్రీరాముడు: యీకార్యక్రమంనేను ఫలాపేక్షరహితంగా చేయుడంలేదు ఫలాపేక్షతోనే యీకార్యక్రమం చేయుచున్నాను. అనెను.

రావణుడు: యేఫలాపేక్షతో యీకార్యక్రమం చేయుచున్నావు

శ్రీరాముడు: నాభార్యను అపహరించిన రావణున్ని యుద్ధంలో జయించాలనే కోరికతోనే  యీప్రతిష్టా కార్యక్రమం చేయుచున్నాను.

రావణుడు: సరేమంచిదేకాని నీకు నీతమ్మునికి యజ్ఞయాగాదులు వ్రతాలు చేసే అవకాశమే లేదే ఎందుకనగా భార్యా విహీనుడు

యజ్ఞయాగాదులు లాంటివి వ్రతాలు చేయవీలులేదే అనెను.

శ్రీరాముడు: ఆవిషయం నాకు కూడా తెలుసును అయి నా భార్యలేనప్పుడు భార్యధరించిన వస్త్రం ధరించి భర్తచేయవచ్చుననియు, భర్త దగ్గెరలేనప్పుడు భార్య, భర్త ధరించన వస్త్రం ధరించి భార్య చేయవచ్చుననియు శాస్త్రంవున్నది కనుక నా భార్య ధరించిన వస్త్రం ధరించి యీకార్యక్రమం జరుపదలంచుకున్నాను. అని శ్రీరాముడు తెల్పగా

రావణుడు: ఆవిధంగా నీభార్య ధరించిన వస్త్రం ధరించి యజ్ఞం చేయడానికి అలాంటి దేమీ నీచెంతలేదే

శ్రీరాముడు: లేకేమి రావణుడు నాభార్యను అహరించుక పోవునపుడు పైటచెరగుచింపి నగలు మూటగట్టి క్రిందపడవేశినది ఆనగలు ఆవస్త్రము నాదగ్గెరనున్నది అదిధరించి యీప్రతిష్ట కార్యక్రమం చేస్తాను అనగా.

రావణుడు: సరే నీవు యీప్రతిష్టా కార్యక్రమంచేయవచ్చునుకాని యీకార్యక్రమం జరిపినందుకు సంభావనయేమివ్వదలంచుకున్నావని అడుగగా

శ్రీరాములు: తప్పక ఇస్తాను కాని ఇప్పుడు కాదు తర్వాత ఇస్తాను ఇంత వరకు ఎవ్వరూ ఇవ్వనటు వంటిది ఇవ్వలేనటువంటి సంభావన ఇస్తాననగా

రావణుడు: సంతోషిస్తూ చాలా సంతోషం నేనూ అదే కోరుకుంటున్నాను మీరు అదే ఇస్తానంటున్నారు అంతకన్నా భాగ్యం ఇంకేమి కావలెనని యీవిధంగా వారిరువురు సంభాషణలు పూర్తి అయిన తర్వాత సప్తర్షుల సమక్షంలో శాస్త్రోక్తంగా ప్రతిష్టా కార్యక్రమం జయప్రదంగా నెరవేరెను యీకార్యక్రమం పూర్తి అయిన తర్వాత శ్రీరాముడు ఆపురోహితుడైన రావణునకు నమస్కరించగా

రావణుడు విజయోస్తు అంటూ ఆశీర్వదిస్తాడు యీచరిత్ర వాల్మీకి రామాయణంలో లేనిది యేదీ చెప్పరాదనే నియమమేమీలేదు. యీవిశేషాలు "రామేశ్వర స్థల పురాణంలో గలదు మరియు శ్రీప్రభుదత్త బ్రహ్మచారిగారి భాగవతంలోనూ వ్రాశినాడు యీవిషయాన్ని శ్రీరామశరణ్ బిరుదుబొందిన శ్రీకుందుర్తి వెంకటనరసయ్యగారు వారి శ్రీరామకథా మృతంలోనూ వ్రాయడం జరిగింది యీమహాను భావుడు శ్రీరామనామజపంతో బియ్యపుగింజలు సేకరించివాటిని మాత్రమే ఆహారంగా సేవించేవాడు ఆమహాను భావుడు వారి శిష్యపుత్రునకు క్యాన్సరు వ్యాధి వచ్చినది డాక్టర్లు ఇతడు బ్రతుకడని చెప్పినారు యీవిషయాన్ని యీశ్రీరామచరణ్‌గార్కి తెల్పివారి పాదములపై పడి దుఃఖించగా ఫరవాలేదు లేండి మీదశరథునకు నా ఆయుస్సునిస్తానని చెప్పగా ఏదో మాతృప్తి కొరకై అంటున్నాడు స్వామిగారు అనుకున్నారు శిష్యులు ఆరాత్రి అంతాలెటరు వ్రాశిపెట్టి, నాయీ శరీరాన్ని దహనం చేయవలశినదని తర్వాత శల్యాలను సమాధిచేయవలశినదని తెల్పిరాత్రిదేహాన్ని వదలినాడు యీమహాను భావుడు ఇక్కడదేహం వదలగానే కాన్సర్‌తో సీరియస్‌గా ఉన్నవ్యక్తి ఆరోగ్యవంతుడైనాడు ఆవ్యక్తిని ఆదశరథున్ని ఆదశరథుని తల్లితండ్రులను నేనూ చూడడం జరిగింది వీరిది బుద్దాం, గుంటూరు జిల్లా రామాయణం ఎంతో పవిత్రమైనది ఎన్నో వేల మంది రామాయణాలను వ్రాశినారు ఎందరు వ్రాసినా ఎంత వ్రాసినా అది అసంపూర్ణమే ఆవిధంగా శివప్రతిష్టా కార్యక్రమము పూర్తి అయిన తర్వాత సప్తర్షులు శ్రీరాముని ఆశీర్వదించి వారి వారి నివాసాలకు వెళ్ళినారు సేతునిర్మాణం

బ్రహ్మాండమైనవేగంగా వైభవంగా సాగుతుంది.

ఆసమయంలో రావణుని మంత్రులు శుకసారణులను వారిని పిల్చి మీరు ఇరువురు ఇంతకు మునువు పక్షుల రూపంలో వెళ్ళి సుగ్రీవునికి శ్రీరామునకు మిత్రభేదం కల్పించ ప్రయత్నం చేశి వారి చేతికి చిక్కి వారిచేత హింసింపబడి చావుతప్పించుకొని వచ్చినారు యిప్పుడు మీరు కూడా వానరరూపములు ధరించి వారితో కలశి వారివారి బలాలు వారివిశేషాలు తెలుసుకొనిరండని చెప్పిపంపెను.

## శుక సారణులు వానరరూపములతో రామదండులో సంచరించుట

శుకసారుణులు వానరరూపములతో వానరులతో కలశి తిరుగుతూ వారి వారిబలపరాక్రమాలు విభీషణు విశేషాలు సుగ్రీవుని సైనిక బలము శ్రీరామునికి సుగ్రీవుకి ఉన్న మంచి తనం గౌరవం పరీక్షిస్తూ ఉండగా యీవానరులెవ్వరూ వారిని గుర్తించలేదుకాని ఆవిద్యలు తెలిసిన విభీషణుడు వారిని గుర్తించాడు గుర్తించి ఇద్దరినీ పట్టుకొని శ్రీరాముని చెంతకు వారిని తీసుకొనివచ్చెను వారిని వానరులు చుట్టు ముట్టి అందరూ కొట్టు చుండగా శ్రీరాములు వారందరినీ వారించి ఎవరు మీరు ఎందుకు వచ్చినారని అడుగగా స్వామీ రామచంద్ర ప్రభూ, మా ప్రభువు రావణుడు పంపగా వచ్చిన వారము మీబలపరాక్రమాలు తెలుసుకరమ్మని పంపగా వచ్చినాము ప్రభూ అంటూ వేడుకోగా వదలండి వారినేమీ అనవద్దు చూడంది, బాగా చూడండి మీరింక చూడవలసినవి తెలుసుకోదగినవి యేమన్నా ఉంటే తెల్పండి మీకు విభీషణుడు చూపించగలడు చూడండి చూసి మీ ప్రభువుకు చెప్పండి మీలంకా నగర కోటలు బురుజులతో సహా భస్మంకాక తప్పదని తెల్పుడు నాభార్యను అపహరించిన పాపం పండిందని చెప్పండి తానే గాక తన వంశమంతా నాశనంగాక తప్పదని చెప్పండి వారిని వదలి పెట్టండని చెప్పగానే వారు శ్రీరామునకు

నమస్కరించి ఆకాశానికెగిరి లంకకు వెళ్ళిరి వెళ్ళి రావణాసురునితో ప్రభూ ఆవానరసైన్యం బలపరాక్రమాలు వర్ణించనలవికాదు మహారాజా ఆంజనేయుడు వారి బలపరాక్రమాలు తెలసుగా, సుగ్రీవుడు వారికేమీ తీసుపోడువాలి పుత్రడు అంగదుడు వారి సమానుడే, తర్వాత కేసరి ఆంజనేయుని తండ్రి మహాపరాక్రమవంతుడు, ఆంజనేయుని గురించి మనమెరింగిన విషయమే ఒకే ఒక్కడు వచ్చి మనలంకా నగరాన్ని గడగడలాడించి వెళ్ళినాడు, వానరులందరూ ఎప్పుడులంకా నగరంలో దూకాలనా ఎప్పుడు రాక్షసులతో యుద్ధం చేయాలనా అని తహతహ లాడుతున్నారు ప్రభూ ఒక్క ఆంజనేయుడే వచ్చి లంకాదహనం చేశి ఎందరినో హతమార్చినాడు యిప్పుడు అక్కడ ఉన్నసైనికులు చాలామంది ఆంజనేయునికి సమానులు కలరు మన రాక్షస వంశం సర్వనాశనం కాకమునుపే సీతాదేవిని రామునికి అప్ప చెప్పడం మంచిది మహారాజా అని శుకసారణులు చెప్పగా రావణుడు ఆగ్రహంతో మూర్ఖులారా నా చెంతనే నాశత్రువుల పొగడుతున్నారా మీరు నామేలు కోరువారు కాదు గనుక మీరు నాకు ముఖం చూపించకుడు వెళ్ళిపొండి నా సమక్షంలో నుంచి అని వారిని తిరస్కరించి పంపివేశెను.

యిక్కడ యీశుకసారణుల చరిత్ర కొంత ఉన్నది వీరిరువురు పూర్వము అగశ్త్య మహాముని శిష్యులు ఒక సమయంలో గురువుగారి ఆగ్రహానికి గురై మీరిరువురు రాక్షసులై పోవుదురుగాక అని వారిని అగస్త్యుడు శపించెను అపుడు వారు అగస్త్యుని పాదాలపై బడి క్షమించండి స్వామీ మాకు శాపవిమోచ తెలియజేయండని వేడగా ఎప్పుడైతే మీయజమాని మిమ్ముల తిరస్కరించి మిమ్ముల రాజ్య బహిష్కరణ చేస్తాడో అప్పుడే మీకు శాపవిమోచనమని వరమిచ్చినాడు యీశుకసారణులకు శాపనివృత్తి జరిగి బ్రహ్మణులై మరలా అగస్త్యమహాముని సన్నిధికి వెళ్ళి వారిపాదాలపై బడి ఆయన అనుగ్రహపాత్రులై వారి శిష్యులై

వేదపారాయణ చేస్తూ శేషజీవి తాలుగడుపుచుండిరి.

రావణుడు అత్యవసరసమావేశం యేర్పాటుచేసి శ్రీరాముడు వానరసైన్యంతో లంకానగరం సమీపంలోనున్న వేలాద్రి పర్వతంపై చేరినాడు మనమిప్పుడు చేయవలశిన పని గూర్చి మీసలహాలను కోరుచున్నాననగా అందరూ వారినియుద్ధంలో జయించాలనే మాటేగాని వేరుమాటలు చెప్పలేదు "యధారాజాతథా ప్రజా" అన్నట్లు మూర్ఖుడు అహంకారి ప్రభువైతే మంత్రులు ప్రజలు అలాంటి వారేనన్నట్లు అందరూ రావణునికి అనుకూలంగానే చెప్పినారు కాని కాదని ఈపనిమంచిదికాదని నీవుపొరపాటు చేశినావు సీతను తీసుకవచ్చి పొరపాటు చేశినావు ఆపొరపాటుకు మనరాక్షస వంశంబలికావడం మంచిది కాదనిచెప్పిన వారెవరూలేరు కాని వీరందరి తర్వాత

రావణుని పినతండ్రి మాల్యవంతుడు కల్పించుకొని రాక్షసేశ్వరా ప్రస్తుతం ఇప్పుడు అన్నీ అశుభశకునాలే గోచరించుచున్నవి ప్రభువైన వాడుతన శ్రేయస్సు ఎంత ముఖ్యమో తన ప్రజలక్షేమం కూడా అంతే ముఖ్యంగా చూసుకోవలెను వీరందరూ నిజముగా నీమేలు గోరువారు కాదు మేలు కోరువారెప్పుడూ మంచి మాటలు చెబుతారు కాని చెడుసలహాలు చెప్పరు నీవు ఇప్పుడు అందరి సలహాలను తెలుసుకుంటున్నావే సీతను తెచ్చేటప్పుడు ఎవరితోనైనా ఆలోచించినావా. శ్రీరాముడు సామాన్య మానవుడు కాదు బాల్యంలోననే బాణాసురుడు నీవు కదిలించలేనటువంటి శివ ధనస్సును తేలికగా విరిచివేసినాడు పదునాల్గువేల మందిని ఖరదూషణాదులను శ్రీరాముడు ఒక్కడే ఒక ఘడియలో హతమార్చలేదా యీపనులెవ్వరైనా చేయగలరా రావణా ఇంకో ముఖ్యవిషయం నీవు బ్రహ్మను వరాలు కోరునప్పుడు నరవానరులతో తప్ప ఎవరితోనూ మరణంలేకుండ వరం కోరినావు ఇప్పుడు వచ్చిన వారూ నరవానరులే ఎందుకోనాకు భయంగానూ అను మానంగాను ఉన్నది కనుక నాసలహా పాటించి సీతాదేవిని అప్పచెప్పి వారితో

సంధిచేసుకోవడం మంచిది అవసరమైనప్పుడు సంధిచేసుకోవడం తప్పేమీకాదు అంటూ మాల్యవంతుడు తెల్పగా దుష్టుడగు రావణుడు మాల్యవంతుని మాట తిరస్కరిస్తూ నీవు పెద్ద వాడవయ్యు శత్రుపక్షము వారిని పొగడుచున్నావు నేను సీతను కోరితెచ్చితిని ఇప్పుడు నేను సీతను వారికి తిరిగి అప్పగించిన నాపౌరుషము నాబలపరాక్రమాలే వ్యైనట్లు నేను దేవదానవగంధర్వయక్షకిన్నర కింపురుషులాదిగాగల సమస్తలోకాలను జయించిన నేను సామాన్యమానవులకు భయపడి సంధిచేసుకోవలయునా సీతను వారికి అప్పజెప్పవలయునా. అది ఎన్నడూ జరుగని పని వారందరూ అగ్నిలోపడుమిడుతల చందంబున నాబాణాగ్నిలో భస్మమై పోగలరు అని తెల్పి అంతఃపురమునకు వెళ్ళెను సైనికులకు నలుదిక్కుల రక్షణయేర్పాట్లు చేశి ఏడు అంతస్థుల భవనమెక్కి శ్రీరాముని సైన్యాన్ని చూడాలని పైకిఎక్కెను ఇక్కడ శ్రీరాములు కూడా సువేలాద్రి పర్వతంపైకి ఎక్కిలంకానగరాన్నంతా చూడాలని పైకెక్కెను అప్పుడు లంకానగరంలో పై అంతస్థులోనున్న రావణుని శ్రీరాముడు మొదలగు వానరులందరూ చూచిరి అంతలోననే సుగ్రీవుడు రివ్వున పైకెగిరి రావణుని ఎదపై ఒకతన్నుతన్నెను రావణుడు సుగ్రీవుని ఒకగ్రుద్దు గ్రుద్దెను ఇర్వురును ముష్టియుద్ధం జేయుచుపైనుండి క్రిందకు త్రోసి క్రిందనేలమీద ఇర్వురూమరలా మల్ల యుద్ధంచేయుచుండిరి వారిరువురూ ఒకరికొకరు తీసి పోకుండ యుద్ధం చేయుచుండగా రావణుడు అనేక రావణులు కావాలి అనే ప్రయత్నం చేయగానే అది ఎరింగి ఒక గ్రుద్దుగుద్ది పైకెగిరి శ్రీరాముని చెంతకు చేరెను. ఏమిటి సుగ్రీవా నీవుచేశిన పని ఏమైనా మంచిదేనా నీవు ఒంటరిగా వెళ్ళి వాళ్ళకు చిక్కిన వానరసేనకురాజువు నీవేమైనా అపాయానికి గురి అయిన మాగతి ఏమికావలెను ఇటువంటిపనులు ఎప్పుడూ చేయవద్దు అనగా లేదు స్వామీ ఆదుర్మార్గుడిని చూచేసరికి కోపం వచ్చినది వెంటనే పైకెగిరి వానికి నాబలపరాక్రమాలు చూపించి వచ్చినాను అని రాముడు సుగ్రీవుడు మాటలాడు కొనుచుండగా అక్కడ లంకానగరంలో ఏకాంతంలో

రావణునితో మండోదరి ప్రభూనాకు కుడికన్ను అదురుచున్నది అన్నీ అపశకునాలే కనుగొనుచున్నాను. దయచేశి నామాట వినండి సీతాదేవిని శ్రీరామునికి అప్పజెప్పి మనరాజ్యాన్ని మన వంశాన్ని మన సంతానాన్ని ముఖ్యంగా నాపసువు కుంకుమలు కాపాడండి శ్రీరాముడు సామాన్యుడు కాదు ఆయన శౌర్య పరాక్రమాలు అద్భుతములు అదీ, కాక ఆసీతకు నీకుసరసమేమిటి లక్షాయాభైవేల సంవత్సరాలు ఉన్న మీారెక్కడ యాభై సంవత్సరాలు కూడా సరిగాలేని ఆసీతతో నీకు ఏమి అందం ఆనందం ఇప్పుడైనామించింది ఏమీాలేదు ఆమెను శ్రీరామునకు సమర్పించి మాయందరినీ కాపాడమని మరీ మరీ వేడుచున్నాను అనెను ఆమాటలకు రావణుడు ఓసీ పిచ్చిదానా నీస్త్రీ బుద్ధి పోనిచ్చిన దానవుకాదే ఆనరులూ వానరులానన్ను జయించునది త్రిలోకాలను గడగడలాడించిన వాణ్ణి నేను వీరికిదాసోహంచెప్పుటయా అది జరుగని పని అంటూ వెడలిపోయెను.

యిక్కడ సువేలాద్రి పర్వతంపై విశ్రమించిన రామలక్ష్మణులు వానరనాయకులు సమావేశమైన తర్వాత శ్రీరామచంద్రుడు ప్రియమైన మిత్రులారా మనం రావణునిపై యుద్ధప్రారంభం చేయకమునుపే మనతరుపున రాయబారం పంపుట ధర్మంగా ఉంటుందని నా అభిప్రాయం ఇందుకు మీా అభిప్రాయ మేమనగా చాలా మంచి ఆలోచనస్వామీ అలా చేయుటే ధర్మం అంటూ అందరూ ఆమోదించినారు మరి ఎవ్వరురాయబారానికి వెళ్ళాలని అడుగగా ఆంజనేయుడే సరిపోతాడని కొందరు సుగ్రీవునే పంపితే మంచిదని కొందరు సలహా ఇవ్వగా శ్రీరాముడు మిత్రులారా నా అభిప్రాయం చెబుతాను ఆంజనేయుడు లంకకు వెళ్ళి చాలామందిని సంహరించి లంకను కాల్చి వచ్చిన వ్యక్తి అతని పరాక్రమం వారికి తెలుసు తర్వాత సుగ్రీవుడు ఒక్కడే వెళ్ళిరావణుని పిడిగుద్దులు గుద్ది మల్లయుద్ధం చేశి భయభ్రాంతున్ని చేసిన సంగతి తెలుసుకున్నాడు తనను సప్తసముద్రాలలో ముంచినవాలిని ఒకేఒక్క బాణంతో సంహరించడం, పదునాల్గువేల మందిని ఒకే ఒక్కడిని కొన్ని క్షణాలలో హతమార్చిన నా సంగతి తెలుసు ఇప్పుడు ఇంకొక,

కొత్త వ్యక్తిని రావణునికి పరిచయం చేయాలని నాకోరిక అందుకు సమర్థుడు యువకుడు అంగదున్నిపంపాలని నా ఆలోచన అనగానే అందరు సంతోషించి ప్రభూ ఇంత ఆలోచన మృగాలమైన మాకు ఎట్లు వస్తుంది ప్రభూ అంటూసంతసం వెలిబుచ్చగా అంగదుడు విశేషంగా సంతోషిస్తూ ప్రభూ ఆ అవకాశం నాకు ప్రసాదించుట అదినా అదృష్టంగా భావిస్తున్నాననెను అప్పుడు శ్రీరాములు మిత్రులారా వాలి మరణించునప్పుడు అంగదున్నినీ చేతులలో పెడుతున్నాను సుగ్రీవుడు నామీద, కక్ష వల్ల అంగదున్ని బాధించవచ్చు అతని బాగోగులు చూసే బాధ్యత నీదే అని చెప్పెను అందుకే అంగదున్ని యువరాజ్య పట్టాభిషేకం కూడా చేశాను కిష్కంధకు అని అనగానే అందరూహర్షించినారు వెంటనే అంగదుడు శ్రీరాముచంద్రునకు నమస్కరించి పెద్దలందరకు నమస్కరించి చెంగున పైకెగశి లంకానగర రాజవీధులందు నడుస్తుంటే అందరూ అప్పటి ఆంజనేయుడేనని పరుగెడుతుంటే అందులో కొందరిని రెండు  కాళ్ళు పట్టుకొని విసరికొడుతూ రావణదర్బారుకు వెళ్ళినాడు అడ్డగించినవారిని పిడిగుద్దులు గుద్ది లోపలికి వెళ్ళగానే ఇతనిని చూసి చాలామంది ఆంజనేయుడేనని భయభ్రాంతులైనారు అందరూ అంగదుని చూశిభయభ్రాంతులై లేచినిలబడ్డారు వారందరినీ చూశి రావణుడు కూర్చోండి అంటూగర్జించాడు అప్పుడు అందరూ కూర్చున్నారు అప్పుడు రావణుడు ఓరీ కోతీ ఎవడవురా నీవు ఎందు కొచ్చావు అనగా నేనెవరని అడుగుచున్నావా నిన్ను సప్త సముద్రాలలో ముంచి తేల్చిన వాలిపుత్రుడను అలాగా వాలి నామిత్రుడు బాగున్నాడా అనెను అప్పుడు అంగదుడు పరలోకంలో నీకై ఎదురుచూస్తున్నాడనెను. ఏమది నావరాక్రమం ఎరుంగక మాట లాడుచున్నావనగా ఓనీ పరాక్రమంనాకెందుకు తెలియదు కార్తవీర్యార్జునుని చేతిలో ఓడి ఆతనిజైల్లో ఉండగా మీతాతగారు వచ్చి కార్త వీర్యార్జుని చెరనుండి నిన్నువిడి పించుట నాకెందుకు

తెలియదు.

ఏమీకైలాసగిరి పర్వతాన్నిలేపిన మహావీరుణ్ణి నేను అనగా ఔనౌను నీపరాక్రమము చాలా గొప్పది బలిచక్రవర్తిపైకి యుద్ధానికి వెళ్ళి ఆపాతాళలోకంలో ఆడుకొనుచున్న పిల్లలచేతిలో తన్నులు తిని వారి చేపరాభవింపబడి గుర్రపుకాలికి బంధించగా బలిచక్రవర్తి వచ్చి విడిపించగా బ్రతికిబైట పడిన నీపరాక్రమము నాకెందుకు తెలియదనెను రావణా నీవూ ఒక పరాక్రమవంతుడవా నీవు పరాక్రమవంతుడవైతే రామలక్ష్మణులు ఉన్నపుడు సీతను తెచ్చిన నీపరాక్రమం ప్రశంశించెడివాడను మోసంతో మారువేషంతో తెచ్చినది నీదీ పరాక్రమమేనా రావణా నిన్నుజయించిన వాలిని శ్రీరాముడు ఒక్క బాణంలో సంహరించినాడు నిన్ను జయించిన కార్త వీర్యార్జునుని సంహరించిన పరశురాముణ్ని బాల్యమందే ఓడించిన శ్రీరామచంద్రుని దూతను మాఆంజనేయుడు లంకానగరాన్నం తాకాల్చివేయగా ఏడుస్తూకూర్చున్న ఓరావణానీ ప్రాణాలు కాపాడుకో కావాలంటే నీ రాజ్య ప్రజలు బ్రతికి బాగు'పడాలంటే నీకు చివరి అవకాశం ఇస్తున్నాను ఇప్పటికైనా ఆ సీతను నాకు అప్పజెప్పిక్షమాపణ కోరిన క్షమింతునని నీకు చెప్పమన్నాడు మారామచంద్రుడనగా యీకోతి చాలా అతిగా మాటలాడుచున్నది బంధించండనగానే సైనికులంతా వెళ్ళినారు ఆగండి మీరందరూ నన్నేమీ చేయలేరు ఇక్కడనాకాలు ఎవరైనాకదిలించండి నాకాలు మీలో ఎవరైనా కదిలిస్తే మీరే జయించినట్లు మేము సీతను వదలిపెట్టి వెళ్ళిపోతాము రండి మీలో ఎవరైనా, నాకాలు కదిలించండనగా ఆసైనికులందరూ ప్రయత్నించిరి ఎవరూ ఆకాలు కదిలించలేకపోయిరి చివరకు ఇంద్రజిత్తు కూడా అంగదుని కాలుకదలించ లేకపోయెను చివరకు ఆవేశంతో రావణుడే సింహాసనంపై నుండి దిగివచ్చెను అంగదుని పాదాన్ని కదిలించుటకు అప్పుడు అంగదుడు వెనుకకు జరిగి రావణా నాపాదాలు పట్టుకున్న నీకేమి ప్రయోజనము అదే శ్రీరాముని పాదాలు పట్టుకో

పుణ్యము పురుషార్థము లభించుననెను అపుడు రావణుడు కూడా తలవంచుకొని వెనుదిరిగి సింహాసనముపై కూర్చొనగానే అంగదుడు భూమిపై గట్టిగా కాలితోతన్నెను ఆదెబ్బకు భూమి కంపించి ఆసభలోని వారందరేగాక రావణుడు బోర్ల పడినాడు అతడుబోర్ల పడగా ఆతని పదికిరీటాలు క్రిందపడెను అప్పుడు అంగదుడు రావణుని నాలుగుకిరీటాలను తీసుకొని విసిరివేశెను అవి వచ్చి శ్రీరాముని ముందుపడెను వాటిని ఆంజనేయుడు తెచ్చి శ్రీరామునకిచ్చెను అంతలోనే అంగదుడూవచ్చెను ఏమి అంగదానాల్గు కిరీటాలు నీవు ఇక్కడికి వేయుటలో నీ ఉద్ధేశ్యమేమనగా ప్రభూసామదాన బేధ దండోపాయాలు ప్రయోగించినాను కాని అవి ఆమూర్ఖునియందు పనిచేయలేదని తెల్పుటకై ఆనాల్గింటినీ మీచెంతకు పంపినాను ప్రభూ అనగా మంచి పనిచేశినావు నీవు లంకచేరినప్పటినుండి జరిగిన విషయాలన్నీ తెల్పమనగా అన్ని విషయాలు సాంగోపాంగముగా తెల్పుచుండ జాంబవంతుడు ఆంజనేయుడు నలుడూ నీలుడూ మొదలగు ప్రభృతులందరూ శ్రద్ధగా వినిభళా అంగదా మంచిపని చేశావయ్యా అంటూ అంగదున్ని ప్రశంశలతో ముంచెత్తారు అప్పుడు రామచంద్రుడు మూర్ఖులలో రెండురకాలు చదివిన మూర్ఖులు చదువని మూర్ఖులు అని చదువని మూర్ఖునికి చెబితే వింటాడు యీ చదివినమూర్ఖులకు అంతానాకే తెలుసుననే ఇంకో క్రొత్తరోగం ఉంటుంది కనుక వీరు చెప్పిన మాటవినరు వాని ప్రాప్తము అట్లున్నప్పుడు మనమేమి చేయగలము మనమిప్పుడే లంకపై దండెత్తవలయును మనకు అన్నీ శుభశకునాలే గోచరించుచున్నవి.

## యుద్ధారంభము

అని శ్రీరాముడు సెలవియ్యగానే వానరులంతా అనేకమైన ఉత్సాహంతో గుండ్లు బండలు వృక్షాలు తీసుకొని లంకానగరాన్ని చుట్టుముట్టిరి రాక్షసులకు వానరులకు భయంకరయుద్ధం జరుగుచుండెను లంకానగర మంతారక్తమయమాయెను యీవిషయమును ధూమ్రాక్షుడు రావణునికి తెలియజేయగా రావణుడు

తన సైన్యాన్నంతటిని యుద్ధానికి సన్నద్ధమైరమ్మని కబురంపెను ఆసైనికులందరు చతురంగబలసమేతులై ఏనుగులమీద కొందరు గుర్రాలపై కొందరు రథాలపై కొందరు నేలపై కొందరు అందరూ యీవానర సైన్యంతోపోరుచుండెను యీవానరసైన్యం లంకానగరం నాల్గువైపులాముట్టడించి కోటగోడలెక్కివారందరిని రకరకాలుగా సంహరిస్తున్నారు విరూపాక్షుడు లక్ష్మణునితో పోరుచుండెను యజ్ఞకోవుడు సప్తఘ్నుడు అగ్నికేతువు రశ్మికేతువు అనువారు శ్రీరామచంద్రునితో తలపడియుద్ధము చేయు చుండిరి ఇంద్రజిత్తుయుద్ధభూమికిరాగా జాంబవంతుడెదురుబడెను అప్పుడు ఇంద్రజిత్తు ఓముసలి కోతీనీవూ యుద్ధానికి వచ్చినావా ఉండు నీపని పడ్తానంటూ జాంబవంతునిపై దివ్యాస్త్రాలు ప్రయోగించగా వాటిని పట్టుకొని ఇంద్రజిత్తుపై వేశెను అతడు వాటిని మధ్యలోననే దునిమెను అంతలో ఆంజనేయుడు పెద్దగుండుతో ఇంద్రజిత్తును మోదెను అతని రథము గుర్రాలు సారథినిసంహరించెను అతడు ఇంద్రజిత్తు ఆకాశమార్గానికి ఎగసి అక్కడినుండి యుద్ధం చేయుచుండగా అంగదుడు ఆంజనేయుడు వీరిరువురును ఆకాశంలోకెగిరి ఇంద్రజిత్తుతో పోరాడుచుండగా అతడు అదృశ్యమై యుద్ధము చేయుచుండెను అపుడు రామలక్ష్మణులచ్చటకి వచ్చి ఇంద్రజిత్తుపై బాణప్రయోగం చేయగా వాని మాయలు పటాపంచలాయెను ఇట్లు యుద్ధము జరుగుచుండగా ఇంద్రజిత్తు రామలక్ష్మణులపై నా గాస్త్రము ప్రయోగించెను.

## రామలక్ష్మణులు నాగపాశబద్ధులగుట

ఆనాగాస్త్రము రామలక్ష్మణులను బంధించెను రామలక్ష్మణులు మూర్ఛపోగానే వానరులంతా చింతాక్రాంతులైరి అపుడు విభీషణుడు సుగ్రీవునితో ఎంత పనిజరిగినదని దుఃఖించగా విభీషణానీవేమీ దుఃఖించకు యీలంకానగరానికి నీవు తప్పకపట్టాభిషుక్తుడవుకాగలవు నీవురామ లక్ష్మణులను తీసుకొని పోయికిష్కింధానగరంలో ఉంచుకో లంకానగరాన్ని జయించి రావణున్ని

సంహారించి సీతను తీసుకొనివేము రాగలమని చెబుతుండగా అక్కడ ఇంద్రజిత్తురామలక్ష్మణులను నాగాస్త్రంతో సంహారించినానని చెప్పగా చాలా సంతోషించి సీతాదేవిని పుష్పకవిమానంలో ఎక్కించుకొని వెళ్ళి రామలక్ష్మణుల శవాలను చూపించుడని చెప్పగా సీతాదేవిని ఎక్కించుకొని వచ్చి రామలక్ష్మణుల చూపించగా సీతాదేవి చాలా దుఃఖిస్తూ నాకుసుమంగళీయోగమున్నదని మహర్షులంతా చెప్పినారే ఇలా ఎందుకు జరిగింది ఇంకనేనెందకు బ్రతుకాలి నాభర్తవస్తాడు నన్ను రక్షిస్తాడని నమ్మకంతో ఇన్నాళ్ళు జీవించినాను నా ఆశలన్నీ అడియాశలైనవని విలపించుతుండగా విభీషణుని పుత్రిక త్రిజట అమ్మానీకేమీభయం లేదు ఆరామలక్ష్మణులకు ప్రాణభయం లేదు వారు మూర్ఛిల్లినారు అంతేగాక ఇంకో విషయం గారడి విద్యలవారి మాయలు వారిపిల్లలకూ తెలిసినట్లుగానే వీరి మాయలు నాకు తెలుసును ఇంకో ముఖ్యవిషయం విధవలు ఎక్కిన యీపుష్పకవిమానం కదలదు యిపుడు యీపుష్పకవిమానం నడుస్తుండుటచే మీ భర్త జీవించియేయున్నాడు అని ఆమె సీతాదేవికి ధైర్యము చెప్పెను శీతాదేవి కూడా యీమాటలతో కొంత ధైర్యము తెచ్చుకున్నది ఇక్కడయిట్లుండ యుద్ధ భూమిలో మాయాతీతుడైన శ్రీరాముడు కండ్లు తెరిచాడు అప్పుడు వానర సైన్యాని కంతాప్రాణాలులే చివచ్చినట్లైనది అప్పుడు నారదుడు వచ్చి స్వామీ రామ చంద్రాలోకోద్ధరణకే జన్మించిన ఓదేవాదిదేవానిన్నునాగపాశంబంధించగలదా లేక నటిస్తున్నావా భక్తుల నుద్ధరించుటకు దుష్టుల శిక్షించుటకు జన్మించిన ఓ మహానుభావా నీవు ఒక్కసారిగరుత్మంతునిస్మరించండి ప్రభూరామచంద్రా అని జ్ఞాపకం చేయగానే శ్రీరాముడు గరుత్మంతుని స్మరించడం గురుత్మంతుడు రావడం యీనాగపాశం వీరిని వదలింది వెంటనే రామలక్ష్మణులు నూతనోత్సాహంతోలేచారు వానరసేనకంతా అమితానందం అయింది అప్పుడు అందరు శ్రీరామచంద్రునికీ జై లక్ష్మణునికీజై, సుగ్రీవ మహారాజుకుజై" అను జయజయ శబ్దాలు

మిన్నంటుచుండెను అపుడు రావణుడు ప్రహస్తుని పిలిపించి వానరసైన్యంచాలా జయజయధ్వానాలు చేయుచున్నారు నీవు వెళ్ళి వారికి తగినబుద్ధి చెప్పిరమ్మంటాడు అతడురథారూఢుడై వెళ్ళి విశేషంగా వానరసైన్యంపై తనప్రభావం చూపగా ఆంజనేయుడు వచ్చి ఆతనిని అడ్డగించి మాహా వృక్షంతో మోదగా, రథం గుర్రాలు సారథితో సహా అందరూమరణిస్తారు. అంతలో చీకటి ఆయినది. ఆచీకటిలో వానరులు వానరులు, రాక్షసులు రాక్షసులు కొట్టుకుంటున్నారు చీకటి అయినందున రావణుడు నేనే వెళ్ళివాన.

## రావణుడు యుద్ధానికి బయలుదేరుట

రసైన్యాన్నంతా నాశనం చేస్తానని రావణుడు యుద్ధానికి బయలు దేరెను రావణుని సమీపమునుండి శ్రీరాముడు ఎప్పుడూ చూడలేదు అతని విశాలవక్ష స్థలము జేజస్సుతోకూడిన పరాక్రమవంతుడైన రావణుని జూచి విభీషణా యీమూర్ఖుని ఎప్పుడు చూడలేదు వీడి పాపం పండింది వీనికి బుద్ధి చెబుతానని ముందుకుపోయెను శ్రీరామునిపై అనేక బాణములు వేయగా వాటినన్నిటిని మధ్యలోననే ఖండించుతూ భీకరంగా యుద్ధము చేయుచుండగా అన్నా ఆమూర్ఖుని నాకు అప్పజెప్పుడు అతని సంగతి చేనుచూస్తా నంటూ లక్ష్మణుడు ముందుకురాగా జాగ్రత్త ఇతడు సామాన్యుడు కాదు అని చెప్పి శ్రీరాముడు వేరే వారిపైకి వెళ్ళెను లక్ష్మణుడు రావణునితో భీకరంగా పోరాడుచుండగా రావణుడు లక్ష్మణునిపై ఓదివ్యాస్త్రం ప్రయోగించగా లక్ష్మణుడు మూర్ఛిల్లెను ఆమూర్ఛిల్లిన లక్ష్మణుని ఎత్తుకపోవాలని ప్రయత్నం చేయగా రావణుడు లక్ష్మణుని కదిలించలేక పోయెను కైలాసగిరిని ఎత్తిన రావణుడు లక్ష్మణున్ని కదలించలేకపోవడం ఎంత విచిత్రమోచూడండి అహంకారము తనబలపరాక్రమాలు భక్తుల దగ్గెర పనిచేయవనేదానికిదే నిదర్శనం అప్పుడు ఆంజనేయుడు వచ్చి రావణుని ఎదపై బలంగా తన్ని లక్ష్మణున్ని ఎత్తుకపోయి సుగ్రీవాదులకు అప్పజెప్పి వచ్చి రావణునితో

తలపడెను ఇద్దరూ భీకరంగా పోరాడుచుండగా రావణుడు ఆంజనేయుని తోకపట్టుకొనెను తోకపట్టుకొని గిరగిర త్రిప్పికొట్టాలని రావణుని ఆలోచన కాని ఆంజనేయుడు ఆకాశానికి ఎత్తుకపోయి ఒక గ్రుద్దు గ్రుద్దెను ఆగ్రుద్దుకు గిరగిరా తిరుగుతూ క్రిందపడెను అబ్బా ఏమిటి దెబ్బ ఎన్నడూ ఇలాంటి దెబ్బచూడ లేదనెను, అందుకు హనుమంతుడు నీవు ఇంకా బ్రతికి ఉన్నందుకు నేను సిగ్గుపడుచున్నాననెను తర్వాత ధనుర్బాణములు ధరించి శ్రీరామచంద్రుడువచ్చెను అప్పుడు రావణుడు రథమునెక్కి శ్రీరామునితో తలపడి భీకరంగా పోరాడుచుండిరి శ్రీరాముడు రావణుని ధనస్సును సారథిని రథాన్ని గుర్రములను హతమార్చి విరథున్ని చేశెను. అప్పుడు శ్రీరాములు రావణా నిన్ను సంహరించుట నాకు చాలా సులభం కాని సంహరించను వెళ్ళు ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకొని రథ కవచ ధనుర్భాణములు సమకూర్చుకొని రేపురమ్ము అప్పుడు యుద్ధంచేద్దామనగా సిగ్గుతో తలవంచుకొని ఇంటికి వెళ్ళిపోయెను ఇంతలో శక్తి బాణము నుండి లక్ష్మణుడు స్వస్థుడాయెను.

## కుంభకర్ణుడు యుద్ధానికి వచ్చుట

రావణుడు ఇంకిటి వెళ్ళి ఏమిది సిద్ధసాధ్యకిన్నర గంధర్వులనోడించిన నేను ఒక మానవునకు ఓడి ఇంటికి రావడమా అందరూ చెబుతూనేయున్నారుగాని అతడు గొప్ప తేజశ్శాలి ధర్మాత్ముడు అని అది ఏమోనను కొంటినిగాని యుద్ధభూమిలో నిరాయుధుడనైన నన్నుచంపక ధర్మంగా న్యాయంగా ఇప్పుడు నీతోయుద్ధం చేయను రేపు అస్త్రశస్త్రాలు సమకూర్చుకొని రమ్మని చెప్పడం ఎంతగొప్ప గుణము శత్రువైనా, చేతులెత్తి మొక్కాలనిపిస్తున్నది. అనుకుంటూ ఇప్పుడు కుంభకర్ణుడు వుంటే బాగుండును అతడు యుద్ధానికి వెళ్ళి నాడంటే కొన్నివేల సైన్యాన్నైనా భోంచేయగలడని, తలంచికుంభకర్ణున్ని నిద్రలేపమని. ఆదేశిస్తాడు ఆకుంభకర్ణుని లేపుటకు అనేకులు వెళ్ళి బాకులతో పొడుస్తూ

ఏనుగులతో తొక్కించుతూ మాంసం రక్తం వాసన చూపిస్తూ శతవిధాలా ప్రయత్నించి నిద్రలేపగలిగారు అతదు నిద్రలేస్తూనే ఏరానేను నిద్రించి పదునైదు రోజులే, అయినదే అప్పుడే ఎందుకు నిద్రలేపారనగా మీఅన్నగారు నిన్ను నిద్రలేపి, పిల్చుకరమ్మన్నారనగానే, లేచి అక్కడ పెట్టినమాంసం రక్తపుకడవలు త్రాగి అన్నగారి చెంతకు వచ్చినాడు అప్పుడు రావణుడు తమ్ముడూ రామరావణ యుద్ధం జరుగుతున్నది మనవారు చాలామంది యుద్ధంలో మరణించడం జరిగింది నీ సహాయ్యము చాలాముఖ్యమని చెప్పగా అన్నయ్యా మనకు వారికి యుద్ధానికి కారణమేమి వారి భార్యను తెచ్చి వారితో కయ్యం పెట్టుకున్నావు ఇప్పుటికైనా ఆమెను వారికి అప్పజెప్పి మనవంశాన్ని కాపాడవచ్చును గదా. కానీ అలాచేయవు విభీషణుడు శ్రీరాముని చెంతచేరి మంచిపని చేశినాడు అన్నయ్యా జరిగేదేదో జరిగి తీరుతుంది నాశక్తివంచనలేకుండ యుద్ధంచేయగలను తిరిగివస్తానోరానో చెప్పలేను ఇంకో ముఖ్యవిషయం నన్ను ఎపుడైతే నిద్రాభంగం చేస్తారో అప్పుడే నాకు మరణమని బ్రహ్మచెప్పెను.

ఆసమయం వచ్చినట్లు గోచరించుచున్నది అన్నయ్యా సెలవుయుద్ధానికి వెళు ్ళ చున్నానంటూ బయలుదేరివెళ్ళెను యుద్ధభూమిలోనికి కుంభకర్ణుడు వస్తుంటే పెద్దకొండయేకదలి వచ్చినట్లుం డెను రామలక్ష్మణులు అతనిని జూచి ఆశ్చర్యపడినారు అపుడు విభీషణుడు ఎదురేగి అన్నయ్యా నమస్కారము నేను అన్నివిధాలుగా యుద్ధము వలదని చెప్పితిని సీతను శ్రీరామునకు అప్పజెప్పమని కాళ్ళపై పడివేడుకుంటిని కాని వినకపోగా తలపైతన్ని నాకు నీముఖం చూపించకు నీవాశత్రుసైన్యంలో శ్రీరాముని ప్రక్కనేచేరుము నీవంటి పిరికి పందలు నాకు అవసరంలేదంటూనన్ను బహిష్కరించాడు అన్నయ్యా అని చెప్పగా మంచిపని చేశావు తమ్ముడూ నీవు ఉత్తముడవుగనుక ఉత్తములతోడు దొరికింది, కాని దూరంగా వెళ్ళు ఆవేశంలో శత్రువెవరో మిత్రువెవరో తెలియకుండ చంపవచ్చు తినవచ్చు దూరంగా వెళ్ళమని చెప్పి వానర సైన్యానం తాచిక్కిన వారిని చిక్కినట్లు నోట్లో వేసుకుంటూ కస,కస, నములుక తింటున్నాడు వీని భయానికి

వానరులంతా పరుగెత్తి పారిపోతున్నారు.

అప్పుడు శ్రీరామచంద్రుడు కుంభకర్ణునిపై యుద్ధమునకు తలపడ్డాడు శ్రీరాముడు కుంభకర్ణుడు మహత్తరంగా పోరుతూ కుంభకర్ణుని కుడిచేయిఖండించెను ఎడమచేత్తో శూలము గద ధరించి బ్రహ్మాండంగా వానరుల సంహరించుచుండగా ఎడమచేతిని కూడా సంహరించెను తర్వాత నడుస్తూ వానరులను కాళ్ళతో తొక్కిచంపుచుండెను అప్పుడు శ్రీరామచంద్రుడుది వ్యాస్త్రంబుతో కుంభకర్ణుని శిరసుఖండించెను యీవార్త తెలిసి రావణుడు చాలా దుఃఖించెను పోయిన ప్రతివాడూ తిరిగి రావడములేదే అంటూ చింతా క్రాంతుడై ఉండగా ఇంద్రజిత్తు వచ్చి తండ్రిగారూ మీరెందుకు దుఃఖిస్తున్నారు నేనుండగా మీకెందుకు దుఃఖము నేనుయుద్ధానికి వెళ్ళుచున్నాను రామలక్ష్మణులను సంహరించి వస్తానని యుద్ధానికి బయలు దేరెను ఇంద్రజిత్తుతన మాయోపాయముల ద్వారా వానరులనందరను ముప్పు తిప్పలు పెట్టుచుండెను అప్పుడు శ్రీరాముడు రాగా ఆ శ్రీరాముని దగ్గెర యీమాయలు పనిచేయలేదు మాయాతీతుని ఎదుట మాయలు ఎలాపనిచేయును. అలా శ్రీరాముడు ఇంద్రజిత్తుతో పోరు సల్పుచుండగా లక్ష్మణుడు వచ్చి అన్నయ్యా యీతనిని సంహరించుటకు నీవు కావలెనా అంటూ లక్ష్మణుడు వచ్చి ఇంద్రజిత్తుతో యుద్ధానికి తలపడుతాడు ఇర్వురికీ ఘోరసంగ్రామం జరుగుతుంది ఆసందర్భంలో వానరసైన్యాన్నంతా ఘోరంగా తనబాణవర్షంతో ముంచెత్తడమేగాక ఒక దివ్యాస్త్రం లక్ష్మణుని పై ప్రయోగించగా లక్ష్మణుడు మూర్ఛిల్లినాడు లక్ష్మణుడు మూర్ఛిల్లగానే ఇంద్రజిత్తు ఉత్సాహంతో వానర సైన్యాన్నంతా మూర్ఛిల్లునట్లు చాలామందిని హతమార్చడం జరిగింది అప్పుడు చీకటిపడుటచే యుద్ధంచాలించడం జరిగింది అప్పుడు శ్రీరాముడు లక్ష్మణున్ని చూశి చాలావిలపిస్తాడు.

శ్లో॥ దేశేదేశే కళత్రాణి, దేశేదేశేచ బాంధవాః

తంతుదేశం వపశ్యామి. యత్రభ్రాత సహోదరా

తా॥ తమ్ముడూ భార్య ఎక్కడైనా లభించును బంధువులు ఎక్కడైనా లభింతురు నీవంటి తమ్ముడు ఎక్కడైనాలభించునా నీవులేకున్న నాకు యుద్ధమెందుకు భార్య ఎందుకు రాజ్యమెందుకని విశేషంగా దుఃఖించుతున్నాడు అప్పుడు ఒక ఆంజనేయుడు విభీషణుడు మాత్రమే తిరుగులాడగలుగుతున్నారు వీరిరువురూ కాగడా తీసుకొని అందరినీ పరామర్శించుకుంటూ వెళుతూ జాంబవంతుని దగ్గెరకు వెళ్ళగా అతడూ సృహతప్పిపడియుండెను. ఆయన దగ్గెరకు వెళ్ళి తాతా ఎలాగున్నావని విభీషణుడు పరామర్శించగా జాంబవంతుడు కన్నులు తెరవకుండనే ఆంజనేయుడు ఎలాగున్నాడు అతడు బాగున్నాడాయని అడిగెను అదేమిటి, తాతగారూ శ్రీరాముని, అడుగ కుండా లక్ష్మణున్ని సుగ్రీవుని గూర్చి అడుగకుండా, ఆంజనేయున్ని గూర్చి అడుగుతున్నా వెందుకు అనగా ఆంజనేయుడు ఉంటే అందరూ ఉన్నట్లే ఆంజనేయుడు లేకుండిన అందరూలేనట్లే అనగా ఇదిగో తాతా ఆంజనేయుడు ఇక్కడే ఉన్నాడని తెల్పగా నాయనా ఆంజనేయా హిమాలయాలలో ద్రోణాద్రిపర్వతముపై సంజీవకరణి, సంధానకరణి, విశల్యకరణి, సువర్ణకరణి, యనునాల్గు మూలికలు గలవు అవి రాత్రులందు వెలుగుచుండును అందులో సంజీవకరణి చనిపోయిన వారిని సైతం బ్రతికించగలదు, సంధానకరణి విరిగిన ఎముకలను అతికించును, విశల్యకరణి ఎముకలు తెగిపడినా లేకుండినా సృష్టించి అతికించును కలుపును, సువర్ణకరణివికారంగా తయారైన శరీరాన్ని బంగారు వర్ణంగా అలంకారంగా తయారు చేస్తుంది ఇప్పుడు మనకు కావలసిన సంజీవ కరణిని గుర్తించి తీసుకవస్తే మనవారందరు సజీవులౌతారు నీవుతొందరగా బయల్దేరి ఆమూలిక తీసుకరావాలి. అది సూర్యోదయం కాకమునుపే రావాలి త్వరగా బయల్దేరమనెను వెంటనే జైశ్రీరాం జైజై శ్రీరాం అంటూ ఉత్తరదిక్కుగా పైకెగిరి రామబాణంవలెదూసుకవెళ్ళి ద్రోణగిరి పర్వతపై దిగి చూడగా ఆమూలికలు మినుకు మినుకు మంటూ మెరుస్తున్నవి కాని సమీపించగానే వెలుగకుండెను

వాటిని గుర్తించుట కష్టమని ఆద్రోణిగిరి పర్వతాన్నేపెకలించి ఎత్తుకొని ఆకాశమార్గంలో వచ్చుచుండెను అక్కడ అయోధ్యానగర సమీపమున భరతుడు రాత్రి ఏకాంతంగా సరయూనది ఒడ్డున విహరిస్తూ మా అన్నగారైన శ్రీరామ చంద్రుడు వచ్చేరోజు సమీపిస్తున్నది **4-5** రోజులలో రాగలడు అని ఆలోచిస్తూ ఉండగా ఆకాశమార్గాన కొండనెత్తుకొని పోతున్న ఆంజనేయుని చూస్తాడు వీడెవడో రాక్షసునిలా ఎదోదొంగిలించుక పోతున్నాడని వెంటనే బాణం ఎక్కుపెట్టి కొట్టగానే గిర్రున తిరిగినేలపై పడిపోతాడు. నేలపై పడిన ఆవ్యక్తి దగ్గెరకు వెళ్ళి చూడగా చిన్నగా రాంరాం అని అంటూ ఉండెను ఇతడెవడో మాఅన్నకు పరమభక్తునిలా ఉన్నాడే అని నీళ్ళుతెప్పించి అతని ముఖముపై నీళ్ళు చల్లి త్రాగడానికి నీళ్ళు ఇచ్చి ఎవరు నీవని, ఆదుగగా అప్పుడు ఆంజనేయులు నీవెవరని అడిగెను అప్పుడు భరతుడునేను శ్రీరామచంద్రుని తమ్ముడను భరతుడనని తెల్పెను ఓతమరేనా భరతులవారుకైకమ్మ పుత్రులు కదూనన్ను బాణంతో కొట్టి మంచిపనిచేశావయ్యా అన్నాడు రామచంద్రుని వనవాసానికి కారకుడయ్యావు ఇప్పుడు లక్ష్మణుని చావుకు కారకుడవయ్యావని అనగానే, ఏమీ నేను లక్ష్మణుని చావుకు కారకుడనయ్యానా అదెట్లు అని అడుగ ఆంజనేయుడు అయ్యాభరతకుమారా లంకానగరంలో రామరావణ యుద్ధం జరుగుతుంది అందుకు కారణం రావణుడు సీతను అపహంచినాడు అందుకై శ్రీరామచంద్రుడు వానరసైన్యాన్ని సహాయం కూర్చుకొని కొన్ని రోజులనుండి యుద్ధం జరుగుతుంది ఆయుద్ధంలో ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రం వల్ల లక్ష్మణుడు సృహ తప్పిపడియున్నాడు అతనిని కాపాడేందుకే నేనీ ద్రోణాద్రి పర్వతాన్ని తీసుకొని వెళుతున్నాను అలావెళ్ళేనన్ను క్రింద పడగొట్టి పుణ్యంకట్టుకున్నావు నీపుణ్యం వల్లనేనీ పర్వతం ఎత్తుకపోలేను నేనుపోకుండిన లక్ష్మణుడు బ్రతుకడు అని అనగా అలాగాలంకలో రామరావణయుద్ధం జరుగుచున్నదా మాకు తెల్పిన సైన్యసమేతుడనైనేనూ వచ్చేవాడినికదాయని మాట్లాడుచుండగానేయీవార్త ఆయోధ్య అంతటా వ్యాపించింది అందరూవచ్చారు

వారందరినీ ఆంజనేయునకు పరిచయంచేశాడు భరతుడు అప్పుడు కౌసల్యా సుమిత్రకైక విశేషంగా దుఃఖించారు త్వరలో వస్తాడని మేమను కుంటుండగా పిడుగులాంటివార్త వినవలశివస్తుందని అనుకోలేదు అని విలపిస్తుండగా కౌసల్యతో సుమిత్రాదేవి అంటుంది అక్కగారూ మీరెందుకు దుఃఖిస్తారు నాకుమారుడైన లక్ష్మణునికి ఏమీ జరుగదు ఒక వేళయేమైనా ప్రమాదం జరిగితే నీవేమీ భయపడవద్దు శ్రీరామునికి తోడుగ నారెండవ కుమారుని పంపుతానంటుంది సుమిత్రకైక ఇద్దరూ కౌసల్యకు సవతులే ఇద్దరూ దశరథమహారాజుకు భార్యలే ఒకామె తన కుమారునికై శ్రీరామున్ని అడవికి పంపితే ఇంకొక ఆమె శ్రీరామునికి తోడుగా ఒక కొడుకును పంపి అతనికేమైనా ప్రమాదం జరిగితే ఇంకోకొడుకునూ పంపుతానంటుంది ఆమె వ్యక్తిత్వాన్ని గొప్పతనాన్ని మనంవర్ణించగలమా అలాంటి వారుంటారా అని అని పిస్తుంది. తర్వాత నాకు సెలవియ్యండి నేను అర్జెంటుగా వెళ్ళాలి అనగా అదేమిటయ్యా అలాతొందరపడుతున్నావు ముఖ్యమైన వ్యక్తిని లక్ష్మణుని భార్య అయిన ఊర్మిళాదేవిని చూడవా ఆమెను చూశి మాట్లాడించి వెళ్ళుదువుగాని రమ్మని ఊర్మిళాదేవి మందిరానికి హనుమంతున్ని పిల్చుకొని పోగా ఆమెప్రశాంతంగా కూర్చొని ఉన్నది ఎమిటిమ్మా యుద్ధంలో లక్ష్మణుడు మూర్ఛిల్లినాడని అందరూ దుఃఖిస్తూవుంటే నీవేమిటమ్మా ఇంత ప్రశాంతంగా ఉన్నావని అడుగగా ఎందుకు దుఃఖము భాద అని అడిగెనట ఈమెకే మోమెదడుపని చేయడములేదో లేక ఏమైనా పిచ్చిగా మారిందేమో అనుకున్నాడు ఆంజనేయుడు అప్పుడు ఊర్మిళాదేవి అడుగుతుంది. యుద్ధభూమిలో నాభర్తయేమి చేస్తున్నాడు శ్రీరాములు ఏమిచేస్తున్నాడని అడిగెను లక్ష్మణుడు శ్రీరామునితొడపై తలపెట్టుకొని, నిర్మలంగా ఉన్నాడు అనెను శ్రీరాముడు ఏమిచేస్తున్నాడు అనగా ఆయన విపరీతంగా దుఃఖిస్తున్నాడనెను ఆదెబ్బలు ఆబాణాలు నాభర్తకు తగలవు ఆయన శరీరం మాంసంపిండంకాదు అది మంత్రపిండం ఆయనపై బాణాలు ప్రయోగిస్తే అవి శ్రీరామునే బాధిస్తాయి కాని నాభర్తను బాధించవు అందుకే నాభర్త ప్రశాంతంగా

పండుకున్నాడు శ్రీరాముడు దుఃఖిస్తున్నాడు కనుక ఆబాణాలదెబ్బలు శ్రీరామునికే తగిలియుండును నాభర్తకే మీ దెబ్బలు తగలలేదు గనుక ఆయన ప్రశాంతంగా పండుకొనియున్నాడు అనెను ఆంజనేయా ఫలహారం చేశి వెళ్ళమనెను లేదమ్మా నేను తొందరగా వెళ్ళాలి నేను సూర్యోదయంలోపలే వెళ్ళాలి సూర్యోదయమైతే యీమందు పనిచేయదనెను నీవేమీ భయపడవద్దు సూర్యవంశపురాజ కుమారులు ఆపదలో ఉండగా సూర్యవంశ రాజకుమారులకు సూర్యోదయమైతే ప్రమాదమని తెలిసి సూర్యుడెలా ఉదయిస్తాడు నీవు వెళ్ళేవరకు యీఓషధులు ఉపయోగించే వరకు  సూర్యుడు ఉదయించడు నీవేమి బాధపడకు భయపడకు పెట్టిన పదార్థాలు తిని వెళ్ళమని ఊర్మిళాదేవి గట్టిగా చెప్పెను ఆమె ఆత్మస్థైర్యానికి మనస్ఫూర్తిగా ధన్య వాదాలు చేశి వారు చెప్పినట్టే  చేశిపెట్టిన పదార్థాలు తిని అందరికీ నమస్కారాలు చేశి పర్వతం ఎత్తుకొని బయలుదేరి సూర్యోదయం పూర్వమే,రామలక్ష్మణుల చెంతకుచేరి పర్వతందించగా జాంబవంతుడు వచ్చి ఆ ఓషధులను గ్రహించి లక్ష్మణునికి చికిత్సచేయగా వెంటనే లక్ష్మణుడు నూతనోత్సాహంతో  లేచెను ఆగాలి సోకగానే ఆయుద్ధ భూమిలో మరణించినవారు దెబ్బలు తగిలినవారు కాళ్ళ చేతులు పోయిన వారందరూ నూతనోత్సాహంతో లేచిరికాని చనిపోయిన రాక్షసులు కూడా బ్రతకాలి గదా ఎవరూ బ్రతుకలేదు ఎందుకనగా ప్రతిరోజు యుద్ధంలో చనిపోయిన రాక్షసులనందరను  రాత్రిళ్ళు ఆశవాలనన్నిటిని రావణుడు సముద్రంలో వేయించుచుండెను ఎందుకనగా ఆపీనుగలను చూచిన యుద్ధం చేయువారు భయపడుదురని మావారు యుద్ధానికి పోయిన వారువారలేదని అడిగినవేరేచోట యుద్ధం చేయుచున్నారని చెప్పేవాడు ఆతని అతితెలివే, యీమంచి అవకాశాన్ని పొందలేకపోయినది చెడుకాలం వచ్చినవారికి చెడు ఆలోచనలే కాని మంచి ఆలోచనలు ఎందుకు వచ్చును. మరుసటిరోజు ఉదయమే వానరసైన్యం లంకపైబడి లంకానగరాన్ని అగ్నికి

ఆహుతుజేయువారు కొందరు కొందరు కనబడిన వారినందరినీ హతమారుస్తూ ఉంటే ఏమిటో యీవానరులు ఇంత ఉత్సాహంగా ఉన్నారని ఆలోచన చేయగా మూర్ఛపడిపోయిన లక్ష్మణునితో పాటుగా అందరూ అమితమైన ఉత్సాహంతో ఉ ండుటకు కారణమేమని వేగుల వారినడుగగా రాత్రి సంజీవ పర్వతం హనుమతీసుక రావడము ఆఓషధుల ప్రభావంతో అందరూ పునర్జీవులు కావడమేగాక నూతన శక్తివంతులైనారని తెలిసి ఇంద్రజిత్తు యుద్ధానికి వచ్చెను లక్ష్మణుని బాణవర్షానికి ఇంద్రజిత్తు బాణవర్షానికి రెండువైపుల బాణాల చేత సూర్యుడు కనుపించక చీకటిగాతోచినది ఆసంకుల యుద్ధంలో రాక్షసులు వానరులు ఒకరి నొకరు సంహరించు సమయంలో ఇంద్రజిత్తుచేతిలోని ధనస్సును విరుగగొట్టెను సారధిని హతమార్చి రథాన్ని కూల్చివేయగా ఆసంకుల సమరంలో ఇంద్రజిత్తు అదృశ్యమై లంకకు వెళ్ళిమంచి దివ్యరథాన్ని దివ్యా యుధాలు ధరించి వచ్చెను యుద్ధభూమికి వచ్చిన ఇంద్రజిత్తుకు విభీషణుడు ఎదుటబడగా ఆగు వంశద్రోహివి నీవు నీవారిని నీబంధుమిత్రులనందరను ఒదలి శత్రుపక్షంచేరిన ద్రోహివి నీవు పినతండ్రివైయుండి నాతో యుద్ధచేయుటకు సిద్ధమైనావే నీకేమిాసిగ్గుగాలేదా తండ్రి తరువాత, తండ్రి అంతటివాడైన అన్నకు ద్రోహంచేశేనిన్నేమనాలో నాకు అర్థం కావడం లేదు అంటూ రకరకాలుగా దూషించగా బాబూనేను తండ్రితో సమానుడనే గౌరవంతోనే ఆయన మేలుగోరి ఆయన రామబాణాలతో కూలిపోకూడదనే మంచి ఉద్దేశ్యంతో యుద్ధం వద్దని సీతను అప్పచెప్పమని ఎంతో వినయంగా చెప్పితిని నామాట వినమని సభలో కాళ్ళకు నమస్కరించగా సభలో తలపై తన్ని నీవు నీముఖంచూపించకు నీవు కూడా ఆశత్రులవై పేచేరుపో నీవు నాకు శత్రుజాతికి చెందిన వాడవే నీముఖం చూపించకు మనికఠినాతి కఠినంగానన్నవ మాన పర్చిపంపుట చేతనే, నేనిక్కడికి వచ్చితిని నేను మీతో ఉండినా, మీపనులు మీగుణాలు నాకు మొదటనుండి నచ్చేవికాదు నావన్ని సాత్వికగుణాలు మీలోఇన్నాళ్ళు ఎందుకు కలిసి ఉన్నానా అనిపిస్తున్నది. యీపని ఇంతకు

ముందెప్పుడో చేయవలసిన పని లేటుగా చేశినందుకు చింతిస్తున్నానని చెబుతుండగానే వానరులు ఇంద్రజిత్తుపై విజృంభించిరి లక్ష్మణనికీ ఇంద్రజిత్తుకూ భీకరసంగ్రామం జరుగుచుండెను అపుడు ఇంద్రజిత్తు ఒకగొప్ప ఆలోచనతో అదృశుృడాయెను అట్లు అదృశ్యుడై యీవానరులను రామలక్ష్మణులను సమూలంగా హతమార్చాలనే ప్రయత్నంతో  రహస్యప్రదేశంలో నికుంభిల యాగము చేయతల పెట్టెను ఆవిషయం విభీషణుని మంత్రులు రహస్యంగా వెళ్ళివచ్చి యీవిషయం విభీషణునికి తెల్పగా విభీషణుడు తొందరగా శ్రీరాముని చెంతకు వెళ్ళి ప్రభూ ఇంద్రజిత్తు మహామాయావి అతడు రహస్యంగా నికుంభిల యాగంచేయుచున్నాడట ఆయాగం  గనుక పూర్తి అయితే అతనిని ఎవరూ ఓడించలేరు అది పూర్తి అయితే అతనికి దివ్యరథము దివ్యాయుదాలు దివ్యఖడ్గము లభిస్తాయి అవి లభించాయంటే వానిని ఎవరూ జయించలేరు మనం వెంటనేవెళ్ళి ఆయజ్ఞం విఘ్నము చేయవలెను మావెంట లక్ష్మణుని పంపండి ప్రభూ అనగానే శ్రీరాములు లక్ష్మణుని పిలిచి వీరి వెంటవెళ్ళి వాడి యజ్ఞం విఘ్నము చేయుము అంగదుడు విభీషణుడు జాంబవంతుడు మొదలగువారితో కలిసివెళ్ళుమని చెప్పగా మహా ప్రసాదమని శ్రీరామునికి నమస్కరించి వెళ్ళెను లక్ష్మణుడు ఆయనతో విభీషణుడు జాంబవంతుడూ మొదలగు వారితో వెళ్ళగా తదేక శ్రద్ధతో, ధీక్షతో హోమం చేయుచుండెను వీరు వెళ్ళి యుద్ధానికి రమ్మని పిలువగా అలాగే హోమం చేయుచుండెను వీరు హోమద్రవ్యాల నన్నింటినీ.

## లక్ష్మణుడు ఇంద్రజిత్తుని సంహరించుట

చిందర వందర చేసి కేకలు వేస్తూ భయంకరంగా కేకలు వేయగా కన్నులు తెరచి చూచెను హోమంభంగ మాయెను మహాక్రోధంతో ఆవేశంతో వీరిపైకి యుద్ధానికి వచ్చెను లక్ష్మణునికి ఇద్రజిత్తుకు బీకరసంగ్రామం జరుగుతుండెను చాలాసేపు ఇర్వురూ పోరాడుచుండిరి ఒకరికి ఒకరుతీసుపోకుండ యుద్ధము

చేయుచుండిరి చివరిగా లక్ష్మణుడు దివ్యాస్త్రాన్ని ప్రయోగించి ఒక్కతూరి శ్రీరామునిస్మరించి

శ్లో॥ ధర్మాత్మా సత్యసంధశ్చ. రామోదాశరథర్యది
పౌరుషేణప్రతిద్వంద్వః శరైనంజహిరావణీం

శ్రీరాముడు ధర్మాత్ముడును సత్య సంధుడును దశరథుని కుమారుడే యగుచో పౌరుషములో సాటిలేనివాడే యగునేని యీబాణము రావణుని పుత్రుడగు ఇంద్రజిత్తుని సంహరించుగాకయని వేయగా ఆబాణముపోయి ఇంద్రజిత్తు శిరసు ఖండించెను ఇంద్రజిత్తు మరణించెను అప్పుడచటనున్న వారందరును, శ్రీరామ జయరామ జయజయరామా, అంటూ సంకీర్తనలు చేశిరి ఆంజనేయుడు ఇంద్రజిత్తు దేహాన్ని ఎత్తుకొనిపోయి రావణుని రాజమందిర సింహద్వారం చెంత పెట్టివచ్చెను ఇంద్రజిత్తు మరణించగానే వానరులు నూతనోత్సాహంతో రాక్షసులను తరిమి తరిమి చంపగా మిగిలినవారు లంకానగరానికి పరుగెత్తి పారిపోయిరి అక్కడ లంకానగరంలో రావణుడు ఇంద్రజిత్తు దేహాన్నిగాంచి విశేషంగా దుఃఖిస్తూ కుమారా నీమీద నాకు విశేషమైన నమ్మక ముండెనే యీలంకానగరానికి నాతర్వాత వారసుడవని నమ్ముకొని యుంటినే నీ పేరువింటేనే దేవతలంతా గడగడలాడెడి వారే బాల్యంలోననే దేవలోకంపై దండయాత్రచేశి ఇంద్రుని బంధించి తెచ్చి చెరసాలలో బంధించిన నీశక్తీ నీబలపరాక్రమములు యీనరవానరుల ముందుపనిచేయలేదా తండ్రీ నీమాయా మంత్రవిద్యలు ఏమైనవి నీదివ్యాస్త్రశక్తి ఏమైనది ఇంత జరుగుతుందనినేనెన్నడూ ఊహించనేలేదే నీవంటిపుత్రదు వీరమరణం చెందిన తర్వాత నేను బ్రతికి లాభమేముంది ఇప్పుడే వెళ్ళి సీతను సంహరించి నాకసితీర్చుకుంటానంటూ ఖడ్గం చేతబట్టి బయల్దేరుచుండగా మహాపార్శ్వుడను వాడు అడ్డువచ్చి ప్రభూ ఏమిప్రభూ దుఃఖంలో తారతమ్యాలు మరచిపోతున్నారు నీవెక్కడ నీపరాక్రమ మెక్కడ అష్టదిక్పాలకుల ఓడించి వారితో

ఊడిగాలు చేయించుకున్నవాడివి కైలాసగిరి పర్వతాన్ని కదిలించిఎత్తిన ధీరోదాత్తుడవు చివరకు ఒకస్త్రీని చంపి స్త్రీహత్యతో నీఖడ్గానికి కళంకాన్ని తెస్తావా నీచరిత్రను మైలపరుస్తావా వద్దు ప్రభూ అంటూ నివారించగా ఆప్రయత్నం విరమించుకున్నాడు , ప్రభూ ఇప్పటికై నా మించిన దేమీ లేదు సీతాదేవిని శ్రీరామునకు సమర్పించినచో ఇప్పటికైనా మిగిలినవారినైనా కాపాడుకోవచ్చు అని అనగా మూర్ఖుడా ఏమన్నావు ఇంతమంది బంధువుల పోగొట్టుకొని వారితో సంధిచేసుకోవడమా వారిని సమూలంగా, హతమార్చి మావారి ఆత్మలకు శాంతిచేకూర్చనిదే నా బ్రతుకెందుకు నాజీవితమెందుకని అక్కడి నుండి వెళ్ళిపోయెను.

## సులోచనాదేవిసహగమనము

ఇంద్రజిత్తు భార్యసులోచనాదేవి గొప్పపతివ్రత యీామె. ఆదిశేషుని పుత్రిక దేవతాస్త్రీనాగలోకంలో వీరికి ఏరూపం కావాలంటే ఆరూపం ధరించేవారు భూలోకంలోనికి వచ్చిన తర్వాత ఆశక్తులు వారికి పనిచేయుటలేదు ఆమె వచ్చి ఆదేహంపై బడివిలపిస్తుంది నేను పతివ్రతనే అయితే నా సౌభాగ్యము నాశనం కాకూడదే అంటూ విలపిస్తూ మామగారూ నాభర్త శిరస్సు యుద్ధభూమిలోనున్నది దానిని తెప్పించి నాకివ్వండి వారి శరీరంతో నేను సహగమనంచేశి వారి చెంతకు చేరివారితో శాశ్వతానందాన్ని అక్కడ అనుభవిస్తాననగా అది ఎలాసాధ్యమమ్మా ఆశత్రువులు ఎలా ఇస్తారనగా అలానా ఆ శ్రీరామచంద్రుడు నాభర్త శిరసు నాకివ్వననే అంతటి కిరాతకుడుకాదే, సరేనేనే వెళ్ళి నాభర్త శిరస్సు నేనే తెచ్చుకుంటాను అంటూ పల్లకీ నెక్కియుద్ధ భూమికి వెళ్ళిందిసులోచనాదేవి. ఆమె పల్లకీ ఎక్కి వస్తుంటే రావణుడు ఇంద్రజిత్తు చనిపోయేటప్పటికి ఇక మనం గెలువలేమనే నిర్ణయంతో సీతాదేవిని మన చెంతకు పంపుతున్నాడు కాబోలని వానరులు అందరూ ఆశ్చర్యంగా చూస్తుండగా రామలక్ష్మణులకు సమీపంగా

రాగానేపల్లకీ దిగిగౌరవంగా నడుస్తూ వచ్చెను యీవానరులు ఎవ్వరూ సీతను చూడలేదు గనుక ఆసౌందర్యరాశి సీతాదేవేనని అనుకుంటున్నారు అప్పుడు విభీషణుడు యీామె సీతాదేవికాదు ఇంద్రజిత్తు భార్య సులోచనాదేవి అని చెప్పగానే అందరూ ఆశ్చర్యంగా పరుగెత్తు కుంటూ వెళ్ళి శ్రీరామచంద్రునకీ విషయం తెల్పగా, వెంటనే శ్రీరామలక్ష్మణులు ముందుకు వచ్చిరి వారిని.

## సులోచనాదేవి భర్త దేహంతో సహగమనం చేయుట

చూడగానే ఇంద్రజిత్తు భార్య భక్తితో శిరసు వంచినమస్కరిస్తుంది ప్రభూనేను ఇంద్రజిత్తు భార్యను పతివ్రతను నాభర్త దేహంతోనేను సహగమనం చేయాలి అందులో తలచాలా ముఖ్యం తలలేనిదే సహగమన ఫలితం నాకు దక్కదని అందువల్ల యీ యుద్ధభూమిలోనున్న నాభర్త శిరస్సు తెప్పించి ఇవ్వవలశిందిగా నేను మిమ్ముల ప్రార్థిస్తున్నాననెను అందుకు శ్రీరాముడు వెంటనే వానరుల ప్రక్క చూశి మీారు వెంటనే వెళ్ళి యీామెభర్త శిరసు వెదకి తీసుకరండి అని చెప్పగానే వారు వెళ్ళి తెచ్చిరి ఆమెభర్త శిరసు ఆమెకివ్వండి అనెను వారు ఆమెకిచ్చిరి ఆశిరస్సు అప్పుడు శ్రీరాముడు అమ్మాయీ నీవు పతివ్రతనన్నావు కదా ఆశిరసుకు మాట్లాడే శక్తి ఇస్తున్నాను నీభర్తతో మాటలాడు మనగానే ఆమెశిరస్సుతో స్వామీ నన్ను వదలి వెళ్ళావా స్వామీ నేను నీవెంటనే వస్తానుస్వామీ అనగా అప్పుడు ఇంద్రజిత్తు దేవీ యీరామలక్ష్మణులు ఎవరోకాదు ఆయన జగత్ప్రభువు శ్రీరామన్నారాయణుడే రామచంద్రునిగా జన్మించినాడు ఇక లక్ష్మణుడు ఎవరనుకుంటున్నావు నీ తండ్రి ఆదిశేషుడే ఏమండి యీవిషయం మీారెప్పుడూచెప్పలేదే అంతా అయిపోయిన తర్వాత చెబుతున్నారేమండీ అనగా అప్పుడు దేహ భావనలు అహంకారంతో ఉంటిని అప్పుడుయేవీ మనసుకురాలేదు ఇప్పుడు అన్నీజ్ఞప్తికి వస్తున్నాయి నన్ను సంహరించాలంటే భార్యవుండి బ్రహ్మచర్య వ్రతం పాటించిన వాడూ మరియు పదునాల్గు సంవత్సరాలు ఆహారనిద్రలులేని

వాడేనన్ను సంహరించగలడని బ్రహ్మనాకు వరమిచ్చియుండెను అలాంటి వాడెవడుంటాడను కొనియుంటిని కాని అతడే యీమహానుభావుడు లక్ష్మణుడు అతడే మీతండ్రి ఆదిశేషుడు అని తెలుసుకున్నావు గనుక మళ్ళీ ఒక తూరినమస్కారము చేయుము నీవంటి ఉత్తమ ఇల్లాలు లభించుట నాభాగ్యముదేవీ అని ఇంద్రజిత్తుతల మాటలాడుతుంటే అందరూ ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారు అప్పుడు సులోచనా దేవి తండ్రీ మీరు ఎదుటనే ఉండినా గుర్తించలేని యీమూర్ఖురాలునైన, నన్ను మన్నించండి జనకా ఇదేనానమస్కారాలు అని నమస్కరించగా పూర్వస్మృతులు జ్ఞప్తికి వచ్చి లక్ష్మణుడు బాధపడుతుంటే 14సంవత్సరాలు ఆహార నిద్రలుమాని బ్రహ్మచర్యవ్రతం పాటించిన లక్ష్మణుని గొప్పతనానికి శ్రీరాముడు మొదలగు వానరులంతా ఆశ్చర్యపడుతున్నారు తర్వాత శ్రీరాముడు అమ్మాయీ నీభర్త అయిన ఇంద్రజిత్తుని బ్రతికిస్తాను భర్తతో కూడి సుఖభోగాలు అను భవించు అనగా ప్రభూరామచంద్రా యీరాక్షస జన్మలో సుఖభోగాలు శాంతి ఎక్కడుంది నాకీ జీవితంలో బ్రతకాలనే కోరికలేదు నాకోరిక ప్రకారంగానాభర్త శిరసు అందజేశినందుకు మీకు కృతజ్ఞురాలనుస్వామీయని నమస్కరించి శిరస్సుతో పల్లకీ నెక్కి లంకానగరంచేరి శ్రీగంధపుచెక్కలతో చితిపేర్పించి భర్త శరీరంతో పాటుగా సహగమనం చేశెను  ఆకనమునుండి ఇంద్రజిత్తు దివ్యదేహంతో దేవతావిమానములో వచ్చెను యీమె సులోచనాదేవి కూడా దివ్యదేహంతో దేవతా విమానమెక్కి స్వర్గలో కంవెళ్ళిపోయెను.

## మండోదరి ఇంద్రజిత్తు సులోచనల మరణం
## గూర్చి దుఃఖించుట

మండోదరి మహావీరుడైన ఇంద్రజిత్తు మరణించుటచే ఆమె చాలా దుఃఖిస్తూ ఏమండీ మీకీ యుద్ధం మోజుతీరలేదా. మనరాజ్యంలో మూడుభాగాలకు పైగా వీరులు మరణించగా భర్తలు పోయిదుఃఖించువారు పుత్రులు పోయి దుఃఖించువారు

తంద్రులుపోయి దుఃఖించువారు ఎక్కడ చూచినాదుఃఖాలు ఏడ్పులే వినపడుతున్నాయే అవి మీ చెవులకు వినపడుటలేదా, ఆ దుఃఖార్తులు మీకండ్లకు కనపడుట లేదా ఆదుఃఖాలు మనవరకు మన ఇంటివరకూ వ్యాపించినా మీకింకాజ్ఞానోదయంకాలేదా. యిప్పటికైనా యుద్ధం నివారించవచ్చు ఆబుద్ధి మీకు కలుగుటలేదా అంటూ విశేషంగా దుఃఖించేమండోదరితో దేవీ నీవెంత పిచ్చిదానవు త్రిలోకాలను గడగడలాడించిన నేను సామాన్య నరవానరులకు భయపడివారిని శరణుకోరిబ్రతుకుటయా, వీరమాతవు వీరపత్నివి నీవనవలశిన మాటలేనా ఇవి రేపటి యుద్ధంలో నాదే విజయము నిర్భయముగా ఉండుమని శయన మందిరానికి వెళ్ళెను మండోదరి సయితం శయనమందిరానికి వెళ్ళెను అర్ధరాత్రి దాటిన తర్వాత రావణుడు ఒంటరిగా లేచిబైటకు వెళ్ళి ఓరహస్య మార్గం ద్వారా పాతాళమందిరం వైపు వెళ్ళి ఆద్వారం తెరుచుకొని లోపలికి వెళ్ళి అక్కడ ద్వారం తెరచిలోపలికి వెళ్ళగా అక్కడ ఒకపూజామందిరం సీతారాముల దివ్యవిగ్రహాలు ఆవిగ్రహాలకు నమస్కరించి స్వామీ ఒక లక్షయాబైవేల సంవత్సరాలనుండి యీదేహాన్ని మోస్తూవిసుగొచ్చింది తొందరలో నీవు వచ్చినీవునన్ను నీలోచేర్చుకో ప్రభూనీవుయీవిషయంలో అశ్రద్ధచేయు చున్నందుననే మాతల్లి అయిన సీతాదేవిని అపహరించుకొని వచ్చినాను అలాగైతే తొందరగారాగలవని వచ్చినావు తండ్రీ నాకోర్కె తొందరలోననే నెరవేరుతుందనే అర్ధ మౌతున్నది స్వామీ తొందరలోననే మిమ్ము చేరుకుంటాను ప్రభూ అంటూ నమస్కరించి, ఆ పూజా మందిరం తలుపులు వేశి వెనుకకు తిరుగునప్పటికి ఎదుట మండోదరి నిలబడియుండెను నీవు ఎప్పుడు వచ్చినా వనెను నీవు వచ్చినపుడే వచ్చినాను అన్నీవిన్నాను అన్నీ చూచాను, ఆరామచంద్రునిపై నీకంత భక్తి గౌరవాలుండి బైటయీజగన్నాటక మెందుకు అందరినెందుకు మోసం చేస్తున్నారండీ అంటూ ఆమెప్రశ్నపరం పరలుకురిపించగా అప్పుడు రావణుడంటాడు పిచ్చిదానా అది దేవరహస్యం ఎవరితో చెప్పవద్దు ఇకపోతే సీతాదేవిని నేను ప్రేమించికామించి తెచ్చినానను కుంటున్నారు ఆమెను

నేను ప్రేమించి తెచ్చినట్లైతే ఆమెను ఏదోదివ్య మందిరంలో ఉంచలేనా, లేక ఆమెను ఉంచడానికి నాకు మందిరాలు లేక నా అక్కడ అడవిలో ఎందుకు ఉంచినాననగా ఆమెకు సంతానోత్పత్తికి దోషాలు ఉన్నవి ఆదోషాలన్ని ఆశోకవనములోని ఓషధుల ప్రభావంతో ఆమెకు ఆసమస్యతీరిపోతుంది మాతల్లి సీతాదేవి గొడ్రాలంటే నాకెంతో బాధకద ఆకారణంతో ఆమెను ఆశోకవనంలో ఉంచాను ఆమెకు ఆదోషం తొలగిపోతుంది ఆమెకు తొందరగా సంతానం కలుగుతుంది కనుక యీవిషయం ఎవరితో చెప్పవు కదా అన్నాడు నీకు లేనిది నాకెందుకు లెమ్మంటుంది మండోదరి ఇందువల్లనే అన్నీ తెలిసిన మూర్ఖుడు రావణుడు ఏమీ తెలియని మూర్ఖుడు దుర్యోధనుడు అని అంటుంటారు, తరువాత కథలో ప్రవేశిద్దాము, రావణుడు యుద్ధంలో ఎప్పుడుకాని ముందుండాలి కాని రావణుడు మహాపరాక్రమవంతుడే అయినా యింతవరకు ముందుండి యుద్ధం చేయలేదు మంత్రులను పుత్రులను సోదరుడు కుంభకర్ణున్ని అందర్నీ వెదకి వెదకి యుద్ధానికి పంపుచున్నాడు కాని తాను వెళ్ళడం లేదు పరాక్రమవంతుడు గాక కాదు శక్తిలేకకాదు మరికారణ మేమనగా శ్రీరామచంద్రుని చేతిలో మరణించి శ్రీరామచంద్రుని చూస్తూ మరణిస్తే స్వర్గసుఖాలు జీవన్ముక్తి కలుగుతుందన్న నమ్మకంతో తనవారందరినీ ఆత్మీయులనూ పుత్రులనూ తమ్ముడినీ అందరినీ యుద్ధానికి పంపి అందరూ మరణించిన తర్వాత తాను యుద్ధానికి వెళ్ళుటలో పరమార్థం అదిరావణునికి మాత్రమే తెలుసు ఆసంగతి ఎవ్వరికీ తెలియదు సత్యము తెలిసిన సమర్ధుడు రావణుడు వియ్యమునెయ్యము కయ్యము సరిసమానులతోనే చేయాలని శాస్త్రం చెబుతుంది ఆశాస్త్రం ప్రకారంగా రావణుడు రామునికి అన్నింటా సమఉజ్జీ చరిత్రలో ఇర్వురూ వారిపేర్లూ స్థిరంగా సూర్యచంద్రాదులున్నంతవరకు నిలిచియే ఉండును కాని రావణడు పరధనాలను పరస్త్రీలను కోరి సర్వనాశనమైనాడు ఆపని ఎవ్వరూ చేయరాదనే నీతిని ప్రపంచానికి తాను తెల్పిన నీతి మనం శ్రద్ధగా గ్రహించాలి అదే నీతిని దేశానికి చూపెట్టాడు

శ్రీరాముడు రావణుడు సభమేర్పాటు చేశి మిగిలిన మూలబలాల

# రామరావణయుద్ధము

నందరినీ యుద్ధానికి బయలుదేరాలని ఉత్తర్వులు చేశితనవారు తనపుత్రులు తనసోదరుడు మంత్రులు దండనాథులు అందరూ మరణించినారని మిగిలిన సైనికులనందరనూ యుద్ధానికి బయలుదేరవల శిందిగా అందరకూ తెలియజేశి మరురోజు ఉదయం రావణుడు దివ్యరథాన్ని అధి రోహించి దివ్యాయుదాలు దివ్యాస్త్ర సంపదనంతా సమకూర్చు కొని యుద్ధ భూమికి బయలుదేరెను అతని తేజస్సు అతని దర్పము ఠీవి చూచి శ్రీరామచంద్రుడే ఆశ్చర్యపోతాడు ఆరావణుడు యుద్ధ భూమిలో విశేషంగా విజృంభించి తన మాయోపాయాలు ప్రదర్శిస్తున్నాడు రావణుడు, తాను ఆంజనేయుడుగా పెద్దపెద్ద చెట్లు గుండ్లు ఎత్తుకొని వచ్చి వానరులను కొడుతూ ఉంటే ఇదేమి ఆంజనేయుడు మనసైన్యాన్నే హతమారుస్తున్నాడనుకుంటూ రాళ్ళు గుండ్లు క్రింద పారవేశి పరుగెడుతున్నారు మరి ఒక తూరి ఎంతమంది వానరులుంటే అంతమంది రావణులై వానరసైన్యాన్ని కకావికలు చేస్తూన్నాడు అప్పుడు శ్రీరామ చంద్రుడు ఓదివ్యాస్త్రాన్ని ప్రయోగించగా యీమాయలన్నీ ఆమాయాతీతుని ముందు పనిచేయలేదు.

అప్పుడు శ్రీరాములు రావణా అమాయకులైన వానరులయెదటనా నీమాయలు నీపౌరుషమేమో నాయెదట చూపుమనగా రావణుడు, రామానీవు తాటకను స్త్రీని చంపుట కాదు గొప్పతనం సుభాహుని చంపుట యా అతడు ఎదుట పడియుద్ధం చేయలేదు శివధనుర్భంగం చేయుటయా అది తృప్పుపట్టినది మాచెల్లెలి ముక్కుచెవులు కోయుటయా అది అబలమారీచుని హతమార్చుటయా అదిపారిపోవు మృగం దానిని చంపుటలో గొప్పతనంగాదు తర్వాత చెట్టు చాటననుండి కోతిని చంపుట అదిపౌరుషమేనా అనగా.

శ్రీరాముడు రావణా నీపరాక్రమములు గూర్చియు విన్నాను అబలలను వేధించుటయు కార్తవీర్యార్జునితోనూ బలిచక్రవర్తితోనూ వాలితోనూ నీవు పొందిన అవమానాలు నేనెరుగనివికావు వృధా మాటలతో కాలక్షేపం మంచిదికాదు అంటూశ్రీరాములు ధనుష్టంకారంచేయగా రాక్షసుల గుండెలు అన్నియునదరి పోయెను శ్రీరామచంద్రుడు లక్ష్మణుడు అంగదుడు హనుమ మొదలగు వారు రావణుని మూల బలమును చీల్చి చెండాడుచుండిరి రామరావణ సంగ్రామం భీకరంగా జరుగుతుండగా ఆకాశమునుండి దేవతలు ఆశ్చర్యంగా వీక్షించుచుండిరి యీవిధంగా రాముడు భూమిమీద యుండి యుద్దం చేయుట రావణుడు రథముపైయుండి యుద్ధం చేయుట చూశి దేవేంద్రుడు తన రథాన్ని ఆయుధాలను పెట్టి రథం పంపెను అప్పుడు మాతలి వచ్చి శ్రీరామునకు నమస్కరించి దేవేంద్రుడు పంపినరథాన్ని ఎక్కి యీదివ్యాస్త్రాలతో ఆరావణున్ని తొందరగా హతమార్చమని చెప్పెను అప్పుడు శ్రీరామ చంద్రుడు ఆదివ్య రథానికి ప్రదక్షిణ చేశి నమస్కరించి ఆరథాన్ని అధి రోహించెను అప్పుడు జరిగే ఆయుద్ధము చాలా గంభీరంగా ఉండెను రావణుని శరీరం కూడా రక్తసిక్తమై ఉండెను వీరులయుద్ధం ఇట్లుండగా రాక్షసులు వానరవీరుల సంగ్రామం రాక్షసులను చిక్కిన వారిని చిక్కినట్లు పరలోకాలకు పంపుతున్నారు రాక్షససైన్యం అంతా తరిగిపోయినది. యీ రామ రావణయుద్ధాన్ని దేవతలు యక్షులు గంధర్వులు ఆసక్తిగా ఆకాశం నుంచి వీక్షిస్తూ ఉన్నారు ఆకాశాన్ని గురించి చెప్పాలంటే వేరే ఏమి చెప్పగలం సముద్రాన్ని గూర్చి చెప్పాలంటే వేరే ఏమి చెప్పగలం రామరావణ యుద్ధం గూర్చి చెప్పాలంటే వేరే దేనివలెనని చెప్పగలము రావణుని చేతులు తలలు బాణాలతో ఖండిస్తూ ఉంటే అవిమళ్ళీ తిరిగి అతుక్కుంటూనేయుండెను అప్పుడు ఆసమయంలో అగస్త్యుడు వచ్చి ఆదిత్యహృదయం ఉపదేశించడం ఆదిత్య హృదయం జపించడం మరియు విభీషణుడువచ్చి రామచంద్రా రావణుని నాభిస్థానంలో అమృత కలశమున్నది అందుచే అవయవాలు మరలా అతుక్కొనుచున్నవి ఆఅమృతకలశం

ఛేదించండి అతడు మరణిస్తాదనగా శ్రీరామచంద్రుడు ఒకేతూరి ముప్పై ఆరు బాణాలు సంధించగా ఇరవైచేతులు పదితలలు గుండెలు కడుపు భూజాలు నాభిస్థానం అన్నీ ఒకే సారిసంధించగా భీకరంగా అరుస్తూ నేలకూలెను రావణుడు యుద్ధంలో కూలిపోగానే సముద్రం ఉప్పెంగెను ఆకాశము నుండి ఉల్కాపాతములు జరిగెను దేవతలు పూలవర్షం కురిపించిరి వానర భల్లూక సుగ్రీవాంగదులందరూ శ్రీరామ జయ రామ జయజయరామ అంటూ నృత్యంచేయసాగిరి మిగిలిన రాక్షసులు లంకానగరానికి పరుగెత్తిరి.

## ఇది వ్రాయడం యీరోజు 27-10-2011 మహాలయ అమావాస్యరోజే రావణ వధ జరుగడము విశేషం మంగళవారం కూడాను

రావణుడు మరణించగానే అందులోన్నుంచి ఒక తేజస్సువచ్చి శ్రీరామునిలో లీనమయ్యేను యీవార్త తెలియగానే అంతఃపురరాణివాసస్త్రీలు మండోదరాదిగాగల వారు వచ్చి విలపించు చుండగా వారితో పాటు సోదరవాత్సల్యంతో విభీషణుడు కూడా దుఃఖిస్తాడు మండోదరి దుఃఖాన్ని భాగవతంలో పోతన చాలా గొప్పగా వర్ణించాడు గమనించండి ఇక్కడ ఒక ధర్మ సూక్ష్మాన్ని చూద్దాము ఆయన ఆదిత్యహృదయం జపం చేయాలనా। లక్ష్మణుడు ఇంద్రజిత్తుని చంపటానికే జన్మించిన మహానుభావుడు 14గు సంవత్సరాలు ఆహారనిద్రలు లేనివాడు భార్య ఉండి బ్రహ్మచర్యవ్రతం చేశిన ధీరుడు అతడు ఇంద్రజిత్తుని చంపునప్పుడు నేను రామున్నిత్రికరణ శుద్ధిగసేవించే వాడినైతే రాముడు ధర్మం తప్పని వాడైతే యీబాణంతో ఇంద్రజిత్తు సంహరించబడుగాకయని సంహరించెను.

ఇందులో పరమార్థమేమనగా నీవెంతటి సమర్థుడవైనా దైవానుగ్రహంతోడు ఉండే తీరవలశిందేనని లోకానికి బోధించుటకైవారు ఆవిధంగా ఆచరించారు

అది ప్రతిఒక్కరికీ అవసరం కూడాఅని మనం గ్రహించాలి రావణుడు ఆవిధంగా భూమిపై పడిపోగానే లక్ష్మణా రావణుడు మహా భక్తుడు రాజకీయవేత్త గొప్ప అనుభవం గలవాడు అతని చెంతకు వెళ్ళి ధర్మ సూక్ష్మాలు తెలుసుకొమ్మని లక్ష్మణున్ని పంపుతాడు అప్పుడు లక్ష్మణుడు రావణుని చెంతకు వెళ్ళి నీవు గొప్పరాజకీయవేత్తవు భక్తుడవు అనుభవం కలవాడవు గనుక నీ దగ్గెర ధర్మ సూక్ష్మాలు తెలుసుకొమ్మని మా అన్నపంపి నాడనగా అప్పుడు రావణుడు లక్ష్మణా తెలుసుకోగేరే వాడు శిష్య లక్షణాలు కలిగి ఉండవలెను తలదగ్గెరకాదు ఉండవలశింది కాళ్ళ దగ్గెరకు వెళ్ళి చేతులు కట్టుకొని అడుగు చెబుతాననగా లక్ష్మణుడు పాదాల చెంతకు వెళ్ళి చేతులు కట్టుకొని మరల అడుగగా ఎంతకాలం జీవిస్తే నేమి ఎన్నివేదాలు చదివితేనేమి ఎంత పరాక్రమముంటే నేమి అన్నీ ఉన్నా ఒక్కకామానికి బానిసనై నేను నావంశం అంతా, అన్నీ సర్వనాశనమైనాయనే దానికి నేను నా జీవితము నాచావు ఆదర్శము ఇదే అందరూ తెలుసుకోవలశిన గొప్పనీతి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనుచరమదశలోనున్నాననెను.

సంతోషం మంచిదంటూ నమస్కరించి లక్ష్మణుడు వచ్చెను రావణుడు రామచంద్రుని దర్శిస్తూ శ్రీరాముని ధ్యానిస్తూదేహంవదలెను ఇక్కడ ఇంకో ముఖ్యవిషయం గూర్చి తెలుసుకుందాము ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దేవదానవ యుద్ధం మొదలు శ్రీకృష్ణ దేవరాయలు పరకు రాజు ముందు ఉండాలి అప్పుడు రాజు మంత్రి చేనాధిపతిసైనికులు యుద్ధం చేశేవారు అందులో ప్రభువుమరణించిన వెంటనే యుద్ధం నివారించి ఆరాజ్యాన్ని వీరుస్వాధీనం చేసుకునే వారు కాని రామరావణ యుద్ధంలో రావణుడు చివర రెండురోజులు మాత్రమే యుద్ధానికి వచ్చినాడు ఒకరోజు ధనుర్బాణములు రథము సారధిని కోల్పోగా, అప్పుడు శ్రీరాములు రావణానిన్ను సంహరించడం ఇప్పుడు నాకు సులభమే అయినా ఇప్పుడు నీతో యుద్ధంచేయదలంచుకోలేదు ఈకోజు ఇంటికి

వెళ్ళి విశ్రాంతి తీసుకొని అస్త్రశస్త్రాలు సమకూర్చొకొని రేపురమ్ము అప్పుడు నాబాణాల రుచి చూదువుగాని వెళ్ళు అంటూ ఇంటికి పంపుతాడు ఆరోజురాత్రి రావణుడు ఔరా శ్రీరాముని ఔదార్యము అతని గొప్పతనము నన్ను సంహరించే అవకాశాలు ఉండి కూడా వదలి పెట్టినాడని శ్రీరామున్ని శ్రీరాముని గుణాలను మనసారామెచ్చుకుంటాడు రావణుడు.

మరురోజు యుద్ధానికి వచ్చినాడు మరణించాడు అసలు విషయం అతను యుద్ధానికి రాకుండా మొత్తం కుటుంబాన్ని ఆత్మీయులను బంధువులను తమ్ముడిని సంతానాన్నందరినీ ఎందుకు పంపినాడనగా అందరూ ఆ దేవాదిదేవుని చేతిలో మరణించాలని మరణిస్తూ శ్రీరామునిచూస్తూ ప్రాణాలు వదలాలనీ అతని కోరిక తానే ముందు యుద్ధానికి వెళ్ళితే తర్వాత యుద్ధం నిల్చిపోతుంది నావారు ఇంకాచాలామంది మిగులుతారు యీసదవకాశం మరలారాదు అనేపరమార్థంతోనే అందరినీ చంపించిన తర్వాత తాను చావడంలో పరమార్థం, తర్వాత విభీషణున్ని ఓదార్చి రావణునికి అంత్యక్రియలు చేయమని చెప్పగా విభీషణుడు గంధపు చెక్కలతో శవదహనకార్యక్రమం జరిపించెను తర్వాత శ్రీరాముడు సుగ్రీవ అంగద జాంబవంతాది ప్రముఖులబిలచి రావణునికి అపరకర్మలు చేయుట పూర్తి అయినది మీరు ఇప్పుడు విభీషణునకు పట్టాభిషేకమొనర్పవలయును అనగా సుగ్రీవుడు రామచంద్రా మృతాశాచము కదా మరణించినది స్వయాన అన్నకదా అనగా అప్పుడు శ్రీరాముడు ఇట్లనెను. కమ్మరికుమ్మరి రాజకీయోద్యోగికి మంగలివానికి రాజునకు వీరందరకు స్నానం చేశిన తక్షణమే శౌచము తొలగిపోవును అని తెల్పగా వానరప్రముఖులు వెళ్ళి విభీషణుని పట్టాభిషేక కార్యక్రమము వైభవంగా నేరవేర్చిరి ఇక్కడలోకకంటకుడైన రావణున్ని సంహరించి లోకానికి దేశానికి ఎంతోమేలు చేకూర్చారని బ్రహ్మాది దేవతలు వచ్చి శ్రీరాముని స్తోత్రముచేశిరి బ్రహ్మ ఈశ్వరుడు కృతజ్ఞతలు చెప్పిన తర్వాత దేవేంద్రుడు ముందుకు వచ్చి

రామచంద్రా మాకందరకు రావణుని బాధలు తొలగించి మహోపకారం చేశారు మీరు, మీకే విధంగా కృతజ్ఞత చెప్పాలో తెలియుటలేదు అయినా మీకేమి కావలయునో కోరుకొనుడు అనగా శ్రీరాములు చాలా సంతోషము నా కొరకై వచ్చి యుద్ధంలో మృతిచెందిన వానరులను బ్రతికించండి అనికోరగా దేవేంద్రుడు అమృత వర్షం కురిపించి అందరినీ సజీవుల చేశెను అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులై నూతనోత్సాహంతో లేచిరి.

## సీత అగ్ని ప్రవేశం చేయుట

విభీషణుడు పట్టాభిషిక్తుడైన తర్వాత శ్రీరామునిసన్నిధికి వచ్చెను అప్పుడు శ్రీరాముడు విభీషణున్ని లంకేశ్వరా ఇప్పుడు సీతను పిలిపించవలయును అనగానే వెంటనే అంతఃపురానికి ఆహ్వానించి ఆమెకు తలవెంట్రుకలు చిక్కుతీసి స్నానంచేయించి విలువైన వస్త్రాలు ఆభరణములు ధరింపచేశి పల్లకీపై గౌరవంగా సీతాదేవిని తీసుకవస్తుండగా వానరసైన్యం సీతాదేవిని చూచుటకు తోసుకొని వస్తూ ఉండిరి అప్పుడు సీతాదేవి మేనాదిగి పాదచారిమై శ్రీరాముని చెతకు వచ్చి పాద నమస్కారం చేయబోగా ఆగుసీతా నన్నుతాక వద్దు నాభార్యను అపహరించినవానిని శిక్షించి భార్యను రక్షించుకోలేని అసమర్థుడు అంటారని, నిన్నురక్షించి చెరవిడిపించాను నీవు ఇప్పుడు స్వేచ్ఛా జీవివి ఎక్కడికైనా వెళ్ళవచ్చు ఎవరితోనైనా ఉండవచ్చు అని అనగానే, సీతాదేవి నిశ్చేష్టురాలై దుఃఖిస్తూ ఏమండి మీకొరకైకంటికి నిద్రలేకుండ స్నానం కూడా చేయకుండా సంవత్సరం పాటు మీరాక కోసం వేచిచూచిన నాకు మంచి బహుతినిచ్చారు. లక్ష్మణా భర్తచేనిరాకరించ బడిన స్త్రీకి బడబానలమే శరణ్యము లక్ష్మణా భగవంతునికైనా అపచారం చేయవచ్చును గాని భాగవతాపచారం చేయరాదని పెద్దలసూక్తి సంతతం నియమనిష్టాగరిష్టుడవై మాకొరకై అన్ని సుఖాలను వదలుకొని వచ్చిన ఉ

త్తమభక్తుడవైన నిన్ను అనరాని మాటలు అనిన నాపాపానికి ఇంతవరకు అనుభవించిన శిక్షసరిపోయిందనుకుంటిని కాని నిన్నుకఠినంగా దుర్భాషలాడిన పాపానికీ శిక్ష సరిపోలేదు కనుక, లక్ష్మణా అగ్నిని ప్రజ్వలింపచేయుము ఆవిధంగానైతే అన్నీ సక్రమంగా కుదురుననగా లక్ష్మణుడు అన్నగారి వంకచూడగా

## సీతాదేవి అగ్ని ప్రవేశము

శ్రీరాముడు కనులతోనే అనుమతి ఇచ్చాడు శ్రీరాముడు అనుమతి ఇవ్వగానే లక్ష్మణుడు వట్టికట్టెలు పేర్చి అగ్నిరగిల్చెను అప్పుడు సీతాదేవి శ్రీరామునికి ప్రదక్షిణ నమస్కారాలు చేశి అగ్నిహెూతృనికి ప్రదక్షిణచేశి అగ్నిలో ప్రవేశించెను వానరులు మొదలగు వారందరూ కళ్ళు మూసుకొని భోరున దుఃఖించారు దుఃఖిస్తూ ఆచితి వంకచిన్నగా చూశారు అందరు అప్పుడు ఆ అగ్నినుండి అగ్నిహెూత్రుడు ఇరువురు సీతలతో బైటకి వచ్చారు ఇదే మిటని అందరూ ఆశ్చర్యంగా చూస్తూ ఉండగా అగ్నిహెూతృడు శ్రీరాముని చెంతకు వచ్చినమస్కరించి మహానుభావావీరిలో ఇంతవరకు లంకానగరంలో రాక్షసస్త్రీల మధ్య సీతగా నటించినది వేదవతి అనగా అది ఎలా సాధ్యం అని శ్రీరాములడుగగా రామచంద్రా రావణుడు సీతాదేవిని అపహరించుకొని వెళ్ళుచుండగా నేనునాచెంత ఉన్నవేదవతితో నీవు శ్రీరామునే వివాహమాడవలయునను కుంటున్నావు కదా ఇప్పుడు సీతకు బదులుగా రావణునితో వెళ్ళి ఆసమస్యలు అనుభవించు ఆసీతాదేవిని నాచెంత ఉంచుకొని నేను కాపాడుతానని ఆమెతో తెల్పినేను రావణుని ఎదుటికి వెళ్ళి రావణా చాలా మోసపోయావు శ్రీరాముడు అసలు సీతను నాచెంత దాచి ఉంచినాడు నీవు మాయా సీతను అపహరించుక పోవుచున్నావనగా అలాగా అయితే అసలు సీతను చూపించమనగా నేను నాచెంత ఉన్న వేదవతిని చూపితిని అప్పుడు రావణుడు వేదవతిని తీసుకొని సీతను అచ్చటనే వదలివెళ్ళెను అప్పటినుండి సీతాదేవిని నాచెంతనే ఉంచుకొని కాపాడుచున్నాను మిమ్ముల ప్రేమించి మీకొరకై

లంకానగరంలో కష్టాలు అనుభవించినది పైగా మీభార్యగా నటించడం మేమనగామిమ్ములనే భర్తగా కోరుటవల్లనే, కాబట్టి సీతాదేవితో పాటు యీమెను కూడా భార్యగా స్వీకరించాలని ఆమెకోరిక, మాకోరిక, ముఖ్యంగా సీతాదేవి వేదవతీ ఇద్దరూ లక్ష్మీ అంశ సంభూతులే మీరు సాక్షాత్, నారాయణాంశ సంభూతులు గనుక యీమెను స్వీకరించండి వీరి స్పర్శవలన నేను పవిత్రమైనానని అగ్ని హెూత్రుడు తెల్పగా హవ్యవాహనా నాయీ అవతారం ఆదర్శ అవతారం యీఅవతారంలో ఏకపత్నీవ్రతం నాకు అత్యంత ముఖ్యము.

యీ అవతారంలో ఇంకోస్త్రీని చేపట్టే అవకాశమేలేదు అయినా ఆమెమాకోసరం చాలా కష్టాలు అనుభవించింది కనుక వచ్చే శ్రీక్రిష్ణావతారంలో యీమెను ప్రియమైన భార్యగా చేపడ్తానని ఆమెకు అగ్ని హెూత్రునకు నచ్చజెప్పి సీతను దగ్గరకు చేర్చుకొనెను అప్పుడు శ్రీరాముడు విభీషణుని పిలిచి మాకు ప్రయాణమునకు పుష్పకవిమానంతయారు చేయమని కోరగా విభీషణుడు రామచంద్రామానగరంలో ఓ మూడు రోజులు మా ఆతిధ్యము స్వీకరించివెళుృదురని కోరగా నేను పట్టణాలు నగరాలు గ్రామాలలో కాలుపెట్టను తర్వాత ఒక దినంలేటైతే భరతుడు ప్రాణత్యాగం చేయడానికైనా వెనుతీయడు కనుక నేను తొందరగా అయోధ్యానగరం చేరాలని తెల్పగా వెంటనే పుష్పక విమానం తెప్పించి వానరులకు అందరకు విశేషధనాలు బంగారు ఆభరణాలు పంచిపెట్టెను అప్పుడు శ్రీరాముడు వానరులనందరకు కృతజ్ఞతలు తెల్పుచూ పరమమిత్రులారా మీసాహాయ సహకారాలతో యీమహాసంగ్రామంలో మేమే జయించగల్గినాము మీరందరూ నాకు తోడులేకుండిన నేను జయించగలిగే వాణ్ణికాదు కనుక మీరు మీమీని వాసాలకు వెళ్ళి సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను నేను వెళ్ళివస్తాను సెలవియ్యండి అని అనగానే సుగ్రీవుడు విభీషణుడు అంగదుడు జాంబవంతుడు ఆంజనేయుడు మొదలగు అతిముఖ్యులు కొందరు మాత్రమే

శ్రీరాముని వెంట అయోధ్యకు మేమును వచ్చెదమనగా శ్రీరాముడు సమ్మతించెను అప్పుడు పుష్పకవిమానముపై కెగిసి ఆకాశంలో వెళ్ళుచుండగా సీతాదేవికి రావణుడుచచ్చిన ప్రదేశము ఇంద్రజిత్తు మరణించిన ప్రదేశముల జూపుచు సముద్రందాటిన తర్వాత తాను శివప్రతిష్ట చేశిన ప్రదేశంచూపగా సీతాదేవి స్వామీ నేను లేకుండ మీరు ప్రతిష్టను ఎలాజరిపినారు ఇర్వురం ఉండికూడి ప్రతిష్టచేయాలని నాకోరిక యనగానే విభీషణునికి తెల్పి పుష్పక విమానాన్ని క్రిందికి దింపి హనుమా నీవు కాశికిపోయి శివలింగము తీసుకరావలయును మీ అమ్మగారు శివప్రతిష్టను చేయాలని కోరుచున్నది అనగా ఆంజనేయునిలో అన్నీ నాకే తెల్పుచున్నారు నేను తప్పితే ఎవరీపని చేయలేరు అని అనుకుంటూ సరేనంటాడు వెంటనే వెళ్ళు ముహూర్తం దాటకుందారావలశిందిగా చెబుతాడు శ్రీరాములు కాని ఆంజనేయులు శివలింగాన్ని తెచ్చుటలో లేటు అయినది ముహూర్తం దాటి పోతున్నదని గ్రహించి వెంటనే సైకతలింగం (ఉసుకలింగం) తయారుచేశి ప్రతిష్టకార్యక్రమం పూర్తిచేశెను అప్పుడు ఆంజనేయుడు కాశినుండి లింగంతో వచ్చాడు ప్రతిష్టాకార్యక్రమం పూర్తిచేశినందుకు బాధపడ్తూ ఆఉసుకలింగం తీసి యీలింగం ప్రతిష్ట చేయమని కోరుతాడు అది ఎలాతీసి వేయుటకు వస్తుంది సరేప్రయత్నం చేయుము నీవే అనగా ఆంజనేయుడు ఆసైకతలింగాన్ని తొలగించుటకు ప్రయత్నం చేయగా కదలలేదు తోకచుట్టి ఎగిరెగిరిదుమికెను శరీరమంతా ఉడుకవచ్చెను హనుమ అలశిపోయెను అదికదలలేదు అప్పుడు శ్రీరాములు ఆంజనేయా ఎందుకు శ్రమపడుతావు నీలింగాన్ని కూడా ప్రక్కనే ప్రతిష్టించుదామనెను ప్రతిష్టించెను ఇప్పటికీ రామేశ్వరంలో సైకతలింగం కాశీలింగం ఇప్పటికీ మనం దర్శిస్తూ ఉంటాము శ్రీరాముడు లింగప్రతిష్టచేశిన పుణ్యప్రదేశమైనందు చేతనే ఆపుణ్యక్షేత్రానికి రామేశ్వర మని ప్రసిద్ధక్షేత్రంగా ప్రసిద్ధికెక్కినది అక్కడ ప్రతిష్టాకార్యక్రమం పూర్తి చేశి అక్కడి నుండి బయలుదేరినారు కొంతదూరం వెళ్ళగానే హనుమంతుడు స్వామీ ఇక్కడ అంజనాద్రి పర్వతంపై

మాతల్లి తపస్సు చేసస్తూవున్నది ఆమెగ్రుడ్డిది వృద్ధురాలు ఆమెను చూడకచాలారోజులైనది సుగ్రీవుడు సమస్యలతో నుండుట చేతను అతని సమస్యలు పూర్తి అయిన తర్వాత అన్నీ మిారెంగినదే ఆమెను చూడక చాలరోజులైన దనగాహనుమా మనం తొందరగా వెళ్ళాలి మనంలేటయితే భరతుడు ఒక గడియకుడా ఉండడు తనశరీరాన్ని అగ్నికి ఆహుతి చేస్తాడనగా స్వామి హనుమ మన కొరకై ఎంతోశ్రమించాడు అతని యీ చిన్నకోరిక మనంకాదనడం ధర్మంకాదు యిలాంటి భక్తాగ్రగణ్యుని కన్న ఆపుణ్యాత్ముురాలిని దర్శించుకొని వెళ్ళడమే మంచిదనగా సరేనని అందరూ అంజనాదేవి ఆశ్రమంచెంతదిగిరి ఆంజనేయుడు విమానము నుండి దుమికి పరుగెత్తుకుంటూ వెళ్ళితల్లికి సాష్టాంగ నమస్కారంచేశెను అప్పుడు అంజనాదేవి తడుముతూ ఎవరు నీవెవరనెను అప్పుడు ఆంజనేయుడు అమ్మానేనమ్మా నీకుమారుడననెను అప్పుడు ఆమెవెంటనే దగ్గెరకు తీసుకొని ఒడిలో కూర్చోబెట్టుకొని ఏమి బాబూ అమ్మనేమరచావా అనగా లేదమ్మా నిన్నుమరువలేదువాలి సుగ్రీవులు పరిస్థితులు చాలా సమస్యలుగా ఉండెను తర్వాత మహానుభావుడు శ్రీరామచంద్రుని ఇల్లాలిని రావణుడు అపహరించడం ఆరావణుని సంహరించుటకై సముద్రముపై **5**రోజులు వారధికట్టడం **7**ఏడురోజులు బ్రహ్మాండంగా లంకా నగరంపై దండెత్తి యుద్ధంచేశి రావణ సంహారం చేశిసీతాదేవితో గూడు కొని శ్రీరామచంద్రుడు లక్ష్మణుడు మొదలగు వారంతా అయోధ్యకు వెళ్ళుతూనిన్నుచూడాలని కోరిక గలిగి ఆసంగతి తెల్పగా వారందరూ వచ్చినారని తెల్పగా ఆమె వెంటనే కోపోద్రిక్తురాలై ఒడిలోనున్న హనుమను క్రిందకు పడద్రోశి మూర్ఖుడా నీవు ఇంత అసమర్థుడవు అని అనుకోలేదు నీవు నాకొడుకువై నాస్తన్యమునకే అవమానం చేశిన అసమర్థుడ వంటూ తీవ్రంగా కోపించగా, ఆంజనేయుడు గడగడవణుకుతూచేతులు జోడించుకొని నిల్చియుండెను అప్పుడు లక్ష్మణుడు ఇట్లనెను ఏమిటమ్మా నీస్తన్యము యొక్క గొప్పతనము నీకేనాస్తన్యమున్నది ప్రపంచంలో స్త్రీలందరకూస్తన్యంబులు లేవా అనగా అంజనాదేవి ఇట్లనెను

ఎవరామాట్లాడునది నాస్తన్యము అందరిస్తన్యము ఒకటేనా, ఎవరును ఎదురుగా ఉండకుడు అనిరవిక తొలగించి కుమారుని కౌగలింపగా పాలుచేపువచ్చినవి అస్తన్యమును బట్టుకొని పాలనుపిండెను ఆపాలు ఎదుగా ఉండిన కొండపై బడెను ఆదెబ్బకు ఆకొండ ధాంఢీంధూం అంటూ ఆపర్వతం ముక్కలు ముక్కలాయెను.

ఆదృశ్యము జూచి అందరూ ఆశ్యర్యము జెందిరి ఆమె అప్పుడు ఇట్లనెను ఇట్టి పాలను జీర్ణించుకున్నవాడెట్లుండవలెను రాముడట సముద్రం దాటినాడట 5రోజులకు వారధికట్టినాడట ఏడురోజులు యుద్ధంచేశినాడట అసమర్థుడు అని అనగా ఆంజనేయుడు గడగడలాడుతూనిట్లనెను అమ్మానాకంత సైన్య మక్కరలేదునేనొక్కడనే రావణున్ని హతమార్చి సీతమ్మ తల్లిని తీసుకొని రాగలను కాని శ్రీరామచంద్రుడు తనభార్యనుతాను తెచ్చుకోలేక ఒకకోతితో తెప్పించుకున్నాడనే చెడ్డపేరు నాప్రభువునకు వచ్చునని ఆవిధంగా చేయలేదు తల్లీ అనెను అప్పుడు అంజనాదేవి కుమారుని దగ్గెరకుతీసుకొని కౌగలించుకొనెను సీతా రామలక్ష్మణులు వచ్చి ఆమెకు నమస్కారంచేశి ఆయోధ్యనగరానికి మాపట్టాభిషేకానికి రమ్మని కోరగా ఆమెసమ్మతించగానే ఆంజనేయుడు ఆమెను భుజముపై ఎక్కించుకొని ఒకదుముకు దుమికి పుష్పకవి మానముపై ఎక్కించెను అందరూ పుష్పక విమానమెక్కిబయలు దేరి అగస్త్య ఆశ్రమముచేరి లోపాముద్రాదేవితో అగస్త్యుని సుతీక్ష్ణమహామునిని పుష్పక విమానముపై ఎక్కించుకొని అత్రి ఆశ్రమంచేరి అత్రి అన సూయులను సీతారాములు భక్తితో ఆహ్వానించి అప్పుడు అనసూయాదేవి సీతను కౌగలించుకొని సీతాదేవికి రెండు ఫలములనిచ్చెను ఇది సీతాదేవికి ఇద్దరు సంతానం కలుగుదురని సూచించినట్లున్నది అపతివ్రత అనసూయాదేవి శ్రీరాముని చెంతకువెళ్ళి ఇట్లనెను సీతను అగ్నిప్రవేశము చేయించి ఆమెను పరీక్షించిన ఘనుడవు నీవేనా, అని వ్యంగ్యంగా అనగా శ్రీరాములు తలదించుకొని అయోధ్యకు ఆహ్వానం చేయగా అత్రి అనసూయలు వీరితోపాటు పుష్పకమెక్కిరి కొంత దూరంవెళ్ళగా భరద్వాజా శ్రమంచెంతకు చేరి

అక్కడ విమానందిగగానే భరద్వాజుడు ఎదురొచ్చి ఇంతమంది మహర్షులతో కూడి సీతారాములు రావడం నాకు పరమానందంగాయున్నదని అందరినీ స్నానంముగించుకొని రండి భోజనాలు ఏర్పాటుచేస్తున్నామనగానే శ్రీరాముడు ఆంజనేయుని బిలిచి నీవుత్వరగానంది గ్రామం చేరి భరతునకు మారాకను గూర్చి తెలియజేయుము మారాక అతనికి అసంతృప్తిగానున్నట్లు అతని ముఖములో గోచరించినట్లైన ఆవిషయం త్వరగా వచ్చినాకు తెలియజేయుము, నేనిక్కడినుండే మరలా అరణ్యవాసానికి వెళ్ళుదును ఎందుకనగా అధికారంవున్న వారు అధికారాన్ని సామాన్యంగా వదలుకోలేరు వారి కండ్లు కనపడవు చెవులు వినపడవు అది అధికారరోగ పూరిత ప్రభావము చాలా మందిని వదలిపెట్టదు నీవు బ్రాహ్మణ రూపంలో వెళ్ళి అతడే మీ అఘాయిత్యం చేసుకోకుండా కాపాడుము అని చెప్పి ఆంజనేయుని ముందు పంపెను తర్వాత మిత్రులందరితోనూ మహర్షులందరితో కూడుకున్నవాడై భారద్వాజా శ్రమంలో అందరితో కలశి భోంచేశి భరద్వాజ మహర్షిని తితీక్ష మహర్షి మొదలగు వారందరినీ పుష్పక విమానం ఎక్కించు కొని బయలుదేరి తర్వాత శృంగిబేర పురమున దిగి గుహుడిని విమాన మెక్కించుకొని పుష్పక విమానం బయలు దేరెను వీరివిషయం ఇట్లుండగా ఆంజనేయుడు నందిగ్రామం చేరుసరికి అన్నగారు పదునాల్గు సంవత్సరాలు పూర్తి అయిన వెంటనే వస్తానని చెప్పియుండెను నిన్నటికే పూర్తి అయినది ఆయన రావడం లేటైతే నేనగ్ని ప్రవేశం చేస్తానని ప్రతిజ్ఞచేశాను ఆరామచంద్ర ప్రభువు రావడంలేటైనది ఇంక నేను బ్రతికి ఉండడం వ్యర్థం గనుక అగ్ని ప్రవేశంచేయడమే ధర్మమని అగ్నిని ప్రజ్వలింపచేశి అగ్నికి ప్రదక్షిణలు చేస్తున్న భరతుని సమీపించి శ్రీరామచంద్రుడు వస్తున్నాడు అని గట్టిగాపల్కెను భరతుడు వెంటనే ప్రక్కకు తిరిగి చూచెను అక్కడ బ్రాహ్మణ రూపంలో ఆంజనేయుని చూశి నమస్కరించిస్వామీ ఎవరు మీరు మారామచంద్రుడు ఎప్పుడు వస్తున్నాడు అంటూ ఆతురతగా అడుగగా అదుగో పుష్పక విమానం పై మిత్రులందరితో కూడుకొని వస్తున్నాదని

చెప్పగానే పరమానందంతో యీవిషయాన్ని అయోధ్యానగరవాసులందరికీ తెలియుటకై యీవార్త ఆయోధ్యనగర మంతా చాటించేయేర్పాటు చేయించి వశిష్టాది పెద్దలను తల్లులను నందిగ్రామానికి ఆహ్వానం చేయడము వారందరు రాగానే ఆకాశంలో తళతళ మెరుస్తూ పుష్పక విమానం నేలపై దిగెను వెంటనే భరతుడు శత్రుఘ్నుడూ విమానాన్ని సమీపించగానే శ్రీరాముడు లక్ష్మణుడు సీతాదేవి విమానం నుండి దిగగానే భరతుడు కాషాయగుడ్డలతో రుషివేషంతోనున్న భరతుడు పరుగెత్తివెళ్ళి శ్రీరామచంద్రునకు సీతాదేవికి సాష్టాంగ నమస్కారంలు చేయగా శత్రుఘ్నుడూ వెళ్ళి నమస్కారంచేశెను తర్వాత లక్ష్మణున్ని అలింగనం చేసుకొనెను తర్వాత శ్రీరామ చంద్రుడు వశిష్టనకుకైకకు సుమిత్రకు కౌసల్యకు పాద నమస్కారాలు చేయడం. తనవారందరికి తనతో వచ్చిన వారందరినీ పరిచయం

## శ్రీరాముడు అయోధ్యానగరం చేరుట

చేసిన తర్వాత అందరితో కలశి ఆయోధ్యానగరికి వీళ్ళు వెళ్ళేసరికి బ్రహ్మాండంగా అలంకరించి పెట్టినారు అయోధ్యానగరాన్ని ప్రతి ఇంటి ముందు రంగవల్లులతో మామిడాకు తో రణాలతో ఆయోధ్యానగరం కళకళలాడుచుండెను చైత్ర శుద్ధ దశిమి శ్రవణానక్షత్రయుక్తంగా శ్రీరామునకు పట్టాభిషేకం ముహూర్తంయేర్పాటు చేయడము పవిత్ర నదీజలాలు సముద్రజలాలు తెప్పించి శ్రీరామునకు సీతాదేవికి మంగళస్నానాలకు యేర్పాటు చేయుచుండగా శ్రీరాముడు భరతుని తనమీద కూర్చోబెట్టుకొని జడలు విప్పెను తర్వాత శత్రుఘ్నుడిని తనదగ్గెర కూర్చోబెట్టుకొని జడలు విప్పెను తర్వాత తన జడలు విప్పుకొనెను లక్ష్మణుడు తనజడలను విప్పుకొనెను తర్వాత ఆత్మీయులును బంధువులును యీ పట్టాభిషేకమునకు దేశంలో ప్రముఖులేగాక అష్టదిక్పాలకులు బ్రహ్మ ఈశ్వరుడుమొదలగు వారును వచ్చిరి వారిలో జనక మహారాజు వచ్చి సీతాదేవితో ముచ్చటించి మిగతా ఊర్మిళ మాండవీ శృత కీర్తనలనూ ముచ్చటించి కౌసల్యకైక

సుమిత్రల నందరనూ పలుకరించెను లక్ష్మణ భరత శతృఘ్నులు మొదలగువారు వచ్చిన వారందరికీ వారికి అను కూలంగా ఉండునట్లు అన్ని యేర్పాట్లు శ్రద్ధతోచేయుచుండిరి ముందుగా అంకురార్పణగా వించి పవిత్ర నదీజలాలతో స్నానాలు చేయించిన తర్వాత దివ్యమైనపట్టు వస్త్రాలు ధరించిరి అనేకానేక దివ్య మణిమయ భూషణాదుల ధరింపచేశిరి తర్వాత బంగారు వేదికయందు దివ్యమణిమయ సింహాసనంపై పట్టాభిషేకమునకు సర్వవిఘ్న నివారకుడైన వినాయకుడే స్వయంగా వచ్చెను దివ్యసింహాసనము పై శ్రీసీతారాముల కూర్చుండబెట్టి వశిష్ఠుడు తిలకమును బెట్టి కిరీటమును ధరింపజేశెను సీతారాములు దివ్యసింహాసనం అలంకరించగానే ఆంజనేయుడు వచ్చి శ్రీరాముని పాదాలచెంత కూర్చొని అంజలిముద్ర ధరించెను తర్వాత పట్టాభిషేకమునకు వచ్చినవారందురూ దివ్యాభరణాలు కానుకలు సమర్పిస్తూ ఉండిరి ఆకాను కలను వెంటనే తనవారందరికీ దానమిచ్చుచుండెను ముఖ్యంగా తనకై ప్రాణాలకు తెగించిపోరాడిన వానర వీరులందరికీ అనేకానేక దివ్యాభరణాలను ఇచ్చెను తనకు అత్యంత ముఖ్యమైన  విభీషణునకు శ్రీరాముని పూర్వీకులందరూ పూజించే రంగనాథస్వామి విగ్రహాన్ని సమర్పించి విభీషణా మీవారందరూ ఆరాక్షసగుణాలకు స్వస్తిచెప్పి ఉదాత్తమైన ధర్మమార్గంలో భూత దయగలిగి పరద్రవ్యాలను పరస్త్రీలను ఆశించకుండు సద్గుణ సంపన్నులైయుండునట్లు అందరినీ క్రమశిక్షణ అలవాటుచేయుము నీతి నియమాలు కలవాడే నిజమైన మంచి వ్యక్తిగా గుర్తింపు పొందగలడు అంటూ చెప్పి విభీషణున్ని సాగనంపెను అప్పుడు దేవేంద్రుడు దివ్యవజ్రాలహారం శ్రీరాముని మెడలో వేశెను ఆరాక్షసుల బాధనుండి మాకు విముక్తి కలిగించినాడని ఘనంగా ఆదివ్యహారం ఇచ్చెను అప్పుడు శ్రీరామునితో సీతాదేవి అందరకి అన్నిరకాల కానుకలను సమర్పించినారు కాని అతిముఖ్యమైనవాడు మీ వార్త నాకు నావార్త మీకు తెలియజేశిన మహాభక్తుడు ఆంజనేయునకు మీరేమీ ఇవ్వలేదనెను ఆమె అభిప్రాయమెరింగి దేవేంద్రుడు తనకు సమర్పించిన దివ్వ వజ్రాల హారంతీసి

సీతాదేవి మెడలో వేశి నీకెవరు ఇష్టమో ఎవరి కీయదలంచినావో వారికివ్వమనెను అప్పుడు సీతాదేవి ఆదివ్యహారాన్ని ఆంజనేయుని మెడలోవేశెను అప్పుడు ఆంజనేయడు ఆహారాన్ని తీసి చెవి దగ్గిర పెట్టుకొని చూచెను తర్వాత దానిని ఒక్కొక్క వజ్రాన్ని కొరికి చూచెను అప్పుడు శ్రీరాముడుయేమి ఆంజనేయా నీ కోతి బుద్ధులుపో నీయవైతివే ఎంతో అమూల్యమైన రత్నాలహారాన్ని ఎందుకు అలా త్రెంపితుంచి ఆవజ్రాలను కొరికి పారవేస్తున్నావెందుకనెను అప్పుడు ఆంజనేయుడు స్వామీ రామచంద్రా ఇందులో రామనామ జపముందే మోనని వింటిని రామతారక రసాయనం రుచి ఉందేమోనని చూస్తిని అవి ఏవీలేవు ప్రభూ ఆంజనేయా అలాంటివే, నీదగ్గెరయున్నట్లు ఏమి నిదర్శనమనెను మంచిమాట ప్రభూ అంటూతన శరీరంపై ఉండే ఒక వెంట్రుకను పెరికి రామచంద్రుని చెవి దగ్గిర వశిష్టుని చెవిదగ్గిర పెట్టెను ఆవెంట్రుక శ్రీరామ శ్రీరామ శ్రీరామ యని జపించుచుండెను ఆదేమిటి వెంట్రుక పెరికి చెవిదగ్గిర పెట్టుచుంటివే మనెను అలా అయితే ఇలా అందరూ చూడండి అంటూ తన వక్షస్థలాన్ని చీల్చెను అందులో సీతారాములు  ఉండిరి ఆసీతారాములు లేని శరీరంగాని వస్తువుగాని నాకెందుకు ప్రభూ అనెను ఆంజనేయుని భక్తికి అందరు దిగ్భ్రాంతి జెందిరి తరువాత అదే శుభసమయంలో లక్ష్మణుడు నవ్వెను ఆ లక్ష్మణుడు అలానవ్వగానే శ్రీరాముడే ఆశ్చర్యపడినాడు  నన్నుచూశే నవ్వుతున్నాడు కాబోలు ఒక సంవత్సరం లంకలోనున్న మావదినెను సింహాసనంపై తన ప్రక్కనకూర్చో పెట్టుకున్నాడని నవ్వినాడు కాబోలు అనుకున్నాడు సీతాదేవి ఆదేవిధంగా నన్ను చూశేనవ్వినాడని అనుకున్నదట ఆంజనేయుడేమో అందరూ దేవతలూ మహారాజులు ఉండగా వీరిలో యీకోతి ఉండకుంటే నేమి అని నన్నుచూశే నవ్వాడని ఆంజనేయుడు భరతుడునన్నుచూశే నవ్వినాడు ఇన్నిరోజులు శ్రీరాముడు ఏలవలశిన రాజ్యాన్ని ఏలినావు ఇక ఏమి ఎలుతావని నన్ను చూశేనవ్వాడని భరతుడు సుగ్రీవుడు స్వార్థంతో అన్నను చంపించిన ఘనుడని నన్ను చూశే నవ్వినాడని సుగ్రీవుడు

విభీషణుడు ఇదే విధంగా అన్నను చంపించి లంకానగరాన్ని స్వాధీనం చేసుకున్న ఘనుడని నన్ను చూశే నవ్వాడని విభీషణుడు, జాంబవంతుడు యీఎలుగుబంటుకూడా మహారాజుల చక్రవర్తులతో కలువకుంటే నేమి అనినన్నుచూశే నవ్వుతున్నాడని జాంబవంతుడూ, అనుకున్నాడు అంగదుడు తండ్రిని చంపిన పిన తండ్రి దగ్గెర సేవకుడిగా ఉండిన నీపౌరుషమేమైనదని నన్ను చూసినవ్వాడని అంగదుడు ఇదే విధంగా అష్టదిక్పాలకులు మీరంతారావణుని ఇంట్లో సేవచేస్తూ ఉంటిరి మీకాసేవకావృత్తి తొలగిపోయినదని మమ్ము చూశే నవ్వినాడని అష్టదిక్పాలకులు మొదలు గాగలవారేగాకకైక కౌసల్య సుమిత్ర మొదలగు వారందరూ సభలో నిమంత్రులు సేవకులు మొత్తం అందరూ నన్ను చూశేనవ్వాడని అనుకుంటూ ఉండగా అందరూ తలలు ఒంచుకొని నిశ్శబ్దంగా ఉండగా శ్రీరాముడు లక్ష్మణా ఏమిటి, నీ అకాలనవ్వునన్ను చూశేనానీవు నవ్వడం అనగానేలేదు స్వామీ నన్ను చూచి నవ్వినాడంటూ అందరూ ముక్తకంఠంతో చెప్పుచుండగా లక్ష్మణుడు అందరికీ నమస్కరిస్తూ మహానుభావులారా మీఅందరికీ నా నమస్కారాలు మిమ్మెవ్వరిని గూర్చి నేను నవ్వలేదు నేను అరణ్యం వెళ్ళునప్పుడు నిద్రాదేవిని నాదగ్గెర నీవు ఉండవలదు ఆహారనిద్రలూ యీరెండూ నాభార్య ఉర్మిళా దేవి చెంత ఉండమని చెప్పియుంటిని, ఆపదునాల్గు సంవత్సరములు పూర్తి అయినందున నాకీరోజు నిద్రవస్తుండుటచే మరచిపోయిన నిద్రరావటం వల్ల నిద్రజ్ఞప్తికి రాగా నవ్వువచ్చి నవ్వితిని నా నవ్వుమీకం దరకు ఇన్ని విధాలుగా బాధకలిగించినందుకు క్షమించ వలసిందిగా కోరుచున్నాననెను అతని నీతి నిజాయతీ తెలిశి యుండుటచే అందరూ స్వస్థత బొందినారు అప్పటినుండే సభలో నవ్వరాదు, నలుగురిలో నవ్వరాదు, నవ్వు నాల్గు విధాలచేటు, అనే సూక్తులు యేర్పడియుండవచ్చు యీవిధంగా సరదాలతో సంతోషంగా శ్రీరామపట్టాభిషేకం పూర్తి అయినది శ్రీరాముడు ప్రభువైన వెంటనే ధనాగారాలలోనున్న ధనాన్నంతా తెప్పించి సమస్త జనానీకానికి సమస్త

ధనరాసులనంతా దానంచేశెను బంధుమిత్రాదులందరు వారి వారి గ్రామాలకు వెళ్ళిరి శ్రీరాముడు రాజ్య పరిపాలన ఆదర్శవంతంగా ఉండెను రామరాజ్యంలో తల్లి తండ్రులు పిల్లలకు దహనకార్యక్రమాలు చేయుట ఉండేదికాదు. నెలకు మూడువర్షాలు సంవత్సరానికి మూడు పంటలు కుటుంబంలో అన్యోన్యాను రాగాలు కలిగి సుఖసంతోషాలతో ఆనందమయ జీవతం గడుపుతున్నారు అయోధ్యావాసులు.

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ - మహనీయగుణాత్మనే
సర్వలోకశరణ్యాయ సాధు రూపాయ మంగళం

## యధారాజాతథాప్రజా

శ్రీరామచంద్రుని పట్టాభిషేకమైన తర్వాత, దేశమంతా ఎంతో సంతోషంగా ఆనందంగా గడుస్తున్నది అప్పుడు శ్రీరామచంద్రులవారు ప్రధానమంత్రితో, సుమంతా మన అయోధ్యానగరంలో నేను వచ్చినప్పటినుండి గమనిస్తున్నాను మన రాజ్యంలో వీధులలో పారేడే పిల్లలుగాని పాలుత్రాగే పిల్లలుగాని పాఠశాలకు వెళ్ళే పిల్లలుగాని కనపడుటనే లేదు ఇంటికి గ్రామానికి పారాడే పిల్లలు ఉంటేనేకదా అందము ఆనందము చిన్నపిల్లలు కనపడుటలేదేమి కారణమేమని అడుగగా అదేమిటిప్రభూ అలా అడుగుతున్నారు. ఎట్లు ఉంటారు ప్రభూ అని అనగా అదేమిటి సుమంతాలేరెందు కనినేనడుగ ఎలా ఉంటారని నీవనుచున్నావు నాకు అదేనాజవాబు అనగా లేదు ప్రభూ పదునాల్గు సంవత్సరాలు నారచీరలు ధరించి ఋషి వేషంతో బ్రహ్మచర్యవ్రతం పాటించితిరి మీరు మీతమ్ముడు లక్ష్మణుడు భార్యను ఆయోధ్యానగరంలో ఉంచి, తాను మీవెంట అడవులకు వచ్చి ఆయన బ్రహ్మచర్యవ్రతం పాటించెను తర్వాత భరతుడు అన్నగారు అరణ్యాలలో నారచీరెలు ధరించి తాపస జీవితం గడుపుతున్నారని తానూ నారచీరెలు ధరించి తాపసవృత్తితో

నందిగ్రామంలో ఉంటూ బ్రహ్మచర్యవ్రతం పాటించాడు ముచ్వురు అన్నగారలు తాపసవృత్తిలో జీవితం గడుపుతుండుటచే శత్రుఘ్నుడు  కూడానార (చీరెలు) వస్త్రాలు ధరించి జటావల్కల ధారుడైతానూ బ్రహ్మచర్య వ్రతం పాటించెను యీవిధంగా ప్రభువులు బ్రహ్మచర్యవ్రతం పాటిస్తుంటే మీప్రజలు ఎలా సంతానాన్ని పొందుదురు ప్రభూ "యధారాజా తథాప్రజా" అని శాస్త్రం చెబుతుంది కదా మహారాజా రాజులు ఎలావుంటే ప్రజలు అలానే ఉందురని కదా శాస్త్రం అని సుమంతుడు తెల్పగా శ్రీరామచంద్రుడు ఎంతో ఆశ్చర్యంపొందినాడు.

అలారామరాజ్యం సస్యశ్యామలంగా పాడిపంటలతోనూ సుఖశాంతులతోనూ ప్రజలు సంతృప్తిగా జీవిస్తున్నారు. మంగళంకోసలేంద్రాయ । ఇతి రామచంద్రార్పణమస్తు

# శ్రీ మద్రామాయణంలో అంతరార్థము

ఆనందమయమగు అయోధ్యా పట్టణాన్ని పరబ్రహ్మ స్వరూపుడగు దశరథుడు పాలించెడి వాడు ఆయనకు జ్ఞానశక్తి యిచ్ఛాశక్తి క్రియాశక్తి అను ముచ్వురు భార్యలుకలరు జ్ఞాన శక్తియగు కౌసల్యకు ఆత్మయనుజ్ఞాన పుత్రుడు జన్మించెను ఆ జ్ఞానపుత్రుడను శ్రీరాములు అవ్యక్తమను బాల్యము వల్ల స్వస్వరూపమును మరచి జీవాత్మయేతానని భ్రమించెనట దేహేంద్రియ ప్రపంచమునందంతటమిక్కిలి అనురాగముపెంచుకొనెను అప్పుడు శ్రవణమనే వశిష్టునిచే జ్ఞానమను ఆత్మసాక్షాత్కారమును తెలుసుకొనెను ఆత్మారామునికడవైరాగ్యమను లక్ష్మణునితో గూడి మననమనే విశ్వామిత్రునితో గూడుకొని ప్రయాణించుతూ మహాపాతకములనెడి పర్వతాలు దాటుతూ వెళుతుండగా ఆవరణ అనుతాటకి వీరిపైకిరాగా జ్ఞానమనే బాణంతో ఆతాటకిని సంహరించెను.

తర్వాత యిచ్ఛయనెడు మారీచుని ఆత్మారాముడతి వేగముగ సాగరమున బడవేశెను వికారములను సుబాహులాదిగాగల రక్కసులనెల్ల సంహరించెను.

దురాచారమను రాతినిదన్నెను సదాచారమనే అహల్యనుగాంచి అచ్చటినుండి మిథిలాపురమనే పట్టణానికి చేరిశాంతమనే జనకున్ని దర్శించి, అసూయ అనే శివధనుస్సును త్రుంచి ఆనందమనే సీతను వివాహమాడి మదమనెడి పరశు రాముని గర్వంబంతయు భిన్నముచేశి మోక్షమనెడి అయోధ్యా నగరికి చేరితాను జీవుడనని ఎరింగి జీవాత్మారహితుండయి పరబ్రహ్మ స్వరూపుడూ దశరథుడు జీవాతీతునకు పట్టాభిషేకం బునుచేయందలంచగా క్రియాశక్తియనుకైక వలనచపలత్వమను పట్టాభిషేకం భంగమాయెను పరబ్రహ్మమనే దశరథున్ని ఎడబాసి మోక్షమనే సాకేత పురమును విడిచి ఆనందమనే జానకితో కూడుకొని వైరాగ్యమనేలక్ష్మణుడు తోడురాగా అయోధ్యానగరాన్ని విడిచి చిత్తమనే సరయూనదిని దాటుటకు బుద్ధియనే గుహునితో పరిచయం చేసుకొని చిత్తమనే సరయూనదిని దాటి తపస్సనే చిత్రకూటమున మనస్సనేకాకిని శిక్షించి వీరత్వమనే అగస్త్యుని నుండి దైన్యమనే అస్త్రంబుల పరిగ్రహించి కామమనే శూర్పణఖను కురూపిగా చేశి అనగా ముక్కు చెవులు కోసి ఆగామి సంచితకర్మలనే ఖరదూషణాదుల హతమార్చి ఇటులుండ ఇచ్ఛయనే మారీచుడు మాయా మృగంబై వచ్చుట సీతాదేవిదానియందు ఇచ్ఛ కలిగి దానినికోరుట ఆమె ఇచ్ఛతీర్చుటకై శ్రీరాములు వెడలిపోవుట అప్పుడు రాజసమనే దశకంఠుడు దంబమనే సన్యాసిగా వచ్చుట ఆనందమనే సీతను అపహరించి లంకయందుంచుట యిచ్ఛ అనే మారీచుని సంహరించి యానందమనే సీతను గానకవైరాగ్యమనే లక్ష్మణునితో కూడుకొని వెళ్ళుచుండగా ఆవనములో వివేక మనుజటాయువును గాంచి సీతావిషయ మెరింగి వివేకమనే జటాయువుకు సద్గతి చేకూర్చేందుకై దహన సంస్కారములు చేశి ఉత్తమలోకాలకు పంపిముందుకు వెళుతుండగా చింతయనే కబంధుని సంహరించి ఉత్తమ గతులిచ్చి సంతోషమనే శబరిని గాంచి, మనోవికాసమనే పూజగైకొని ఆమె యిచ్చిన ఆతిథ్యమును స్వీకరించి నిధి ధ్యాసమనే హనుమంతునితో పరిచయమైతదుపరి సుగ్రీవునింగలిసి భయమనేవాలిని

సంహరించి విద్య అనే సుగ్రీవుని సంతృప్తి పరచి నిధిధ్యాసమనే హనుమంతుని బిలిచి సీతను వెదకిరమ్మని చెప్పగా మహాప్రసాదమని ఆంజనేయుడు మోహమనే సముద్రాన్నిదాటి లోభమనే లంఖిణిని సంహరించి దుఃఖమనే లంకలో ప్రవేశించి దుర్వాసనలనే రాక్షసుల సంహరించి ఆనందమనే సీతను దర్శించి ఆమెతో సంభాషించి సంకల్పమనే అశోక వనమును నిధిధ్యాసమనే హనుమంతుడు పీకివేశెను అజ్ఞానమనే జంబుమాలిని సంహరించి సంశయమనే అక్షయ కుమారుని హతమార్చి విపరీతమను ఇంద్రజిత్తుతో పోరాడి బహ్మాస్త్రపాశబద్ధుడై రాజసమనే రావణుని చెంతకేగి తగిన సమాధానంబులు నిచ్చెను రాజసాహం కారముతో మౌనమనే మహా అగ్నినితోకకుపెట్ట దానితో దుఃఖమనేలంకానగరాన్ని కాల్చి మోహమనే సముద్రాన్నిదాటి ఆత్మ అనేరాముని దర్శించి ఆనందమనే సీతాదేవి సంగతులనన్నింటిని తెల్పెను ఆత్మారాముడతి వేగముగా దుఃఖమనే లంకా నగరంబుపై దండయాత్రకు ప్రయాణమై మోహమనే సముద్రముపై నిశ్చలత్వమనే సేతువుకట్టెనట సత్యమనే విభీషణుడు వచ్చి రామలక్ష్మణుల శరణువేడి తన సంగతి చెప్పుకొని శరణుకోరగా ఆతనికభయమిచ్చి మంచి శు భము హూర్తమ్మున లక్షోపలక్షల వానరసైన్యంతో దుఃఖమనే లంకను చుట్టుముట్టెను ఆయుద్ధంలో విపరీతమనే ఇంద్రజిత్తు సందేహమను నాగపాశంతో రామలక్ష్మణుల బంధించగా, సద్విచారమనే ఖగేంద్రున్ని స్మరించగాన్నే ఖగేంద్రుడు వచ్చెను ఖగేంధ్రుడు రాగానే నాగపాశం వీడిపోయెను తామసమనే కుంభకర్ణుని శ్రీరామచంద్రుడు సంహరించగానే అప్పుడు రాజసమనే రావణుడు వచ్చి వైరాగ్యమనే లక్ష్మణునిపై భ్రమయనెడు శక్తివంతమైన దివ్యాస్త్రం ప్రయోగించగా లక్ష్మణుడు మూర్ఛబొందెను. నిధిద్యాస మనే హనుమంతుడు నిష్టయనే సంజీవినీ పర్వతం తీసుకరాగానే వైరాగ్యమనే లక్ష్మణుడు మూర్ఛ తేలెను వెంటనే విపరీతమనే ఇంద్రజిత్తును సంహరించెను అప్పుడు రాజసమనే రావణుడు సంచితాలనే

మూల బలాలతో సాధనమనే, మోహనాస్త్రముల చేతను గాంభీర్యమను ధనుస్సుతో వచ్చెను ఆరాజ సమనే రావణుని దర్శించి జ్ఞానమనే, బాణమును సంధించగా అహంకారమనే అమృతకలశమును ఛేదించెను తనబాణంతో దశగుణాలనే పదితలలను నేలకూల్చి రాక్షస సంహారంగావించెను ఆనందమనే సీతనుగాంచి మోక్షమనే అయోధ్యానగరం జేరి జీవాత్మనివృత్తి కొరకై మోక్షమనే, అయోధ్యానగరానికి పట్టాభిషిక్తుడై పరబ్రహ్మమనే దశరథుడే తానై కేవల బ్రహ్మసాక్షాత్కారమనెడి రాజ్యాధి పత్యము చేయుచుండెను ఇది శ్రీరామాయణము యొక్కపరమగోప్యమగు అంతరార్థముగా గ్రహించగలరు.

చ॥ అతిశయ భక్తిచే గురువ

రాగ్రణి సేవలొనర్చి కూర్చి, ని

చ్చితినిదిగో మహాధనము

శ్రీవరు మంత్రము సర్వలోక, పూ

జితము పురాణ యోగి జన

సేవ్యము తారక గ్రంథ రాజమున్

జతనముగాను దాచుకొని

సంస్మరియింపుడు జన్మ ధన్యమౌ

సర్వం

శ్రీ సీతారామార్పణమస్తు

లోకాస్సమస్తాస్సుఖినో భవంతు

సర్వే జనా స్సుఖినోభవంతు

## శ్రీరాముని తర్వాత వారి వంశ వృక్షము

మనం ఇంతవరకు సృష్టి ఆరంభం నుండి శ్రీరామచంద్రుని వరకు వారి వంశ వృక్షం గూర్చి తెలుసుకున్నాము. తరువాత వారి వంశాభివద్ధిని గూర్చి తెలుసుకుందాము. శ్రీరాముని కుమారుడు కుశుడు, కుశుని కుమారుడు అతిథి, అతిథికి నిషధుడు, నిషధునికి నభుడు, నభునికి పుండరీకుడు, పుండరీకునకు క్షేమధన్వుడు, క్షేమధన్వునకు దేవానీకుడు, దేవానీకునకు అహీనుడు, అహీనునకు పారియాత్రుడు, పారియాత్రునకు బలుడు, బలునకు చలుడు, చలునకు సూర్యాంశము వల్ల వజ్రనాభుడు, వజ్రనాభునకు శంఖణుడు, శంఖణునకు విధృతి, విధృతికి హిరణ్యానాభుడు. ఇతడు జైమిని శిష్యుడైన యాజ్ఞావల్క్య మునిని ఆశ్రయించి ఆధ్యాత్మ యోగాన్ని నేర్చి హృదయంలో కలత మాని యోగ వర్యుడైనాడు. ఆ హిరణ్యానాభునకు పుష్యుడు, పుష్యునకు ధృవసంథి, ధృవసంథికి సుదర్శనుడు, సుదర్శనునకు అగ్నివర్ణుడు, అగ్నివర్ణునకు శీఘ్రుడు, శీఘ్రునకు మరువనే రాజశ్రేష్టుడు పుట్టాడు. ఆ రాజు యోగ సిద్ధిని బొంది కలాప గ్రామంలో ఇప్పుడూ ఉంటున్నాడు. కలియుగాంతంలో నష్టమయ్యే సూర్యవంశాన్ని మరలా ఇతడు ప్రతిష్టిస్తాడు. ఆ మరువుకు, ప్రశుశ్రుకుడు, ప్రశుశ్రుకునకు సంధి, సంధికి అమర్షణుడు, అతనికి మహస్వంతుడు, వీరికి విశ్వసాహ్యుడు, విశ్వసాహ్యునకు భృహద్భలుడు జన్మించారు. యీ బృహద్భలుడు భారత యుద్ధంలో అభిమన్యుని చేతిలో మరణిస్తాడు. యీ బృహద్భలుని హస్త కంకణం ఢిల్లీలో ఎగ్జిబిషన్‌లో యుండెనని ఇంత పెద్ద హస్త కంకణం ఎలా ఉంటుంది ఇది సత్యమేనా యని ఇంగ్లీషు దొరలు ప్రశ్నించగా మన పండితులు సత్యమేనని వాదించగా అది ఎలా సత్యమో నిరూపించుడని వారడున మన పండితులు ఆ కంకణానికి తగినట్లు గోధుమ పిండితో పెద్ద తాటి చెట్టు ఎత్తు విగ్రహం చేసి ఆ విగ్రహానికి యీ కంకణం ధరింపచేసి యుద్ధం చేయు సందర్భంలోని కత్తి డాలు ధరింప జేసి ప్రాణ ప్రతిష్ట చేయబోతూ ఇతడు చని పోయేటప్పుడు యుద్ధంలో శత్రు సంహారం చేస్తూ ఉండే సందర్భంలో ఉండుటచే

అతడు ఖడ్గం ధరించి అందరినీ సంహరించే అవకాశాలు కూడా గలవు గనుక అటువంటి పరిస్థితి యేర్పడితే వెంటనే యీ కంకణాన్ని తుపాకులతో పడగొట్ట గలిగితేనే అతడ మరణిస్తాడని చెప్పి ఆ బృహద్భలునకు ప్రాణప్రతిష్ట చేయగా వెంటనే ఆవేశంతో కత్తి ఎత్తుకొని ముందుకు రాగానే ఫిరంగులతో కంకణం ఎగుర గొట్టగానే ఆ విగ్రహం నేలపై కూలి పోయినట్టు ఎప్పుడో ఎక్కడో చదివినాను. ఆ ఆధారాలు జ్ఞాపకాలు లేవు. యీ బృహద్భలునకు బృహద్రణుడు, బృహద్రణునకు ఉరుక్షశుడు, వీరికి వత్సప్రీతుడు, వత్సప్రీతునకు ప్రతిద్యోముడు, ప్రతిద్యోమునకు భానుడు, భానునకు సహదేవుడు, సహదేవునకు బృహదశు ్వడు, బృహదశ్వునకు భానుమంతుడు, భానుమంతనకు ప్రతీకాశ్వుడు, ప్రతీకాశు ్వనకు సుప్రతీకుడు, సుప్రతీకునకు మేరుదేవుడు, మేరుదేవునకు సుతక్షత్రుడు, సుతక్షత్రునకు ఋక్షకుడు, ఋక్షకునికి అంతరిక్షుడు, అంతరిక్షునకు సుతపుడు, సుతపునకు అమిత్రజిత్తు, ఇతనికి బృహద్వాజ, బృహద్వాజికి బర్హి, బర్హికి ధనంజయుడు, ధనంజయునకు రణంజయుడు, రణంజయునకు సృంజయుడు, సృంజయునకు శాక్యుడు, శాక్యునకు శుద్ధాదుడు, శుద్ధాదునకు లాంగలుడు, లాంగలునకు ప్రసేనజిత్తు, ప్రసేనజిత్తుకు క్షుద్రకుడు, క్షుద్రకునకు ఋణకుడు, ఋణకునకు సురధుడు, సురధునకు సుమిత్రుడు జన్మించెను. సుమిత్రుని తర్వాత సూర్యవంశం నశించెను.

మరువవే రాజ శ్రేష్టుడు యోగసిద్ధిని బొంది ఇప్పటికే జీవించియే ఉ న్నాడు. వీరు కలియుగాంతంలో కృతయుగారంభంలో మరలా సూర్యవంశాన్ని రక్షించి ఆ వంశానికి ఆధారుడైన ఆ సూర్య వంశాన్ని మరలా అభివృద్ధి చేస్తాడని భాగవతంలో ఆధారము.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

## “తెల్లవార్లు రామాయణం విని రామునికి సీత ఏం కావాలి” అన్నాడట

నిత్య జీవితాలలో పై వాక్యం ఒక సామెత యీ సామెత ఏమీ తెలియని అమాయకుని గూర్చి యీ సామెత వాడుతుంటారు కాని అది పొరపాటు. ఒక గ్రామంలో ఓ పండితుడు రామాయణాన్ని చాలా ఇంపుగా సొంపుగా వినిపిస్తున్నాడట. అందులో శ్రీ రామచంద్రుని గూర్చి వర్ణిస్తూ శ్రీరాముని ముఖ కమలం ఎంతో మనోహరము. వారి పెదవులు దొండపండులా ఉన్నాయి. ఆ కనుబొమలు ధనుస్సు వలె ఉన్నవి. వారి చేతులు ఆజానుబాహువులు. వారి కురులు తుమ్మెద వలె నిగనిగ లాడుతున్నవి. వారి కండ్లు కమలముల వలె ప్రకాశించుచున్నవి. నడుము సింహమువలె నున్నది. విశాలమైన వక్షస్థలము, వారి నుదుటును, వారి అరచేతులనూ, వారి పాదాలనూ విశేషంగా మనోహరంగా వర్ణించినాడు. మరురోజు కథలో సీతాదేవిని గురించి ఆ రూపురేఖలను గూర్చి వర్ణిస్తూ ఇదే విధంగా ఆమె పెదవులను, కరములను, కండ్లను, కనుబొమలనూ, కురులనూ వర్ణిస్తూ ఉంటే అప్పుడు శ్రోతలలో నుండి ఒక వ్యక్తి ఇలా అడిగాడట. ఇంతకు రామునికి సీత ఏమౌతుందని. ఎక్కడో మిథిలా నగరంలో జన్మించిన సీతాదేవికి అయోధ్యలో జన్మించిన శ్రీరామునకు ఒకే విధమైన పోలికలు, అందాలు ఎలా వచ్చినవి. అన్నాచెల్లెలుకైతే ఒకే పోలికలుంటాయి. ఇంతకు వారు ఒకరికొకరు ఏమౌతారు. శ్రీరామునకు సీత ఏమౌతుందని అడిగిన వ్యక్తి అమాయకుడేమీ కాదు. అలా అడిగిన వ్యక్తి గొప్ప తెలివిపరుడు, మేధావి. మరి వారు ఒకే పోలిక ఎలా ఉన్నారని ఆలోచిస్తే సీతారాములు ఇర్వురు ఆదిదంపతులు, కారణజన్ములు. లక్ష్మీనారాయణ స్వరూపులు. గనుక సీతారాములలో రూపురేఖలు అందము ఆరోగ్యమే గాక సీతాదేవి బంతులాటలు ఆడునప్పుడు ఆమె ఆట వస్తువులు ఆ శివధనస్సు క్రింద పడితే ఆ శివధనస్సు పైకెత్తి ఆటవస్తువులు తెచ్చుకునేది. ఆ శివధనుస్సును బాణాసురుడు, రావణుడు లాంటివారు కదల్చలేని దాన్ని అవలీలగా లేపి పెడుతూ ఉండబట్టే, జనకుడు శివధనుస్సును ఎత్తిన

వానికే సీత నిత్తునని ప్రకటించడమైనది. బలంలో కూడా సీతాదేవి గొప్ప బలాఢ్యురాలు శ్రీరామునకు సమానురాలని అర్థమౌతున్నది. సీతాదేవి శివధనస్సును ఆటవస్తువట్లు తీసిపెట్టినదంటే ఆమె ఎంతో గొప్ప శక్తివంతురాలు బలాఢ్యురాలు. అందుకే "త్రేతాయాం జానకీ శక్తీ" అని పెద్దల సూక్తి. అందుకే ఆ కారణ జన్మురాలు మిథిలానగరిలో జన్మించినా యీ కారణజన్ముడు శ్రీరామచంద్రుడు అయోధ్యలో జన్మించినా వారి రూపురేఖలూ అన్నీ ఒకే రకంగా పౌరాణికుడు వర్ణించడం శ్రోతలలోనున్న ఒక గొప్ప తెలివి పరుడు "తెల్లవార్లు రామాయణం విని శ్రీరామునికి సీత ఏమౌతుందని" అడగడం జరిగింది. ఆ అడిగిన వ్యక్తి ఎంత జ్ఞానవంతుడో మనకు అర్థమౌతున్నది ఇప్పుడు.

**కులశేఖర ఆళ్వారుల జీవితంలో ఓ ముఖ్య ఘట్టం**

యీ కులశేఖర ఆళ్వారులు గొప్ప మహారాజు. ఆ మహారాజు మహాదాత. వైష్ణవ భక్తాగ్రగణ్యుడు. యీ మహారాజు ప్రతిరోజూ రామాయణ కథాశ్రవణం చేసే అలవాటుండేది. ఒక రోజు రామాయణాన్ని ఆ స్థానంలో పౌరాణికుడు వినిపిస్తూ ఉన్నాడు. అందులో

శ్లో- చతుర్దశ సహస్రాణి - రక్షసాం భీమ కర్మణాం
ఏకశ్చ రామోధర్మాత్మా - కథం యుద్ధ భవిష్యతి

అంటూ ఆ శ్రీరామచంద్రుడు ధర్మాత్ముడు ఒక్కడు ఒకవైపు, మహా పరాక్రమవంతులు, అతి క్రూరులు పదునాల్గు వేల మంది సైనికులతో, ఖరుడు, దూషణుడు త్రిశరుడును ముప్వురు రాక్షసులు శ్రీరామచంద్రుని పైకి యుద్ధానికి రాగా శ్రీరాముడు లక్ష్మణా మీ వదినెకు తోడుగా ఆశ్రమంలో ఉండమని లక్ష్మణునికి చెప్పి తాను ఒక్కడే పదునాల్గు వేలమందితో భయంకరంగా యుద్ధము చేయుచుండెనని తెల్పగా వెంటనే కులశేఖరుల వారు వెంటనే మహామంత్రీ శ్రీరామచంద్రుడు ఒకే ఒక్కడు పదునాల్గు వేల మంది సైనికులతో యుద్ధం చేయుచున్నాడటు. మన సైన్యాన్నంతా తీసుకొని నీవు వెళ్ళి శ్రీరామచంద్రునికి

సహాయం చేయమని ఆజ్ఞాపించెనట. అప్పుడు ఆ పురాణం చెప్పే పౌరోహితుడు ఇదేమి మహారాజుగారు శ్రీరామునకు తోడ్పడుటకు సైన్యాన్ని పంపుతున్నాడే యీ యుద్ధం జరిగి ఎన్ని రోజులైనది ఎక్కడ త్రేతాయుగం ఎక్కడ ద్వాపర యుగం ఎక్కడ కలియుగం. ఇప్పుడు యీ కలియుగంలో శ్రీరామునకు వీరెట్లు సాహాయ్యం చేయగలని ఆ పౌరోహితుడు ఆ యుద్ధ సంరంభమంతా తొలగించి యుద్ధమంతా అయిపోయిన తర్వాత

శ్లో తం దృష్ట్వా శతృ హన్తారం - మహర్షీణాం మఖావహం
బభూన హృష్టా వైదేహీ - భర్తారం పరిషస్వజే॥

మహారాజా ఆ విధంగా శ్రీరామచంద్రుడు అజేయ పరాక్రముడై పదునాల్గు వేలమంది ఖరదూషణాదుల సంహరించి అద్భుత బలపరాక్రముడై, శ్రీరాముడు వచ్చి సీతాదేవిని లక్ష్మణున్ని చూసి చిరునవ్వు నవ్వగా సీతాదేవి ఆనంద పరవశురాలై శ్రీరామున్ని గాఢంగా కౌగిలించుకొనెను అని చదివెనట. ఆ పౌరాణికుడు అప్పుడు కులశేఖర మహారాజు మహామంత్రీ శ్రీరాముడే జయించినాడు. మన సైన్యం తోడు పంప పనిలేదు లెమ్మనెనట. ఏమి ఆ మహారాజు తాదాత్మికము. ఆ మహారాజు రామాయణం వినుటలో పరవశమై వింటున్న భక్తాగ్రగణ్యుడు ఆ కులశేఖర మహారాజు.

**ఇంకొక సందర్భంలో యీ మహారాజుకు జరిగిన సందర్భం**

యీ రామాయణాన్ని యీ కులశేఖర మహారాజుకు ఎన్ని మారులు విన్నా ఇంకా ఇంకా వినాలనే కోరిక ఉండేదట. అట్లుండుటచే మరీమరీ వినేవాడు. ఇంకో సందర్భంలో రామరావణ యుద్ధం చాల భీకరంగా జరుగుతున్నది. రావణుడు ఎంతమంది వానరులుంటే అంతమంది ఆంజనేయులుగా తాను మాయా ఆంజనేయులై వానర సైన్యాన్నంతా రాళ్ళతోనూ, చెట్లతోనూ, కొండలతోనూ మోదుతుంటే వానరులంతా ఇదేమి మన ఆంజనేయు మనలనే సంహరిస్తున్నాడని వారంతా ఆయుధాలు క్రింద

పడవేసి పరుగెత్తి పారిపోవుతున్నారని చదువుచుండగా వెంటనే కులశేఖర మహారాజు గారు వెంటనే రథారూఢుడై సైన్యాన్ని తొందరగా రమ్మని ఆజ్ఞాపించి తాను అతి వేగంగా దక్షిణ సముద్రం దాటి లంగా నగరం చేరి శ్రీరామ చంద్రునకు తోడ్పడాలని సముద్రంలో రథంతో చొచ్చుకొని పోతూ ఉంటే సాక్షాత్ శ్రీరామచంద్రుడే ఆకాశంలో సీతాదేవితో కూడుకొని ప్రత్యక్షమై కులశేఖర యేమి అంత తొందరగా ప్రయాణం చేయుచున్నావు. ఎక్కడికి అనగా స్వామీ! రామచంద్రా మీరు లంకా నగరంలో యుద్ధం చేయుచున్నావని విని మీకు తోడ్పడుటకై ప్రయాణం చేయుచున్నాననగా అదేమిటయ్యా కులశేఖరా! రావణ సంహారం చేయడం మీ తల్లి సీతాదేవిని చెర విడిపించడం పూర్తి అయినది కదా. ఇదిగో మీ తల్లి జానకీ దేవి అని తెల్పగా ఆ సీతారాముల దర్శించి నమస్కరించి తాను లంకా నగరానికి రావణుని పైకి యుద్ధానికి వెళ్ళుట విరమించుకొని వెనుదిరిగినాడట. అలా శ్రీరాములు ప్రత్యక్షమై నివారించకపోతే కులశేఖరుల వారు రథారూఢుడై సముద్రాన్ని ఎలా దాటే వాడో ఊహించడానికే భయంకరంగా ఉండే యీ సందర్భాన్ని దేవాదిదేవుడే ప్రత్యక్షమై యీ మహారాజు ప్రయత్నాన్ని విరమింపచేసి యీ కథను సుఖాంతం చేసినాడు. యీ మహారాజే ముందు ముందు ఎంతో భక్తాగ్రగణ్యుడై పన్నిద్దరాళ్వారులలో తానూ ఒక ఆళ్వారులై జగత్ప్రసిద్ధుడై చిరకీర్తి పొంది నాడా కులశేఖర మహారుజుగారు.



# రామాయణము
# రహస్యాల రసమయము

రచయిత

## శ్రీ సన్నిధి జనార్ధన స్వామి

జ్యోతిష వాస్తు శాస్త్ర పండితులు

జన్మ స్థలం - కర్నూలు జిల్లా కల్లకుంట గ్రామం

తల్లితండ్రులు - క్రిష్ణమ్మ క్రిష్ణమాచార్యులు కీర్తిశేషులు

విద్యాభ్యాసం - తండ్రిగారి దగ్గిరనే జ్యోతిష్యము వాస్తు ఛందస్సు ఆంధ్రము అమరము భాగవతాదులు నేర్వడము.

జననము - **6-9-1943** సోమవారం తెల్లవారు ఝామున **4.00** గం.లకు అనూరాధా నక్షత్రం చతుర్థ పాదంబున జననము

ఇంటి విద్య - R.M.P. డాక్టరుగా మంచి గుర్తింపు

**1965**లో తెలుగు సాహిత్య విశారద పట్టా పొందడం

**1972** మద్రాసులో ఎన్.టి. రామారావును గూర్చి ప్రశంసా పూర్వకంగా పద్యాలు వారిచే ప్రశంసలు అందుకోవడము

**1982** నుండి పియర్‌లేస్ సంస్థలో ఏజెంటు నుండి సీనియర్ ఇన్స్పెక్టరు స్థాయికి ఎదిగి అందులో మంచి గుర్తింపు పొందడం.

రచనలు - **2009** మరువలేకు మీవు మంచి మాట, మహనీయుల మహోక్తుల మణిహారం **2012**. ముద్రణ జరిగిన ఆ రెండు గ్రంథాలను శ్రీయుతులు మహాదాత శ్రీ వెలుకూరి రామారావు గారు ముద్రణ భారం వహించినారు.

**2013**లో రామాయణము, రహస్యాల రసమయము అను గ్రంథం మీ హస్తాలలో నున్నది. దీనిని గౌరవనీయులు శ్రీ కొలిశెట్టి లక్ష్మయ్య గారు ముద్రించినారు. **2013**లోననే ఆడ పిల్లల పేర్లు ఆలోచించి పెట్టండి. స్త్రీలు పురుషులు ఇద్దరూ సమానమే అయినా యీ తేడా ఎందుకో అనే పేర్లుతో ఒక పుస్తకం దీనిని డాక్టరు నాయని ఈశ్వర ప్రసాద్ గారు ముద్రించడం జరిగింది.